సంపుటము – IV
నెం. 3

2 సెప్టెంబర్, 1996
సోమవారము,
(శక సం. 1918,
భాద్ర – 11)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభాకార్యక్రమము వాయిదా తీర్మానల గురించి.	.. 189
2.	ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు	.. 190
3.	ప్రకటన:	
	గవర్నమెంటు చీఫ్‌విప్ మరియు విప్‌ల నియామకం గురించి.	.. 224
4.	జీరో అవర్	.. 225
5.	సభాకార్యక్రమము:	
	తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి చేయుట గురించి.	.. 230
6.	ముఖ్యమంత్రిగారి ప్రకటన:	
	షెడ్యూల్డ్ కులాలలోని సబ్‌కాస్ట్‌ను ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిమిత్తం స్టాట్యూటరీ కమీషన్‌ను ఏర్పాటు చేయుట గురించి	.. 253

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	: శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	: శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
	: శ్రీ ఎం. రాజయ్య
	: శ్రీమతి వై. సీతాదేవి
	: శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
	: శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
	: శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	: శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	: శ్రీ బి. సుబ్బారావు
	: శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	: శ్రీ బి.వి. శర్మ
	: శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
	: శ్రీ కె. తుల్జానందసింగ్
	: శ్రీ అహమద్ అతావుల్లా
	: శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	: శ్రీ టి.వి. సత్యనారాయణ
	: శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
	: శ్రీ ఎన్. సువర్ణరాజు
	: శ్రీ ఖాజా మొయినుద్దీన్
	: శ్రీ ఆర్. భాస్కరన్
	: శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
	: శ్రీ ఆర్. అంజయ్య
	: శ్రీ సయ్యద్ అహమద్
	: శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
	: శ్రీమతి వి. జయకుమారి
	: శ్రీమతి ఇందిరాగాంది
చీఫ్ రిపోర్టర్	: శ్రీ పి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్యలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము : తొమ్మిదవ రోజు)

సోమవారము, సెప్టెంబరు 2, 1996

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభాకార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైతుల పైన లాఠీ చార్జ్ చేశారు.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో కూడా లాఠీ చార్జి చేయడం జరిగింది.

Sir, we gave an Adjournment Motion on this.

(Interruptions)

Mr. Speaker:- Please take your Seats. Let me say something about Adjournment Motions.

I had received notices for two Adjournment Motions. One is with regard to drowning of a country boat in Nagawali River, in the border area of Andhra Pradesh and Orissa States

wherein 30 people died. This notice has been disallowed. The Notice was given by Sri Ch. Vittal Reddy, Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Subba Raju, Sri B. Chinna Mallaiah, Sri K. Ramaiah, Sri S.V. Chinna Appala Naidu, Sri T. Jaya Prakash, Sri R.P.Dev and Smt. P. Aruna. If they want to discuss the issue, they can come in another form.

The Second notice is with regard to Lathi Charge against farmers in East and West Godavari Districts, and it also has been disallowed. The Notice was given by Sri P. Janardhana Reddy, Sri M. Kodanda Reddy, Sri D. Nagendar, Sri Ch. Vidya sagara Rao, Sri P. Nageswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Subba Raju and Sri D. Chinna Mallaiah. If you want to discuss, you can do the same after the Question Hour.

Sri P. Janardhan Reddy:- Sir, Sir ....

Mr. Speaker:- I already told you that I will allow you after the Question Hour. Please take your seat. Let us save the time. We have to complete the Budget Debate today.

(Interruptions)

Try to understand the situation. I will request all the Floor Leaders and Members to co-operate with the Chair. Today we have a continuous Session. Working Lunch will be arranged. We have to complete the Budget Debate as per the Constitutional Provision. Please co-operate with the Chair. Now, Question No. 2362.

ప్రశ్నలు-వాగ్రూప సమాధనములు

కమ్యూనిటీ గ్రంథాలయాలకు పుస్తకాల సరఫరాలో నిధుల స్వాహా

71-

*2362-(యు)- సర్వశ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతబాద్), ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్), సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మెదుకూరు), కె. లక్ష్మణాచారి (పెదకూరపాడు), కె.ఆర్. సురేషరెడ్డి (బాలకొండ), ఎం. నారాయణరెడ్డి (రాయదుర్గం), వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల),

డి· నాగేందర్ (ఆసిఫ్‌నగర్), సి·కె· జయపంద్రారెడ్డి (పీక్యూరు), జె·సి· దివాకర్ రెడ్డి (తాడిపత్రి), జి· వెంకటరెడ్డి (దుగ్గిరాల), ఎస్· సాంబయ్య (పీలకలూరిపేట), ఇ· ప్రతాప రెడ్డి (ఆత్మకూరు):– సంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1995 సంవత్సరంలో కమ్యూనిటీ గ్రంధాలయాలకు పుస్తకాలను సరఫరా చేయుటక్కై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పంపిణీ దారుల నుండి 35 శాతం కమీషన్‌ను డిమాండు చేసి, 70 లక్షల రూపాయిల మొత్తాన్ని స్వాహా చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) 35 శాతం చొప్పున కమీషన్‌ను చెల్లించిన కారణంగా పంపిణీదారులు పుస్తకాల ధరను 8 రూపాయిలనుండి 30 రూపాయిలకు పెంచిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆ విషయాన్ని ప్రమరణ కర్తలు ప్రభుత్వమునకు నివేదించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుపై ప్రభుత్వం తీసుకున్న చర్యఏమి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి):– (అ) కాదండీ· కమ్యూనిటీ హాళ్లకు పుస్తకాలను సరఫరా చేసేందుకు 35 శాతం అధికారిక తగ్గింపు పై రూ· 48·37 లక్షల విలువ చేసే పుస్తకాలను కొనుగోలు చేసిన విషయం వాస్తవమే· కానీ, 35 శాతం కమీషనను డిమాండు చేసూ రూ· 70·00 లక్షలు మాత్రం కాదు·

(ఆ) కాదండి· 35 శాతం తగ్గింపువల్ల పుస్తకాల ధరలో ఎటువ్వి పెరుగుదల లేదు·

(ఇ) కాందడి· 30–11–95న "ఈనాడు" వార్తా పత్రికలో ఈ విషయం వచ్చింది·

(ఈ) ఆంధ్రప్రదేశ్ నిఘా కమీషనరు ఈ విషయాన్ని గురించి విచారణ జరుపుతున్నారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సోషల్‌వెల్‌ఫేర్ కమ్యూనిటీ హాళ్లకు బుక్సు కొనుగోలు చేయకముందు టెండర్లు పిలిచారా? మంత్రిగారు జవాబు చెబుతూ 'అ' ప్రశ్నకు కాదండి, కమ్యూనిటీ హాళ్లకు పుస్తకాలను సరఫరా చేసేందుకు 35 శాతం అధికారిక తగ్గింపుపై రూ· 48·37 లక్షల విలువ చేసే పుస్తకాలను కొనుగోలు చేసిన విషయం వాస్తవమే, కాని, 35 శాతం కమీషన్ డిమాండు చేసూ రూ· 70 లక్షలు మాత్రం కాదు అని అన్నారు· 35 శాతం కమీషన్ కాకపోతే ఇంకా ఏమైనా కమీషన్ డిమాండు చేశారా? టెండర్లు పిలిస్తే ఎవరెవరు పాల్గొనారు? రేటు ఏమిటి? వీటిలెన్సు కమీషన్ దానిని ఎంక్వయిరీ చేస్తుంది అని చెబుతున్నారు· వారి రిపోర్టు ఎందుకు ఆలస్యం అవుతున్నది అని మీద్వారా వారినీ అడుగుతున్నాను·

శ్రీ కడియం శ్రీహరి (ఘన్‌పూర్):– అధ్యక్షా 74 లక్షల 72 వేల రూపాయల పిలువగల పుస్తకాలు కొనుగోలుచేసి గ్రంథాలయాలకు సరఫరా చేయాలని నిర్ణయించాము. 35 శాతం డిస్‌కౌంటు తరువాత 48 లక్షల 37 వేల రూపాయల పిలువగల పుస్తకాలు మాత్రమే కొనుగోలు చేశాము. కొనుగోలులో అవకతవకలు జరిగింది అనడంలో వాస్తవంలేదు. "ఈనాడు" పత్రికలో వార్త వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు దీనిపైన వెంటనే విచారణ జరిపించడానికి విజిలెన్సు కమీషన్‌కు అప్పచెప్పారు. విజిలెన్సు కమీషనర్‌యొక్క రిపోర్టు రావలసియున్నది. రిపోర్టు రాగానే తదుపరి చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను. పత్రికలో వార్త రాగానే, సభ్యులు లేవనెత్తక ముందే మేము ఈ సమస్యపైన స్పందించడం జరిగింది. రిపోర్టు రాగానే చర్య గైకొనడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, పేపర్లో రాగానే రెండవ రోజునే క్వశ్చన్ వేయడం జరిగింది. 35 శాతం కమీషన్ ఇచ్చారని చెబుతున్నారు. 70 లక్షల రూపాయల పిలువైన పుస్తకాలు కాబట్టి టెండర్లు పిలవాలి. టెండర్లు పిలిస్తే ఎవరెవరు పాల్గొన్నారు?

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, టెండర్లు పిలవలేదు. పబ్లిషర్సు దగ్గర నుంచి వాళ్ల బ్రోచర్సుకు సంబంధించి సమాచారంతో పుస్తకాలకు సంబంధించిన ధరల పట్టికతో కమీషనర్‌గారికి జాబితాలు ఇచ్చారు. దానిపైన ఎస్. సి. ఇ. ఆర్. టి. సబ్జెక్టు ఎక్స్‌పర్టులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి బ్రోచర్సును అన్నీ ఎగ్జామ్ చేసి వాళ్ల రికమెండేషన్సుతో ఈ కొనుగోలు చేయడం జరిగింది. ఈ వార్త రాగానే ముఖ్యమంత్రిగారు స్పందించి విజిలెన్సు కమీషన్‌కు అప్పచెప్పారు. కమీషనర్‌గారి రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకొంటాము. It is not a commission, it is discount. సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, టెండర్లు ఎందుకు పిలవలేదు? పిలవకుండా ఎట్లా ఇచ్చారు? దీనిపైన ఫ్రిమాఫేసీ కేసు ఉంది. దీని పైన వాళ్లని సస్పెండు చేయాలి. టెండర్లు పిలవనందుకు అధికారుల్ని ఎందుకు సస్పెండు చేయలేదు?

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, టెండర్లు పిలవనందుకే, ఏమైనా అవకతవకలకు పాల్పడ్డారా అనేది తేల్చడానికే విజిలెన్సు కమీషన్ ఎంక్వరీ చేస్తున్నది.

8.40 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:– మంత్రిగారు తమ సమాధానములో రు. 74.72 లక్షల మేరకు ప్రింటింగ్ చేయడానికి డబ్బు కేటాయించాము అన్నారు. అయితే 1994–95 సంవత్సరానికి అంతే కేటాయించారా, ఇంకా ఏమైనా అదనంగా కేటాయించారా? 'ఈనాడు' పత్రికలో వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ వేశారని అన్నారు. పత్రికలలో రాకంటె ముందు మంత్రిగా మీకు ఏమైనా తెలుసా, తెలియదా? అది వచ్చిన తరువాతనే మీరు స్పందించారా? స్పందిస్తే ముఖ్యమంత్రిగారు వేసిన ఎంక్వయిరీ తరువాత దానిలో అవకతవకలు జరిగిన విషయములో ఎంత మంది పైన చర్య తీసుకున్నారు?

శ్రీ కడియం శ్రీహరి:- ప్రతి సంవత్సరం రు. 17 లక్షలు మాత్రమే పుస్తకాల కొనుగోలుకు బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి. అయితే గత సంవత్సరాలలో కొంత డబ్బు సేవింగ్స్ వల్ల ఇవన్నీ రీ-అప్రోప్రియేట్ చేసి రు. 74.72 లక్షల పుస్తకాలను కొనుగోలు చేయాలని నిర్ణయం జరిగింది. దానిలో 35 శాతం అఫీషియల్ డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా రు. 48.37 లక్షలు మాత్రమే పుస్తకాలు కొనుగోలు చేశారు. దానిలో 36 లక్షలు మాత్రము ఇప్పటివరకు పుస్తకాల కొనుగోలు చేశాము. సభ్యులు సూచించినట్లుగా రు.70 లక్షలు కాదు. వారు అన్నట్లుగా 'ఈనాడు' లో వార్త వచ్చిన తరువాతనే మీరు స్పందించారా అన్నారు. అంతకుముందు మేము మొత్తం ఫైల్స్ ఎగ్జామిన్ చేశాము. ఎక్కడా అవకతవకలకు పాల్పడినట్లు తెలియలేదు. వార్త వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించారు, ఈ కొనుగోలులో ఏమైనా అవకతవకలు జరిగాయా అన్నది విజిలెన్స్ కమీషనర్‌కు అప్పచెప్పారు. ఆ రిపోర్టు రాగానే ఏదయినా తప్పు చేసినట్లుగా బయటకు రాగానే సంబంధిత అధికారులపైన చర్య తీసుకోడానికి ఎలాంటి వెనుకంజ వేయము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్రములో ఎక్కడయినా లక్షలాది రూపాయల కొనుగోలుకు సంబంధించిన అంశాల మీద ఖచ్చితముగా టెండర్స్ పిలవాలనేటటువంటి నిబంధన ఉందా, లేదా? ఈ డిస్కౌంట్ అనేది లంచానికి లంచము కాదు ఇది డొనేషన్ అన్నట్లు ఉంది అఫీషియల్ డిస్కౌంట్ అనేది. ఈనాడు పబ్లిషర్స్ సూచించినట్లుగా పుస్తకం మీద రేటు ఎంత? మీరు నెగోషియేషన్స్ చేసిన తరువాత వారు డిస్కౌంట్ ఇచ్చింది ఎంత? ఈ డిస్కౌంట్ పేరిట రు. 70 లక్షలు కాకపోయినా కొన్ని లక్షల రూపాయలు అధికారులు స్వాహా చేశారు. ఈ డిస్కౌంట్ వల్ల మీకు వచ్చిన వేరియేషన్ - దాని ఎమౌంట్ ఎంత?

శ్రీ కడియం శ్రీహరి:- వేరియేషన్ వచ్చి రు. 26 లక్షలు. రు. 74 లక్షలు మొత్తం అయితే ఆఫర్ 35 శాతం డిస్కౌంట్ 48 లక్షలు వచ్చింది. రఫ్‌లీ రు. 26 లక్షల వేరియేషన్ వచ్చింది. ప్రధానంగా ఈ ప్రశ్నలో రెండు పుస్తకాలు - శరత్ సాహిత్యానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 'అనూరాధ', 'తీరని కోరికలు'. ఈ రెండు పుస్తకాలకు కూడా ఒరిజినల్‌గా రు. 8 కాస్ట్ ఉంటే రు. 30 అని చెప్పి ప్రశ్న 'బి' లో ఉంది. నేను విజయ బుక్ హౌస్ టెండర్ తీసుకువచ్చాను. వారు కూడా దానిలో రు. 8 వేశారు. ఈ రు. 8 పైన 35 శాతం డిస్కౌంట్‌లో మాత్రం ఈ పుస్తకాలు కొనుగోలు చేయడం జరిగింది. ప్రశ్నలో మాత్రము రు. 30 లకు కొనుగోలు చేసినట్లుగా ఉన్నది వాస్తవం కాదు. అది విజిలెన్స్ కమీషనర్‌కు అప్పచెప్పడం జరిగింది. ఒకే ఒక్క విషయం పైన, ఈనాడు వార్తలో వచ్చిన దాని మీద ఈ బుక్స్ కొనుగోలులో ఏమైనా అవకతవకలకు పాల్పడినారా అని అప్పచెప్పడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే తప్పు చేసినట్లుగా నిర్ధారణ అయితే సంబంధిత అధికారుల పైన తప్పకుండా చర్య తీసుకుంటాము. ప్రభుత్వం ఎవరిని క్షమించదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక రాష్ట్ర మంత్రిగా చెప్పమని అడిగాను. టెండర్ అనేది తప్పనిసరి. టెండర్ లేకుండా ఈ ట్రాన్సేక్షన్ చట్టబద్ధంగా లేదు. ప్రభుత్వ రూల్స్ ప్రకారంగా టెండర్స్ ఉండాలని ఉన్నాయి. తెలిసి కూడా జరిగింది. విజిలెన్స్‌కు రిఫర్ చేయడం అనేది పెర్సంటేజ్ డిటెయిల్స్ అన్న దాని మీద పేపర్స్‌లో వచ్చింది. అది అగిపోయిందా? లేకపోతే మంత్రిగారు ఇంకో పుస్తకం పేరు చెప్పారు 'తీరని కోరిక' అని. రు. 70 లక్షల వరకు ఇది తినాలనే కోరిక ఉందా? ఈ టెండర్ లేకుండా కొనుగోలు చేయడం నేరం? దీనిపైన సంబంధిత అధికారులను సస్పెండ్ చేశారా? మీ యొక్క రీవిక్షన్ ఏమిటి శాసనసభలో? విజిలెన్స్‌కి దానికి సంబంధం లేదు. They are two separate things.

శ్రీ కడియం శ్రీహరి:- విజిలెన్స్ కమిషనర్ రిపోర్టు వీక్. టెన్ డేస్‌లో వస్తుంది. రాగానే దాని పైన చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- టెండర్ లేకుండా కొనుగోలు చేయడం అనేది సమర్థనీయమేనా?

శ్రీ కడియం శ్రీహరి:- సెంట్రల్ పర్చేజ్ కమిటీని ఒకటి కానిస్టిట్యూట్ చేశారు. అందులో ఎన్.సి.ఆర్.టి. సబ్జక్ట్ ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. వారందరి రికమండేషన్స్ ప్రకారం వారు సూచించినట్లుగా టెక్స్‌టిల్స్‌ని మాత్రం కొనుగోలు చేస్తారు. పబ్లిషర్స్ అందరు టెక్స్‌టిల్స్ సబ్మిట్ చేశారు. ఆ టెక్స్‌టిల్స్‌లో సెలక్ట్ చేసుకొని....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము జవాబును అర్థం చేసుకోలేని అసమర్థులం కాము. చట్టబద్ధంగా ప్రభుత్వ రూల్స్ ప్రకారంగా టెండర్ లేకుండా ఇటువంటి కొనుగోలు చేయవచ్చా?

శ్రీ కడియం శ్రీహరి:- టెండర్స్ పిలిచి మాత్రమే కొనుగోలు చేయాలి. దానిలో టెండర్స్ పిలవబడలేదు...

Sri Ch. Vidyasagara Rao:- Sir, we have to be satisfied with only one answer, that is with regard to tenders.

(ఇంటరప్షన్స్)

శ్రీ కడియం శ్రీహరి:- ఆ వివరాలలోకి వెళ్లడానికి మాత్రమే ఇప్పుడు మేము కమిషన్ వేశాము. ఆ కమిషన్ రిపోర్టు రాగానే ఏక్షన్ తీసుకుంటాము. వెనుకడుగు వేసే ప్రశ్న లేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- (turning to Sri Ch. Vidyasagara Rao) Your question has been already answered.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది 'ఈనాడు' పేపర్లో కూడా రావడం జరిగింది. రు.8ల పుస్తకానికి రు. 30 లు రేటు ఫిక్స్ చేశారు. అది వచ్చాక, క్వశ్చన్ వేసిన తరువాత దాని రేటు తగ్గించారా? మినిస్టర్‌గారు లేదంటున్నారు. కావాలంటే 'ఈనాడు' ప్రెస్ కటింగ్ మీకు పంపిస్తాను. మీరు చూడండి. మంత్రిగారు హౌస్‌ని తప్పుదారి పట్టిస్తున్నారు. డిటెయిల్స్ ఉన్నాయి. మేము ఫస్ట్‌ని అడగడం జరిగింది. రు.75 లక్షల విలువైన పుస్తకాలను పర్‌చేజ్ చేయాలన్నప్పుడు టెండర్స్ పిలవాలెనా, లేదా? మినిస్టర్‌గారు విజిలెన్స్ రిపోర్టు రావాలి అంటున్నారు. ఎప్పుడైతే టెండర్స్ పిలవకుండా అధికారి కొనుగోలు చేశారో, ఆ తప్పు చేసిన అధికారిని ఎందుకు సస్పెండ్ చేయరు? వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ ప్రభుత్వంలో ఇదే పద్ధతి ఉంది. ఎక్సెస్‌కి పిలుస్తున్నారు. మేము తప్పు పట్టిన తరువాత వారి మీద వర్య తీసుకోవడం లేదు. అది కాన్సిల్ చేస్తాము అంటున్నారు. టెండర్స్ పిలవకుండా చేసిన దానిలో ఇందులో లక్షలాది రూపాయలు అవకతవకలు జరిగాయి. ఎవరైతే అధికారులు ఉన్నారో, లంచము తిన్నారో వారిని వెంటనే సస్పెండ్ చేయాలి.

(స్పీకర్‌గారికి పేపర్ కటింగ్ పంపించారు)

శ్రీ కడియం శ్రీహరి:- వార్త వచ్చిన తరువాత పుస్తకాల ధర తగ్గించిన మాట వాస్తవం కాదు. వారి దగ్గర ఏమైనా సమాచారం ఉంటే సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. వార్త వచ్చిన తరువాత పుస్తకాల ధర తగ్గించారు అనే విషయములో మీ దగ్గర సమాచారం ఉన్నట్టయితే ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్:- సుమారు రు. 70 లక్షల విలువైన పుస్తకాలు ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో కొనుగోలు జరిగింది. దానిలో మంత్రిగారు జవాబు ఇస్తూ

"that books worth about Rs. 48.37 lakhs were purchased at an official discount of 35% for supply of books to community halls."....

అని చెప్పి చెప్పడం జరిగింది. మళ్లీ దానికి మేము ఎలాంటి టెండర్స్ పిలవలేదు, నామినేషన్ బేసిస్ మీద చేశామని చెప్పారు. మళ్లీ మంత్రిగారు విజయ బుక్ హౌస్ పేరు చెపుతూ వారు ఇచ్చిన టెండర్ ప్రకారంగా సుమారు రు. 8 ల పుస్తకం రు. 30 కి అమ్మారని చెపుతున్నారు. టెండర్ పిలవ లేదని చెపుతున్నారు, మళ్లా ఏదో ఒక పుస్తకం లిస్టు గురించి చెపుతున్నారు మంత్రిగారు. వేరే డిపార్ట్‌మెంట్స్‌లో, చాలా ఇంపార్టెంట్ సివిల్

ఎమినిటీస్ కలిగిన మున్సిపల్ కార్పొరేషన్స్‌లో కూడా రు. 2 లక్షలు దాటితే నామినేషన్ మీద ఇవ్వడం లేదు. కాని ఈరోజు సుమారుగా రు. 48 లక్షల వీలువైన వాటికి నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. దీనిలో అధికారులు టెండర్స్ పిలవకుండా ఇంత పెద్ద ఎత్తున డబ్బు మిస్‌యూజ్ చేసిన అధికారిని ఏమి చేసింది? మంత్రిగారు ఏమి చేస్తున్నారు? పత్రికలలో వచ్చిన తరువాత కనుపిప్పుగా ఉంటే ప్రతి ఒకటీ ఇదే రకంగా దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది వీరి పని ఏ అధికారుల్నైతే టెండర్స్‌ను పిలవకుండా పుస్తకాలను కొనుగోలుచేశారో ఆ అధికారులపై ప్రభుత్వం ఏ చర్య తీసుకొంటుందో మంత్రిగారు చెప్పాలని అడుగుతున్నాను. 8.50 ఉ.

Mr. Speaker:- Earlier it has already been demanded. Please take your seat..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, 8 రూపాయలు వీలువచేయని బుక్స్‌కు ఆ ధర నిర్ణయించి 35 పర్సెంట్ కమీషన్ ఇచ్చారు. అవి 3, 4 రూపాయల వీలువ కూడా చేయవు. వాటి పేజీలుగానీ, సైజ్‌గానీ చూస్తే ఇది మీకే అర్థమవుతుంది. 4 రూపాయల వీలువకూడా చేయని పుస్తకానికి 8 రూపాయలు ఫిక్స్‌చేసి 35 పర్సెంట్ కమీషన్ ఇచ్చారు. ఆసలు ఆ రకంగా చేసిన ఆఫీసర్ ఎవరు? ఆ ఆఫీసర్‌పై ఏం చర్య తీసుకొన్నారు? ఈ రెండు విషయాలు కేటగిరికల్‌గా చెప్పాలి. ఆ ఆఫీసరు మీ అనుమతితోనే ఈ పనిచేశారా లేక మీ అనుమతి లేకుండా చేశారా?

శ్రీ కడియం శ్రీహరి:- ఈ బుక్స్ కొనుగోలుకు సెప్టెంబరు 1995లో నిర్ణయం జరిగింది...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మిమ్మల్ని అనడంలేదు. అనాడు వున్న మంత్రిగారి అనుమతితోనే ఆఫీసరు ఆ పని చేశారా? అందుకు భాధ్యుడ్నైన ఆఫీసరు ఎవరు అనేది ఇక్కడ ప్రశ్న.

శ్రీ కడియం శ్రీహరి:- 1994 సెప్టెంబరులో ఈ పుస్తకాలు కొనుగోలు చేయాలని నిర్ణయం జరిగింది. పుస్తకాల కొనుగోలుకు 1994 సెప్టెంబరులో కమిటీని కానిస్టిట్యూట్ చేశారు, అందులో ఎస్.సి.ఇ.ఆర్.టి సంబంధించినవారు, శరత్ సాహిత్యానికి సంబంధించిన సబ్జక్ట్ ఎక్స్‌పర్ట్‌ను చెప్పిన టైటిల్స్ మాత్రమే కొనుగోలుచేయడం జరిగింది. వారు అన్నట్లు 74 లక్షల రూపాయల వీలువైన పుస్తకాలను కొనలేదు, 36 లక్షల రూపాయల వీలువైన పుస్తకాలను మాత్రమే కొన్నాం. బేసికల్‌గా 35 పర్సెంట్ డిస్కౌంట్ తీసుకొన్నాం. అయితే టెండర్స్‌ను పిలవకుండా కొనుగోలు చేయడమనేది అవకతవకలుగానే ప్రభుత్వం భావించింది కాబట్టి విజిలెన్స్ కమిషన్‌కు దానిని రెఫర్ చేయడం జరిగింది. విజిలెన్స్ కమిషన్‌నుంచి రిపోర్టు రాగానే వెంటనే దానిపై చర్య తీసుకొంటాం. ఎవర్నైనా సరే తప్పులకు పాలపడితే వారిని వదలిపెట్టేది లేదు. మా ప్రభుత్వం ఎవరినీ క్షమించడానికి సిద్ధంగా లేదు.

Mr. Speaker:- When will you get the report?

Sri Kadiam Srihari:- Sir, within 15 days I will get the report and place it before the House.

(Interruptions from Sarvasri N. Raghava Reddy, B. Bal Reddy, P. Janardhan Reddy)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సెప్టెంబరు 1994లో కమిటీని వేశారు, డిసెంబరులో గవర్నమెంట్ మారింది, గవర్నమెంట్ మారిన తరువాత వెంటనే దానిని అపుచేయవలసి వుండింది కదా? కాని అపుచేయలేదు.

మిస్టర్ స్పీకర్:- అవన్నీ చేయలేదు గనకే ఇప్పుడు ఈ క్వశ్చన్ వచ్చింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 4 రూపాయల పుస్తకానికి 8 రూపాయల ధర నిర్ణయించి 35 పర్సెంట్ డిస్కౌంట్ ఇచ్చినట్టు స్పష్టంగా కనపడుతుంటే మీరు చర్య తీసుకోనేందుకు ఎందుకు వెనుకాడుతున్నారో చెప్పండి...

మిస్టర్ స్పీకర్:- 15 రోజుల్లో రిపోర్టు పెడతామంటున్నారు, అప్పటికి అసెంబ్లీ వుంటుంది కాబట్టి మళ్లీ రెయిజ్ చేయవచ్చుకదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, 35 పర్సెంట్ డిస్కౌంట్ అంటున్నారు కాని అనేక గ్రంథాలయాలలో పనిచేసే అధికారులు 50 పర్సెంట్‌వరకు కూడా డిస్కౌంట్ పొంది డబ్బు సేవ్ చేస్తుంటే అలాంటి అధికారులపై చర్య తీసుకొంటున్నారు. ఇక ఈ వ్యవహారాన్ని విజిలెన్స్ కమిషన్‌కు రెఫర్ చేశాము, 15 రోజులలో రిపోర్టు తెప్పిస్తామంటున్నారు. అసలు విజిలెన్స్ కమిషన్‌కు ఎప్పుడు రెఫర్ చేశారు? ఇక ఇంకొక విషయం ఏమిటంటే రాష్ట్రంలోని అనేక లైబ్రరీలలో లైబ్రరీ అధికారులు 35 పర్సెంటే కాదు 50 పర్సెంట్‌వరకు కూడా డిస్కౌంట్ తీసుకొని తద్వారా ఆదేచేసిన డబ్బుతో అదనంగా వేలాది రూపాయల విలువైన పుస్తకాలను కొనుగోలుచేస్తుంటే అలాంటి వారిని హరాస్ చేస్తున్నారు. అయితే ఎవర్నైతే అవినీతికి పాల్పడుతున్నారో అలాంటి వారికి ప్రమోషన్స్ ఇస్తున్నారు. మంచి అధికారులను హరాస్ చేయడం మానుకొంటారా లేదా?

శ్రీ కడియం శ్రీహరి:- సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన కొనుగోళ్లలో అవినీతికి, అక్రమాలకు తావుండకూడదనే ఉద్దేశంతో నేను ప్రభుత్వం తరపున ఫిబ్రవరి 1996లో ఒక సెంట్రల్ పర్చేస్ కమిటీని ఏర్పాటుచేశాను...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు ఇప్పుడేంచేశానేది కాదు...

శ్రీ కడియం శ్రీహరి:- కమిషనర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ ట్రయిబల్ వెల్ఫేర్, సెక్రెటరి, ఎ.పి. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీనే కాకుండా ఇండస్ట్రీస్‌నుంచి ఒక రిప్రజెంటేటివ్‌ను తీసుకొని నలుగురు ఐ.ఏ.ఎస్. అధికారులతో ఒక సెంట్రల్ పర్చేస్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. నేను గైడ్‌లైన్స్ ఇచ్చాను....

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఇప్పుడు ఏం చేస్తున్నారని అడగలేదు, అడిగిన దానికి జవాబు చెప్పండి...

శ్రీ కడియం శ్రీహరి:- 15 రోజులలో రిపోర్టు మీముందు ఉంచుతాను, రిపోర్టు వచ్చిన తరువాత దానిని పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుంది...

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రండి, సమాధానం వివరంగా వచ్చేటట్టు చూస్తే సభ సమయం వృధా కాదు. క్లారిఫికేషన్ సరిగా వచ్చేటట్టు చూడండి, మీరు చొరవ తీసుకొంటే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

(Interruptions)

Mr. Speaker:- I have given 25 minutes.. The Minister said that he will get the report within fifteen days.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధికారి ఎవరు అంటే చెప్పరు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, దళిత విద్యార్థులకోసం 1994 సెప్టెంబరులో అప్పటికి ప్రభుత్వం 70 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. పుస్తకాల కొనుగోలుకు డబ్బు శాంక్షన్‌చేసిన తరువాత సిబంధనల ప్రకారం ఎందుకు వ్యవహరించలేదు, ఎవరు దీనికి బాధ్యులు? టెండర్స్‌ను పిలవకుండా ఈ బుక్స్‌ను ఎప్పుడు పర్చేస్ చేశారు? ఆ రకంగా పర్చేస్ చేసినట్టు మీకు తెలియదా? ఎందుకు మీరు కేన్సిల్ చేయలేదు? ఇప్పుడు నలుగురు ఐ.ఏ.ఎస్. అధికారులతో కమిటీని వేశామంటున్నారు. ఎవర్నైనా కాని అసలు టెండర్స్‌ను పిలవకుండా బుక్స్‌ను కొనుగోలు చేయవచ్చా?

Mr. Speaker:- That is a different matter..

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- టెండర్స్ పిలవాలా లేదా? టెండర్స్ పిలవకుండా బుక్స్ పర్చేస్ చేసినవారిపై చర్య తీసుకొంటారా లేదా? వెంటనే వారిని సస్పెండ్ చేయమనండి...

మిస్టర్ స్పీకర్:- సమాధానం చెప్పారు కదా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– 94 సెప్టెంబరులో పుస్తకాల కొనుగోలుకు నిర్ణయం చేశారన్నారు. ఎప్పుడైనా కానివ్వండి అసలు టెండర్స్‌కు పిలవకుండా ఈ పనిచేసినందుకు చర్య తీసుకొంటారా లేదా దయచేసి చెప్పమనండి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, పుస్తకాల కొనుగోలుకు సంబంధించి ఒక కమిటీని ఏర్పాటుచేశామన్నారు, ఆ కమిటీ మీద మాకు నమ్మకం లేదు. విజిలెన్స్ వారి నుంచి రిపోర్టు రావాలన్నారు, వారిని ఎంక్వయిరీ చేయమని ఎప్పుడు ఆర్డర్ ఇచ్చారు? అంతేకాకుండా శాసనసభ నడుస్తున్నప్పుడు ఈ వ్యవహారంలో జవాబు ఇవ్వవలసిన పరిస్థితి వస్తే ఇంతవరకూ విజిలెన్స్ నుంచి రిపోర్టు రాలేదంటే మాకు వారిమీద నమ్మకం లేదు. మాకు మంత్రిగారి మీద నమ్మకం ఉంది. భవిష్యత్తులో మీరు ఏమీ రిఫామ్స్ చేయబోతున్నారనేది మాకు అవసరం లేదు. మేము అడిగేది టెండర్స్ లేకుండా లక్షలాది రూపాయల పిలుపెన పుస్తకాలను కొనుగోలుచేస్తే నేరం అనేది సుస్పష్టంగా కనపడుతుంటే మీరు తీసుకొన్న చర్య ఏమిటి? లంచాలు వగ్రా వేరుగా వుంటాయి. కాని బేసికల్‌గా ఇన్ని లక్షల రూపాయల వ్యవహారాన్ని టెండర్స్‌ను పిలవకుండా నెగోషియేషన్స్ ద్వారా సెటిల్ చేయడం పొరపాటు కదా, అలాంటప్పుడు మీరు తీసుకొన్న చర్య ఏమిటి?

Mr. Speaker:– Already half an hour is over. He has answered to some extent except relief...

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఒక సబ్మిషన్. టెండను దృష్టిలో పెట్టుకొని ఒక సబ్మిషన్ చేయదలచుకొన్నాను. ఈ పుస్తకం పిలువ 3 రూపాయలు ఉంటే 8 రూపాయల ధర నిర్ణయించడంలోనే అవకతవకలు కనపడుతున్నాయి. ఏదిఏమైనా ఇందులో అవకతవకలు జరిగివుంటే శాసన సభలో చర్చించడం కోసం రిపోర్టును 15 రోజులలో సబ్మిట్ చేస్తామని కాకుండా వారం రోజులలో సభముందు పెడితే బాగుంటుంది. అవిశ్వ విషయాలు చర్చించవచ్చు, మనం టెండను సేవ్ చేయవచ్చు.

శ్రీ కడియం శ్రీహరి:– దీనికి బాధ్యులెవరో, అవకతవకలు ఏవిధంగా జరిగాయో నిర్ధారించడానికి విజిలెన్స్ కమీషన్‌కు ఇచ్చాం. 15 రోజులలో రిపోర్టు తీసుకొని అవకతవకలకు పాల్పడ్డవారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

9.00 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– ఎప్పుడు పిలిచారు? అధ్యక్షా, మీరు మా రెస్యూకి రావాలి.

మిస్టర్ స్పీకర్:– 15 రోజులలో రిపోర్టు ఇస్తామని అన్నారు కదా. వెయిట్ చెయ్యండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎప్పుడు ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్:– చెప్పారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇన్ని రోజుల నుంచి కూడా రాలేదు కదా? టర్న్స్ ఆఫ్ రిఫరెన్స్ చదవమనండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, విజిలెన్స్ కమిషన్ వేరు. పద్ధతిని పాటించనందుకు ఏం చర్య తీసుకున్నారు? మంత్రిగారు తీసుకోవాలి కదా? ఇన్ని తప్పులు జరుగుతుంటే, ఇంత కరప్షన్ జరుగుతుంటే ఈ ప్రభుత్వంలో చర్య తీసుకోకపోతే ఎట్లా?

(అధికార పార్టీ నుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– (శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిని ఉద్దేశించి) మీ టైంలోనే ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆ వివరాలన్నీ టేబుల్ మీద పెట్టండి. ఎవరయినా కానీ యాక్షన్ తీసుకోవాలి కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– పర్చేజ్, పర్సంటేజ్, డిస్కౌంట్ విషయాలలో ఇర్రెగ్యులారిటీస్ పైన విజిలెన్స్ కమీషన్‌కు ఇచ్చారు. టర్న్స్ ఆఫ్ రెఫరెన్స్‌లేమిటి? చదివి వినిపించమనండి. అసలు ఈ రకంగా ఇవ్వడమే పొరపాటు. ముఖ్యమంత్రిగారు చిన్న వర్క్స్ కోసమే రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నామని శాసనసభలో చెప్పారు. ఈ విషయంలో జరిగిన పొరపాటుకు ఏం చర్య తీసుకుంటున్నారు?

శ్రీ కడియం శ్రీహరి:– రిపోర్టు రాగానే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వాట్ ఈజ్ దిస్?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నో సర్. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

మిస్టర్ స్పీకర్:– రిపోర్టు ఇచ్చిన తరువాత చర్య తీసుకుంటామన్నారు. అది అన్‌రికార్డ్ టైం సేవ్ చేద్దాము. కావాలంటే మీరు మరొక ఫార్మ్‌లో రండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, శాసన సభలో ప్రశ్న వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే అరగంట అయింది. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- శాసన సభలో ప్రశ్న వచ్చిన తరువాత మళ్ళీ వెయిట్ చెయ్యడం ఏమిటి? నేరం తెలిసిపోయింది. విజిలెన్స్ కమిటీ గురించి మరిచిపోండి. ఒక మంత్రిగా నేరం చేసిన అధికారిపై నిర్ణయం తీసుకోకపోతే, చర్య తీసుకోకపోతే ఎట్లా? విజిలెన్స్ కమిటీ గురించి ఎందుకు వెయిట్‌చెయ్యాలి? సంబంధిత అధికారులు అన్సర్‌తో రెడీ కావాలి. దీనిని బట్టి మీ ప్రభుత్వం యొక్క ఫంక్షనింగ్ చాలా స్పష్టంగా తెలుస్తోంది. సంబంధిత అధికారి రిపోర్టుతో మంత్రిగారి ఛేంబర్‌లో ఉండాలి. వారిని బ్రీఫ్ చెయ్యాలి. పొరపాటు జరిగింది. కనుక మంత్రిగారు వెంటనే చర్య తీసుకోవాలి.

Sri Kadiam Srihari:- To fix the responsibility we have referred the matter to the Vigilance Commission. Within 15 days we will try to get the report and then take action against the erring officials. We are not going to spare any erring officials.

మిస్టర్ స్పీకర్:- నెక్స్ట్ క్వశ్చన్ సర్....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇదెట్లా సర్? కంటికి కనిపిస్తోంది. టెండర్ పిలవకుండా చేశారు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఎట్లా ఇస్తారు?....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Nagender, your leader is on his legs. Why are you speaking to other persons? మీరు అడిగారు. అయన చెప్పారు. ఆల్‌రెడీ అరగంట అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- టెండర్స్ పిలవకుండా బుక్స్ కొనుగోలు చేశారు. ఆ అధికారిని ఈ ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందా? చెప్పమనండి. ఊరుకుంటాము.

శ్రీ కడియం శ్రీహరి:- అవినీతికి, అవకతవకలకు పాల్పడిన ఏ అధికారినీ క్షమించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఎవరినీ షీల్డ్ చేసే ఉద్దేశం లేదు. రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసేందుకు విజిలెన్స్ కమిటీకి ఇచ్చాము. 15 రోజులలో రిపోర్టు తెప్పించి, ఎంత పెద్ద ఆఫీసర్ అయినా సరే కఠినంగా చర్య తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- వెంటనే సస్పెండ్ చెయ్యండి. టెండర్ పిలవకుండా పుస్తకాలు కొనుగోలు చేసిన అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యండి. తరువాత నిరూపించుకోమని చెప్పండి.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- ఇంత కుంభకోణం జరిగింది. టెండర్స్ పిలవకుండా ఇచ్చారు. ప్రభుత్వం చిత్తశుద్ధి ఏమిటి?

Mr. Speaker:- Please understand the point. He has replied sufficiently. He has replied all the questions. Already 35 minutes are over. Do you mean other members have to forego the questions?

(Interruptions)

You have got other course of action. I cannot help. If the answer is not satisfactory, you can have other course of action.

(Interruptions)

You have to observe time also.

Sri K. Bapi Raju (Attili):- Sir, I will not swallow the time of the House. Straightaway I will ask the Hon'ble Minister..

Mr. Speaker:- That has been asked. Minister has replied also.

శ్రీ కె. బాపిరాజు:- ముఖ్యమంత్రిగారు నిన్న చెప్పారు. నామినేషన్ మీద రు.5 లక్షల వరకూ పని చేయించడానికి యూక్ అమలు పరిచే, అవకాశం ఇవ్వదలచుకున్నారు లక్షలాది రూపాయలు ఈ విధంగా చెయ్యడం వల్ల మంత్రిగారు తీసుకునే చర్య ఏమిటో వారు స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఎంక్వయిరీ కమిషన్‌కి ఇచ్చామన్నారు. Sir, it is very unfair...

Mr. Speaker:- That has already been asked and answered..

శ్రీ కడియం శ్రీహరి:- ఎవరు బాధ్యులో నిర్ధారించడానికి విజిలెన్స్‌కి ఇచ్చాము. రిపోర్టు రాగానే చర్య తీసుకుంటానని పదేపదే చెప్పాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- ఎవరు ఆ రకంగా ఇచ్చారో వారి మీద తీసుకోవచ్చు కదా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నెక్స్టు క్వశ్చన్. మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్.

రైతులకు నష్టపరిహారం

*2398- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగర్ రావు:- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలోని కోజనకొత్తు గ్రామంనుండి ఇబ్రహింపట్నం మండలం వరకు వేసిన రోడ్డు నిమిత్తం సేకరించిన భూముల రైతులకు ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారాన్ని చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) ఆయకట్టు ప్రాంత అభివృద్ధి అధికారులు ఆ రోడ్డు పనిని చేపట్టిన విషయం, ఆ మొత్తాన్ని డిపాజిట్ చేసినప్పటికీ దానిని ఇంతవరకు రైతులకు బట్వాడా చేయని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, చెల్లింపు చేయకపోవడానికి గత కారణములేమి; ఎప్పటిలోగా దానిని చెల్లిస్తారు?

భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (డా।। కోడెల శివప్రసాద రావు):- (అ), (ఆ) మెరుగుదల కోసం ఈ రోడ్డు పనులను ఆయకట్టు అభివృద్ధి (రోడ్లు, భవనాలు) శాఖ చేపట్టింది. ప్రత్యేకంగా ఈ రోడ్డు కోసం భూమి సేకరణ నిమిత్తం జగిత్యాల సబ్ కలెక్టరు వద్ద రూ. 5,40,360లను డిపాజిటు చేయడమయింది.

(ఇ) ఇబ్రహింపట్నం గ్రామంలోని సర్వే నెంబర్లు 35,63,64 లలో భూములకు, అంటే ప్రతిపాదిత రోడ్డులో 1.320 కి.మీ. నుండి 1.650 కి.మీ. వరకు గత భూములకు సంబంధించి రెవిన్యూశాఖ నిర్ణయించిన భూముల రేటు విషయంలోను, సేకరించదలచిన భూమి విస్తీర్ణం విషయంలోను వివాదం వుంది. కాబట్టి, భూసేకరణ ప్రక్రియకు అటంకం ఏర్పడింది. ఈ లోగా ప్రచురించిన డి.ఎస్. రద్దయింది.

జగిత్యాలలోని సబ్-కలెక్టరుకు తాజాగా భూసేకరణ నిమిత్తం దరఖాస్తును పంపించడం జరిగింది. భూమి సేకరణను ఖరారు చేయగానే, భూమి స్వంతదారులకు నష్టపరిహారాన్ని చెల్లించవచ్చును.

9.10 ఉ. శ్రీ సివాచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఇది నా నియోజక వర్గంలో ఉన్న చిన్న రోడ్డు. ఈ అంశం నన్ను గెలిపించినప్పటి నుంచీ అంటే శ్రీ ఐర్మన్ నుంచి ఉంది. అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ లేక, అధికారులలో సర్వేన అవగాహన లేక, ఇంత చిన్న సమస్యను పరిష్కారం చెయ్యలేకపోతున్నాము. డిపాజిట్ చేసిన డేట్ ఏమిటి? వివాదం అనేది రైతుల మధ్య లేదు. రెవిన్యూ అధికారుల మధ్య వివాదం లేనప్పుడు వెంటనే డబ్బు ఎందుకు ఇవ్వరు? మన డిపాజిట్ ఉంది. సంబంధిత అధికారుల మధ్య వివాదం ఉంది. అది పరిష్కారం చెయ్యలేక, ఇచ్చిన డిఎన్‌పబ్లికేషన్ ల్యాప్స్ అయింది. స్పెసిఫిక్ డేట్ నిర్ణయించి, ఆ డేట్ లోగా డబ్బు ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

డా|| కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ వివాదం చాలా చిన్నది. దీనిలో గల డబ్బు మొత్తం కూడా చాలా తక్కువే. అందులో చిన్న సాంకేతికమైన చిన్న విషయంలో వేసే రోడ్డు ఇబ్రహింపట్నం నుంచి కొండపకొట్టూరు వరకూ ఎల్వైన్‌మెంట్‌లో చిన్న వివాదం ఉంది. ఎక్సటెండ్ ఆఫ్ రోడ్ విషయంలో కొంత వివాదం ఉంది. ఇందులో చాలా భాగం మళ్ళించి పంచాయతీ రాజ్ రోడ్డులో కలిపివేయాలి. 1995లో ఆర్. అండ్ బీకి మెయిన్‌టినెన్స్ కోసం ఇచ్చాము. 1993లోనే దీనికి కావలసిన డబ్బు రైతులకు ఇచ్చేది డిపాజిట్ పెట్టారు. డిఎన్ ఇచ్చారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో కొంత జాప్యం జరిగింది వాస్తవమే. 2 సంవత్సరాలకు మించి డిఎన్ ఉండదు కనుక ల్యాప్స్ అయింది. ఫ్రెష్ డిఎన్‌కి పెట్టాలి. మే, 1996లో రిక్విజిషన్ వెళ్ళింది. ఫ్రెష్ డిఎన్ ఇవ్వాలి. అది ఇష్యూ చేసి, వివరాలు రాగానే కాంపెన్‌షన్ చెల్లిస్తాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- పది సంవత్సరాలు పడుతుందా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- దశాబ్దం నుంచీ పెండింగులో ఉంది. రైతులు ల్యాండ్ ఇచ్చిన తరువాత, ఎక్విజిషన్ చేసిన తరువాత వారికి చెల్లించాలి. రూ. 5,40,360 మాత్రమే. ఇంత చిన్న మొత్తం ఇవ్వకపోవడం వల్ల ఈ పది సంవత్సరాలలో రేటు పెరుగుతోంది. దీనికి కారణం ఎవరు? రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు. రైతుల నుండి కానీ ప్రజల నుండి కానీ తీసుకున్న ల్యాండ్‌కి ప్రభుత్వం వెంటనే ఇవ్వడం లేదు. కొన్ని సంవత్సరాలు పడుతోంది. రెవెన్యూ వారు ఎక్విజిషన్ చెయ్యగానే వెంటనే ఇవ్వాలి. పనులు త్వరగా అయేట్లు చూడాలి. ఎందుకు చర్య తీసుకోరు?

డా|| కోడెల శివప్రసాద రావు:- గౌరవ సభ్యులకు ముందే చెప్పాను. చిన్న డిస్‌ప్యూట్ వల్ల జరిగింది.

శ్రీ సివాచ్. విద్యాసాగర రావు:- డిస్‌ప్యూట్ లేదు.

డా|| కోడెల శివప్రసాద రావు:- ఉంది. ఎల్వైన్‌మెంట్‌లో వివాదం వల్ల వచ్చింది.

Mr. Speaker:- Minister Garu, make the officials sit together and finalise the issue.

డా।। కోడెల శివప్రసాద రావు:- ఎఫెక్ట్ చేసినప్పటి నుంచి ఏడ్డితోసహా చెల్లిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తమరు పరిశీలించాలి. 10 సంవత్సరాలయింది. ఎంత విస్తీర్ణం తీసుకోవాలి అనేది వివాదం. అది కూడా అధికారుల మధ్య. పని వీలువ పెరిగింది. అధికారులు బాధ్యులు. ఒక రోజు మాట్లాడితే అయిపోతుంది. 5 ఎకరాలు కావాలా, 3 ఎకరాలు కావాలా అనేదానికి ఇప్పటికి 10 సంవత్సరాలు అయింది. ప్రజల డబ్బు ఎంత నష్టం అయింది.

డా।। కోడెల శివప్రసాదరావు:- 8 సంవత్సరాలకు పైగా అయింది. అలస్యం అయిన మాట వాస్తవమే. సంబంధిత అధికారులను విచారించి, కారణాలు తెలుసుకుని దోషులపై చర్య తీసుకునే ప్రయత్నం చేస్తాము. వడ్డితో సహా చెల్లిస్తాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- మీరు కాదు ఇచ్చేది. ఆ అధికారుల జీతం నుంచి చెల్లించాలి.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తే 80 శాతం ముందే చెల్లించాలనే నిబంధన ఉంది. అది కూడా గమనించలేదు.

మిస్టర్ స్పీకర్:- డిఎన్ అయితే ఇస్తారు.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అంతా అయింది. రోడ్డును ప్రభుత్వం వ్యాడోవర్ చేసే ముందు 80 శాతం ఇవ్వాలి. తరువాత 20 శాతం ఇవ్వాలి. మీ ఛేంబర్‌లో సంబంధిత అధికారులను సమావేశపరచి, ఒక డేట్ పెట్టండి. శాసనసభ్యుడిగా నాకు అవమానంగా ఉంది. ఈ ప్రభుత్వంలో మంత్రులు, సంబంధిత అధికారులు ఈ విధంగా డిలే చేస్తే అడ్మినిస్ట్రేషన్ ఏముందని? మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టండి. నా సియోజకవర్గానికి వామీ ఇవ్వండి.

డా।। కోడెల శివప్రసాదరావు:- 80 శాతం చెల్లించాలన్నది ఇటీవల వచ్చిన చట్టం. ఏదేమయినా అలస్యం జరిగింది. అందుకు విచారిస్తున్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి కాంపెన్‌సేషన్ ఇచ్చే దానిలో శ్రద్ధ తీసుకుంటాను.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టించండి.

 (జవాబు లేదు)

రాష్ట్రంలో యువతులను మోసగించుట

73-

*1207- సర్వశ్రీ ముక్కు కాశిరెడ్డి (కనిగిరి), జొన్న సూర్యనారాయణ (కదిరి), పి. కేశవ్ (ఉరవకొండ):- హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విదేశాలలో ఉద్యోగలిప్పిస్తామనే పేరుతో రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్, వాటి పరిసర ప్రాంతాలలో అనేకమంది యువతులను ధనరూపేణా మోసగించడమే కాకుండా, వారిని వ్యభిచార వృత్తిలోకి దింపుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) అయినచో, అట్టి చర్యలను నివారించుటకు తీసుకున్న చర్యలేమి?

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) అవునండి. ఇటువంటి రెండు కేసులు నెల్లూరు జిల్లాలో జరిగినట్లు తెలియవచ్చింది. నోమశిల పోలీసు స్టేషనులో క్రయిం నెం. 13/95 గాను, కావలి 1వ టౌను పోలీసు స్టేషనులో క్రయిం నెం.72/95 గాను ఆ కేసులను రిజిస్టరు చేయడమయింది. ఇంత నగరాలలో ఇటువంటి సంఘటనలు జరిగినట్లు తెలియరాలేదు.

(ఆ) ఇటువంటి కేసులను అరికట్టే విషయమై, ఇటువంటి నేరాలను అరికట్టేందుకు అట్టి మోసాల గురించి ప్రజలకు తెలియ చెప్పేందుకు వారి వారి ప్రాంతాలలో నిఘా ఉంచాలని పోలీసు సూపరింటెండెంట్లందరినీ, ఇతర అధికారులను ఆదేశించి అప్రమత్తం చేయడమయింది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు. చీటింగ్ చేస్తున్న వారిని చాలా మందిని చూస్తున్నాము. మ్యానర్ గర్ల్స్‌ను పెళ్ళి పేరుతో డబ్బు ఆశ చూపి ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లడం, తిరిగి ఆ పిల్లలు వెనక్కి వచ్చిన సంఘటనలు చూస్తున్నాము. ఒక ప్రత్యేక న్యాయ విభాగాన్ని వెయ్యాలి. ఇంత నగరాలలో రోజూ వార్తలలో ఇటువంటివి వస్తున్నాయి కనుక ఒక మహిళా అధికారిని పెట్టి, ఇటువంటివి తిరిగి కాకుండా చెయ్యడానికి, ఎడ్యుకేట్ చెయ్యడానికి, మోసపోవద్దని చెప్పడానికి, పబ్లిసిటీ ద్వారా కార్యక్రమం చేపట్టాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యుల సలహా మేరకు తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- ఇంత నగరాలలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా యువతులతో పాటు అమాయకులైన బాలికలను కూడా ఈ రకమైన

రీతిలో విక్రయించడం జరుగుతోంది. సులభమైన శిక్షలు మాత్రమే ఉన్నాయి కనుక ఈ నేరాలు ఎక్కువవుతున్నాయి. ఇటువంటి అనాగరిక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై తేలికైన, కఠినమైన చర్యలు తీసుకునేలా చట్టం మార్చే ప్రయత్నం చేస్తారా? ఇటీవల విజయవాడలో ఇద్దరు బాలికలను ఢిల్లీకి తరలించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారి మీద కఠిన చర్య తీసుకోవాలి. మనోధైర్యాన్ని కల్పించడానికి, ఇటువంటివి పునరావృతం కాకుండా చర్య తీసుకుంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇతర దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారు కొందరు. ఇక్కడ కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామని చేస్తున్న సంఘటనలున్నాయి. వాటి మీద కేసు రిజిస్టర్ చేస్తున్నాము. తగు చర్యలు తీసుకుంటున్నాము. మా దృష్టికి వస్తే తప్పకుండా వారిని వదిలేది లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఇంట నగరాలలో పరిసర ప్రాంతాల నుంచి వచ్చి యువతులను మోసం చేసి తీసుకుపోతున్నారు. కొందరు అత్యాచారాలను గురి అయి, తిరిగి విదేశాల నుంచి వచ్చి ఇక్కడ రిపోర్టు ఇచ్చారు. అటువంటి వారు ఎందరు? వివరాలు ఇస్తారా? చిన్న పిల్లలను కూడా తీసుకువెడుతున్నారు. ఆ వివరాలతో పాటు, ఇక ముందు జరగకుండా తీసుకునే చర్యలేమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రెండు కేసులు నెల్లూరులో రిపోర్టు అయినాయి. తగు చర్యలు తీసుకున్నాము. వారడిగిన వివరాలు లేవు. వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– ముఖ్యంగా బాలికలకు, స్త్రీలకు సంబంధించి ఇంట నగరాలలో స్పెసిఫిక్‌గా చెప్పాము. ఇంట నగరాలకు సంబంధించిన వారిని విదేశాలకు తీసుకువెళ్లడానికి, వివాహం చేసుకోవడం, ఆ విధంగా ప్లయిట్‌లోనే పట్టుకున్న అమీనా కేసు ఉంది. ఎన్నో కేసులు రిజిస్టర్ అయినాయి. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విధానాలు రూపొందించి, పోలీసు విభాగాన్ని పెట్టి, వీటిని అరికట్టించాలి అని చెప్పాము. మీరు స్టెప్ తీసుకున్నారు. అమీనాకి రిలీఫ్ ఇచ్చారు. చట్టబద్ధంగా చర్యలు, ప్రికాషన్స్ తీసుకోవాలి.

9.20 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను మొదటే వివరంగా చెప్పాను. ఇతర దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసి వ్యభిచార గృహాలకు అమ్ముతున్న విషయం వాస్తవం కాదా అని అడిగితే దాని మీద రెండు కేసులు రిజిష్టర్ అయ్యాయని చెప్పాను. హైదరాబాద్‌లో ఇలాంటివి జరగలేదు. ఎందుకంటే ఎవ్వరయినా కంప్లయింట్ ఇస్తేనే కేసు రిజిష్టర్ చేయడం జరుగుతుంది. అందుచేత అలాంటి కేసులు ఏవీ రిజిష్టర్ కాలేదని చెప్పాను. స్టేట్ లోపలనే ఉద్యోగాలు ఇప్పిస్తామని కొన్ని మోసాలు చేశారు. అలాంటి కేసులు హైదరాబాద్‌లో మూడు రిజిష్టర్ అయ్యాయని తెలియజేయడం జరిగింది.

శ్రీకాకుళం జిల్లాలో సరుగుడు చెట్లను నరికివేయుట

74-

*2633-సర్వశ్రీ కె. సదాశివారెడ్డి (సంగారెడ్డి), జి. విజయరామారావు (గజ్వేల్), సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):- అటవీశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లాలో ఒంటురూరు, కళింగపట్నం, ఇసకలపాలెం, రామయ్యపట్నం, గొల్లగండి, బారువ, యర్రాముక్కం గ్రామాలలో దాదాపు 10,000 సరుగుడు చెట్లను నరికివేసిన చర్యలో కొంతమంది అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఇతరులతో కుమ్మక్కయినారని ప్రభుత్వమునకు ఏమైనా ఫిర్యాదులు అందినావా;

(ఆ) 1990లో పదిహేను లక్షల రూపాయిల ఆదాయానిచ్చిన, శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలోని జలంత్రకోట పంచాయితీ ప్రాంతంలో గల భోగఫణి సమీపానున్న 25 హెక్టార్లలోని నీలగిరి తోటలను అటవీ సిబ్బంది రక్షించలేదా;

(ఇ) అయినచో, 10,000 సరుగుడు చెట్ల నరివేతతో ప్రమేయమున్న మరియు నీలగిరి తోటల రక్షణను నిర్లక్ష్యంచేసినట్టి అటవీ శాఖ అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపిస్తుందా?

అటవీ, పర్యావరణశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):- (అ) అవునండి. శ్రీకాకుళం జిల్లాలోని కోస్తా ప్రాంతాలు (బారువబీట్)లో సుమారుగా 10,000 సరుగుడు చెట్లను పడగొట్టడంలో అటవీ అధికారులు కుమ్మక్కయినారని ఆరోపిస్తూ 28-2-1995 తేదీన కంచిలి గ్రామంలోని శ్రీ పూవపాటి నాగేశ్వరరావు అనే వ్యక్తి నుండి విశాఖపట్నం సర్కిలులోని అటవీ సంరక్షణాధికారికి ఫిర్యాదు అందిన మాట నిజమే. వెంటనే, విశాఖపట్నం సర్కిలు అటవీ సంరక్షణాధికారి, 1995, ఏప్రిల్‌లో ఈ విషయమై విచారణ జరిపించి, పిటీషనులో పేర్కొన్న చెట్లను ముమ్మరంగా తనిఖీ చేయించారు. తనిఖీ చేయించిన తరువాత, ఫిర్యాదుదారు ఆరోపించినట్లు, 10,000 చెట్లు కాకుండా, 351 సరుగుడు చెట్లను మాత్రమే పడగొట్టినట్లు కనుగొనడమయింది వీటి విలువను రూ.24,410 లుగా నిర్ధారించడమయింది. అటవీశాఖ అధికారులు ఏ విధంగానూ కుమ్మక్కయినట్లు విచారణలో వెల్లడికాలేదు. అయినప్పటికీ, ఈ 351 చెట్ల ద్వారా వాటిల్లిన నష్టాన్ని అంటే రూ. 24,410 ల విలువను తిరిగి రాబట్టేందుకు, అపరాధులపై 14,821 ల విలువగల 119 కేసులను బుక్ చేయడమయింది. 80 కేసులలో రాజీ కుదిరిన మీదట, రాజీ రుసుం క్రింద రూ. 17,130 లను వసూలు చేయడమయింది. మిగతా 30 కేసులు ప్రాసిక్యూషను క్రింద వున్నాయి. అంతేకాకుండా, మిగతా నష్టం నిమిత్తం, సంబంధిత సిబ్బందిపై క్రమ శిక్షణా చర్యలను ప్రారంభించడమయింది.

(ఆ) లేదండి. కంచిలి గ్రామం సమీపాన పెంచిన నీలగిరి (యూకలిప్టస్) మొక్కలను పరిరక్షించడంలో అటవీశాఖ సబార్డినేటు సిబ్బంది అన్ని విధాలా కృషి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో, ఫిర్యాదుదారుడు ఆరోపించినట్లుగా, 26 హెక్టార్లులో కాకుండా షుమారుగా 30 హెక్టార్ల విస్తీర్ణంలో 1986లో యూకలిప్టస్ మొక్కలను పెంచడమయింది. కంచిలిలోని మట్టుపక్కల గ్రామాలలో ఈ మొక్కలను మాత్రమే పెంచడం జరిగినందున, గ్రామస్థులకు ఈ మొక్కలు మాత్రమే ఇంధన వనరుగా వున్నాయి. ఈ విధంగా, గ్రామస్థులు దొంగచాటుగా ఈ మొక్కలను ఎక్కువగా పడగొడుతున్నారు. గ్రామస్థులు పడగొట్టిన చెట్లలో చాల వాటిని స్వాధీనం చేసుకొని, 1990లో కాకుండా 1994–95 సంవత్సరంలో వేలంలో వికయించి, రూ. 15 లోక్షలు కాకుండా రూ. 2,08,082ల ప్రైకాన్ని పొందడం జరిగింది.

(ఇ) అవసరమయిన చర్యను ఈ శాఖ ఇప్పటికే తీసుకొన్నందున, ప్రభుత్వం తదుపరి విచారణను చేపట్టే ప్రతిపాదన ఏదీ లేదు.

డాక్టర్ జి. విజయకుమారావు:– అధ్యక్షా, మంత్రిగారు వివరించిన సమాధానం ఫిబ్రవరి నెలలో జరిగిన సరుగుడు చెట్ల నరికివేతకు సంబంధించిన సమాధానం. దీని మీద విచారణ చేసి సక్రమమైన చర్య తీసుకోకపోవడం వలన మరల 1995వ సంవత్సరం ఏప్రిల్, మే నెల ప్రాంతంలో అదే అధికారులు దాదాపు 1800 సరగుడు చెట్లను కొట్టి వేసి ఇచ్చాపురంలో అమ్ముతున్న సందర్భంగా స్థానిక రైతులు పట్టుకోవడం జరిగింది. అయితే దీనిని కప్పి పుచుకోవడం కోసం ఎడ్ల బండి మీద కలపను దొంగలించినట్లుగా అధికారులు ఫోటోలు తీసి స్థానికులపైన అక్రమంగా కేసులు పెట్టడం జరిగింది. మరి ఏప్రిల్, మే నెలల్లో జరిగిన ఈ సంఘటన మీద ఏమయినా విచారణ జరిగిందా? ఇందులో ఎంత మంది అధికారుల మీద చర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇదీ వాస్తవం కాదు. ఫిబ్రవరిలో పిటీషన్ ఇచ్చారు. పూచపాటి నాగేశ్వరరావుగారికి సంబంధించిన ప్రశ్నకు మాత్రమే నా దగ్గర సమాధానం రడీగా వున్నది. 10,000 చెట్లు గాకుండా 351 సరుగుడు చెట్లను మాత్రమే నరకడం జరిగింది. అధికారులను అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– మంత్రిగారు చెప్పిన సమాధానం చాలా విపిత్రంగా వున్నది. అధికారుల ప్రమేయం లేకుండా అడవులలోని సరుగుడు చెట్లను కొట్టుకుపోవడం ఇంపాజిబుల్. అధికారుల ప్రమేయం వున్న దగ్గరే ఈ దొంగతనాలు బాగా జరుగుతున్నాయనేది చాలా చోట్ల రుజువు అయింది. దీనిలో ఒక రెండవ ఒపీనియన్ లేనే లేదు. అయితే ఇక్కడ మంత్రిగారి సమాధానంలో అటవీ శాఖ అధికారులు ఏ విధంగానూ కుమ్మక్కయినట్లు విచారణలో వెల్లడికాలేదని అంటున్నారు. మరల ఇందులోనే సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభం అయినాయని అన్నారు. క్రమశిక్షణా చర్యలు ప్రారంభం అయ్యాయా? వాళ్ళు అధికారులా, అనధికారులా? ఈ విధంగా జరిగిన లూటీ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదా? వస్తే ఏమి చర్యలు తీసుకోలేదా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిలో స్పెసిఫిక్‌గా ఏ అధికారి అనేది ఒక వేళ సభ్యులు సమాచారం అందిస్తే వాళ్లు ఏదయినా కుమ్మక్కై వుంటే ఖచ్చితంగా ఎవ్వరినీ కూడా స్పేర్ చేయడం జరగదు. వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:- సంబంధిత సిబ్బందిపైన క్రమశిక్షణా చర్యలు పూర్తి అయ్యాయన్నారు. వేలంలో వికొయించి రూ. 15 లక్షలు గాకుండా రూ. 2,08,082 పైకాన్ని పొందడం జరిగిందని చెప్పారు. మరి ఆ సొమ్మును రైతుల నుంచి వసూలు చేశారా, లేక అధికారుల నుంచి వసూలు చేశారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆ చెట్లను సంరక్షణ చేస్తున్న అధికారులను అక్కడి నుంచి ట్రాన్సఫర్ చేయడం జరిగింది. వాళ్లు బాధ్యతను విస్మరించారని వాళ్ల నుంచి రూ. 7,281 వసూలు చేయడమయింది. మిగిలింది కొట్టిన చెట్ల కలపను వేలంలో వికొయించి రు. 2,08,082 పైకాన్ని పొందడం జరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఏదయినా స్పెసిఫిక్ కేసు చెబితే చర్య తీసుకోవడం జరుగుతుందనేమాట అన్నారు. పోయిన అసెంబ్లీ సెషన్‌లో యూకలిప్టస్ ప్లాంటేషన్ రాయలసీమ ప్రాంతంలో సెల్లింగ్ జరిగిందో దాని పైన స్పెసిఫిక్ సభ దృష్టికి తీసుకవచ్చినప్పుడు ఎ.సి.బి. విచారణకు వేశారు. 15 రోజులలో హౌస్‌లో ఆ రిపోర్టు పెడతామని చెప్పారు. ఇప్పటికి 5 లేక 6 నెలలు అయింది. మరి విచారణలో ఏమి వెల్లడయినది వివరణ మంత్రిగారు యివ్వడానికి వీలు వున్నదా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అది సభ్యుల దృష్టికి తీసుకవస్తాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానంగా 10,000 చెట్లు గాకుండా 351 సరుగుడు చెట్లను మాత్రమే పడగొట్టినట్లు కనుగొనడం అయింది, వీటి వీలువ సుమారు రూ. 24,410లుగా నిర్ధారించడం అయింది. అటవీ శాఖ అధికారులు ఏ విధంగాను కుమ్మక్కైనట్లు విచారణలో వెల్లడి కాలేదన్నారు. అదే జవాబులో లాస్ట్ పేరాలో 80 కేసులలో రూ.జీ కుదిరిన మీదట రూ.జీ రూపుం క్రింద రూ. 17.130లను వసూలు చేయడం అయిందన్నారు. మిగిలిన 30 కేసులు ప్రాసిక్యూషన్ క్రింద వున్నాయన్నారు అంతేగాకుండా మిగతా నష్టం నిమిత్తం సంబంధిత సిబ్బందిపైన క్రమశిక్షణా చర్యలు ప్రారంభ అయ్యాయి అన్నారు. ఒక వైపేమో తప్పు లేదంటున్నారు. మరల లాస్ట్ పేరాలో సంబంధిత అధికారులపైన చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరుగుతున్నది. మరి ఇందులో ఏది కరెక్ట్. యూకలిప్టస్ చెట్లను శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అటవీ శాఖ వాళ్లు పెంచడం జరిగింది. ఆ చెట్లను నరకకూడదని ప్రభుత్వపు జీ.ఓ. వున్నది. అలాంటి ఆర్డరు వున్నప్పటికి కూడా అప్పటి చీఫ్ కన్జర్వేటర్ టెండర్స్ పిలిచి కొద్దిగా అవకతవకలు చేసి ఆ చెట్లను నరకడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ ఇష్యూ మీద

9.30 ఉ. 15 రోజులలో ఎ.సి.బి. రిపోర్టు సభ ముందు పెడతామని అప్పటి మంత్రిగారు చెప్పారు. మరి ఇప్పటి వరకు ఏ రిపోర్టు సభ ముందు పెట్టలేదు. దానికి సరైన సమాధానం లేదు. మంత్రిగారు చెప్పే సమాధానం ఒక పేరా నుంచి ఇంకొక పేరాకు మారే డిఫరెంట్ ఒపీనియన్‌గా వున్నది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు అర్థం చేసుకోవడంలో పొరపాటు వున్నది. ఈ ఇష్యూకు సంబంధించి అటవీ శాఖ అధికారులు ఏ విధంగా కూడా కుమ్మక్కు అయినట్టు విచారణలో వెల్లడి కాలేదన్నాము. వాళ్ళకు బాధ్యత లేదని అన లేదు. చెట్లను కాపాడవలసిన బాధ్యత వున్నది కాబట్టి వాళ్ల మీద క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ప్రారంభమయిందని జవాబులో ఇవ్వడం జరిగింది. 119 కేసులు బుక్ చేయడం జరిగింది. 80 కేసులలో రాజీ రుసుం క్రింద రూ. 17,130లు వసూలు చేయడం జరిగింది. మిగిలిన రూ: 7,281 లు మిగతా 30 కేసుల ద్వారా కానీ, లేకపోతే అధికారుల దగ్గర నుంచి కానీ వసూలు చేయడానికి చర్యలు గైకొంటున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు నాది తప్పు అంటున్నారు. ఎవరు తప్పు చదివారో తమరు జవాబు చదివి చూడండి సర్.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- వారికి ఏదీ అర్థం కాదు. ఒక సారి జవాబు చదవవయ్యా. అయినా నీకు చదువు వస్తే గదా. నీకు చదువు రాదు. ఏదీ అర్థం కాదు.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అందుకే నీవు శాఖలు మారినావు. ఇంటికి ఒక కానిస్టేబుల్‌ను పెడతామన్నావు. ఎప్పుడు ఏది మాట్లాడవలయునో నీకే తెలియదు. మాకే అర్థం కావడం లేదని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- లక్ష్మణరావుగారు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- నేను లక్ష్మణరావుగారిని పిలిచాను. సమయం ఎక్కువ అయినది. మరల మిమ్మలను పిలుస్తాను. అప్పుడు అడగండి.

శ్రీ టి. లక్ష్మణరావు (నర్సన్నపేట):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో సుమారు వంద కిలోమీటర్ల పొడవున సముద్రతీర ప్రాంతంలో తుఫాను వచ్చినా, లేకపోతే విపరీతంగా గాలి వచ్చే సందర్భాలలో ఇసుకమేటలను రిసీవ్ చేయడానికి ఉద్దేశించి ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అయితే మంత్రిగారు, అధికారులు కుమ్మక్కు కాలేదంటున్నారు. దీని విషయంలో ఒక ప్రశ్న అడుగుతున్నాను. సీ కోస్ట్ మాకు దగ్గరగా వున్నది. అందువేత నాకు ప్రత్యక్షంగా తెలుసు. గ్రామాల నుంచి 20, 30 మంది ఒక బ్యాచ్‌గా ప్రతి రోజు అడవికి పగలే వెళ్ళి చెట్లను నరికి లాంచ్‌గా తీసుకువచ్చి అమ్మడం

జరుగుతుంది. ఫీల్డ్ స్టాఫ్ తాలూకు సపోర్ట్‌తో జరుగుతున్నది. ఎందుకంటే ఈ వ్యవహారం పగలే జరుగుతుంది కాబట్టి ఫీల్డ్ స్టాఫ్‌కు తెలియదని అనడం సరైనది కాదు. ఈ పథకాన్ని రక్షించడానికి ప్రత్యేకంగా రిపోర్టెడ్‌గా దాడులు నిర్వహించి, ఎవరి దగ్గర అయితే అనాధరైజ్డ్‌గా స్టాక్స్ వున్నాయో వారి మీద చర్యలు చేపట్టడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హూర్ల కోస్టల్ ఏరియాలో 27,303 హెక్టార్లలో ఈ చెట్లను పెంచడం జరిగింది. ఏదో ఎక్కడయినా ఒక వేళ ఈ విధంగా వ్యవహారం జరుగుతూ వుంటే మా టాస్క్‌ఫోర్స్ అధికారులను అక్కడకు పంపించి హూర్ల నివారణకు అన్ని చర్యలు గైకొంటాము.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, 8 లారీల కలప ఇచ్ఛాపురం వ్యాపారికి అక్రమంగా రవాణా చేశారా, లేదా? అక్కడ గ్రామంలో ఏదో చిన్న, చిన్న ఆకులు, పుల్లలు ఏరి తెచ్చుకునే వారి పైన కేసులు పెట్టిన విషయం వాస్తవం కాదా? ఈ చెట్ల విలువ రూ. 3౦౦లు వుంటే రు. 1౦౦కు అమ్మిన విషయం వాస్తవమేనా? అక్కడున్న అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అక్కడుండే చెట్లను ప్రొటెక్ట్ చేయడానికి సిబ్బంది ఎమయినా చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 8 లారీల కలప అంటున్నారు. దానిని నేను విచారిస్తాను. విచారించి చర్య తీసుకుంటాము. తరువాత రు. 3౦౦లు, రు. 1౦౦లు అనేది వాస్తవం కాదు. వేలంలో మాత్రం అమ్మడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారేమో నాకు అర్థం కాలేదన్నారు. తమరు ఆ క్వశ్చన్‌ను చదివి నాకు అర్థం కాలేదో, మరి మంత్రిగారికి అర్థం కాలేదో తమరే నిర్ణయించండి. అటవీ శాఖ అధికారులు ఏ విధంగాను కుమ్మక్కైనట్లు విచారణలో వెల్లడి కాలేదు. 1౦,౦౦౦ చెట్లలో 35౦ చెట్లు నరికి వేయడం జరిగింది. దాని తరువాత 8౦ కేసులు రాజీ కుదిరిన మీదట రాజీ రుసుం క్రింద రు. 17,13౦ లు వసూలు చేయడం అయింది. మిగతా 3౦ కేసులను ప్రాసిక్యూషన్ క్రింద వున్నాయి. ఎందుకంటే మిగతా నష్టం నిమిత్తం సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ప్రారంభం అయిందన్నారు. మరి సంబంధిత సిబ్బంది అంటే ఎవరు? అఫీషియల్స్ కాదా? క్రమశిక్షణా చర్యలు మొదలయ్యాయా లేదా? మంత్రిగారికి తెలియదు. తమరు చెప్పండి. కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్:- జవాబు యివ్వవలసింది మంత్రిగారు.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- దురదృష్టం ఏమిటంటే అర్థం చేసుకోవలసిన జనార్ధన్ రెడ్డిగారు అర్థ చేసుకోవడం లేదు. అటవీ శాఖ అధికారులు ఏవిధంగాను కుమక్కు అయినట్లు విచారణలో వెల్లడి కాలేదు. చెట్లను ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత వాళ్లకు వున్నది. ఆ పని చేయనందుకు పెనాల్టీ కోసం రు. 7,౦౦౦ లు వసూలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, వారు చెప్పినది కరెక్ట్ కాదు. తమరు రూలింగ్ ఇవ్వండి. అడవులకు వెళ్ళినా ఇంకా అర్థం గాకుండా వుంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు మాట్లాడండి. ఇప్పటికే టైమ్ 9.30 అయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రి జనార్ధన్‌రెడ్డిగారు నిర్వచనం ఇచ్చారు. 'ఏకనాథం సదా ప్రీతి' అంటున్నారు. ఫ్లోర్ లీడర్ జనార్ధన్‌రెడ్డిగారికి, మంత్రి జనార్ధన్‌రెడ్డిగారికి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే వీధంగా వున్నది. దీని మీద కొంచెము విచారించండి. ఎందుకంటే చాలా ఎక్సెస్ అవుతున్నారు. వీపీగారు చెప్పినట్లు వారు ప్రశ్న వేసారు పొరపాటు గురించి, అవకతవకల గురించి చాలా స్పష్టంగా చెప్పారు. వారు పాలక పక్షంలో వుండి ప్రశ్న వేసినందుకు విచారిస్తున్నాను. దీని మీద విచారణ జరపవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఈ సమస్య మీద విచారణ జరిపిస్తారా?

శ్రీ ఎస్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, దీని మీద డిపార్ట్‌మెంట్ ద్వారా సమగ్రంగా విచారణ చేయించి సమాధానం ఇస్తాను.

పెరవలి సర్పంచ్‌చే నిధుల దుర్వినియోగం

75-

*2363-(హెచ్)- సర్వశ్రీ జీ. వెంకటరెడ్డి (దుగ్గిరాల), ఎం. కోదండరెడ్డి:- పంచాయితీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) గుంటూరుజిల్లా పెరవలి గ్రామపంచాయితీ సర్పంచ్ 1992-95 సంవత్సరాల కాలంలో 3.4 లక్షల రూపాయిల పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ సర్పంచ్ పంచాయితీ రికార్డులను తారుమారు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ సర్పంచ్‌పై తీసుకున్న చర్యఏమి?

పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):- (అ) అవునండి. పెరవలి గ్రామ పంచాయతికి చెందిన అప్పటి సర్పంచు శ్రీ డి. సూరయ్య, అప్పటి జూనియరు అసిస్టెంటు/బిల్లు కలెక్టరు, శ్రీ వై. హెచ్. కేశవరావు ఒకరితో ఒకరు కుమ్మక్కు అయి, 30-9-88 నుండి 6-3-94 వరకు రూ. 3,47,800/-ల మొత్తాన్ని గ్రామ పంచాయతి నిధులనుండి అక్రమంగా డ్రా చేసారు.

(ఆ) ఈ ఆరోపణపై విచారణ జరుగుతున్నది.

(ఇ) అవకతవకలకు పాల్పడినందుకు గాను సర్పంచు/సర్పన్–ఇన్‌చార్జి తొలగింపుకు 24–11–94న కలెక్టరు షోకాజు నోటీసు జారీ చేశారు. జూనియరు అసిస్టెంటు/బిల్లుకలెక్టరు తనను మోసంచేసినట్లు సర్పన్‌ఇన్‌చార్జి. తన సమాధానంలో పేర్కొన్నారు. పంచాయతీరాజ్ కమీషనరు, ఈ అవకతవకలపై దర్యాప్తు జరుపుతున్నారు.

9.40 శ్రీ ఎం. కోదండరెడ్డి:– సార్, విద్యాధరరావుగారికి పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి బాగా తెలుసు. వారు తమ సమాధానంలో ఏమి అన్నారంటే– రూ.3,47,800/–లు మొత్తాన్ని పంచాయితీ నిధుల నుండి అక్రమంగా పంచాయితీ సర్పంచ్, జూ. అసిస్టెంట్ డ్రా చేశారని అన్నారు. దానిపైన వారిద్దరికీ షోకాజ్ నోటీసులు ఇచ్చారన్నారు. ఇంకా విచారణ జరుపుతున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ సంఘటన ఎప్పుడుది అంటే, 1992–95 అంటే ఈ మూడు, నాలుగు సంవత్సరాల్లో డ్రా చేశారు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ వేయండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మంత్రిగారు ఇంకా యాక్షన్ తీసుకోకపోవడం చాల విచిత్రంగా ఉంది. అక్రమంగా డ్రా చేసిన సర్పంచ్‌ది తప్పా, లేక అధికారిదా తప్పు? వారి మీద ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ కె. విద్యాధరరావు:– సార్, కోదండరెడ్డిగారు 1992లో జరిగింది అంటున్నారు. కాని ఇది 1988 నుండి 1994 వరకు గ్రామ సర్పంచ్, అధికారు పంచాయితీ నిధులను మిస్‌అప్రాప్రియేట్ చేశారు. చెక్ పై ట్యాంపర్ చేసి, డ్రా చేసిన మాట వాస్తవం. షోకాజ్ నోటీసు ఇచ్చినపుడు సర్పంచ్ స్పష్టంగా చెప్పాడు – "నన్ను బిల్ కలెక్టరు మోసం చేశాడు, నేను అతనికి పే ఆర్డరు ఇచ్చాను, నాకు సంబంధం లేదు" అని. ఇంతకు ముందు కూడ ఈ బిల్ కలెక్టరును మోపరుగ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్–II గా ఉన్నప్పుడు కూడ రికార్డులను ట్యాంపర్ చేసి, 35 వేల రూ.లు దుర్వినియోగం చేస్తే, అక్కడి జూనియర్ అసిస్టెంట్ అతని మీద కంప్లయింట్ ఇవ్వగా, అతని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. అయితే ఈ విషయంపై కూడ తగు విచారణ జరుగుతున్నదని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇన్నర్ కౌంటర్ ఫైల్స్ చూస్తే తప్ప, ఎవరు తప్పు చేశారో తెలియదు. టెక్నికల్‌గా కూడ వ్రాయడం జరిగింది – మీరు ఇన్నర్ ఫైల్స్ ఇవ్వండి మేము వెరిఫై చేసుకోవాలి అని వారికి మూడు సార్లు రిమైండర్స్ కూడ వ్రాయడం జరిగింది. వారి దగ్గర నుండి సమాధానం రాగానే వెంటనే చర్యలు తీసుకొంటాం. అదే కాకుండా, కమీషనర్ ఇటీవల జరిపిన ఎంక్వయిరీలో ఈ బిల్ కలెక్టరు ఈ గ్రామంలోనే కాకుండా ఇతర గ్రామాల్లో కూడ ఒకసారి 94 వేల రూ.లు మరొకసారి 2 లక్షల 35 వేల రూ.ల దుర్వినియోగం చేసినట్లుగా కూడ బయటకి వచ్చింది. కాబట్టి ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపించాలని చెప్పి, ఒక డిప్యూటీ కమీషనర్‌ని ఇటీవలే అపాయింట్ చేయడం

జరిగింది. వెంటనే చర్య తీసుకొంటాం. ఎవరినీ క్షమించేది లేదు. Unless and until I Verify the counter foils, I am helpless to do any thing.

సింగుపురంలోని శివాలయం అనువంశిక ధర్మకర్తచే భూమిశాకట్టు

76–

*2320– సర్వశ్రీ సిపాచ్. రామచంద్రారెడ్డి (వాయలపాడు), డి. విజయరామారావు:– దేవాదాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేరా:

(అ) శ్రీకాకుళం మండలం, సింగుపురం గ్రామంలోని శివాలయం అనువంశిక ధర్మకర్త ఆ దేవాలయానికి చెందిన 25 ఎకరాల సేద్య యోగ్యమైన భూమిలో 20 ఎకరాల భూమిని ఎకరాకు 30,000 రూపాయిల నుండి 35,000 రూపాయిల చొప్పున శాకట్టు పెట్టి, లక్షలాది రూపాయిలను సంపాదించుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయంలో మత సంబంధ ధర్మాదాయ శాఖ అధికారులు ఉపేక్షవహించి, ఆ ధర్మకర్తపై ఇప్పటివరకు ఎటువంటి చర్యను తీసుకొనలేదా;

(ఇ) అయినచో, ఈ విషయంపై సమగ్ర దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశిస్తుందా?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ):– (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ డి. విజయరామారావు:– మంత్రిగారు, అ, ఆ రెండు ప్రశ్నలకు "లేదండి" అని చాల సింపుల్‌గా సమాధానం చెప్పారు. కాని జరిగిన వాస్తవం ఏమిటంటే, శ్రీకాకుళం రూరల్ మండలం లోని సింగుపాలెంలోని శివాలయానికి సంబంధించిన భూముల్ని వంశపారంపర్య ధర్మకర్తగా కొనసాగుతున్న వ్యక్తి కొలుకు, ఇవ్వి, కొన్ని భూముల్ని అమ్ముకొని, దాని వల్ల వచ్చిన ఆదాయాన్ని దేవాలయానికి జమ చేసి, ఖర్చు పెట్టలేదు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ వేయండి.

డాక్టర్ డి. విజయరామారావు:– దేవాలయానికి చెందిన గోపురం, విగ్రహాలు శిథిలావస్థలో ఉన్నాయి. గుడికి సంబంధించిన భూములనే కాకుండా, గుడిలోని విగ్రహాల్ని కూడ మింగడానికి ప్రయత్నిస్తున్నాడు. అక్కడ ఉన్న భూముల్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ఇది వాస్తవం. అయితే మంత్రిగారు సమాధానంలో ఇవేమి కనబడటం లేదు. మళ్లీ ఒకసారి మంత్రిగారు విపులంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:- అధ్యక్షా, దేవాలయానికి 27 ఎకరాల 35 సెంట్ల భూమి ఉంది. దానిని 1992-93లో నల్గురికి కౌలుకి ఇవ్వడం జరిగింది. దానిని కమీషనర్, ఎండోమెంట్స్ కూడ అప్రూవ్ చేశారు. ఇప్పటివరకు కౌలుదార్ల చేతిలోనే ఉంది.

మిస్టర్ స్పీకర్:- మరొకసారి ఎగ్జామిన్ చేయించమంటున్నారు.

శ్రీ ఎస్. సత్యనారాయణ:- అధ్యక్షా, 26-9-90న ఇ.వో.ను వేయడం జరిగింది. అయితే అప్పటి ప్రభుత్వం స్టే తేవడం జరిగింది. తరువాత ఆ స్టేను 1-10-1994న వెకేట్ చేయడం జరిగింది. మరల అతను 29-10-94న హైకోర్టుకు వెళ్ళాడు. కేసు పెండింగ్‌లో ఉంది. That is why we are not able to do any thing. We are taking steps to vacate the stay order.

శ్రీశైలం ఐ.టి.డి.ఎ.లో దుర్వినియోగం

*2576-సర్వశ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నరసపూర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె. బిక్షం (బూర్గంపాడ్), వంకా సత్యనారాయణ, పి. జనార్దన్‌రెడ్డి, సి.కె. జయవంద్రారెడ్డి, డి.ఎల్. రవీంద్ర రెడ్డి, ఎం. కోదండరెడ్డి, కె. లక్ష్మినారాయణ, ఎం. నారాయణరెడ్డి, ఇ. ప్రతాపరెడ్డి, వై.ఎస్. వివేకానందరెడ్డి, కె.ఆర్. సురేషరెడ్డి:- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లా, శ్రీశైలం ఐ.టి.డి.ఎ.లో విద్యుత్ మోటార్ల కొనుగోలులో 20 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా; అయినచో, దానితో ప్రమేయమున్న అధికారులపై తీసుకున్న చర్యఏమి;

(ఆ) సాంఘికసంక్షేమశాఖ సంచాలకులు నిర్ణయించిన రేటుకంటే, ప్రతిమోటారు పైన ఆ ప్రాజెక్టు అధికారి 28,400 రూపాయలు అధికంగా చెల్లించునట్లుగా చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ మోటార్లను ఏ కంపెనీ నుండి కొనుగోలు చేశారు?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. నగేశ్):- (అ) కాదండి.

(ఆ) కాదండి.

ఒంగోలులోని డి.ఆర్.డి.ఏ. నిర్ణయించిన రేట్లను అనుసరించి, ఒక్కొక్క మోటారుకు రూ. 25,630/-ల రేటు చొప్పున 37 సబ్‌మెర్సిబుల్ మోటార్ల కోసం ప్రకాశం జిల్లా ఒంగోలులోని మెసర్స్ విజయ ఎలక్ట్రికల్స్, గొట్టపు బావుల కాంట్రాక్టరుకు రూ. 9,48,310/-లను చెల్లించడం జరిగింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ శివాచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను ఎడిగింది కర్నూలు జిల్లా శ్రీశైలం గిరిజనాభివృద్ధి సంస్థకు చెందినది. అయితే అది ఒంగోలుకు పోయింది. నేను అడిగింది ఒకటి, మంత్రిగారు చెప్పేది ఒకటి. ఒంగోలు డి.ఆర్.డి.ఏ. నిర్ణయించిన రేట్ల ప్రకారం మోటర్లు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రాజెక్టు అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టరు నిర్ణయించిన రేట్ల కంటె, ఒక్కొక్క మోటారుపై రూ. 28,400/-లు ఎక్కువగా పెట్టి కొనుగోలు చేయడం జరిగింది. ఒంగోలు అధికారి వేరు, శ్రీశైలం అధికారి వేరు. కాబట్టి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసి, రేపు తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- లెట్ హిమ్ క్లారిఫై. అయని చెప్పింది విన్న తరువాత, మీరు సాటిస్‌ఫై కాకపోతే పోస్ట్‌పోన్ చేస్తాను.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీశైలంకు బదులు ఒంగోలుకు వెళ్లిందని చెప్పారు. కాని శ్రీశైలం ఐ.టి.డి.ఏ. పరిధిలో అయిదు జిల్లాలున్నాయి. ఆ పరిధిలోనే ప్రకాశం జిల్లా, మహబూబ్‌నగర్, నల్గొండ, గుంటూరు, జిల్లాలు వస్తాయి. పోతే, ప్రకాశం జిల్లాలో రూ. 56,740/- చొప్పున కొటేషన్ ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఒంగోలులోని డి.ఆర్.డి.ఏ. నిర్ణయించిన రేట్లననుసరించి రూ. 25,630/-లు మేము చెల్లించడం జరిగింది.

శ్రీ సిపాచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, శ్రీశైలం ఐ.టి.డి.ఏ. పరిధిలో నాలుగైదు జిల్లాలు ఉండవచ్చు. కాని ఒంగోలు అధికారి వేరు, శ్రీశైలంలో పనిచేసే అధికారి వేరు. కాబట్టి నేను స్పష్టంగా వేసిన ప్రశ్న ఏమిటంటే, శ్రీశైలం ఐ.టి.డి.ఏ.అధికారులు, సాంఘిక సంక్షేమశాఖ డైరక్టరు నిర్ణయించిన రేట్ల కంటే అదనంగా ఒక్కొక్క మోటారు తీసుకొన్నారు. మూడు వేల రూ. లు అదనంగా తీసుకొన్నారు. అది కాదు నేను వేసింది. 9.50 ఉ. ఈ టెండర్లు నాల్గు జిల్లాలవి కావచ్చు, 5 జిల్లాలవి కావచ్చు. దయచేసి ఈ మేటర్ తెప్పించుకునేందుకు దయచేసి వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్:- అడిగేవన్నీ అడిగి వాయిదా వేయమంటారేమిటి?

టెక్స్‌టైల్ డిజైనింగ్ పథకం

78-

*2412- సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, జె.వెంకయ్య (అల్లూరు), బి. వెంకటేశ్వర రావు (మధిర), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), శ్రీ సిపాచ్. రాజిరెడ్డి (జనగామ):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తొలుత పరిశ్రమల శాఖలో రూపొందించిన టెక్స్‌టైల్ డిజైనింగ్ పథకాన్ని చేనేత, జౌళి కమీషనర్‌వారు ఆధీనం చేసుకొనుట జరిగినదా; అయినచో, అందుకుగల కారణములేమి;

(ఆ) అది కట్టుదిట్టముగా పనిచేయుచున్నదా; లేనిచో, అందుకుగల కారణములేమి;

(ఇ) అది కట్టుదిట్టముగా పనిచేసేటట్లు చూచుటకు తీసుకొనదలచిన చర్యలేమి;

(ఈ) దానిని తిరిగి పరిశ్రమలశాఖలోకి తీసుకువచ్చి, అది కట్టుదిట్టముగా పనిచేసేటట్లుగా చర్యలు తీసుకునేందుకు ఏదైనా ప్రతిపాదన కలదా?

ముఖ్యమంత్రి తరపున పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):-(అ) అవునండి. టెక్స్‌టైల్‌లు డిజైనింగు పథకాన్ని తొలుత పరిశ్రమల శాఖలో ఏర్పాటు చేసి, 25-3-1983 తేదీ పరిశ్రమలు, వాణిజ్య (ఐ.ఇ) శాఖ ఎంఎస్. నెం. 141 జి.ఓ.లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ప్రకారం, 1983 సంవత్సరంలో చేనేత, జౌళిశాఖ డైరెక్టరు నియంత్రణ క్రిందికి బదిలీ చేయడం జరిగింది. పరిశ్రమల శాఖలో టెక్స్‌టైల్‌లు డిజైనరు పదవి, ఇతర సిబ్బంది అవసరం లేదని భావించినందున, వివిధ రకాల అధునిక కళాత్మక డిజైన్లను రూపొందించేందుకు నేత, అద్దకం రంగాలలోని నేత పనివారలకు మార్గదర్శకత్వం వహించటానికి ఈ పథకాన్ని ఉద్దేశించినందున, సిబ్బందితో పాటు యావత్ పథకాన్ని చెనేత, జౌళిశాఖకు బదిలీ చేయాలని ప్రతిపాదించి, ఈ ఉత్తరువులు జారీ చేయడమయింది.

(ఆ) లేదండి. టెక్స్‌టైల్‌లు డిజైనింగు యూనిటు సమర్థవంతంగా పనిచేయటం లేదు, చాలా కాలం నుండి బ్లాకు కటింగు, వీవింగు, డిజైనింగు పనిని నిర్వహించటం లేదు.

(ఇ) కాలం గడచిపోయిన, ఈ పథకం అమలులో లేకపోవటం వలన, ఎట్టి ప్రతిపాదన లేదు. ఈ పథకం క్రింద గల సిబ్బంది అంటే నలుగురు సాంకేతిక సిబ్బంది, ఒక అటెండరు సర్వీసులను 1994, మే నుండి హైదరాబాదులోని చేనేత, జౌళిశాఖ డైరెక్టరు కార్యాలయంలో వినియోగించుకొనడం జరుగుతున్నది.

(ఈ) లేదండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో డిజైన్లు నిర్వహించడానికి కొంతమంది ఉద్యోగులను నియమించి వారిని పారిశ్రామిక రంగంలో పెట్టామన్నారు. బాగానే వుంది. అది చేనేత కిందికి వస్తుంది కాబట్టి చేనేత రంగానికి మార్చామన్నారు. కాని టి.కి సమాధానం చెబుతూ అవుట్ డేటెడ్ కాబట్టి తీసివేశామన్నారు. డిజైన్లు అవుట్‌డేటెడ్ అయ్యాయా? ఎందుకు ఆ డిజైను శాఖను మూసివేయడం జరిగింది?

ఉదాహరణకు బెంగాలులో డిజెన్సును మార్చడం వల్ల మొత్తం చేనేత పనివారికి పని కల్పించడం జరిగింది. ఆ బెంగాలు బట్టలే మన దగ్గర అమ్ముడుపోతున్నాయి. మనకేమయిందితయారు చేయడానికి? ఈ చేనేత జౌళిశాఖ కమీషనరే పట్టించుకోకపోతే ఎట్లా? ఇది ఎలాగుందంటే, "తల్లి విషంబు పెట్టినను, తండ్రి ధనికుని కమ్మజూపినను, వల్లభుడొల్లకున్న..." అన్నట్లుంది కథ. దాని నిర్వాహకుడే దానిని ముంచితే మరింకేం వుంది? డిజెన్సును అక్కరలేదని మూసివేశామంటున్నారు. చేనేత పనివారు పని లేక ఉపవాసాలతో పస్తులుంటున్నారు. కమీషనరుగారు ఎందుకు దానిని మూసివేసినట్లు? ఇప్పటికైనా ఆ డిజైను శాఖలను సమర్థవంతంగా చేసి చేనేత బట్టలు అమ్మడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కేంద్రప్రభుత్వం 2 వీవర్సు సర్వీసు సెంటర్సును ఏర్పాటు చేశారు. హైదరాబాదు, విజయవాడల్లో వీటిని పెట్టారు. హేండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్సు పని యిప్పటి వరకూ నిర్లక్ష్యం చేయబడటానికి కారణం, ఈ సర్వీసు సెంటర్సు రావడం. ఇవి డిజైనింగుకు సలహాలు యిచ్చి పని చేస్తూన్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- లక్షలాది మందికి అన్యాయం జరుగుతోంది. వారికి భృతి కల్పించడం మన బాధ్యత. కేంద్రప్రభుత్వం చేసోందంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వీవర్సుకు పని కల్పించడానికి, సలహాలు యివ్వడానికి ఈ సర్వీసు సెంటర్సును కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టారు. వాటి ద్వారా ఇవి నిర్వహించబడుతున్నాయి. టెక్నికల్‌గా మిగిలిపోయిన నలుగురైదుగురు సిబ్బందిని హేండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్సు డిపార్టుమెంటులో ఎబ్‌జార్బ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినాయి. డూప్లికేటింగ్ ఆఫ్ వర్కును తప్పించడానికి, డైరెక్టరు హేండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్సు వారి బాధ్యతలు వేరేగా నిర్ణయించి, ఈ సలహాలు నిర్ణయాలు సర్వీసు సెంటర్సు ద్వారా అమలు చేయడం జరుగుతోంది.

చంపావతి నదిపై శ్రీతారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు

79-

*3066- సర్వశ్రీ వి. నారాయణస్వామి నాయుడు (భోగాపురం), వి. సూర్య నారాయణ (సతివాడ), పెద్దతరవా, మధ్యతరవా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరంజిల్లాలో చంపావతినదిపై శ్రీ తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు సాధ్య సాధ్యతల నిర్ధారణకై దర్యాప్తు పూర్తయినదా:

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించే అవకాశమున్నది?

డా|| కోడెల శివప్రసాదరావు:- (అ) 30172 ఎకరాల ఆయకట్టుకు నీటి సరఫరా అందించడానికి ఉద్దేశించిన పంపావతి నదిపై తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్టు సవరించిన లక్ష్యాల కోసం దర్యాప్తు దాదాపు పూర్తయింది, అంచనాలు తయారవుతున్నాయి. ప్రాజెక్టు ఖర్చు అంచనాలను ఖరారుచేసిన పిదప, ఆర్థికపరంగా స్వయం పోషకత్వాన్ని పరిశీలించడమవుతుంది. సవివరమైన ప్రాజెక్టు నివేదికను, అనుమతికోసం కేంద్ర జల సంఘానికి సమర్పించడమవుతుంది.

(ఆ) కేంద్ర జల సంఘం నుండి అనుమతి లభించిన పిదప, నిధుల లభ్యతకు లోబడి, ఈ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం):- అధ్యక్షా, ఈ ప్రాజెక్టు ప్రపోజల్స్ తయారు చేసి పది పన్నెండేళ్లు అవుతోంది. ఈ 12 సంవత్సరాలనుంచి ఇన్వెస్టిగేషను పేరు మీద 30 వేల ఎకరాల ఆయకట్టు నిర్లక్ష్యం చేయబడింది. మా జిల్లా పూర్తిగా వర్షాధారమైనది. వేరే వనరులు లేవు. కాబట్టి వెంటనే హైడ్రాలాజికల్ క్లియరెన్సు యివ్వి, ఈ సంవత్సరంలోనే ఎస్టిమేషను తయారుచేయాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, 1992లో కేంద్రజలవనరుల సంఘానికి పంపించడం జరిగింది. ఆర్థికంగా వయబుల్ కాదని వారు సలహా యిచ్చిన మీదట యింతకు ముందు ప్రపోజల్ చేసిన 18వేల ఎకరాల ఆయకట్టుకు సుమారు యింకో 12 వేల ఎకరాలు జోడించి, మొత్తం 30 వేల ఎకరాల ఆయకట్టుకు ఎస్టిమేట్సు తయారు చేయడం జరిగింది. తయారు కాగానే సి.డబ్ల్యు.సి.కి వెళ్లక హైడ్రాలాజికల్ క్లియరెన్సుకి నీటి లభ్యత సమస్య కాదు కాబట్టి, అనుమతి లభించగానే, నిధుల లభ్యతను బట్టి ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుంది.

టి.టి.డి. వారిచే కుంకుమ పువ్వు కొనుగోలు

80-

*2097- శ్రీ ఎన్. మధుసూదనాచారి (శ్యాంపేట్):- దేవాదాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఒక సంవత్సరం క్రితం మద్రాసులోని ఒక అనామిక సంస్థ నుండి కె.జి. 90,000 రూపాయిల చొప్పున 30 లక్షల రూపాయల విలువైన 30 కె.జి.ల కుంకుమ పువ్వును కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సంబంధిత అధికారులు ఆ కుంకుమ పువ్వును బట్వాడా తీసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) బట్వాడా తీసుకునే సమయంలో సరిగా తనిఖీ చేయకపోవడంవల్ల, ఆ కుంకుమ పువ్వు నాసిరకమైనదనీ, రెడాక్సైడ్‌తో కల్తీ చేయబడినదని ఇప్పుడు కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఒక అనామక సంస్థనుండి కల్తీకుంకుమ పువ్వును కొనుగోలు చేయుటకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యఏమి?

శ్రీ ఎస్. సత్యనారాయణ:– (అ) లేదండి. కుంకుమ పువ్వు కిలో ఒక్కింటికి రూ. 9,990/– రేటు ఉంది. కిలో ఒక్కింటికి రూ. 90,000/– కాదు.

(ఆ) అవునండి. 1–10–1994 తేదీన ఆ సరుకు అందింది.

(ఇ) లేదండి. మైసూరులోని సి.ఎఫ్.టి.ఆర్.ఐ.కి మచ్చలను పంపడం ద్వారా ఆ సరుకు నాణ్యతను వెంటనే తనిఖీ చేయడం జరిగింది. సి.ఎఫ్.ఎ. ప్రమాణాల మేరకు ఆ సరుకు లేనందువల్ల, సరఫరా అయిన సరుకును తిరస్కరించడం జరిగింది. 1–10–1994 తేదీన అందిన సరుకును వెనుకకు తీసుకోవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు, 8–11–1994 నాటి లేఖ ద్వారా కోరారు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. సరఫరా అయిన సరుకును తిరస్కరించడమయింది కాబట్టి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఏ విధమయిన నష్టం కలుగలేదు.

శ్రీ ఎస్. మధుసూదనాచారి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో కొంత అనుమానంగా తోస్తోంది. తిరుపతి పోయే భక్తులందరూ దేవుడి దగ్గర తమ కష్టనష్టాలు చెప్పుకుని, వాటిని దూరం చేసుకోవాలని, ప్రాణాలకు సెక్యూరిటీ వుంటుందని నమ్మకంతో వస్తారు. అయితే అక్కడకు సప్లయి చేసే కుంకుమ పువ్వు సబ్‌స్టాండర్డు కలిగివుందని తెలిసింది. మంత్రిగారు తమ సమాధానంలో అటువంటిది లేదన్నారు. ఈ విషయం పున: పరిశీలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దేశంలో బయట అనేక వస్తువులు కల్తీ జరుగుతున్న ఈ యుగంలో తిరుపతిలో దేవుడికి సంబంధించిన వస్తువుల విషయంలో కూడ కల్తీ జరగడం శోచనీయం. తిరిగి సమీక్షించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:– అది డెలివరీ తీసుకున్న వెంటనే మైసూరులో ఎనాలసిస్‌కు పంపించడం జరిగింది. అది సరిగా లేనందు వల్ల తిరస్కరించబడింది. వారికి నోటీసు యిచ్చాం తీసుకువెళ్ళిపొమ్మని. వారు రానందున రూ. 11 వేలు డిపాజిట్టు ఫర్‌ఫీటు చేయడం జరిగింది. వారి అడ్రసు తెలియడం లేదు. కల్తీ జరిగిన మాట నిజమే. కాని దానిని తిరస్కరించడం జరిగింది. రూ. 12 వేలుకు నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషను ఆఫ్ ఇండియా వారి నుంచి కొనడం జరిగింది. కల్తీ వున్నది తిరస్కరించడం, సర్వీస చర్య తీసుకోవడం జరిగింది.

అంగన్‌వాడీ పనివారల కోర్కెలు

14-

*3011-(ఇ)- సర్వశ్రీ బి. వెంకటేశ్వర రావు, పి. రామయ్య (నీడుమోలు), శ్రీమతి పి. భారతి, సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), డి. రాజగోపాల్ (అనంత), ఎన్. రాఘవరెడ్డి:- స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 19.2.1996 నాడు అంగన్‌వాడి పనివారలు ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఏదైనా సమర్పించారా?

(ఆ) అయినచో, ఆ విజ్ఞాపనపత్రంలోని వివిధ కోర్కెలపై తీసుకున్న చర్య యేమి?

మహిళాభ్యుదయం, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి ఇ. సీతారామమ్మ):- (అ) అవునండి.

(ఆ) ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియను డిమాండ్సును, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్యను సూచించే సవివరమైన నివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

10.00 | ఉ. | శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మొదటి ప్రశ్న అంగన్‌వాడీలు లేని ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారా? వ్యవసాయ కూలీలు తాము పనులకు వెళుతూ చిన్నపిల్లల విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెండవది పోషకాహారం లేదు. అంగన్‌వాడీలు లేనందువలన పెద్దపిల్లలను బడికి పంపకుండా ఆ పిల్లలకు కావలి ఉంచవలసి వస్తోంది. మీరు ఇచ్చిన సమాధానంలో కొన్ని వాలంటరీ అర్గనైజేషన్స్ ద్వారా అంగన్‌వాడీలను నిర్వహించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. వాలంటరీ అర్గనైజేషన్స్ ఏవిధంగా పనిచేస్తున్నాయనేది మంత్రిగారు తనిఖీ చేశారా? ఇందులో చాలా బోగస్ సంస్థలు ఉండడానికి అవకాశం ఉంది. దీనిపై అజమాయిషీ అధికారం ఎవరికి ఇచ్చారు? అంగన్‌వాడీ ఉద్యోగులు 14 కోర్కెలతో ఒక మెమొరాండం ఇచ్చారు. జీతాలు పెంచాలనే కోర్కె కేంద్ర ప్రభుత్వానికి పంపుతూ మిగిలినవి ముఖ్యమంత్రిగారు ఆనాడే అంగీకరించారు. వీరికి ఇచ్చే భోజనానికి సంబంధించి పోపుగింజలు, నూనే మొదలయిన వాటికి 10 పైసలు చేశారు. దీనిని కనీసం 15 పైసలుగా చేయాలి. ఈరోజు నూనెధర రు. 40 దాటుతోంది. 15 పైసలు చేయడానికి ప్రయత్నం చేస్తారా? కేంద్రప్రభుత్వ సహాయం లభిస్తుంది కాబట్టి దానికి మీరు కొంత కలపండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, అంగన్‌వాడి సెంటర్సును 10 శాతం మాత్రం స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వడానికి నిర్ణయించి కేంద్రప్రభుత్వం జి.వో.నెం. 56, తేదీ: 17-10-95 ప్రచురించింది. అంతేకానీ రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీలను ఏర్పాటు

చేస్తామని ఎక్కడా చెప్పలేదు. స్వచ్ఛందసంస్థలు ఉంటే వాటిని పరిశీలించి ఇవ్వడం జరుగుతుంది తప్ప ఆలోచించకుండా బోగస్ సంస్థలకు ఇవ్వడం జరగదు. కాబట్టి ప్రభుత్వం అలాంటి చర్యలు తీసుకోలేదని ఈ సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. పోపు దినుసుల విషయంలో కానీ, ఇంధనం విషయంలో కానీ కేంద్రప్రభుత్వానికి రాయడం జరిగింది. పోపు దినుసులకు 7 నుండి 10 పైసలు, ఇంధనానికి 70 నుండి 100 పైసలకు పెంచడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదండీ 70 నుండి 100కు పెంచారు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- కొత్తప్రాంతాలలో అంగన్‌వాడీలు ఏర్పాటు చేస్తారా? పోపు దినుసులకు 10 నుండి 15 పైసలుగా పెంచుతారా? వాళ్ల జీతాలు పెంచే విషయానికి కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- కొత్త సెంటర్స్ తెరుస్తారా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, కొత్త సెంటర్స్ తెరవాలంటే సమగ్ర నివేదిక ఉండాలి. ఐ.సి.డి.సి ప్రాజెక్టు ప్రకారం, ఏ ప్రాంతాలలో పెట్టాలి. ఏవిధంగా డ్రెట్ ఇవ్వాలి, బలహీన వర్గాలు ఉన్నచోట వారి క్షేమంగురించి సెంటర్స్ పెట్టడానికి, సమగ్ర విచారణ చేసి, నివేదిక తయారు చేసి సెంటర్స్ పెట్టిస్తారా అన్నప్పుడు, మేము పెడతామని చెప్పి వాటి ఇచ్చే పద్ధతి ఇందులో లేదని చెబుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- బలహీనవర్గం లేని ప్రాంతం ఏదన్నా వుందా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు సమాధానం ఇస్తూ.. ప్రశ్న అడిగే పద్ధతి మంచిదీ కాదు అంటే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బలహీన వర్గాలు ఉన్నచోట ఇస్తున్నారు అంటున్నారు. బలహీన వర్గం లేని ప్రాంతం ఎక్కడయినా ఉందా? వ్యవసాయ కూలీలు లేకుండా, బలహీన వర్గాలు లేకుండా ఉన్న ప్రాంతం ఫలానాచోట ఉందని మీరు చెబితే ఒప్పుకుంటాము. కొన్నిచోట్ల ఏర్పాటు చేయమంటే, బలహీనవర్గాలు ఉన్నచోట ఏర్పాటు చేస్తున్నారు అంటే ఎట్లా? నివేదిక ప్రభుత్వం తయారుచేయాలి కానీ మమ్ములను తయారు చేయమంటే ఎట్లా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- వారు వేసిన ప్రశ్న ఒకటి. అడిగేది ఇంకొకటి అయితే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేము వేసిన ప్రశ్న అదే. ఇది చాలా అన్యాయం సార్.

ప్రకటన: గవర్నమెంటు చీఫ్‌విప్ మరియు విప్‌ల నియమకం గురించి.

నాగావళి నదిపై వంతెన

21-

*2866-శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం పట్టణంలో నాగావళినదిపై వంతెన నిర్మాణం నిధులు లేనందువలన జాప్యమవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది ఎప్పటిలోగా పూర్తి కాగలదు; అందుకు అవసరమైన మొత్తమెంత?

ముఖ్యమంత్రిగారి తరఫున, అటవీ శాఖమంత్రి (డా।। ఎన్. జనార్ధన్‌రెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఈ పనిని చేపట్టడమయింది. 1997, డిసెంబరు నాటికి ఈ పని పూర్తి కాగలదు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, The answer is very positive. ముగ్గురు చీఫ్ మినిస్టర్లు మారాక ఇప్పుడు టేకప్ చేశారు. సంతోషం. 97లోగా పూర్తి చేస్తామని అంటున్నారు కాబట్టి ప్లాన్డ్‌గా వర్క్ టేకప్ చేద్దామని అనుకొంటున్నారా?

10.10 ఉ. డా।। ఎన్. జనార్ధన్‌రెడ్డి:- దీనికి పూర్తిగా నిధులు సమకూర్చి 1997 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆలోచనలో ఉంది. తప్పకుండా మేము ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

ప్రకటన:
గవర్నమెంటు చీఫ్‌విప్ మరియు విప్‌ల నియమకం గురించి.

Mr. Speaker:- I am to announce to the House that Shri R. Chandrashekar Reddy has been appointed as the Government Chief Whip and Shri P. Subbaiah and Shri Ch.Appala Naidu have been appointed as the Government Whips.'

డీరో అవర్

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– స్పీకర్ సర్, ది అదర్ డే అల్‌మట్టి పైన చర్చ వచ్చినపుడు గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఈ గోదావరీ జలాలే 'ది ఓన్లీ హోప్' అనే మాట చెప్పారు. ఈ గోదవరీ జలాలకు సంబంధించిన శ్రీరాంసాగర్ ప్రాజక్టు నిజామాబాదు, అదిలాబాదుల మధ్యన నిర్మించబడింది. తెలంగాణా ప్రాంతానికి ఇది ఒక పెద్ద నీటి పారుదల ప్రాజక్టు. ఈ ప్రాజక్టు వల్ల ముంపుకు గురైన గ్రామస్థులకు పునరావాస కార్యక్రమం క్రింద ఆ రోజు కొన్ని ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయడం జరిగింది. ఈ ఎత్తిపోతల పథకాలు, These are meant totally for families displaced under Sriramsagar Project. ఇవి శాంక్షన్ అయి సుమారు 4 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఈ రోజు వరకు ఈ ఎత్తిపోతల పథకాలపైన Inspite of representations at various levels to the officers, ministers and ultimately to the Chief Minister also... ఇంతవరకూ ఏమీ చర్య తీసుకోబడలేదు. ఈ ఎత్తిపోతల పథకాలు మా నిజామాబాదు జిల్లాలోని మా నియోజక వర్గంలోనూ, మా జిల్లా మంత్రిగారి నియోజక వర్గంలోనూ ఉన్నప్పటికీ, కేంద్ర మంత్రుల వారి నియోజక వర్గమైన నిర్మల్‌లోనూ ఉన్నప్పటికీ గవర్నమెంటు నుంచి ఎటువంటి స్పందన రాని సందర్భంలో రైతాంగం చాలా ఆందోళనగా ఉన్నారు. ఈ రోజు సింగూరు జలాలను జంట నగరాలకు తరలించడంవల్ల నిజాంసాగర్ టెయిల్ ఎండ్‌కు నీరు రాని పరిస్థితి ఉంది. డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీస్ అన్నీ నిజాంసాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతంలో ఉన్నాయి కాబట్టి 3 రిప్రజంటేషన్స్ గౌరవ చంద్రబాబు నాయుడుగారికి 29-12-95 న, 15-3-96 న, మరియు 25-7-96 రోజున ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. యిన్ని అయినప్పటికీ కూడా ఎత్తిపోతల పథకాల విషయం అలాగే ఉంది. కాబట్టి గవర్నమెంటు నుంచి దీనిపైన స్పష్టమైన స్పందన రావాలి. అంతే కాక ఈ కంప్యూటరైజేషన్ అయిన తరువాత, The last representation given to the Chief Minister, unfortunately has not reached the department. I am sending a copy of this also. మేము ఇచ్చిన రిప్రజెంటేషన్స్, ముఖ్యమంత్రిగారికే, ఆ సంబంధిత డిపార్ట్‌మెంట్‌కూ కూడా చేరలేదు కాబట్టి I would request the Government through you to react. ఈ తెలంగాణాలో త్యాగం చేసిన, ముంపునకు గురైన గ్రామస్థులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం స్పందిస్తుందా లేదా?

డా|| కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మొన్ననే చెప్పారు. శ్రీరాంసాగర్ ప్రాజక్టులో డిస్‌ప్లేస్డ్ రైతులకు కాని, లేకపోతే వారి ఆయకట్టుకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు సంబంధించిన విషయం చెప్పారు, ఈ నెల 9వ తేదీన ఆ ప్రాంతపు శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేశాము. ఆ రోజు చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక సున్నితమైన సమస్యను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తేసుకురావాలి. They have to react. 1950 జనవరి 26వ తారీఖున భారత రాజ్యాంగం గణతంత్ర రిపబ్లిక్‌గా అవతరించిన తరువాత రిజర్వేషన్‌లు సృష్టించబడ్డాయి. అందులో ఎస్.సి.లకు...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను స్టేట్‌మెంట్ ఇస్తాను, జీరో అవర్‌ను వేరే రకంగా ఉపయోగించుకోండి.

శ్రీ వి. నాగేశ్వరరావు:- చాలా సంతోషం, స్టేట్‌మెంట్ ఇస్తే మంచిదే, I will be very very happy, but outside more than one lakh of people are coming from various parts of the State. మాదిగ హక్కుల పోరాట సమితి దండోరా ద్వారా ఆంధ్ర దేశంలో ఈ ఎస్.సి. రిజర్వేషన్‌లను ఎ, బి, సి, డి, ఇ గ్రూపులుగా వర్గీకరించమని పదే పదే విజ్ఞప్తులు అందరికీ చేస్తున్నారు, మీకూ చేస్తున్నారు, సి.ఎం.గారు గతంలో ఒకసారి శాసన సభలో వాగ్దానం చేసి ఉన్నారు. ఒక పరిష్కారమార్గం కనబడ్డం లేదు. ఒక కులానికి, మరొక కులానికి మధ్య గల సున్నితమైన సమస్య కాబట్టి, వారు రియాక్ట్ అయి చేస్తే, I will abide by it. గతంలో ఎన్నికల ముందు వారు రియాక్ట్ కాలేదు. కొన్ని లక్షల మంది ఉరేగింపులు చేసారు, సి.ఎం.గారిని కలుస్తున్నారు. If he gives a statement I will be happy. It is an important issue. It must be answered by the Government. వారు రియాక్ట్ కావాలి.

Mr. Speaker:- I have received a notice from the Chief Minister to make a statement. He would make a statement later.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న కోటి మంది వ్యవసాయ కూలీలు మరియు చేతి వృత్తులవారికి ఇచ్చిన రీయాయితీని రేటు పెంచడమే కాకుండా, తగ్గించినందుకు, అదే విధంగా విద్యుత్ టారిఫ్ పెంచడంలో ఉన్నటువంటి కొన్ని వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం పూనుకోనందుకు, అదే విధంగా చిన్న ఉద్యోగులపైన పెంచిన వృత్తి పన్నును ఎనిమిదింతలు పెంచినందుకు నిరసనగా మొత్తం జిల్లా కలెక్టరేట్ ఆఫీసుల ముందు సి.పి.ఎం. పార్టీ చేపట్టిన పికెటింగ్స్ జరుగుతున్నాయి. వేలాది మంది ఈ పద్ధతికి నిరసనగా పికెటింగ్స్

మంచిది కాదు. దీనిపైన ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఉద్యమాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి, ఎందుకంటే అందరికంటె నికృష్టమైన జీవితం గడుపుతున్నవారిని దృష్టిలోకి తీసుకోక పోవడం అన్యాయంగా ఉంది. వారికి పెద్దగా హక్కులు ఇవ్వలేదు. ఆ ఇచ్చిన హక్కులు కాస్తా తగ్గించడానికి ప్రయత్నించడం మంచిది కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ విధంగా స్పందించాలని గౌరవముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇప్పటికే ప్రభుత్వం ఆ సమస్య గురించి ఆలోచించి కొన్ని రాయితీలు ఇవ్వడం జరిగింది. మిగతా రాయితీల గురించి సి.ఎం.గారు తరువాత ప్రకటిస్తామని చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మీరు ఏమీ రాయితీలు ప్రకటించలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు 4,000 మంది క్వాలిఫైడ్ టీచర్స్ ఎన్నో సంవత్సరాల నుంచి వారి సమస్యపై పోరాటం చేస్తున్నారు. ఎన్నో సందర్భాలలో ప్రతిపక్షనాయకులే కాదు, చాలా మంది శాసన సభ్యుల దగ్గరకు, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి దగ్గరకు, వారు ముఖ్యమంత్రి కాకముందు మంత్రిగా ఉన్నపుడు కానీ, అంతకుముందు ప్రతిపక్ష పార్టీ నేతగా ఉన్నపుడు కాని చాలా మంది క్వాలిఫైడ్ టీచర్, వచ్చి అడగడం జరిగింది. దానీ తరువాత రాష్ట్ర శాసనసభలో ఎన్నో సందర్భాలలో చర్చ కూడా జరిగింది. ఈ క్వాలిఫైడ్ టీచర్ల విషయం ఒక సుదీర్ఘమైన చర్చలో పడిపోయింది. ప్రభుత్వం శాసన సభలో హామీ కూడా ఇవ్వడం జరిగింది. ఈ 4000 మంది క్వాలిఫైడ్ టీచర్లకు ప్రభుత్వం ఇస్తున్నది అతి తక్కువ సాలరీ. రు. 398/– జీతంపై నియమించబడిన వీరికి వర్తింపజేస్తున్న నిబంధనలను సడలిస్తామని రాష్ట్ర శాసన సభలో హామి ఇవ్వడం జరిగింది. వారి బాధ చాలా హృదయ విదారకమైనది. వారు హైకోర్టును ఆశ్రయించడం, ముఖ్యమంత్రిగారికి ఆశ్రయించడం, ఆ తరువాత అసెంబ్లీలో చర్చ రావడం, వచ్చిన తరువాత సుప్రీం కోర్టుకు పోవడం జరిగింది. కాని కొంతమంది క్వాలిఫైడ్ టీచర్లకు అప్పటి జీ.ఒ. 716లో చాలా స్పష్టంగా చెప్పారు. బెస్టులో ఎస్.సి. వర్గానికి చెందిన క్యాండిడేట్స్ 20 మార్కులు, బి.సి.లు 25 మార్కులు, ఓ.సి.లు 40 మార్కులు తెచ్చుకోవాలి. అలావస్తేవారు క్వాలిఫైడ్‌గా ఉంటారని, ఆ సంబంధిత కార్యాలయాలలో డిల్లాలోవారీగా పెట్టారు. ఈ మధ్యనే కొంతమంది హైకోర్టుని 10.20 ఆశ్రయించడం జరిగింది. పిటీషనర్స్‌ని వెంటనే డిల్లాల వారిగా నియామకం ఉ. చేయమని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దానికి ప్రభుత్వం స్పందిస్తూ హ్యాండిలింగ్స్ జారీ చేసింది. జీ.ఓ.ఎం.ఎస్. నెం. 156 తేదీ 8.7.1996 ప్రకారం భర్తీ చేయమని చెప్పారు. దాని ప్రకారం డిల్లాలలో రిక్రూట్‌మెంట్ చేస్తున్నారు. అలా సెలక్ట్ అయిన టీచర్స్ లిస్ట్ ప్రకటించారు. అందులో ఎంతోమంది అసలు క్వాలిఫై కాని వారిని కూడా చూపించారు. హైకోర్టుకి వెళ్లిన వారినే భర్తీ చేస్తే మేమంతా ఏమైపోతామని మిగిలిన క్వాలిఫైడ్ టీచర్స్ అడ్వకేట్స్ ద్వారా కోర్టుని అప్రోచ్ కావాలని అనుకొంటున్నారు. అడ్వకేట్స్ దగ్గర మీరు క్యూలలో నిలబడుతున్నారు. ఆ అడ్వకేట్లు ప్రభుత్వ యంత్రాంగం అంతా తుప్పుపట్టి పోయింది. దానికి కొంత గ్రీజ్ పెట్టాల్సి ఉంటుందని చెప్పి ఆ నిరుద్యోగుల దగ్గర నుంచి అధిక మొత్తాలు కావాలంటున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం నాలుగు వేల మంది క్వాలిఫై అయినప్పటికీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదు. హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిన వారికే ఉద్యోగాలు ఇస్తున్నారు. మిగిలిన వారు కూడా హైకోర్టుకి వెళితే తప్పక ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో లక్షలాది రూపాయలు అడ్వకేట్‌ని పెట్టుకోవడానికి వెచ్చిస్తున్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకొని ఆ ఉద్యోగస్తుల తరఫున ప్రభుత్వమే అడ్వకేట్‌ని నియమించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఆ క్వాలిఫై అయిన విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే 398 రూపాయల జీతం కోసము వారి జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారు వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు:– అధ్యక్షా, క్వాలిఫైడ్ టీచర్స్ నియామకం కోసం జి.ఓ. జారీ చేయడం జరిగింది. ఆ మధ్య కాలంలో ఈ విషయన్ని ఎవరూ ప్రభుత్వం యొక్క దృష్టికి తేసుకురాలేదు. తదుపరి కొంత మంది హైకోర్టుకి వెళ్లడం జరిగింది. ఈ విషయం హైకోర్టులో పెండింగ్ ఉంది. కాబట్టి, ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలన్నది హైకోర్టు నిర్ణయాన్నిబట్టి ఉంటుంది. హైకోర్టు నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, మీరు జి.ఓ. తీసుకు వచ్చారు. ఆ జి.ఓ. ప్రకారంగా మిగతా క్వాలిఫైడ్ అయిన వారినీ కూడా భర్తీ చేయండి. ఉద్యోగాల గురించి హైకోర్టుకి వెళ్లాలంటే ఎట్లా? ఈ సమస్యపై అనేక పర్యాయాలు శాసనసభలో చర్చించడం కూడా జరిగింది. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు కూడా చర్చించారు.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు:– అధ్యక్షా, హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత చాలా రోజుల గ్యాప్‌తో ఈ జి.ఓ. జారీ చేయడం జరిగింది. ఆ మధ్య కాలంలో ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చిన పరిస్థితులు లేవు. జి.ఓ. జారీ చేసే సందర్భములో సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి, తేవడం జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి జి.ఓ. జారీ చేయడం జరిగింది. ఇప్పుడు క్వాలిఫై అయిన వారు ఉండి హైకోర్టులో పిటీషన్ ధాఖలు చేసినప్పుడు ఈ సభలో ప్రస్తావించడం మంచిది కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– మీరు వేరే ఫాంలో వస్తే చర్చించవచ్చు. ఇది జీరో అవర్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నేరస్థుల విషయంలో అడ్వకేట్స్‌ని నియమించుకోలేని వారికి ప్రభుత్వమే అడ్వకేట్స్‌ని నియమిస్తుంది. అవిధంగానే ఈ క్వాలిఫైడ్ టీచర్స్ విషయంలో కూడా అడ్వకేట్స్‌ని మీరే నియమించండి.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు:– గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట): – అధ్యక్షా, రాష్ట్రంలో ఉర్దూ టీచర్స్ పోస్టులు దాదాపు 5000లు ఖాళీగా ఉన్నాయి. హైదరాబాద్ సిటీలో 750 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్స్ ట్రెయినింగ్ కోర్స్ పాస్ అయిన అభ్యర్థులు ఉర్దు భాషలో దాదాపు 6 వేల మంది ఉన్నారు. ఈ పరీక్ష పాస్ కావాలంటే 50 మార్కులు రావాల్సి ఉంది. 15.3.1996న ఓరల్ టెస్ట్, కూడా జరిగింది. దానికి 15 మార్కులు కేటాయించబడ్డాయి. 85 మార్కులకు రిటెన్ టెస్ట్‌లో 50 మార్కులు రావాలంటే దాదాపు 60 పర్సెంట్ మార్కులు సంపాదించాలన్న మాట. ఇది ఉర్దూ టీచర్స విషయంలో జరుగుతున్న అన్యాయని చెపుతున్నాను. ఇతర లాంగ్వేజీ పరీక్షలలో 30, 35 మార్కులు వస్తే క్వాలిఫై చేస్తున్నారు. ఉర్దూ టీచర్స్‌లకు 50 శాతం మార్కులు రావాలంటే

కష్టమౌతోంది. ఇక ఓరల్ టెస్ట్ విషయంకి వస్తే ఇంటర్వ్యూలో చెనా దేశ ఫారెన్ మినిస్టర్ ఎవరు అమేరికాకు డిఫెన్స్ మినిస్టర్ ఎవరు అని టీచర్ పోస్టుకి సంబంధం లేని ప్రశ్నలు వేస్తున్నారు. ఉర్దూ టీచర్ల పోస్టులను అలాగే ఖాళీగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఉర్దూ లాంగ్వేజికి సంబంధించిన అభ్యర్థుల వయస్సు పరిమితి దాటిపోతోంది. పాఠశాలలలో ఉర్దూ టీచర్స్ లేక విద్యార్థుల భవిష్యత్తు సర్వనాశనమైపోతోంది. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రభుత్వం తరఫున ఎవరైనా మాట్లాడతారా?

10.30 ఉ. శ్రీ టి. దుర్గా ప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యుల బాధను అర్థం చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ముహ్మద్ అమానుల్లా ఖాన్:- అధ్యక్షా, సి.ఎం.గారి దగ్గర ఫైల్ వుంది. మూడు వేల వేకెన్సీలు వున్నాయి. సీబీలోనే 700 పోస్టులు వున్నాయి. ఈ నెల 29న ఇంటర్వ్యూలు జరిగాయి.

Mr. Speaker:- This is Zero Hour. You come in another form. You give notice.

శ్రీ టి. దుర్గా ప్రసాద రావు:- అధ్యక్షా, ప్రస్తుతం ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. కనుక వెంటనే మేము ఏమీ చేయలేము. ఈ విషయంలో తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వి. పురుషోత్తమ రావు (సిర్పూర్):- అధ్యక్షా, ఇది మెడికల్ డిపార్టుమెంటుకు సంబంధించింది. ఈ విషయానికి ముఖ్యమంత్రిగారు ప్రయారిటీ యివ్వాలి. అదిలాబాదు జిల్లాలో అతిసార వ్యాధి ప్రబలి వుంది. దాని మూలంగా అనేకమంది ప్రాణాలను కోల్పోతున్నారు. రోజుకు 3, 4 నుండి 10 మంది మరణించడం జరుగుతున్నది. ప్రజల భయాందోళనలతో వూళ్లను విడిచి వెళుతున్నారు. మరణించిన వారి సంఖ్య 50 నుండి 150కి పెరిగింది. అది ఇంకా పెరుగుతూనే వుంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో ప్రజలకు తెలియడం లేదు. మొన్న ముఖ్యమంత్రిగారు సిర్పూర్ వచ్చినప్పుడు అధికారులకు ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు పంపామనీ, టీమ్స్‌ను పంపుతున్నామనీ అన్నారు. వాటర్ పొల్యూషన్, ఫుడ్ పొల్యూషన్‌ను కంట్రోలు చేయాల్సి వుంది. దీని మూలంగా 6 మాసాల క్రితం వివాహం అయిన 22 సంవత్సరాల యువకుడు ఒకతను మరణించడం జరిగింది. మరి ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నదో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు, ఇన్‌చార్జ్ మంత్రిగారు వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకుంటారని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు:- అదిలాబాద్ జిల్లాలో ఈ అతిసారి వ్యాధి ప్రబలకుండా వుండేందుకు గాను అక్కడి డాక్టర్లనే కాకుండా వేరే డాక్టర్ల బృందాలను కూడా అక్కడికి డెప్యూటే చేయడం జరిగింది. అది వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతున్నది. అధికారులనాదేశించి బ్లీచింగ్, క్లోరినేషన్ కొరకు నిధులు యివ్వడం జరిగింది. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా ఎక్కడైనా లోపాలు జరిగినట్లుగా వుంటే, తప్పకుండా చర్యలు తీసుకుంటామనీ, వాటర్ కంటామినేషన్, ఫుడ్ కంటామినేషన్ విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):- అధ్యక్షా, 1995-96లో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన కులాల సంక్షేమం కోసం సుమారు 5 వేల వ్యవసాయ బావులను మంజూరు చేయడం జరిగింది. ఒక వ్యవసాయ బావి నిమిత్తం సుమారు 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. మన దివంగత ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు వెనుకబడిన కులాల వారి సంక్షేమార్థం ఈ బావులను మంజూరు చేస్తూ జి.ఓ. యివ్వడం జరిగింది. మరి ఆ జి.ఓ. ప్రస్తుతం అమలు జరగడంలేదు. వెనుకబడిన వారి సంక్షేమం కోసం యివ్వబడిన ఈ బావులను ఎ.పి.ఐ.డి.సి. వారు 35 వేల బావులు పూర్తి చెయాలి. అయితే జి.ఓ.ను అమలు చెయకపోవడంలో ప్రభుత్వం వుద్దేశం ఏమిటి? ఈ బావుల త్రవ్వకాన్ని పైవేటు వారికి యిచ్చి త్రవిస్తున్నారు. కారణం ఏమిటి? అలాగే ఈ బావుల విషయంలో 5 వేల రూపాయల నుంచి, 7,500 రూపాయల కుంభకోణం చొప్పున మొత్తం 4 కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిందనీ సభ ద్వారా మీ దృష్టికి తేవడం జరుగుతున్నది. మరి ముఖ్యమంత్రిగారు నీతివంతమైన పాలనను అందిస్తామంటున్నప్పుడు ఈ విషయానికి సమాధానం తెలుపమనండ.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- అధ్యక్షా, ఈ బావుల త్రవ్వకం రాష్ట్ర వ్యాప్తంగా ఐ.డి.సి. నిర్వహించాలని ఆసంస్థకు అప్పగించడం జరిగింది. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రైతులపరంగా తక్కువ ఖర్చుతో తాము బావులను తవ్వించుకుంటామని, అందుకు ఒప్పుకోవలసిందిగా డిమాండు వచ్చింది. ఆ డిమాండును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇంతవరకు ఐ.డి.సి.సంస్థ బావులను త్రవ్వుతున్నది.

సభాకార్యక్రమము:
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి చేయుట గురించి.

10-40 ఉ. శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- అధ్యక్షా, ఉభయగోదావరి జిల్లాలోని రైతులు వాటర్‌సెస్, కరెంటు ఛార్జీలు చేపల చెరువుల ఛార్జీలు పెంచిన విషయంలో సమైక్యంగా అందరూ కలసి శాంతియుతంగా ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగింది. కరెంటు ఛార్జీలను ఒక

హెచ్.పీ. నుంచి 3 హెచ్.పీ. వరకు 50/- రూపాయలు నుంచి 150/- రూపాయలకు పెంచారు. 10 హెచ్.పీ. ఉన్నవాటికి సుమారు 400/- రూపాయలకు పెంచారు. ముఖ్యమంత్రిగారు రైతులతో చర్చించిన తరువాతనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెబుతున్నారు. నిజంగా రైతులతో ఒప్పుకొన్నట్లయితే నిన్న పెద్ద ఎత్తున శాంతియుతంగా వారు రాస్తారోకో కార్యక్రమం చేస్తూఉంటే వాళ్లపైన ఎందుకు లాఠీ ఛార్జి చేశారు? రైతుల్ని "అన్నదాత" అని చెబుతూనే ప్రభుత్వం వారికి ఏమి బహుమానం ఇచ్చిందంటే వారిపైన లాఠీ ఛార్జి చేయించడం. వాళ్ల మీద దారుణంగా లాఠీ ఛార్జి చేయించడం, జైలులో పెట్టడం, అరెస్టు చేయించడం ఇంకా ఎన్నో ఇబ్బందులకు గురిచేయడం జరుగుతూవున్నది. రెండవ రోజు కూడా రాస్తారోకో కర్యక్రమం జరుగుతూవున్నది. వారి కోర్కెలు ఏవైతే ఉన్నాయో వాటిని ఇంతకుముందు కూడా శాసన సభలో మా పార్టీ తరుపున లేవనెత్తి చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కసారయా పైసా కూడా పన్ను వేయమని చెప్పి ప్రజలకు వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు పార్లమెంటు ఎన్నికల ముందు రెండు రుపాయలకు కిలో బియ్యం ఇస్తామన్నారు.

(అంతరాయం)

రైతుల సమావేశం అయిన తరువాత, రైతులు కనీవినను అయినతరువాత ఈ విధంగా వారు ఎందుకు నిరసన ప్రదర్శనలు తెలియచేస్తున్నారు? మొన్నటి రోజున కూడా పార్టీ తరపున నేను, బాపిరాజుగారు, వెంకటరెడ్డిగారు, కోదండరెడ్డిగారు మాట్లాడము. రైతులపైన అన్యాయంగా అక్రమంగా, దారుణంగా పోలీసు వాళ్లచేత ప్రభుత్వం లాఠీ ఛార్జి చేయించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రైతులతో మాట్లాడిన తరువాత మళ్లీ ఏ విధంగా లాఠీ చార్జి చేయించారు? వాళ్లను అరెస్టు చేయడం జరిగింది. వాళ్లను వెంటనే విడుదల చేయాలి. ఏవైతే పెంచిన ఛార్జీలు ఉన్నాయో వాటిని వెంటనే విత్‌డ్రా చేయాలి అని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన సమస్య. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లోని రైతాంగ ప్రతినిధులు వచ్చిన తరువాత వాళ్లను కూర్చోబెట్టి వాళ్లకి సంపూర్ణంగా ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత, రైతాంగం మేము ఆలోచించి చెబుతామని చెప్పి ఆ ప్రతినిధులు జిల్లాలకు వెళ్లి చాలా మంది రైతులు ముఖ్యమంత్రిగారి ప్రతిపాదనలు ఆమోదించారు. ఒక పెద్ద సెక్షన్ ఆమోదించింది. ఉభయగోదావరి జిల్లాలో రాజకీయపరంగా ఒక చిన్న సెక్షన్ దానిని వ్యతిరేకించింది. ఈ ఉద్యమాలు నడపడంలో మాకు అనుభవం ఉంది. ఉభయగోదావరి జిల్లాల ఎం.ఎల్.ఎలను టార్గెట్ చేసి శ్రీ ఎం.వి. కృష్ణారావు 2, 3 సార్లు ఎలిగేషన్ చేశారు. నన్ను డౌన్ డౌన్ అన్నారు. ఈ ఇస్యూని ప్రావోక్ చేయకుండా రైతాంగాన్ని నమ్మించడానికి కృషి

చేస్తున్నాము. కాని ఈ సందర్భంలో దీనిని పొలిటికలైజేషన్ చేసి ఏమైనా సాధించలన్న దృష్టితో కొంతమంది చేస్తున్నారు. రైతాంగం సమస్య చాలా సున్నితమైనది కనుక వారి పైన లాఠీ ఛార్జి చేయడం ఎట్టి పరిస్థితులలోను ఆమోదించకూడదు. లాఠీ ఛార్జి పై రామవరంలో జరిగింది. దీని విషయంలో మాత్రం ప్రభుత్వం పోలీసులకు క్లియరెన్స్ ఇచ్చి ఈ ఉద్యమాన్ని ప్రక్కదారులు పట్టించడం కోసం లాఠీ ఛార్జి చేయించడం కాల్పుల వరకు తీసుకొనివెళ్లడంకోసమే ఈ రకమైన ప్రయత్నం జరిగింది. దీనిని నివారించిడం కోసం రైతాంగం మీద లాఠీ ఛార్జి, ఫైరింగ్ చేసినందువల్ల వాళ్లకు ఎక్కువ అవకాశం ఇచ్చినవాళ్లం అవుతాము. పొలిటికల్ కు అవకాశాలు ఇవ్వకుండా శాంతియుతంగా చేసుకొనేందుకు అందరికి హక్కు ఉన్నది. 48 గంటలపాటు ధర్నా చేస్తున్నారు. కనీసం జబ్బు వచ్చిన వాళ్లను అయినా హాస్పటలకు వెళ్లనీయడంలేదు. వెళ్లిల సీజన్, పెళ్లిలు జరుగుతున్నాయి ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రేసు మిత్రులకు నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, అందరి ఇళ్లలో పెళ్లిలు జరుగుతున్నాయి ఇబ్బంది వస్తున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని ఎలా చేయండి. మీరు సత్యాగ్రహంచేశారు. నేను సత్యాగ్రహంచేశాను. రైతాంగం మీద లాఠీ ఛార్జి చేయవద్దు అని మంత్రిగారు క్లియరెన్స్ ఇవ్వండి. నీటి తీరువా విషయంలో కాని విద్యుచ్ఛక్తి విషయంలో కాని మీరు రేట్స్ తగ్గించే ప్రయత్నం చేయండి. ఈ ఉద్యమం ప్రక్కదారి పట్టకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్ష, ప్రజాస్వామ్యంలో అసమ్మతి తెలిపే హక్కు పౌరులు అందరికి ఉన్నది. వాళ్లు అసమ్మతి తెలుపుతూ శాంతియుతంగా ప్రదర్శన జరుపుతావుంటే ప్రభుత్వం ఏవిధంగా కూడా బోక్యం చేసుకోవడం మంచిది కాదు. ఏవిధంగాన్నైనా రైతాంగం పైన పోలీసులు లాఠీ ఛార్జి మాత్రం మంచిది కాదని మా పార్టీ అభిప్రాయంగా చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్ష, ఉభయ గోదవరి జిల్లాలో అదే విధంగా ఇతర జిల్లాల్లో పెంచిన విద్యుత్ చార్జీలు, నీటితీరువా కానీయండి శ్రీ వంకా సత్యనారాయణ చెప్పినట్లు కాంగ్రేస్ పార్టీ వారు, తెలుగుదేశం, సి.పి.ఐ. అని కాకుండా పార్టీలకు అతీతంగా ఈ నాడు రైతులు ఉద్యమిస్తున్నారు. ఈ ఉద్యమం పెళ్లిలకు, పేరంటాలకు అడ్డంగా ఉంది. శాసన సభలో ముఖ్యమంత్రిగారు రైతులు ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు మిత్రపక్షాలుగా ఉన్నవారు కూడ శాసన సభను కూడా వేదికగా ఉపయోగించుకోవడం పద్ధతి కాదు. నా అభిప్రాయం ఏమిటంటే ఈనాడు రైతుల ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నంలో భాగంగా చేసిన లాఠీ ఛార్జిని మేము ఖండిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు దయచేసి విద్యుత్ ఛార్జిలు, నీటితీరువా కానీయండి ఈ బడ్జెటు సమావేశాలు అయిపోయేంతవరకు అటియెన్సులో పెడతామని చెప్పండి. రైతులు ఉద్యమిస్తే లాఠీ ఛార్జి కావచ్చు, ఫైరింగ్ కావచ్చు ప్రభుత్వ మనుగడకే ప్రమాదం వచ్చే

జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి
చేయుట గురించి.

సూచనలు కనిపిస్తున్నాయి. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటనచేస్తే లాఠీ ఛార్జీలు ఉండవు పెళ్లిలకు, పేరంటాలకు ఇబ్బంది ఉండదు. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

10.50 ఉ. శ్రీ పర్వత సుబ్బారావు (పత్తిపాడు):- అధ్యక్షా, ఈ సంఘటన మా నియోజకవర్గంలో ఎర్రవరం గ్రామం సెంటర్‌లో జరిగింది. అక్కడ రైతులు ఒక 50 మంది ఉంటారు. వారు వచ్చి అక్కడ ధర్నా చేయడములో లారీ వారు ఆగి ఒక గంట పోయిన తరువాత మమ్మల్ని వదలండని వారు రాడ్స్ పట్టుకొని దెబ్బలాడడానికి వెళ్లడంతో అక్కడి పోలీసు వారు కూడా ఉండి వారిని వీరిని అపుచేయడములో ప్రయత్నం చేస్తూ ఉండగా ఆ పోలీసు వారి పైన రైతులు కొంతమంది రాళ్లు విసరగా వారికి దెబ్బలు తగిలాయి. హాస్పిటల్‌లో కట్లు కట్టించుకున్నారు. ఈ పరిస్థితిలో అక్కడ ఇతర రాజకీయ పార్టీల వారు దీనిని మన ముఖ్యమంత్రిగారు చేసినటువంటి కార్యక్రమానికి వ్యతిరేకం చేయాలనే ఉద్దేశముతో చేయడం తప్ప అక్కడ ఎవరూ రైతులు లేరు. వారు కూడా పెద్ద రైతులు కాదు. సినిమా వ్యాపారం చేసుకొనే వాడు ఒకడు ఉన్నాడు. ఇతర రాజకీయ పార్టీ ప్రోత్సహించి చేస్తున్నది. ఇది యథార్థం, దీనిని గ్రహించి ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటారో తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- తమ ద్వారా నేను ముఖ్యమంత్రిగారిని కోరుకొనేది....

Mr. Speaker:- This is only a special mention. You mention as briefly as possible. What is your opinion?

శ్రీ కె. బాపిరాజు:- చాలా దురదృష్టం, ఎందుకంటె పెద్దలు వంకా సత్యనారాయణ గారి లాంటి వారు....

(ఇటరప్షన్స్)

Mr. Speaker:- That is his opinion. You can express your opinion, please.

శ్రీ కె. బాపిరాజు:- ఒపీనియన్ ఏమిటి సార్. ఇంతకంటె వరస్ట్ ఒపీనియన్ ఎవరికి ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

Sri P. Nageswara Rao:- This is not the way.

Mr. Speaker:- Bapi Raju garu, you can express your opinion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దిసీజ్ టూ ముచ్. We will protest it.

Sri K. Bapi Raju:- I am telling you, Sir.

Mr. Speaker:- Let him complete.

శ్రీ కె. బాపిరాజు:- నేను అయ్యాక మెన్షన్ చేయమనండి...

Mr. Speaker:- I am permitting you.

Sri P. Nageswara Rao:- I will protest it, Sir.

Mr. Speaker:- I will clarify.

శ్రీ వంకా సత్యనారాయణ:- విత్‌డ్రా చేసుకోమనండి.

శ్రీ కె. బాపిరాజు:- నన్ను చెప్పనివ్వండి. I will not withdraw it. నేను విత్‌డ్రా చేయను. ప్రాణం పోయినా విత్‌డ్రా చేయను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please take your seats.

Sri P. Nageswara Rao:- Are you allowing it? This is not the way. Let them give notice.

(ఈ దశలో శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ జి. యాదగిరిరెడ్డి, శ్రీ ఎమ్.బి. చౌహాన్, శ్రీ జి. మల్లేష్ స్పీకర్‌గారి సీటుకు ఎదురుగుండా వచ్చి ఎదో చెప్పడం ప్రారంభించారు)

Mr. Speaker:- Please take your seats. I have permitted him. Please take your seats.

జీల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి
చేయుట గురించి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హౌస్‌ని అంతా వారే కంట్రోలు చేస్తారా...

Mr. Speaker:- Please take your seats. Let him complete..

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము ప్రొటెస్ట్ చేస్తాము.

Mr. Speaker:- I will permit you later. Please take your seat. Let him tell.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- నా ప్రాణం పోయినా విత్‌డ్రా చేయను.

Sri Vanka Satyanarayana:- He has to withdraw. Otherwise, I will not go back to my seat.

Mr. Speaker:- Let him complete.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నోటీసు ఇచ్చి చేయమనండి. This is not the way. We have got equal Members. We do not like it. What is this? వారు 23 మంది ఉన్నారు. మేము 18 మంది ఉన్నాము....

(ఇంటరప్షన్స్)

(At this juncture, Sri M.B. Chowhan approached the Podium and was seen talking something with the Hon'ble Speaker.)

Mr. Speaker:- Please take your seats.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు కూడా సంఖ్య ఉంది, 18 మంది ఉన్నాము, స్టాల్ చేయాలంటే చేస్తాము. I want to go on record.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I have permitted him to go on record. Let him say. I request all the Members to take their seats. Please take your seats.

(ఈ దశలో స్పీకర్‌గారి టేబెల్‌కి ఎదురుగా వెళ్లిన సభ్యులు తిరిగి సీట్లలోకి వెళ్ళారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- సబ్మిషన్ సార్... This is not the way. We do not allow it.

Mr. Speaker:- I will permit you. Please take your seats. Vithal Reddy garu, please take your seat. I will permit. Please take your seats. Let him say first. Please take your seats.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఈ కపట నాటకాలు ఎందుకండి...

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారు కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- పాయింట్ ఆఫ్...

(At this stage, Sri P. Janardhan Reddy was on his legs.)

Mr. Speaker:- Let him say. Janardhana Reddy, please take your seat. I will permit you all.

Sri P. Nageswara Rao:- We are equally strong. We can also stall the House. But, it is not our intention.

శ్రీ ఎమ్.బి. నాయక్ (దేవరకొండ):- తక్షణమే వారిని వెజాగ్ మెంటల్ హాస్పిటల్‌కి పంపండి.

(ఇంటరప్షన్స్)

జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి
చేయుట గురించి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- పార్టీ నుంచి మేము సడిపిస్తున్నామని చెప్పండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు, కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము 18 మంది ఉన్నాము. We are equally strong..

Mr. Speaker:- I will permit you. Permit me to say. Please hear the Chair first.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా...

శ్రీ కె. సుబ్బరాజు:- అయన వీక్ డ్రా చేసుకుంటేనే మాట్లాడాలి....

Mr. Speaker:- Whether you want to hear from me or not? I will permit you. First, hear from the Chair. Every Member has got right to say whatever he thinks within the limits and by observing the procedure and rules. So, he should not go beyond parliamentary practices. When once a Member has expressed his opinion another Member should not speak on that opinion. Bapi Raju garu, you can tell your opinion but you are not supposed to speak on the opinion expressed by another Member. You can express whatever you think but you are not supposed to comment on an opinion expressed by a Member. You have to keep that in mind. Because that 'word' does not look nice please withdraw it and speak.

Sri P. Nageswara Rao:- Sir,

Mr. Speaker:- I have told him to withdraw that word. Please. Nageswara Rao garu, I told him to withdraw that word. You can express later.

Sri K. Bapi Raju:- Sir, I am the last man to say that.

Mr. Speaker:- Mr. Bapi Raju, that comment is not good. You are not supposed to say anything on the opinion expressed by a Member. You withdraw that word. The word 'Worst' is not Parliamentary. Please withdraw it.

Sri K. Bapi Raju:- It is not like that.

Mr. Speaker:- That is a different matter. Do not argue on that matter.

Sri K. Bapi Raju:- I do not know what you are trying to ask me.

Mr. Speaker:- No. It is very bad.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, a submission to the Chair.

(At this juncture, some Hon'ble Members of CPI and (Congress-I were exchanging words emotionally)

Mr. Speaker:- We are running short of the time. The Members should understand it.

11.00 | శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం, ఉ. | వారు కూడా ఇచ్చారు. They have got every right to say on their own adjournment motion. మాకు మా రైట్ ఉంది. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసును డికెరె చేశామని మీరు చెప్పారు. దాని బదులు జీరో అవర్‌లో స్పెసల్ మెన్షన్ చేయమని చెప్పారు. మా ఏంగిల్ వేరు. వారి ఏంగిల్ వేరు. మా పద్ధతులలో

మేము ఉద్యమాలను బలపరుస్తాం. ఎవరైనానరే ప్రజాస్వామ్య పద్ధతులలో సత్యాగ్రహంగానీ మరొకటి గానీ చేస్తుంటే వారికి వున్న హక్కుల్ని హరింపజేయడానికి వీలులేదని మా అభిప్రాయాన్ని మేము తెలియజేశాం. అట్లాగే లాఠీఛార్జ్ జరిగింది కాబట్టి దానిని ఖండిస్తున్నాం. ఉద్యమాన్ని ప్రక్కదారి పట్టించే విధంగా వ్యవహరించడానికి వీలులేదని ప్రభుత్వ వర్యుల్ని మేము అండిస్తున్నాం. వారు కూడా ఉద్యమాన్ని బలపరిస్తే తప్పులేదు. వారికి ఆ హక్కు ఉంది. వారే కాదు, మేము కూడా ఉద్యమాల్ని నడిపించాం. కాని మేము చెల్లడింపిన అభిప్రాయం మీద ఇదంతా చెత్త అభిప్రాయం, ఇది ఘోర్ లక్ష్యం, ఫలానా ఆయన ఇటువంటి వాడు, ఫలానా అయన అటువంటి వాడు అని మీరు అంటే వెస్టెడ్ ఇంట్రెస్ట్‌తో మీరే ఈ పని చేశారని మేము అంటున్నాం, అందుకు కావలసిన రుజువులు, ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. కాని వారు ఇలా మాట్లాడడం, అందులోనూ మిత్రులు బాపిరాజుగారి లాంటి వాను ఏకవచన ప్రయోగం చేయడం బాగాలేదు, కావాలంటే మీరు రికార్డు చూడండి, నేను వింటున్నాను. మేము అలా ఎప్పుడూ అనలేదు, అనదలచుకోలేదు కూడా. మాకు ఎంతో బలం ఉందని వారు అనుకోవచ్చు, వారికి 23 మంది సభ్యులు ఉన్నారు, మాకు కూడా 18 మంది సంఖ్య బలం ఉంది. కావాలంటే 5 మందితో కూడా వాస్‌ను స్వాల్ చేయగలుగుతాం. కాని Here, the prestige of our Party is involved. He has commented individually. I do not leave it. I do not like it. I am taking it individually now. ఈనాడు పర్వసివ్‌గా రైతు ఉద్యమాన్ని తప్పుదారి పట్టించే విధంగా మీరు ప్రభుత్వానికి తొత్తులు అయిపోయారని మేము అనదలచుకోలేదు. ప్రతి అంశంలోనూ మేము రియాక్ట్ అవుతున్నాం, సలహాలు చెప్పవలసిన చోట సలహాలు చెపుతున్నాం, విమర్శించవలసి వచ్చినప్పుడు విమర్శిస్తున్నాం, బలపరచవలసి వచ్చినప్పుడు బలపరుస్తున్నాం. అంతేతప్ప మీ మాదిరిగా అక్కడొకటి, ఇక్కడొకటి మేము చెప్పదలచుకోలేదు, చెప్పము....

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- అధ్యక్ష....

Sri P. Nageswara Rao:- We have every right to say on each and every subject.

(Interruptions)

Yes. I stand by it. I stand by it. Again and again I am telling. If it is not withdrawn.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాకు ఆ పరిస్థితి రావద్దని కోరుకొంటున్నాను...

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను 7 సంవత్సరాలనుంచి ఎం.ఎల్.ఏ.గా ఉన్నాను, 4 సంవత్సరాలు ఎం.ఎల్.సి.గా ఉన్నాను. నేను ఎప్పుడూ ఈరకంగా ఉద్రిక్త వాతావరణంలో మాట్లాడవలసిన అవసరం రాలేదు. కాబట్టి ఈ సమస్య పరిష్కారం కాకుండా ఈ సభలో ఇంకో సబ్జక్ట్ తీసుకొనడానికి మాత్రం అంగీకరించడానికి నేను సిద్ధంగా లేను. కాబట్టి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఈ పరిస్థితిని ఉపశమింపజేయడానికి మీ పద్ధతిలో మీరు ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is an unfortunate deadlock. Sir, as far as raising of certain people's problems are concerned, all Members are welcome and the Government is second to none to respond to them. This part is very, very clear. That angle is over. When one Member passes a valued judgement on the submission made by another Member problem will arise. You have, very rightly, cautioned this House that no Member is supposed to comment on the submission of another Member, much less, passing a valued judgement. It is unfortunate that my good friend and the former Legislative Affairs Minister, Mr. K. Bapi Raju, passed a valued judgement on a Hon'ble Member's submission to this House. Now, any Parliamentarian who loves parliamentary practices, would normally withdraw it and normally say that his intention is not to allow such things to happen and allow the House to function. Ofcourse, this House is not helpless in its functioning. That part I need not reiterate. It is incorrect also. But, Sir, if he throws the House into pandemonium especially, when there is so much to discuss and a very little time is available, it is incorrect. We are not doing justice as good and proper democrats. Through you, I appeal to this House, let the House come back to normalcy. Let us go ahead. Let us discuss people's problems and try to find solutions to them. Let us be useful to the people as a vibrant democracy that ought to be.

Thank you very much.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్ష, పార్లమెంటరీ డెమొక్రసీలో అనేక పార్టీలు ఉంటే సాధారణంగా అన్ని పార్టీలకూ ఏకాభిప్రాయం ఉండదు. ఎవరి అభిప్రాయం వారికి ఉంటుంది. కాని ఆ అభిప్రాయం ఇతరులను నిందించే పద్ధతిలో మాత్రం ఉండకూడదు. మీరు మాట్లాడింది చెత్త అని వారు అంటే వారు మాట్లాడేది చెత్త అని ఇంకొకరు వారిని అంటే అది ఇద్దరికీ కూడా గౌరవప్రదం కాదు. మీరు ఏమ్మైనా ఖండించదలచుకొంటే ఖండించండి, ఖండిస్తూ మాట్లాడండి. అది శాసన సభ పద్ధతి అవుతుంది. అంతేతప్ప ఒకరు మాట్లాడింది అంతా చెత్త, నేను మాట్లాడించే కరెక్ట్ అంటే నువ్వు మాట్లాడిందే చెత్త అని సహజంగా ఇంకొకరు అనే పరిస్థితి వస్తుంది. కనుక అలాంటి అగౌరవమ్మైన విధంగా వ్యవహరించడం ఏ పార్టీకే సమంజసం కాదు. ఇప్పటికే చాలా నష్టం జరిగింది కాబట్టి సభ సమయాన్ని దుర్వినియోగ పరచకుండా వారు ఆ పదాన్ని వాడినందుకు విచారాన్ని అయినా వ్యక్తం చేయాలి, లేదా ఆ మాటల్ని వాపస్ తీసుకోవడం మంచిది. అది మీకు హుందాగా వుంటుందని మా పార్టీ అభిప్రాయంగా తెలియజేస్తున్నాను.

11.10 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్. బాపిరాజుగారు ఎవరినయినా నొప్పిస్తారంటే
ఉ. అది చాలా పొరపాటు. ఎన్ని రోజుల నుంచో ఆయనను చూస్తున్నాము. ఆయన మీసాలు చూసి మిస్టేక్ చేసుకోవచ్చేమో కాని ఆయన తన భాషాపరంగా కాని, ఆయన బిహేవియర్ కాని ఇన్ని సంవత్సరాల నుంచి చూస్తూన్నాము. ఎప్పుడూ సౌమ్యంగా అందరితో కలసి ఉంటారు. తను ఉపయోగించిన పదజాలం మీద నా అభిప్రాయం నాకు ఉంది. ఏది ఎలా ఉన్నా అన్‌పార్లమెంటరీగా ఆయన వరస్ట్ అన్న పదాన్ని ఉపయోగించారు. స్పీకర్‌గారు అడ్వయిస్ ఇచ్చారు. స్పీకర్‌గారి అదేశాన్ని మన్నించి మీరు దానిని ఉపసంహరించుకోండి. చాలా మంది సభ్యులు మాట్లాడుతున్నారు. మీగతా ఈ సమయం వృధా కాకుండా వేరే అంశానికి పోయే అవకాశం ఉంటుంది. గౌరవ పూర్వకంగా మీ ద్వారా బాపిరాజుగారికి మనవి చేసుకుంటున్నాను. ఉపసంహరించుకోండి.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్ష, నేను ఫీల్ అయ్యేవాడిని కాదు. నేను ఒకరిని బాధ పెట్టేవాడిని కాదు. నేను చక్కగా చెబుతాను. వెరీ సెన్సిటివ్ మ్యాటర్. మొన్ననే శాసన సభలో రైతుల గురించి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రిగారితో మనవి చేస్తూ కూడా ఇది రాజకీయం అనే మాట రాకూడదన్న దృష్టితో దానిని ప్రత్యేకంగా మనవి చేశాను.

ఇవ్వాళ పెద్దలు, పూజ్యులు వంకా సత్యనారాయణగారు నేను చాలా స్నేహితులం వయసులో తేడా ఉన్నప్పటికీ కూడా. కాని నేను ఎప్పుడైనా ఒకరు నన్ను కష్టపెడితే స్వీకరించి తిరిగి అవతల వారికి సహకరంచాను కాని తిరిగి నేను నా కష్టాన్ని ఎవరి నెత్తిన పెట్టిన వాడిని కాదు. ఇది కొత్త రోజు. నా మాటతో కష్టపడిన తొలిరోజు. కాబట్టి దానిని ఎలాగా మంచి మనసుతో సరిచేసుకోవాలో మీరిచ్చిన కొద్ది సమయంలో సరిచేసుకునే శక్తి ఆ భగవంతుడు నాకిచ్చాడని నమ్మకం ఉంది. ఆ దృష్టితోనే నేను మొన్న కూడా చెప్పాను. ఇది కేవలం రాజకీయంగా అవకాశం తీసుకుని ఆరోపణ చేయడం కాదు. మొన్న ఏలూరులో

చేసినప్పుడు ప్రత్యేకంగా నేను దారిలో దొరికితే ఆ కార్యక్రమానికి కొంతమంది రైతులు తీసుకువెళ్ళారు. మరి కొద్ది మంది రైతులు తరువాత అన్నారు. రాజకీయపరంగా, ఎం.ఎల్.ఎ. పరంగా వస్తే మటకు రావద్దు, మేము రాజకీయాలకు అతీతంగా చేసుకుంటున్నాం అన్నారు. అదేమిటి రైతుగా రాకూడదా అని కొద్ది మంది అన్నారు. ఆ రకంగా చిక్కడిపోయాను. ప్రజాప్రతినిధిగా అది నాకు తొలిసారి అనుభవం. రెండవ అనుభవం ఇది. అయినప్పటికీ దానిని పెద్ద మనసుతో స్వీకరించి అది దృష్టిలో పెట్టుకుని మొన్న మాట్లాడినప్పుడు తమరి ద్వారా ప్రత్యేకంగా అవకాశం ఇచ్చిన దానికి ముఖ్యమంత్రిగారు చెప్పారు. వాలా మంది రైతులతో మాట్లాడాము, కన్విన్స్ అయ్యారు. అభినందనలు తెలిపారు. రైతులు సహకరించారంటే నేను ముఖ్యమంత్రిగారికి చెప్పాను– అయ్యా అభినందనలతో సంతృప్తి చెందకండి. రైతులు ఆందోళనగా ఉన్నారు. దయచేసి నన్ను మిస్లీడ్ చేసుకోవద్దు మీరిచ్చిన స్టేట్‌మెంట్‌తో రైతులు సంతృప్తి చెందితే నా దృష్టిలో ఏదయినా అప్పుడు అంటే అది రాజకీయపరంగా మాట్లాడిన స్వభావం అవుతుందేమోనని నేను మొన్న కూడా అన్నాను. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో సంతృప్తి లేదు. నేను రాష్ట్రం అంతటి గురించి చెప్పడం లేదు. వెస్ట్‌గోదావరి గురించి మాట్లాడుతున్నాను. ఆ జనంలో నేను కూడా ఒకడిని. వారి బాధలను చెబుతున్నాను.

శ్రీ ఎం.టి. చౌహాన్:– అసలు పాయింట్‌కి రండి.

శ్రీ కె. బాపిరాజు:– ఓపిక కావాలి.

Mr. Speaker:– Let him express, please.

శ్రీ కె. బాపిరాజు:– దయచేసి అగండి. అక్కడి దాకా నా అవగాహన మేరకు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తాత్కాలికంగా అబేయన్స్‌లో పెట్టి వారియొక్క మన్ననలు తీసుకుని రాజకీయానికి అతీతంగా చేసుకుంటున్నారు కాబట్టి...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– కమ్ టు ది పాయింట్.

శ్రీ కె. బాపిరాజు:– నేను కన్‌క్లూడ్ చేస్తాను. దయచేసి కోఆపరేట్ చేయండి.

(Interruptions)

Mr. Speaker:– Let him finish. Already it is 11.15 a.m. We have to discuss the subject.

జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి
చేయుట గురించి.

శ్రీ కె. బాపిరాజు:– నేను గౌరవనీయమైన ముఖ్యమంత్రిగారిని కోరేది రాజకీయ దురుద్దేశ్యంగా మాట్లాడింది కాదు. అందుకని ఇది రాజకీయ దురుద్దేశ్యం కాదు. నీజంగా హర్షం ప్రకటించి ఆందోళన లేకపోతే నేను రాజకీయం నుంచి శాశ్వతంగా వెళ్లిపోతాను అని చెప్పడం ఆ రకంగా చెప్పాను. ఇంకో రకంగా వస్తే ఆ మాట అనవలసిన అవసరం లేదు. ఆ బాధలో మిమ్ములను ఇక్కడ ప్రత్యేకంగా, వ్యక్తిగతంగా అనలేదు కాబట్టి – సత్యనారాయణగారు కాంగ్రెస్ వారు దీనిని ప్రోత్సహిస్తున్నారు అన్న భావాన్ని ఎక్స్‌పెస్ చేసినప్పుడు బాధ కలిగింది. ఇది వ్యక్తిగతంగా బాపిరాజు ప్రోత్సహిస్తున్నారు అన్నా బాధ ఉండేది కాదు. కానీ పార్టీ పరంగా అంటే బాధ పడ్డాను. వ్యక్తిగతంగా అంటే బాధపడే వాడిని కాదు. ఈ పెద్ద మనిషిని నా యొక్క మాట – పెద్ద వాడు ఫ్రీడం ఫైటర్, అనేక కష్టనష్టాల పాలయ్యి జైలుకు వెళ్లిన మహానుభావుడు నా మాట ఆయన హృదయాన్ని గాయపరిస్తే ఇంతకంటే దురదృష్ట వాతా వరణం రాకూడదు. మరి నా జీవితంలో అలా బాధపడే అవకాశం కలిగించనివ్వను. మనస్ఫూర్తిగా మీ అందరి ముందు బాధను వ్యక్త పరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఏదయితే రైతుల ఉద్యమం పైన ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు నిన్న జరిగిన సంఘటనపైన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో ఒక్కక్క సారి బాధ ఆవేదన ఉంటుంది. అంతే కాకుండా ఎవరయితే ఇలాంటి సంఘటనలకు బాధ్యులో వారే ఇక్కడకు వచ్చి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి ఇవన్నీ శ్రీరంగనీతులు చెబుతుంటే ఏ రకంగా ఉంటుందో ప్రజలందరూ అర్థం చేసుకుంటారు. బాపిరాజుగారు అవేదనగా చెప్పారు. నేను పడుతున్నాను. రైతుల ఉద్యమం అని చెప్పారు. నేను ఆరోజు ఇక్కడ మాట్లాడుతూ మొత్తం ఎక్స్‌పైన్ చేశాను. తరువాత అందరూ కన్విన్స్ అయ్యారు. అయినా కూడా నేను కొంచెం బాధ ఉంది, వాళ్ల మనసులో ఉండే బాధను తీసి వేయాలని నేను రు. 550 నుంచి రు. 400లకు అంటే రు. 150లకు తగ్గించాను. 1992 జనవరి 4 1/2 సంవత్సరాల వరకు వైస్.పి.కి మీరు రు. 400లు చేశారు. ఆరోజు రు. 400లు చేసి మొన్న కూడా మీరన్నారు. మీరు మా పాలసీ ఇంప్లిమెంట్ చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. మీ పాలసీ, మా పాలసీ అని కాదు. ఎ.పి.ఎస్.ఇ.బి.ని స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం రేట్లు పెంచాము. కేవలం రైతుల బాధ చూసి మళ్లీ తగ్గించాము. మీ గవర్నమెంటులు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ కూడా రేట్లు యూనిట్‌కు 50 పైసలు ఛార్జి చేస్తున్నారు. అంతే కాకుండా రైతులకు చెప్పాను. అవసరం అయితే వేరే రాష్ట్రాలకు పోయి చూసి రండి. ఈ గవర్నమెంటు డబ్బు పెడుతుంది. మీరు చూసి వచ్చిన తరువాత ఆ రేటు పే చేయమన్నాము. మేమ్ము వేరే రాష్ట్రాలకు పోము. వేరే పార్టీల వారిని నమ్మం. వాళ్లు ఎక్కువగా వేస్తున్నారు మాకు తెలుసు కనుక మీరే తగ్గించమంటే రు. 150లకు తగ్గించాము. ఆరోజు వెస్ట్ గోదావరిలో కృష్ణాలో రైతులు ఓపెన్ సెట్‌మెంట్ ఇచ్చారు. మేము విత్‌డ్రా చేసుకుంటున్నాము మేము సంతోషంగా ఉన్నాము ఎందుకంటే ముఖ్యమంత్రిగారు మా మాట వినారు, మమ్ములను గౌరవించారని ఓపెన్ సెట్‌మెంట్ ఇచ్చారు. వారు ఆ విధంగా సెట్‌మెంట్ ఇస్తే కాంగ్రెస్ వారికి తృప్తి

11.20 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎలక్షన్స్‌కు ముందు ఏమి వాగ్దానం చేశారు?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వారిని కూర్చోమని చెప్పండి. మ్యానర్స్ లేవు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ ముఖ్యమంత్రిగారిని చెప్పనివ్వండి. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ఒక విషయం మీ ద్వారా మనవి చేస్తాను. సభలో ఇంత మంది ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. కాని ఆయన మాట్లాడుతుంటే నేను కామ్‌గా కూర్చోవాలా? ఉండేది 23 మంది, వచ్చేది 10 మంది. 5 నిముషాలకు ఒకసారి లేచి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నా సరే వారి లీడర్స్ మాట్లాడుతుంటే మేము కూర్చోవాలి. ఎవరు మాట్లాడినా మేము కూర్చోవాలి. సభా మర్యాద తెలియని వారు ఫ్లోర్ లీడర్స్ అయితే ఈ ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీకు మర్యాద లేదు. ప్రజల దగ్గర మర్యాద లేదు. మీరు చాలా మోసం చేశారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎస్.ఇ స్పాండ్ టు ఇట్. ఈవెన్ నౌ. బాపిరాజు గారూ స్పీకర్‌గారి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరే కాదు మనుషులు. మేము కూడా మనుషులమే. సభ హుందాతనానికి, గౌరవానికి మేము కూడా మీరు మాట్లాడుతుంటే కంట్రోలు చేసి కూర్చున్నాము. చీదో చేతులు ఉపుతూ మేము మాట్లాడలేదు. కాబట్టి చేతులూ, కాళ్లూ ఉపుతామంటే కుదరదు. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు చెప్పండి. మేము కూడా వింటాము. ప్రజలు వింటున్నారు. టి.వి.లు పెట్టాము. మీరేమి మాట్లాడుతున్నారో, మేము ఏమి మాట్లాడుతున్నామో రాష్ట్రంలో అందరూ చూస్తున్నారు. డెమాక్రసీలో అంతిమ నిర్ణేతలు ప్రజలు కాబట్టి మేము వింటున్నామనే ఉద్దేశ్యంతో మీ ఇష్ట ప్రకారం మీరు మాట్లాడడం మమ్ములను, సభను అగౌరవపరచడం ఎంతో బాధాకరమైనది. ఎప్పుడు మాట్లాడినా కిలో రెండు రూపాయల బియ్యం గురించి మాట్లాడతారు. 1992లో కిలో రెండు రూపాయల బియ్యం రు. 3.50లు పేసి 25 కిలోలకు 16 కిలోలు ఇచ్చారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో మీరే పెట్టారు. మీరే చేసి

జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి చేయుట గురించి.

4 సంవత్సరాల తరువాత ఆర్థిక వ్యవస్థ మొత్తం విచ్ఛిన్నం అయింది; అన్న ఉద్దేశ్యంతో రెండు నెలలు డిబేట్ చేశాము. మీ ఎం.ఎల్.ఏలు కూడా మాట్లాడలేదు. పార్టీలో మాట్లాడలేదు. ఎప్పుడు ఏ డెసిషన్ తీసుకుంటారో తెలియకుండా ముగ్గురు ఏ డెసిషన్ తీసుకున్నారో ఏమి చేశారో వారికే తెలుసు. మీ మంత్రులకు తెలియని పరిస్థితి. మీ ఎలక్షన్ మ్యానిఫెస్టో ఆరోజు ఉంది. మేము అందరితో డిస్కస్ చేశాము. ప్రతిపక్షాలతో, ప్రజలతో డిస్కస్ చేసి డెసిషన్ తీసుకున్నాము. మీరు ప్రతి రోజు అదే పాయింట్ మాట్లాడుతున్నారు. నిన్న జరిగిన సంఘటనకు కూడా బాధ పడుతున్నాను. ఈ ప్రభుత్వం ఎక్కడా ఎటువంటి పరిస్థితిలో రైతుల పైన కూడా యాక్షన్ తీసుకోవడం కాని, లాఠీ ఛార్జి జరపడం కాని చేయదు. నేను చాలా బాధ పడుతున్నాను.

(సభలో చప్పట్లు)

అలాంటి కేసులు విత్‌డ్రా చేస్తాము. రైతులు విత్‌డ్రా చేసుకున్నారని పి.సి.పి. ప్రెసిడెంట్ తెగ బాధ పడిపోయి తెలుగు దేశం ప్రభుత్వం వీరిని కన్విన్స్ చేసి డివిజన్ తెప్పించన్న విధంగా మాట్లాడారు. ఎవరు డివిజన్ తెస్తారు? నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మీ కాంగ్రెస్ వారిని నమ్మరు. మీ పిరియడ్‌లో ఎరువుల ధరలు పెరిగాయని రైతులన్నారు. రోశయ్యగారు, జనార్థన్‌రెడ్డిగారు రైతుల గురించి మాట్లాడితే ఎవరయినా నమ్ముతారా? ఎవరూ నమ్మరు. ఆ పరిస్థితి ఉంది. ఎరువుల కుంభకోణం వల్ల రేట్లు పెరిగిపోయాయని రైతులు బాధపడుతున్నారు. ఆ పరిస్థితిలో ఉన్నారు. దయచేసి మిమ్ములను కోరేది రెచ్చగొట్టవద్దు. దయచేసి వినండి. అనివార్య పరిస్థితులు వచ్చాయి. 9 గంటలు కరెంటు ఇస్తున్నాము. ఇంకా ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలంటే ఇస్తాము. తప్పకుండా తెలుగు దేశం ప్రభుత్వం రైతులను అదుకుంటుంది. దయచేసి మీరు వారి డోలికి పోవద్దు.

మిస్టర్ స్పీకర్:- ముత్తా గోపాలకృష్ణ.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- సర్, మేము వ్యాకౌట్ చేస్తున్నాము.

(అంతరాయం)

వారికి హుందాతనం నేర్పండి.

మిస్టర్ స్పీకర్:- ప్లీడ్ బేక్ యువర్ సీట్స్. Let him protest... He wants to protest... Let him protest..

Sri P. Ashok Gajpathi Raju:- Speaker Sir, does he want to stage a walk out? If he speaks on some other points, it is not protest. What does he want to do?

Mr. Speaker:- If the Member wants to protest, let him protest. We cannot help it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మీకు చెప్పాలా? అయనకు చెప్పాలా?

(Interruptions)

Mr. Speaker:- If the Member wants to protest, let him protest.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు నేను లేచినప్పుడు హుందాగా ప్రవర్తించలేదు అన్నారు. నేను మాట్లాడుతున్నప్పుడు మంత్రులు లేచి ఇట్లా అల్లరి చేస్తున్నారు. వారికి హుందాతనం ఉందా? మర్యాద ఉందా? మీరే చెప్పండి. వారిని మర్యాద నేర్పుకోమనండి. ముఖ్యమంత్రిగారు ఇక్కడ కూర్చున్నప్పుడు ఏ విధంగా మాట్లాడారో అందరికీ తెలుసు. ఇక్కడున్నప్పుడు ఎన్నిసార్లు లేచి నిలబడేవారో వారే జ్ఞాపకం చేసుకోవాలి.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ అన్నప్పుడు రు. 3.50ల కిలో బియ్యం గురించి చెప్పారు.

(అంతరాయం)

నేను ఏమీ మాట్లాడకుండా కామ్‌గా వెళ్ళిపోవాలా? ముఖ్యమంత్రిగారు మా పార్టీ గురించి మాట్లాడారు. నేను మాట్లాడాలి.

(అంతరాయం)

వారిని మాట్లాడనివ్వకండి.

Mr. Speaker:- If you want to protest, you protest..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బియ్యం అన్నారు. పెన్ పి.కి రు.400లు వేశామన్నారు. రైతులకు కాంగ్రెస్ మీద నమ్మకం లేదన్నారు.

(అంతరాయం)

జిల్లాలలో ధర్నా చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జి
చేయుట గురించి.

Mr. Speaker:- He is protesting. Let him protest.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ ముఖ్యమంత్రిగారు రు. 3.50ల బియ్యం గురించి చెప్పడం జరిగింది. రు. 400లు కరెంట్‌కు వేశామన్నారు. మీరు వచ్చిన తరువాత కిలో రెండు రూపాయలు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం అయిందని చెప్పడం జరిగింది. నేను మీ ద్వారా కోరేది రైతులు న్యాయమైన కోర్కెలు కోరుతున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కాక ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ తెలుగు దేశం ప్రభుత్వం వేసిన పన్నుల పైన నిలదీసి అడగడం జరిగింది. సిన్న రైతులను అన్యాయంగా, దారుణంగా, అక్రమంగా వారిపైన లాఠీ ఛార్జి చేయడం జరిగింది. వారి న్యాయమైన కోర్కెలు ఈ ప్రభుత్వం రు. 50 నుంచి రు. 400లకు పెంచిన దానికి తీవ్రంగా వారు ఖండిస్తున్నారు. వేసిన కరెంటు ఛార్జీలను తగ్గించేయాలని, రైతుల చేస్తున్న డిమాండ్లను మేము మా పార్టీ తరఫున పూర్తిగా సపోర్టు చేస్తున్నాము. రైతుల మీద లాఠీ ఛార్జి చేయడం, వారిని అరస్టు చేయడం వారిని దారుణంగా హింసిస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను కూడా ప్రభుత్వం అంగీకరించలేదు. ఏదయితే పన్నుల భారం పెంచారో, కరెంటు ఛార్జీలు పెంచారో, నీటితీరువా పెంచారో, రు. 2.00 నుంచి రు. 3.50లకు బియ్యం ధర పెంచారో వెంటనే ప్రభుత్వం వీత్‌డ్రా చేసుకోవాలి. రైతుల పైన జరిగిన లాఠీ ఛార్జీకి, దారుణంగా జరిగిన అత్యాచారాలకు నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, మన అదృష్టం ఇలాగ ఉంది. అధికారంలో ఉన్నప్పుడు రైతులను అన్ని విధాలుగా పీడించిన వారు. ఎరువుల ధరలు విపరీతంగా పెంచిన వారు. ఎరువుల ధరలు విపరీతంగా పెంచిన వారు. ధరలు పెంచడమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కనీవినీ ఎరుగలేని విధంగా యూరియా పై భోజనం చేసిన వారు. వారు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఎక్కడా సబ్సిడీ బియ్యం ఇవ్వలేని వారు. వారు కరెంటు ఛార్జీలను మీటరు పైన వసూలు చేస్తున్నారు ఈరోజు కూడా. వారు వచ్చి నీతులు అనలేను కాని వారి అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయో క్వాంటిఫై చేయాలో మాకు అర్థం కావడం లేదు. చాలా బాధగా ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను అర్థం చేయలేక ఈ ఆగస్ట్ హౌస్‌ను ఎత్తి ప్రభుత్వ దృష్టికి తేసుకురాలేని దుస్థితిలో ఉండి ఈ బడ్జెట్ సెషన్ ప్రారంభించిన నాటి నుంచి ఒక్కటే బ్రోకెన్ రికార్డులాగ పాడుతూ ఉంటే ఏమి చేయాలో మాకు అర్థం కాదు. All I can do is to appeal through you to the whole House to make best use of the time given to us. Let us make democracy a vibrant institution in our country where people will have confidence.

11.30 | శ్రీ సివిచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా.
ఉ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఒక్క నిముషం.

(ఇంటరప్షన్స్)

విద్యాసాగరరావుగారు ఆంధ్ర రాష్ట్రంలోని అందరు రైతాంగం పాపం టిడిపి వెనుక వున్నారని అనుకుంటున్నారు. ఉత్సాహంగా అడుగుతున్నారు. మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన పి. నాగేశ్వరరావుగారిని కానీ, రాఘవరెడ్డిగారిని కానీ తీసుకొని టిడిపి పాలిత రాష్ట్రాలు మూడింటిలోను ఎడ్మినిస్ట్రేషన్ ఏవిధంగా వుందో, అక్కడ ఎంత ఛార్జి చేస్తున్నారో అరేట్లు చూసి వచ్చి ఇక్కడ చెప్పమనండి, యిమీడియేట్‌గా ఒప్పుకుంటాను.

(అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

విద్యాసాగరరావుగారూ, మీరు కూడా ప్రతి రోజూ రాజకీయం చేయాలనుకుంటే ప్రజలు నమ్మరు. అర్థం చేసుకోండి.' నేను ఎక్కడా గెలవను. డిపాజిట్ కూడా రాదు. అనుకోని అనవసరంగా రాజకీయం చేసి ఉన్న యిమేజ్‌ని, క్రెడిబిలిటీని పోగొట్టుకొని మీరు అపహాస్యంపాలు కావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. టిడిపి పాలిత రాష్ట్రాలు మూడింటిలో వేసిన ఛార్జీలను వేయమని చెప్పమనండి. ఇప్పుడే సిద్ధంగా వున్నాను. మీరు చెప్పిన రిపోర్టును ఒప్పుకుంటానని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సివిచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రైతుల ఉద్యమం విషయంలో మాకు శక్తి వుందనీ మేము అనడం లేదు. మాకుండే శక్తి మాకుంది. ప్రజలు గుర్తించిన శక్తి వుంది. ఆంధ్రరాష్ట్రంలో రైతులు రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తున్నారు. సర్వసాధారణంగా ప్రజలెప్పుడూ రాజకీయాల జోలికి పోరు. 10 శాతం ప్రజలు రాజకీయంగా వుంటే 90 శాతం ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఆలోచిస్తారు. సమస్య వచ్చినప్పుడు స్పందిస్తారు. సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. ప్రతిదానికీ ముఖ్యమంత్రిగారు అక్కడికి వెళ్ళండి, యిక్కడకు వెళ్ళండి అని అంటున్నారు. మమ్ములను ఈస్ట్, గోదావరికి పంపించి లాఠీ చార్జ్ చేయించే పరిస్థితి వుంది. ఇది పద్ధతి కాదు. కాంగ్రెస్ పార్టీ పొరబాటు చేసింది. వారూ పొరబాటు చేయవచ్చు. ఈనాడు రైతులు స్పందించారు. ముఖ్యమంత్రి తీసుకున్న చర్య సుద్ధతప్పు అని మేము అనడం లేదు. పన్నులు వేయకుండా ఏ ప్రభుత్వమైనా కొనసాగడం సాధ్యం కాదు. అది ఆవరణ యోగం కాని విషయం. మీ ద్వారా ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. వారు బహుశా శ్వేతపత్రాలు అన్నీ యివ్వినందువల్ల కావచ్చు, ప్రజలు ఎడ్యుకేట్ అయినారు.

వారు చెప్పిన దానికి కన్వీన్స్ కాకుండా యాడిటేట్ చేస్తున్నారు. ఈ శాసనసభ పూర్తి అయ్యేంతవరకు ఎబెయన్స్‌లో పెడితే కొంపలు మునగవు. డిమాండ్స్ సందర్భంగా కూడా వర్తించవలసిన అవసరం వుంది. మాకు ఆ మూడు రాష్ట్రాలతో పని లేదు. ఎన్నో సందర్భాలలో చెప్పాము. ఈ రాష్ట్రం వరకే ఆలోచిద్దాము. అలమెట్టి విషయం కావచ్చు, మరో విషయం కావచ్చు. ముఖ్యమంత్రిగారు పదేపదే యితర రాష్ట్రాలతో పోలుస్తున్నారు. ఆ రాష్ట్రాల పరిస్థితులు, అక్కడి రైతుల పరిస్థితులూ వేరు. ఇక్కడి సమస్యలు, అక్కడి సమస్యలు వేరు. అక్కడి రైతులకు, యిక్కడి రైతులకు ముడిపెట్టవద్దు. మంత్రిగారితో కూడా ఎన్నో సందర్భాలలో చెప్పాను. కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రిగారే ఈ సబ్జెక్టు తీసుకువస్తున్నారు. మరికొన్నిసార్లు కాంగ్రెస్ వారు లేవనెత్తడం, ఏదో విధంగా ఈ సమస్యమన ముందుకు వస్తోంది. సమస్య సభ ముందుకు వచ్చినప్పుడు, వచ్చే సమాధానాలు రైతులకు అనుగుణంగా రావడం లేదు. రాష్ట్ర శాసనసభ నడుస్తున్నప్పుడు రైతులు తమకు, తమ ఆశలకు అనుగుణంగా సమాధానం వస్తుందని ఆశిస్తారు. కానీ ప్రభుత్వపరంగా అటువంటి సమాధానాలు రావడం లేదు. కాబట్టి దానికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతాపార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అపోజిషన్ పార్టీస్ విషయంలో నాకు ఎంత బాధ వేస్తుందంటే, నేను పదేపదే యిదే హౌస్‌లో చెప్పాను. వాటర్ రేట్ ప్రపోజల్స్ పెట్టాము. రైతులకు కాల్వలు మేనేజ్‌మెంట్‌కు యిస్తాము. బిల్లు వచ్చినప్పుడు ఎంత రేటు వేయాల డిస్కస్ చేసి ఫైనలైజ్ చేస్తామని పదేపదే చెప్పినా కాంగ్రెస్ వారు, బీజెపి వారు మాట్లాడడానికి ఏ పాయింట్లూ లేవు కాబట్టి ఈ ఒక్క పాయింట్ పట్టుకొని 24 గంటలూ అదే మాట్లాడుతున్నారు తప్ప మరేమీ లేదు. ప్రజలందరూ ఆశిస్తున్నారు ఏదో చేస్తాను అని నేను మీ ద్వారా రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు విధిలేని పరిస్థితిలో కరెంటు ఛార్జెస్ పెంచాము. దయచేసి అర్థం చేసుకోండి. రాజకీయ నాయకులు రెచ్చగొట్టినా నమ్మవద్దు. కరెంటు పరిస్థితి ఏమిటంటే కరెంటు యివ్వడమా, లేకపోతే రేట్లు తగ్గించి కరెంటు యివ్వకుండా వుండడమా అనేది తప్ప మధ్యలో మార్గం లేదు. రైతులందరీ మనోగతం తెలుసుకొని రేట్లు తగ్గించాము. ఇకన్నైనా కోఆపరేట్ చేయండి. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఇది రైతాంగం ఉద్యమం కాదు అధ్యక్షా, కావాలని కొంతమంది డిడ్‌గ్రుంటిల్డ్ కాంగ్రెస్ పీపుల్ డిస్పరేట్ మూడ్‌లో, ఇక్కడి రైతులను రెచ్చగొట్టి ఉద్యమం చేస్తున్నారే తప్ప ఇది రైతు ఉద్యమం కాదని మీకు తెలియ చేసుకుంటున్నాను. ఎందుకంటే రాష్ట్రం మొత్తం మీద ఎక్కడా ఉద్యమం లేదు. కృష్ణా, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి రైతులు సెటిల్‌మెంట్ యిచ్చారు. కొంతమంది రైతులను, రాజకీయ ప్రయోజనాల కోసం, వారి స్వార్థం కోసం, పార్టీ ప్రయోజనాల కోసం రెచ్చగొడుతున్నారని మీకు తెలియజేసుకుంటున్నాను. అది నమ్మవద్దు. రేట్లు యింకా తగ్గించలేము. తగ్గిస్తే కరెంట్ యిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్ర రైతాంగం పరిస్థితినీ అర్థం

చేసుకోవాలి. రైతాంగానికి ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి విజ్ఞప్తి మేరకు రెండుసార్లు తగ్గించాము. ఇక తగ్గించడానికి వీలు కాదని, రాష్ట్ర రైతాంగం సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ముత్తా గోపాల కృష్ణ (కాకినాడ):- అధ్యక్షా,

శ్రీ పెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, నాకు అవకాశం కావాలి.

మిస్టర్ స్పీకర్:- అప్పయ్య దొరగారూ, కూర్చోండి, తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ పెచ్. అప్పయ్యదొర:- అధ్యక్షా, చేతులు ముకుళించి అడుగుతున్నాను. ముందుగా వ్రాసి యిస్తే జీరో అవర్‌లో అవకాశం యిస్తానన్నారు. తమకు 22వ తేదీనాడు వ్రాసి యిచ్చాను.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టుకు రండి.

శ్రీ పెచ్. అప్పయ్యదొర:- అధ్యక్షా, టెక్కలిలో హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించిన విషయం. ఒక విషయం తమకు మనవి చేస్తున్నాను. ప్రతిసారి గౌరవసభ్యులందరూ మీరు ఏ పార్టీ అని అడుగుతున్నారు. మేము ఏపార్టీనో అందరికీ తెలుసు. తెలిసీ ఆ విధంగా అడగడం సమంజసం కాదు.

మిస్టర్ స్పీకర్:- కం టు ది సబ్జెక్ట్.

శ్రీ పెచ్. అప్పయ్యదొర:- అధ్యక్షా, భారతంలో ఒక పద్యం వుంది.

"కారే రాజులు, రాజ్యముల్ గెలువరే,
గర్వోన్నతిన్ పొందరే, వారేరీ
సిరి మూటగట్టుకొని పోవన్ జాలిరే"

ఈ విషయం జ్ఞాపకం వుంచుకోవాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Please let us not waste the time, come to the point.

(ఇంటరప్షన్స్)

శ్రీ హెచ్. అప్పయ్యదొర:- అధ్యక్షా, మాకు డెమోక్రటిక్‌గా రావలసిన హక్కులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. ఎక్కువ మందిమి వున్నామని, సంఖ్యాబలం చూసుకొని ప్రవర్తించడం మంచిది కాదు. అది ప్రజాస్వామ్య హక్కులకు వ్యతిరేకమని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్‌కు వచ్చి టైమ్ సేవ్ చేయండి.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:- నేను అన్‌డెమోక్రాటిక్ పదాలేవన్నా వారిపైన ఉపయోగించానా? నిందారోపణలు చేశానా?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, టెక్కలి అసుపత్రికి సంబంధించి 1995 ఆగస్టు 17వ తేదీన, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావుగారు, అప్పటి ఆర్థికరెవిన్యూ శాఖ మంత్రిగా వున్న ఇప్పటి ముఖ్యమంత్రిగారు, ఆనాడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వున్న యిప్పటి హోంశాఖమంత్రి మాధవరెడ్డిగారు, మీగతా పెద్దలు చాలామంది వున్నారు. వారందరి సమక్షంలో ఆరడుగుల ఎత్తున అక్కడ వునాది రాయి వేశారు. అది యిప్పుడు సమాధి రాయిగా మారుతున్నది. నర్సన్నపేట, శ్రీకాకుళం, పాలకొండ దగ్గర వేసిన వూనాది రాళ్లు సరియగు రూపం దాల్చాయి. టెక్కలి విషయంలో వివక్ష చూపడానికి కారణం ఏమిటి? సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అంతే కాకుండా యన్.టి. రామారావుగారికి నివాళులు అర్పించిన రోజు ముఖ్యమంత్రిగారు స్పష్టంగా నేను తప్పకుండా యన్.టి. రామారావు ఆశయాలను కొనసాగిస్తాను అని చెప్పారు. రామారావుగారు చనిపోకముందు ప్రజలముందుకు పోలన సందర్భంగా మొట్టమొదట వేసిన వునాది రాయి అది. ఆ వునాది రాయికి యింతవరకు చలనం రాలేదు.
11.40 ఉ. వివక్ష చూపుతున్నారు. ఇది మంది పద్ధతి కాదు. ఈ అసుపత్రి నిర్మాణం కోరకు యిప్పటికైనా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, there are few things which he has raised. Now, with regard to political parties..

Sri H. Appaiah Dora:- Sir, I am an MLA, and as a Member of this august House I am entitled to raise my voice on the Floor of the House.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, He is entitled to raise anything on the Floor of the House, subject ofcourse to Parliamentary Practice. I have to objection to that. Since, he does not want me to reply to that, I do not want reply to that aspect.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన టెక్కలి ఆసుపత్రి విషయంలో తగు చర్యలు తీసుకొని సాధ్యమైనంతవరకు పూర్తి చేయడానికి కృషి చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పెచ్. అప్పయ్యదొర:- ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? సాధ్యమైనంత త్వరలో అంటే ఎప్పుడు?

మిస్టర్ స్పీకర్:- సాధ్యమైనంత త్వరలో అంటే రేపు కూడా కావచ్చు కదా.

శ్రీ పెచ్. అప్పయ్యదొర:- 20 సంవత్సరాలా, 30 సంవత్సరాలా? 6 నెలల్లో పూర్తి చేస్తారా?

శ్రీ ముత్తా గోపాలకృష్ణ:- అధ్యక్షా, మన సభలో గౌరవసభ్యుడైన కడియం నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ వడ్డి వీరభద్రరావు చాలా ఆవేదనతో పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని, అనేక విధాలుగా ప్రయత్నాలు చేశారు. ఆనాడు మన శాసనసభకు కూడా పాదయాత్ర చేస్తూ ఆ జిలాలను మనందరికీ అందించారు. ఆనాడు వారు అశించిన మేరకు ఈ సభ స్పందించక పోవడం వల్ల ఆవేదనతో వారు రాజీనామా చేయడానికి సిద్ధపడి, రాజీనామా పంపినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా మనవి చేసేది ఏమంటే, పోలవరం ప్రాజెక్టు కడితే కృష్ణా వాటర్ పోతుందని రకరకాలుగా వాదోపవాదాలు జరిగాయి. అంతే తప్ప నిజమైన పరిష్కారం ఆలోచించలేదు. ఆరోజు ఇది ఒక జాతీయ ప్రాజెక్టుగా కోరాలని ప్రతిపాదన చేద్దామని మనం అనుకున్నాము. ఆ ప్రతిపాదన కూడా జరగలేదు. అటువంటి పరిస్థితిలో ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారు. అందుకు స్పీకర్‌గారు, ముఖ్యమంత్రిగారు అంగీకరించకూడదని, వారి ఆవేదనను అర్థం చేసుకొని మరొకసారి ప్రతిపాదన చేయాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వుంది. గంగా కావేరీ నదులను అనుసంధానం చేసి ఈ దేశాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచన, ప్రతిపాదన కేంద్రప్రభుత్వం దగ్గర వున్నది. అందులో ఒక భాగంగా అవసరమైతే పోలవరం ప్రాజెక్టు వద్ద కృష్ణానదిని డైవర్ట్ చేసి అభివృద్ధి చేసే పరిస్థితి వుంది-కాబట్టి అందులో ఒక భాగంగా దీన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని, ఆ మేరకు ముఖ్యమంత్రిగారు స్పందించి రిజొల్యూషన్‌చేసి కేంద్రానికి పంపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ముఖ్యమంత్రిగారి ప్రకటన: షెడ్యూల్డ్ కులాలలోని సబ్‌కాస్ట్‌ల ఆధారంగా రీజర్వేషన్ల వర్గీకరణ సమిత్యం సాటూటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయుట గురించి.

In the recent months, there have been persistant demands from a certain section of persons belonging to Scheduled Castes that a disproportionately large number of benefits have gone to a particular Sub-Caste among Scheduled Castes and thereby demanding for categorisation of Sub-Castes among Scheduled Castes into A, B, C and D. In view of the persistant demands raised, Government after careful consideration decided to set up a Statutory Commission under The Commission of Enquiries Act, 1952 headed by a retired High Court Judge to go into this matter and to suggest suitable remedial measures. The Commission shall submit its report within three months.

The terms of reference of Commission are as follows:-

The Commission will go into all aspects of reservation in employment and reservation in admission to educational institutions now available to Scheduled Castes and examine-

(a) whether a disproportionately large number of benefits have gone to any particular sub-caste of Scheduled Castes; and

(b) If so, to indicate all such steps as are required to be taken to ensure that the above benefits are equitably distributed among the various sub-castes of Scheduled Castes.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వినండి. మన సభ క్రమంగా ఆంగ్ల సభగా మారుతోంది. ఆంధ్రదేశ సభ అనే సాంప్రదాయం పోతోంది. అదివరకు కొద్దోగొప్పో వస్తుందని అనుకున్నాము. ఎందుకో ఏమో ముఖ్యమంత్రిగారు తెలుగులో మాట్లాడేవారు, తెలుగు స్టేట్‌మెంట్ వున్నా యింగ్లీషులో స్టేట్‌మెంట్ యిచ్చారు. తమరు కూడా ఆంగ్ల సభ క్రింద మార్చవద్దు. ఆంధ్రప్రదేశ సభగా వుండాలని ఆశిస్తున్నాను. ఆంధ్రభాషకు ప్రాముఖ్యత యివ్వండి. లేదా అక్కరలేదని నిర్ణయించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాఘవరెడ్డిగారి సెంటిమెంట్‌ను అర్థం చేసుకున్నాను. హియర్‌అఫ్టర్, తెలుగులో చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

 ముఖ్యమంత్రిగారి ప్రకటన: షెడ్యూల్డ్ కులాలలోని సబ్‌కాస్ట్‌ను ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిమిత్తం స్టాట్యూటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయుట గురించి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో, మాదిగ దండోరాకు చెందిన అంశాన్ని పరిగణలోనికి తీసుకొని, 59 షెడ్యూల్డ్ క్యాస్ట్ కులాలను, ఎ, బి, సి, డి, వర్గాలుగా విభజించడం కోసం, గమనంలోకి తీసుకుంటారని మేము అనుకున్నాము. ముఖ్యమంత్రిగారు యిందులో -

"Whether a disproportionately large number of benefits have gone to any particular sub-caste of Scheduled Castes..." అది కూడా విచారణాంశంగా పెట్టారు. ఎ, బి, సి, డి, లుగా విభజించే అంశం, యింతవరకు వారికి అన్యాయం జరిగిందనే విషయం యిందులో లేదు. ముఖ్యమంత్రిగారు ప్రకటన యిచ్చినందుకు మీద్వారా అభినందిస్తున్నాను. మన దగ్గర కమిటీ ఆన్ వెల్‌ఫేర్ ఆఫ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వుంది. 14.8.87 నాడు ఆ కమిటీ రిపోర్టును సబ్‌మిట్ చేసింది. చాలా స్పష్టంగా వివరణ వుంది.

"against the Scheduled Caste candidates it is mentioned as Scheduled Caste only and not the caste name. Whereas in reservation for Backward Classes, Group-A, B, C and D in the Caste to which the Candidate was belonged would be mentioned. This system of entry will help in assessing not only the actual number of candidates derived benefits in a particular caste but also the genuineness of the Caste. Since this system is not followed in the case of the Scheduled Castes, the caste of the Candidates is not correctly known and it gives room for malpractices. Above all, the benefits dreived by various castes of the Scheduled Castes in educational institutions and in services can not be appraised of."

11.50 ఉ. అధ్యక్షా, షెడ్యూల్డ్ కులాల్లోని 59లో ఒక కులానికి నష్టం జరిగిందని వారు చెప్పారు. మళ్లీ వారికి అన్యాయం జరిగిందో, లేదో తెలుసుకోవలసిన అవసరం లేదు. ఆర్టికల్ 15(4) ప్రకారం ఏ.బి.సి.డి.లుగా వెనుకబడిన తరగతుల వారిని విభజించడం జరిగింది. వారు బెనిఫిట్ పొందుతున్నారు. కాబట్టి, అదే విధంగా షెడ్యూల్డ్ కులాలోని 59 కులాల్ని వర్గీకరించడానికి మీరు వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇంతలోపల, ఈ రిపోర్టును (శాసనసభ అనుసూచిత కులాల కమిటీ ఇచ్చిన రిపోర్టును చూపిస్తూ) అయినా ఇంప్లిమెంట్ చేయండి. కనీసం ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అయినా సబ్-క్యాస్ట్ మెన్షన్ చేసే విధంగా దీనిని ఇంప్లిమెంట్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆ విధంగా మెన్షన్ కావడం లేదు. కాబట్టి ఈ లోపల ఈ రిపోర్టును అయినా మీరు పరిగణనలోకి తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- పువ్వాడ నాగేశ్వరరావు...

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా... సార్ మాకు మైకులు లేకుండా రావండి. మీరు చెప్పిన రెండు, మూడు నిమిషాలకు కాని రావు. I do not know, what is happening.

సార్, ప్రభుత్వం స్పందించి, ఒక సోషల్ ప్రాబ్లమ్ ట్యాకిల్ చేసింది. కమీషన్ వేసినందుకు సంతోషం. మూడు నెలల లోపల నివేదిక సమర్పించాలని కూడ ఒక టైమ్ - బౌండ్ ప్రోగ్రామ్‌గా తీసుకొన్నందుకు కూడ సంతోషం. కాని మనం ఇక్కడ ఏది చేసినా, తీర్మానాలు పాస్ చేసుకున్నా, రాజ్యాంగాన్ని కూడ సవరించాలి. అందుకని మళ్ళీ మనం పార్లమెంట్‌కు పోవాలి...

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అక్కర్లేదు. టెన్త్ షెడ్యూల్‌లో చేర్చారు..

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒ.కే. సబ్జెక్ట్ టు ది కరెక్షన్.. మీ ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. కమీషన్ రిపోర్టు ఇచ్చే లోపల ఎస్.సి. లకు చెందిన బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేయకుండా, స్టాప్ చేయించండి. Kindly stop it for three months. Please understand their feelings. కాబట్టి, మూడు నెలల లోపల రిపోర్టు తెప్పించుకొని, అంతలోపల బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేయకుండా, వారికి న్యాయం చేయమని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలయింది. ఈ 50 సంవత్సరాల్లోనూ ఎస్.సి.లు అభివృద్ధి చెందాలని రిజర్వేషన్ పెట్టుకున్నాం. వాటిని సక్రమంగా జరపడం లేదు. పాక్షికంగానే అమలుజరుగుతున్నది. 50 సంవత్సరాలయినా ఒక కొలిక్ రాలేదు. ఒకవైపు కుల వ్యవస్థ పోవాలని చెపుతూనే, ఈ కులాల్ని తీర్గి ఉప-కులాలుగా విభజించిరావడం చాల దురదృష్టకరమైన నిషయం. జనాభాలో ఐక్యత తేసుకొనిరావడానికి బదులుగా, ఐక్యత విచ్ఛిన్నం చేసే వైపు పయనించడం బాగోలేదు. ఎవరికయితే అన్యాయం జరిగిందని అంటున్నారో వారికి న్యాయం చేయడం అవసరమే. సమాజంలో ఎవరికయితే అన్యాయం జరుగుతుందో, ఆ అన్యాయాన్ని నివారించేందుకు ఐక్యత వైపు పయనించవలసింది పోయి, విభజన వైపు పయనించడం అనే పద్ధతి మాత్రం చాల బాధగా ఉంది అని చెప్పక తప్పడం లేదు.

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎస్.సి. కులాల్ని ఉప-కులాలుగా వర్గీకరించేందుకు కమీషన్ వేసినందుకు సభాముఖంగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఉప-కులాలుగా వర్గీకరించకపోవడం వల్ల ఈ 50 సంవత్సరాల్లో మాదిగలైన మేము చాలా నష్టపోయాం. అయితే పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ,

ముఖ్యమంత్రిగారి ప్రకటన: షెడ్యూల్డ్ కులాలలోని సబ్‌కాస్ట్‌ల ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిమిత్తం స్టాట్యూటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయుట గురించి.

దీని వల్ల మళ్లీ కుల, మత భేదాలు వస్తాయనే అపోహ వ్యక్తం చేశారు. అవేమీ రావు. మేమంతా కట్టుబడి ఉంటాం. గతంలో ఎ.బి.సి.డి.ల వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి, సమావేశాలు జరిపి వారి దృష్టికి తీసుకొని వెళ్లిన సందర్భంగా, వారు ఈ రోజు కమీషన్ వేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ వర్గీకరణ లేకపోవడం వల్ల నష్టపోయేది మాత్రం మా మాదిగలే అని మరొకసారి స్పష్టం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రాజయ్య (అందోల్):– స్పీకర్ సార్, చాల కాలం నుండి ఎస్.సి.ల్లో ఒక వర్గం వారికి అన్యాయం జరుగుతున్నదని చెప్పి పోరాటం సల్పుతున్నారు. దానిని ముఖ్యమంత్రిగారు అన్ని కోణాల నుండి డిస్‌కస్ చేసిన తరువాత, వారు ఈనాడు తీసుకొన్నటువంటి నిర్ణయం చారిత్రాత్మకమైనదిగా నేను అభిప్రాయపడుతున్నాను. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వారు ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రిగారిని అన్ని రకాలుగా అభినందిస్తున్నాను. ఈ విధమైన చర్య వల్ల ఎవరయితే యువకులు మాకు అన్యాయం జరుగుతున్నది అని అనుకొంటున్నారో వారికి న్యాయం జరుగుతుందనే ఆశ కల్గుతున్నది. అనాడు ఎస్.సి.లకు అన్యాయం జరుగుతున్నదని అంబేద్కర్ రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెడితే, ఈనాడు ఎస్.సి.ల్లోకి అందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ముఖ్యమంత్రిగారు కమీషన్ వేసి, ఒక టైమ్-బౌండ్ ప్రోగ్రామ్ పెట్టినందుకు వారు మరో అంబేద్కర్‌గా శ్లాఘించబడతారని ఆశిస్తూ, వారికి ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

ఈ సందర్భంగా నేను ఒక మాట చెప్పదలచుకొన్నాను – ఈ విషయం సంబంధించి, మేధావులు కానివ్వండి, రాజకీయ నాయకులు కానివ్వండి అందరూ కమీషన్‌కు సహకరించి, మూడు నెలల లోపల రిపోర్టు వచ్చేందుకు ప్రయత్నించాలని, అప్పుడే దీనికొక అర్థం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మల్లేష్ (అసిఫాబాద్):– అధ్యక్షా, మన భారతదేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా తొలిసారిగా ఎస్.సి.ల్లో ఎ.బి.సి.డి.లుగా వర్గీకరణ తెచ్చేందుకు ముఖ్యమంత్రిగారు కమీషన్‌ను వేశారు. మాకు అన్యాయం జరుగుతున్నదంటూ, రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ దండోరా అనే ఉద్యమాన్ని లేవదీసిన విషయం మన అందరికీ తెలిసిందే. అయితే ఈ విషయాన్ని పబ్లిరీత్యా పార్లమెంటులో చర్చించవలసిన అవసరం ఉంది. రాజ్యాంగరీత్యా దీనికి పరిష్కారం లభించవలసిన అవసరం ఉంది. అయితే, సాంకేతికమైన సమస్యలు ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రంలో అతి ప్రధానమైనటువంటి సమస్యగా మారి, మాదిగ దండోరా అనే ఉద్యమానికి దారి తీసింది. ఇది చాల సున్నితమైన సమస్య. దీనిని రాజకీయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల్ని ఆశించకుండా, శాంతియుతంగా పరిష్కరించే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేసినందుకు వారిని అభినందించవలసిందే.

అయితే ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నాను – ఈ శాసనసభలో ఎస్.సి.లకు చెందిన అనేక మంది శాసనసభ్యులున్నారు. మీరు ఒక రోజు సమయం తీసుకొని, వారిని పిలిచి, మీ ఛాంబర్స్‌లో ఒక మీటింగ్ పెట్టి, అభిప్రాయసేకరణను మన వైపు నుండి కూడ జరిపించి, సలహాలు తీసుకోవాలి. ఎందుకంటే, మన రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు మధ్య అనేక ఆర్థిక, సాంఘిక రాజకీయ విషయాల్లో తేడాలున్నాయి. దీని వెనుక ఉన్న అనేకమైన అంశాలు చర్చించబడాలంటే, ముఖ్యమంత్రిగారు మరొక ముందడుగు వేసి, ఎస్.సి. శాసనసభ్యులతో ఫ్లోర్ లీడర్స్ సమక్షంలో ఒక మీటింగ్ పెడితే బాగుంటుందని సూచిస్తున్నాను.

12.00 ఉ. శ్రీ ఎం. శిఖామణి (కోదుమూరు):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి మా అభినందనలు తెలియజేస్తున్నాం. నేను మనవి చేసేదేమిటంటే, కమిటీ రిపోర్టు రావడానికి 3 నెలల వ్యవధి యిచ్చారు. చాలా సంతోషం. అంతవరకూ, అంటే ఈ రిపోర్టు వచ్చేవరకూ రిజర్వేషను పోస్టులు భర్తీ చేయకుండా మూడాలని కోరుతున్నాను. మాదిగ దండోరా జరుగుతోంది. కమీషను రిపోర్టు వచ్చేవరకూ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా మూడాలని వారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):– అధ్యక్షా, యిది చాలా సంతోషకరమైన విషయం. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయంగా నేను భావిస్తున్నాను. ప్రభుత్వాలు ఎప్పుడో ఆలోచించాల్సిన విషయం యిది. ఏదో రిజర్వేషన్లు యిస్తున్నాం, వీటి వల్ల బాగుపడ్డవాళ్లు బాగుపడ్డారు. బాగుపడని కూలాలు అనేకం వున్నాయి. గత ప్రభుత్వాలన్నీ ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేశాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా ఈ గోడవ మనకెందుకులే, ఒకళ్లకిస్తే మరొకరు ఏమనుకుంటారో అనే పరిస్థితి గతంలో వుండేది. ఎన్.టి. రామారావుగారు అణగారిన ప్రజానీకంలో విద్యావంతులైన యువకులకు, అరుంధతీయులకు, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు, మాలో ఉన్న అన్ని కులాల వారికి న్యాయం చేయడానికి నిర్ణయంతీసుకుని అవకాశం యివ్వబట్టి మేము ఎం.ఎల్.ఎ.లము కాగలిగాము. ఈ రీజర్వేషన్లు 59 కులాలకు ఉన్నాయి. కొన్ని కులాల్లో అయితే చదువుకున్నవాడు గాని, ఉద్యోగం చేసే వాడు గాని లేరు. లాభం పొందేవాళ్లు పొందుతున్నారు. ఇది ఎవరి తప్పు? ఇది ప్రభుత్వాలు పరిశీలించాల్సిన అవసరం వుంది. ఇటువంటి పరిస్థితులలో చంద్రబాబునాయుడుగారు ఈనాడు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనది. అయన దశిత వర్గాలలో చిరస్థాయిగా నిలబడిపోతాడని మనవి చేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా, భయపడకుండా ఒక నిర్ణయం తీసుకుంటాడని నేను అసలు అనుకోలేదు. ఇంత చక్కగా, యింత త్వరగా పరిష్కారం జరుగుతుందని అనుకోలేదు. చాలా రోజులుగా ఆలోచిస్తున్నాను. ఇంతటి సెన్సిటివ్, డెలికేట్ సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుందా అని. ఎవరికి అన్యాయం జరుగుతుందోనని బాధపడుతున్నాం. ఏ పక్షంవాళ్లు ఏమనుకుంటారోనని అనుకుంటున్నాం. ఇంత సునాయాసంగా, యింత యిమీడియెట్‌గా చంద్రబాబునాయుడుగారు నిర్ణయం తీసుకున్నారు. పెద్దలు చెప్పినట్లు, ఎ.బి.సి.డి.లు ఉన్నాయి. అవి పరోక్షంగా

వుండాల్సిన అవసరం లేదు. ఇవి జరిగినమాట నిజమే. అపార్థం చేసుకోవలసిన అవసరం లేదు. బ్యాక్‌లాగ్ ఖాళీలను ఈ 3 నెలలు ఆపితే కొంపలు మునిగిపోవు. ఎవరికి ఎంత రావాలో అంత వస్తాయి. కొన్ని కులాలలో ఉద్యోగాలు అసలు లేవు. అటువంటి వాళ్ళు ఎం.ఎల్.ఎలు అవుతారు. రిజర్వేషన్ల ద్వారా ఎంప్లాయిమెంటు వస్తుంది. శాసనసభ్యులుగా రావడానికి కూడా అవకాశం వస్తుంది. విద్యావంతులకు అవకాశం వుంటుంది. మాదిగా దండోరా వచ్చింది. కులాల పేరుమీద దాచుకోవాల్సిన అవసరం లేదు. కులాలు ఉన్నాయి కాబట్టి, అందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ కృషి చేశారు. వందల్లాబునాయుడుగారు యింత సునాయాసంగా నిర్ణయం తీసుకుని, అన్ని కులాలవారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నందుకు ధన్యవాదాలు. ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి ధైర్యంగా ముందుకు రండి. ప్రజలు హర్షిస్తారని తెలియజేస్తున్నాను. బ్యాక్‌లాగ్ ఖాళీలను ఈ 3 నెలలూ ఆపుచేయండి. ఎ,బి,సి,డి.లుగా నిర్ణయం చేశామని చెప్పండి. భయపడాల్సిన అవసరం లేదు. ఆకలితో బాధపడుతున్న వారిని ముందుకు తీసుకుపోవాలి. ఎవరూ కాదనరు. 59 కులాల పక్షాన ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (పలమనేరు):– అధ్యక్షా, మా సోదరులు చెప్పినట్లు యిది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇది చారిత్రాత్మకం అని ఎందుకంటున్నానో రెండు నిముషాలు అనుమతిస్తే చెబుతాను. మా కులాల వారందరికీ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అభినందనీయుడు. ఆరోజు రాజ్యాంగనిర్మాణంగా అణగారిన కులాల వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అడిగేరు. కాని మహాత్మా గాంధీ, జవహార్‌లాల్ నెహ్రూ ఈ దేశంలో హరిజనులు కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ ఉన్నందున ప్రత్యేకరాష్ట్రం యిస్తే వేరు చేయకూడదని, వారు దేశంలో అంతర్భాగంగా వుండాలని, ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటు సమంజసం కాదని అంబేద్కర్‌గారు అడిగినట్లు, రిజర్వేషను సౌకర్యం రాజ్యాంగంలో పొందు పరచి, అమలు చేశారు. కాని రిజర్వేషను 10 సంవత్సరాలు చాలునని అంబేద్కర్ అన్నారు. దేశంలో హరిజనులు సామాజికంగా, ఆర్థికంగా, అభివృద్ధి చెంది, మిగతావారితో సమానంగా కలసిపోడానికి 10 సంవత్సరాలు మాత్రం అడిగేరు. కాని ఈనాడు 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, హరిజనులలో కొన్ని వర్గాలలో, 59 కులాలలో ఒకటో రెండో కులాలు మాత్రమే రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాయి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక ఎన్.టి.రామారావుగారు వచ్చి, మిగతా కులాలకు కూడా అవకాశం కల్పించాలని వారిని ముందుకు తేవడం జరిగింది. ఆనాడు షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీకి నాకు ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. అన్ని కులాల జనాభా ప్రాతిపదిక మీద సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు. ఆ విధంగా రిపోర్టు కూడా యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి 59 కులాల తరపున ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరుత్తణి):– అధ్యక్షా, షెడ్యూల్డ్ కులాలను పరిగణనలోకి తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది ఏదో ఒక్క కులానికి సంబంధించింది కాదు. నేడు

ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశంలోని యితర రాష్ట్రాల వారికి కూడా ఆదర్శప్రాయం కావాలి. అనాడు అంబేద్కరు కృషిచేసినట్లు, వీటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, అన్ని వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో చేసిన ఈ నిర్ణయం భారతదేశంలోనే ఒక సంచలనాత్మకమైన నిర్ణయంగాను, వేదలకు, అన్ని కులాలను కలుపుకుని వచ్చే నిర్ణయంగానూ ప్రకటించినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. యావత్ రాష్ట్రంలో ఎస్.సి.లకు సంబంధించి కొన్ని సంచార 12.10 జాతులు ఉన్నాయి అందులో ముఖ్యంగా దసరి, మాల దాసరి, ముష్టి, మాదిగ ము. ముష్టి, చిందోళ్లు మొదలయినవి. దేనిని ఈరోజు చట్టబద్ధంగా మూడు మాసాల లోగా చేయాలని ముఖ్యమంత్రిగారు ఒక చక్కటి ఆలోచనతో నిర్ణయం తీసుకొన్నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, చరిత్రలో నిలిచిపోయే విధంగా, అన్నిజాతులకు, వర్గాలకు అదర్శవంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రాములు (అచ్చంపేట):- ఈరోజు గౌరవనీయులైన ప్రియతమ ముఖ్యమంత్రిగారు తీసుకొన్న ఈ నిర్ణయం వలన వాస్తవంగా షెడ్యూల్డ్ కులాలలో వున్న 59 ఉపకులాలకు తగిన న్యాయం జరుగుతుందనే నమ్మకం నాకుంది. వివిధ ప్రజల ఆశయాలకు అనుగుణంగా, రాజ్యాంగంలో పొందుపరచబడిన విధంగా అన్ని కులాలకు సమానన్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో భారతదేశ చరిత్రలోనే షెడ్యూల్డ్ కులాలకు ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్.సి.లకు ప్రధాన విషయంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం పట్ల షెడ్యూలు కులాలు ముఖ్యమంత్రిగారికి రుణపడి వుంటారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని తమకు న్యాయం జరుగుతుందని ఆ వర్గాలు భావిస్తాయని తెలియజేస్తూ, ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రిగారిని గౌరవపూర్వకంగా అభినందిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. జనార్ధన్ (చిన్నూరు):- అధ్యక్షా, మా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రిగారు ఏదయితే కమీషన్‌వేస్తామని చెప్పి ఎనౌన్స్ చేశారో దానికి మావర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇందులో 59 ఉపకూలాలు వున్నాయి. ఇది అందరి డిమాండ్ కాదు. ఒక్క ఉపకులం డిమాండ్‌ను ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని అశాంతి రావద్దని, కొన్ని రాజకీయపార్టీలు వారికి ఎటువంటి ప్రజా సమస్యలు లేనందున కులచిచ్చులు పెట్టి వాడుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని కమీషన్ వేశారు. ఇందులో వారికి రెండు సూచనలు ఇస్తున్నాను. అవి కూడా కమీషన్ ఆలోచిస్తే బాగుంటుందని కోరుకొంటున్నాను. ఇందులో స్వయం ఉపాధి పథకాలు లభిస్తాయా లేదా అనేది చేర్చాలి. ఇంకొకటి ఇప్పుడు ఉన్నది 50 సంవత్సరాల క్రితం చేయబడిన రిజర్వేషన్. ఇది అప్పటి జనాభా ప్రకారం చేయబడింది. ఇప్పుడు జనాభా పెరిగింది కాబట్టి ఈ 15 శాతం సరిపోతుందా లేదా అనేది కూడా కమీషన్‌లో చర్చనీయాంశంగా చేర్చాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

ముఖ్యమంత్రిగారి ప్రకటన: షెడ్యూల్డ్ కులాలలోని సబ్‌కాస్ట్‌ల ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిమిత్తం స్టాట్యూటరీ కమీషన్‌ను ఏర్పాటు చేయుట గురించి.

డాక్టర్ జి. విజయ రామారావు:– అధ్యక్షా, ఇది చాలా సాహసోపేతమయిన నిర్ణయం. ఈ నిర్ణయం వలన షెడ్యూల్డ్‌కులాలలో వున్న అపోహలు తొలగడమే కాకుండా ఏ కుటుంబాలయితే రిజర్వేషన్ విధానానికి దగ్గరకు రాలేకుండా, అభివృద్ధి పథంలోకి రాని కుటుంబాలకు గానీ, కులాలకు గానీ న్యాయం చేకూర్చడానికి దీనివలన అవకాశం కలుగుతుంది. ఇక్కడ ఒక విషయాన్ని మీదృష్టికి తెస్తున్నాను. ఏ కులవాసులు అయితే పట్టణాలలో వున్నారో, ఎవరయితే ఆర్థికంగా అభివృద్ధి చెందారో, ఎవరయితే రిజర్వేషన్ సాకర్యాన్ని జనరేషన్‌లకు జనరేషన్లు వాడుకొంటున్నారో, దానిని గమనించవలసి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో వుండే వ్యవసాయ కూలీలు, పేదవారికి భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన ఈ రిజర్వేషన్ అందరికీ సమానంగా అందించే విధానం మీద్వారా కలుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్):– అధ్యక్షా, ఈరోజు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం చాలా హర్షించదగింది. ఎన్నోరోజులుగా ఈ ఉపకులాల మధ్య వున్న బేధాభిప్రాయాలను గమనించి ఈ నిర్ణయం వారు తీసుకొన్నందుకు అభినందిస్తున్నాను అయితే గ్రామ గ్రామాలలో, పల్లెలలో వున్న 59 ఉపకులాలకు సంబంధించి అన్ని వర్గాలను సమీకరించి జనాభా ప్రాతిపదికమీద ఎ.బి.సి.డి.లుగా వర్గీకరించాలని కోరుకొంటున్నాను.

శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):– అధ్యక్షా, ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఏదయితే దళితులలో 59 కులాల దామాషాప్రకారం కాకుండా ఒక ఉపకులం వారే ఎక్కువ అవకాశాలు పొందుతున్నందున ఇది 25 సంవత్సరాలుగా నిగుఢంగా వుంది, ఎవరికీ చెప్పుకోలేని బాధాతప్త హృదయంతో నేటివరకు ఉండి, 'దండోరా' రూపంగా నేడు వెలికి లేవడం జరిగింది. డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా 59 కులాలకు రిజర్వేషన్ సక్రమంగా అందడంలేదని గమనించిన ముఖ్యమంత్రిగారు ఎంతో అదర్శవంతంగా, లోతుగా వెళ్ళి వర్గించి రాష్ట్ర అధికారానికి లోబడి దీనిని ఏధంగా చేయాలనే విషయాన్ని అనేకమంది నిపుణులతో ఆలోచించి, చర్చించిన తరువాత ఈ నిర్ణయం తీసుకొన్నారు. కొందరు ఆర్థికపరమయిన రిజర్వేషన్ రావాలి అంటున్నారు. రాష్ట్ర పరిధిలో ముఖ్యమంత్రిగారికి వున్న అధికారాన్ని ఉపయోగించి దీనిని ఎ.బి.సి.డి.లుగా వర్గీకరించడానికి కమీషన్ ఏర్పాటుచేసినట్లు ప్రకటించడం పట్ల ఈ 59 కులాలలో ఒక ఉపకులానికి ఇబ్బంది ఉండవచ్చును కానీ అందరికీ హర్షదాయకమే. దీనిని జనాభా దామాషాప్రకారం వర్గీకరించాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకొన్నందుకు వారికి హృదయపూర్వకమయిన కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వర్‌రావు (అల్లవరం):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా కాలంగా జరుగుతున్న వివాదంలో కొన్ని వర్గాల కోర్కెమేరకు తీసుకొన్నందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, షెడ్యూల్డ్ కులాలలో 59 కులాలు, అందులో

సబ్‌కాస్ట్‌ల ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణ నిమిత్తం
స్టాట్యూటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయుట గురించి.

కొన్ని సంచారజాతులు వున్నట్లు ఇదివరలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. దానిని పరిగణనలోకి తీసుకొని నిర్ణయం చేయాలని కూడా ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. రిట్నైర్డ్ హైకోర్టు జడ్జితో కమీషన్ వేస్తామని చెప్పడం జరిగినందున, అది వేరే కులానికి చెందిన వారయితే నివేదిక సక్రమంగా వుంటుంది. ఇది కాక 59 ఉప కులాలలో 1, 2 శాతం జనాభా వున్న వారికి కూడా న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాను.

12.20 మ. | శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):– అధ్యక్షా, హరిజనులలో చాలా కాలం నుంచి అసంతృప్తిగా ఉన్న కొన్ని ఉప కులాల వారు చేసిన డిమాండ్లకు ముఖ్యమంత్రిగారు అన్ని కులాల వారికి న్యాయం చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఎ.బి.సి.డి. గ్రూపులుగా చేసి పరిష్కరించాలని వారు తీసుకున్న నిర్ణయానికి వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తూ, మా కులాల వారం సదా వారి వెంట ఉంటామని తెలియజేస్తూ, మా కులాల వారి తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అందరూ అన్నీ చెప్పారు. ప్రభుత్వం సిన్సియర్‌గా, చిత్తశుద్ధితో పనిచేయాలనే ఉద్దేశ్యంతో కమీషన్‌ను వేసోంది. ఒకరిద్దరు డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు కాని, అన్ని విషయాలూ కమీషన్ చర్చించి, దానికి రెమిడియల్ మెజర్స్ ఇస్తారని ఆశిస్తున్నాను. బ్యాక్‌లాగ్స్ గురించి చెప్పారు. లీగల్ ఇంప్లికేషన్స్ స్టడీ చేసి తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహులు:– అధ్యక్షా, లక్షలాది మంది హైదరాబాదుకు వచ్చారు. వారు సంతోషంగా వెళతారు. దయచేసి మీరు... చేయాలనుకున్నారు, చేశారు, అందుకు ధన్యవాదాలు. విషయం క్లియర్‌గా ఉంటే బాగుంటుంది. బ్యాక్‌లాగ్స్ ఒక మూడు నెలలు ఆపండి, దానివల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. ఎ.బి.సి.డి.లు క్లియర్‌గా వర్గీకరిస్తున్నామని చెబితే బాగుంటుంది. కమీషన్, పాప్యులేషన్ ఎవరిది ఎంత ఉన్నది, ఎవరికి ఎంత భాగం ఉండాలనే విషయాలను ఆలోచిస్తుంది. అది తప్ప మీగతావన్నీ ముఖ్యమంత్రిగారే చేయాలి. దయచేసి ఎ,బి,సి,డి,ల విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయించాలి. ఇంక రెండో విషయం బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని 3 నెలలు ఆపడంవల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు సహృదయంతో ఆలోచించి యువకులను ఉత్సాహపరిచే విధంగా వారి నిర్ణయాన్ని తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను క్లియర్‌గా చెప్పాను. సబ్ డివైడ్ చేయాలంటే ఎ,బి,సి,డి,లా? లేక 1, 2, 3, 4 ఉండాలా అనేది ఆలోచించాలి. అందరికీ న్యాయం చేయాలంటే, ఏ విధంగా ఉండాలో ఆ విధంగా వారు సజెషన్స్ ఇస్తారు. ఇంక రెండో విషయం జనాభా కూడా కన్సిడర్ చేస్తారు. ఏమయితే రిక్రూట్‌మెంట్స్ ఉన్నాయో, బ్యాక్‌లాగ్స్ గురించి చెప్పారు, టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఇప్పటికే విద్యాప్రమాణాలు బాగా పడిపోయాయి. 30,000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవన్నీ స్టడీ చేసి, మీగతా విషయాలు అన్నీ ఆలోచిస్తాము.

(అంతరాయం)

Mr. Speaker:. He said that he would examine it. (against Sri M. Narasimhulu).

శ్రీ ఎం. నరసింహులు:- బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా ఒక మూడు నెలల పాటు నింపడం ఆపడంవల్ల వచ్చే నష్టమేమీ లేదు. బయట జరుగుతున్న ఆందోళనను గురించి తెలియజేస్తున్నాను. దయచేసి అంగీకరించవలసిందిగా కోరుతున్నాను. వారంతా సంతోషపడతారు.

Mr. Speaker:- He would examine it.

శ్రీ ఎన్. వంద్రబాబునాయుడు:- నేను ముందే చెప్పాను. ఈరోజు వారు చెప్పినదానిమీద లీగల్ పొజిషన్ ఎగ్జామిన్ చేసి న్యాయం చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- మినిష్టర్ ఫర్ పంచాయతీరాజ్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, తెలుగు అనేది లేకుండా పోయింది. కార్యదర్శిగారు తెలుగులో కూడా పెట్టవచ్చు కదా?

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు రేపటినుంచి పెడతామని చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- రాఘవరెడ్డిగారు ఆ మాట అంటారనే నేను చాలా వరకు తెలుగులోనే సమాధానం చెబుతాను. కాని ఇది స్టేట్‌మెంట్.

పంచాయతీరాజ్ శాఖమంత్రి ప్రకటన:
పదవ ఫైనాన్సు కమీషను లోకల్ బాడీస్‌కు ఎలొకేట్ చేసిన గ్రాంట్సు గురించి.

Sri K. Vidyadhar Rao (Minister for P.R. & R.D.):- The Tenth Finance Commission has made an adhoc allocation of Rs. 87.75 Crores per year for a period of four years (1996-97 to 1999-2000) to enable the Panchayats to discharge their enhanced responsibilities effectively pending recommendations of the State Finance Commission. With the suitable matching contributions of the Gram Panchayats, about Rs. 100.00 Crores would be available every year to implement the developmental schemes formulated by the Gram Panchayats. These amounts are

an additionality over and above the amounts fllowing to the local bodies from the State Government. The Panchayats are required to provide suitable matching contribution by raising their resources. The grant is not intended for expenditure on salaries and wages. The State Government is required to draw up suitable schemes and prescribed detailed guidelines for utilisation of the grant.

Accordingly the following guidelines have been prescribed by the State Government for formulating the schemes under this grant:

1. There should be a suitable matching contribution from the Panchayats from their General funds.

2. The choice of selecting the schemes has been left to the Gram Panchayats.

3. In order to apportion the grant, the population as per the 1991 census has been taken as the criteria.

4. Each work proposed to be executed under the scheme shall be completed maximum within a period of two years. The allocation per year would remain the same for both the years.

5. The grant shall not be used for wages and salaries. The general funds available with the Gram Panchayats can be dovetailed with the funds released under Tenth Finance Commision Grant for taking up new works.

6. The grant shall be used for building up durable assets like; Water supply schemes, PWS extension schemes, Gram Panchayats Office buildings, laying of pucca roads with drains, Community halls, restoration works etc.

7. No Schemes involving maintenance and recurring expenditure shall be taken up.

8. Co-ordinators have been appointed by deploying the staff available at the Mandal and Gram Panchayat levels, to assist the Gram Panchayats in formulating the schemes.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మీరు ఇప్పటికైనా ఒక ఆదేశం ఇవ్వాలి. ఇకముందైనా తెలుగులో ఇప్పించే ప్రయత్నం చేయండి. తెలుగును హత్య చేయవద్దని కోరుతున్నాను. ఈ శాసనసభలో తెలుగు హత్య అవుతోంది.

మిస్టర్ స్పీకర్:- ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా, ఇకముందు తెలుగులో కూడా పెడతామని చెప్పారు. Matter raised under 304 and Calling Attention listed for the day are postponed to tomorrow (3-9-1996) in the interest of the debate on Budget.

ప్రకటన:
సభాసమక్షములో ఉంచు పత్రముల గురించి

Mr. Speaker:- All the papers are deemed to have been laid placed on the table of the House.

A copy of the 51st Annual Report of M/s. Praga Tools Limited, Secunderabad for the year 1994-95 in compliance with Section 619 (A) (3) of the Companies Act, 1956.

సభాసమక్షంలో పెట్టిన పత్రము గురించి.
బీజినెస్ అడ్వయిజరీ కమీటీ నిర్ణయములు

Mr. Speaker:- A copy of the Report on the decisions of the Business Advisory Committee taken and its meeting held on 30th August, 1996.

REPORT ON THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 30th AUGUST, 1996

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 30th August, 1996 in regard to the Business to be transacted in the Assembly.

02.09.1996 (Monday)		1. -	Sixth and Last day of General Discussion on Budget for 1996-97.
	4.00p.m.	2. -	General Discussion and reply by the Minister for Finance.
03.09.1996 (Tuesday)	XVIII	-	General Education, Sports, Art and Culture.
04.09.1996 (Wednesday)	XIX	-	Technical Education. (Government Bills will be taken up at 4.00 p.m. on 3.9.1996).
05.09.1996 (Thursday)			- HOLIDAY (JANMASHTAMI) -
06.09.1996 (Friday)			- NO SITTING -
07.09.1996 (Saturday)			- NO SITTING -
08.09.1996 (Sunday)			- HOLIDAY -
09.09.1996 (Monday)	XXXVII	-	Irrigation -
	XXXVIII	-	Minor Irrigation
10.09.1996 (Tuesday)	XXXIX	-	Power Development
	XLV	-	Science, Technology and Environment.
11.09.1996 (Wednesday)	XX	-	Medical and Health Services.
12.09.1996 (Thursday)	XXXI	-	Agriculture
	XXXII	-	Animal Husbandry and Dairy Development.
13.09.1996 (Friday)	XXXIII	-	Fisheries
	XXXIV	-	Forests
	XXXV	-	Co-operation
	XLVIII	-	Civil Supplies Administration.
			(Last two hours on Friday will be allotted to Private Member's Business).

14.09.1996 (Saturday)	XXIV	-	Social Welfare
	XXV	-	Tribal Welfare
	XXVI	-	Tribal Sub-Plan
	XXVII	-	Women and Child Welfare
15.09.1996 (Sunday)		-	HOLIDA -
16.09.1996 (Monday)			- HOLIDAY (VINAYAKA CHATHURTHI)
17.09.1996 (Tuesday)	XXIV	-	Social Welfare
	XXV	-	Tribal Welfare
	XXVI	-	Tribal Sub-Plan
	XXVII	-	Women and Child Welfare.
18.09.1996 (Wednesday)	IX	-	Transport Department
	XV	-	Public Works
	XLIII	-	Minor Port Development
	XLIV	-	Roads and Bridges
19.09.1996 (Thursday)	XXI	-	Urban Development
	XXXVI	-	Rural Development
20.09.1996 (Friday)	XLIX	-	Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions. (Last two hours on Friday will be allotted to Private Members' Business).
21.09.1996 (Saturday)	III	-	Administration of Justice
	X	-	Treasury, Accounts and other Fiscal Services.
	XII	-	Police Administration
	XIII	-	Jails Administration
	XIV	-	Stationery and Printing Department
	XVI	-	Fire Services.
	XVII	-	Pensions
	L	-	Loans to Government Servants and other Miscellaneous Loans.
22.09.1996 (Sunday)			- HOLIDAY
23.09.1966 (Monday)	III	-	Administration of Justice
	X	-	Treasury, Accounts and other Fiscal Services.
	XII	-	Police Administration
	XIII	-	Jails Administration
	XIV	-	Stationery and Printing Department
	XVI	-	Fire Services
	XVII	-	Pensions
	L	-	Loans to Government Servants and other Miscellaneous Loans.

24.09.1996 (Tuesday)	V	-	Revenue and District Administration
	VI	-	Stamps and Registration
25.09.1996 (Wednesday)	VII	-	Excise Administration
	VIII	-	Commercial Taxes Administration
	XXVIII	-	Relief and Rehabilitation
	XXIX	-	Relief on Account of Natural Calamities.
	XXX	-	Administration of Religious Endowments.
	XLVI	-	Surveys and Statistics
26.09.1996 (Thursday)		-	NO SITTING- (VINAYAKA NIMAJJANAM)
27.09.1996 (Friday)	XXIII	-	Labour and Employment
	XL	-	Village and Small Industries
	XLI	-	Industries
	XLII	-	Mines and Minerals
			(Last two hours will be allotted to Private Members' Business)
28.09.1996 (Saturday)	I	-	State Legislature
	II	-	Governor and Council of Ministers.
	IV	-	Elections
	XI	-	Secretariat and other Miscellaneous Administrative Services.
	XXII	-	Information and Publicity
	XLVII	-	Tourism
29.09.1996 (Sunday)	1.	-	Appropriation Bill, 1996.
	2.	-	Government Bills.
30.09.1996 (Monday)		-	Government Bills.
			It was also decided to have short Discussion on the following items during the Session (Evening Sittings).
	1.	-	Minorities Problems.
	2.	-	Wakfs Properties in the State.
	3.	-	Drinking Water in Twin Cities.
	4.	-	Bank Deposits and Credit System at District Levels by the Nationalised Banks.

ప్రభుత్వ బిల్లు:

1996, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు·

Sri K. Vidyadhar Rao (Minister for Panchayat Raj and Rural Development):- Sir, with your permission, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1996."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1996."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Mr. Speaker:- The House is adjourned for 15 minutes for Tea-break.

(Then the House is adjourned at 12.30 PM)

(After Tea break, the House reassembled at 12.47 PM with the Hon'ble Deputy Speaker in the Chair)

Mr. Deputy Speaker:- "I am to announce to the House that working lunch has been arranged to the Hon'ble Members from 1.30 PM onwards on 2nd September, 1996 by the side of the Committee Hall of the New Assembly Buildings. All the Members are requested to participate in the lunch."

1996-97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ
(ఆరవ మరియు చివరిరోజు)

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా,· వార్షిక ప్రణాళికకు సంబంధించి ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ప్రణాళికా పెట్టుబడి ద్వారా ఆంధ్రరాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడం కోసం, వారు రూపొందించిన ప్రణాళికల గురించి గాని అలాగే రాష్ట్రంలో ఉన్న వాస్తవ పరిస్థితుల గురించి గాని వివరించడంలో విఫలమైనారు·

12.50 అంతేకాకుండా బడ్జెటు ప్రవేశపెట్టే ముందే శ్వేత పత్రాలను రాష్ట్ర వ్యాప్తంగా మ. చర్చల్లోకి తెచ్చారు. అసలు బడ్జెటులో వనరులను సమీకరించుకునే విధానం గూర్చి, తాము సంకల్పించిన పద్ధతి గూర్చి చెప్పలేదు. అసలందుకు ప్రాధాన్యతే ఇవ్వలేదు. అవేవీ లేకుండా కేవలం శాసనసభా సమావేశాలకు ముందు పెంచిన చార్జీలకు సంబంధించిన వివరాలను మాత్రమే తెలిపారు. వాటిని అనుసంధించేందుకు గాను సమర్పించిన వివిధ శ్వేత పత్రాల సారాంశమే ఈ బడ్జెటు బడ్జెటు అన్న దానికి అర్థం లెదర్ బ్యాగ్ అన్నదానిని మార్చివేసి, దానిని పవిత్రతను మార్చి వేసి, చారిత్రాత్మకమైన బడ్జెటును అశోక గజపతిగారు పాలిథీన్ బ్యాగ్‌గా మార్చివేశారు. బడ్జెటుపై ప్రజలకు తృప్తి లేకుండా చేశారు. అంతేగాకుండా ఈ బడ్జెటుకు, పత్రికలు, ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ తమ తమ కేమేరాలలో బంధించడం కోసం విశ్వప్రయత్నం చేసేందుకుగాను అశోక గజపతిగారు అవకాశం యిచ్చారు. ఈ ప్రభుత్వం, మన చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వినిత్న కార్యక్రమాలను చేపట్టారు. అందులో వివిధ డిపార్టుమెంటులకు సంబంధించి వివరాలను శ్వేత పత్రాలలో యివ్వక ముందే మంత్రులు, తదితరులు పత్రికల వారికి వివరించారు. తరువాత బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి తమ తమ కేటాయింపులను గూర్చి చెప్పారు.

బడ్జెటు 2,988 కోట్ల 77 లక్షల రూపాయలలో వీరు ఎంత ఖర్చు పెడతారు? అసలు ఏవిధంగా దీనిని సమీకరించుకోదలచుకున్నారు? ఆ వివరాలేవీ యిందులో లేవు. కానీ ఈ ప్రభుత్వం, పత్రికల వారికి, టి.వి. వారికి ప్రచార నిమిత్తం అవకాశం యివ్వడంతో వారంతా తమ తమ సాధనాలద్వారా ప్రచారం మొదలెట్టారు. ఈ సభలో వారికి కేటాయించబడిన స్థలమే యిందుకు నిదర్శనం. పాపం వారంతా స్వచ్ఛందంగా బడ్జెటు ప్రచారానికి చాలా ఖర్చు పెట్టారు. రాష్ట్రంలో సమానాంతరంగా వెల్లుబాటు అవుతున్న నల్లధనానికి సంబంధించి వివరాలేవీ యిందులో లేవు. ఈ నల్లధనం ముఖ్యమంత్రిని, మంత్రివర్యులను, ఐ.ఎ.ఎస్. అధికారులను, ఇతర ఆఫీసర్లను శాసించే విధంగా ఈ నల్లధనం తయారైంది. దాని గూర్చి ఒక్క వివరం కూడా లేదు. మన హైదరాబాదులో, పెద్దపెద్ద నగరాలలో ఈ ధనం వేలాది కోట్ల రూపాయలు వుంది. రాష్ట్రంలో పొరపాట్లు జరుగుతున్నా మరోటి జరుగుతున్నా ఈ ధనమే ముఖ్య పాత్ర వహిస్తూ, రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నది. 1964లో ఆనాటి ప్రభుత్వం ఈవిషయమై సంతానం కమిటీని నియమించింది. 1983-84లో ఈ గుప్తధనం శాస్త్రీయ ధనంగా లెక్కించేందుకుగాను Institute of Public Finance వారు పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చి ఒక సూచన చేశారు. 1964లో రూ. 40, 50 వేల కోట్లుందని నల్లధనం అంచనా వేయబడింది. అంతకు ముందు 36 వేల 78 కోట్లనీ అంచనా వేశారు. నేడు అంటే 1994-95లో దేశం మొత్తంలో లక్షా 10 వేల కోట్ల రూపాయల నల్లధనంగా చాలా స్పష్టంగా తెలుస్తున్నది. కేవలం కరీమ్ నగర్‌కు చెందిన కోరట్లలో 4 వేల పైగా ఫైనాన్షియల్ కంపెనీలున్నాయి. ఈ విషయం మంత్రిగారి దృష్టికి రాలేదేమో?

ప్రభుత్వం ఉద్యోగుల జీతభత్యాలకుగాను 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుపుతున్నారు. అసలు మనకు వున్న 900 కోట్ల రూపాయల ఆసరాగా వివిధ కార్యక్రమాలను చేపట్టగలరా? బడ్జెటు లోటు 2, 3 వేల కోట్ల రూపాయలంటున్నారు. మొత్తం సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్య వల్ల ధనం కనుక తక్షణం దీనిని అరికట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేపట్టాలి. అందుకొరకు మీరు గట్టి ప్రయత్నాలు చేయడం మంచిది. లేదా మీ సహజ విధానమైన శ్వేత పత్రాన్ని ప్రకటించవలసిందిగా తమద్వారా మనవి చేస్తున్నాను.

రాష్ట్రం గతంలో వార్షిక ప్రణాళికలో 3వేల 159 కోట్ల రూపాయలుగా రూపొందించారు. కేంద్రం నుంచి సహాయం వస్తుందని బడ్జెటును తగ్గించుకున్నారు. ఎన్.టి.ఆర్‌గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, మీరు వచ్చినప్పుడు కూడా ఓటానక్కౌంటు బడ్జెటును రూపొందించారు. దానినే యిప్పుడు బ్యూటీ పార్లర్‌లో కొంత శింగారించి, మార్చినట్లుగా వుంది. మీరు దీనిని సమూలంగా పరిశీలించ లేదు. కమీర్షియల్ టాక్స్ గూర్చి చాలా చెప్పారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో రూపొందించిన బడ్జెటును పరిశీలించి చేస్తున్నాం అంటున్నారు. అసలు మీరు ఆ విధంగా వసూలు చేస్తున్నారా? అందులో మీరు విఫలం అయ్యారు. అది మీ బడ్జెటులో స్పష్టంగా కనిపిస్తున్నది. నూతన 1.00 ఆర్థిక వ్యవస్థను మీరు ఏవిధంగా నెలకొల్పబోతున్నారు. ఏవిధంగా ఆర్థిక మ. వ్యవస్థను పటిష్టం చేస్తారు అనేటటువంటి అంశం ఒక్కటీ లేదు. డిమాండ్సులో అన్నీ అంశాలు ఉన్నాయి నేను కొన్ని మాత్రమే మనవిచేస్తున్నాను. 5 నెలల క్రితం మీరు ఓట్ ఆన్ అకౌంటు ప్రవేశ పెట్టిన బడ్జెటుకన్న ఇప్పుడు చూపిస్తున్న కేటాయింపులు కేవలం 10 శాతం మాత్రమే ఎక్కువ ఉంది. మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకొంటే ఇది లెక్కకాదు దానికి దీనికి ఏమీ తేడాలేదు. కొంత మార్పులు చేర్పులు చేసి ఈ బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్ష, ఒరిజనల్ బడ్జెట్ మీద 6 రోజులు చర్చ జరగవలసియున్నది. ఇప్పటి దాకా జరిగిన దాంట్లో పెద్దలు శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు 1-14 నిముషములు శ్రీ రాజేశ్వరరావుగారు 1-9 నిముషములు, శ్రీ పి. రామయ్యగారు 42 నిముషములు శ్రీ విద్యాసాగరరావుగారు....

(అంతరాయం)

I want to bring to the notice of the Hon'ble House one issue. ఇప్పటిదాకా అధికార పార్టీ వారికి ఒక్కరికి కూడా మాట్లాడే అవకాశం రాలేదు. దీనికి సంబంధించి స్పెసిఫిక్‌గా రూల్సు ఉన్నాయి.

If I am wrong I may be corrected.

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, స్పీకర్‌గారు స్పెసిఫిక్‌గా ఒక గంట తీసుకోమని చెప్పారు·

Sri R. Chandrasekhara Reddy:- Let the Hon'ble Speaker take a decision. The time-limit is usually fifteen minutes. బడ్జెట్‌లో మాట్లాడేటప్పుడు ఎంత టైము తీసుకోవాలో చాలా క్లియర్‌గా ఉన్నది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, స్పీకర్‌గారు ఒక గంట సేపు మాట్లాడమని రూలింగ్ ఇచ్చారు·

(అంతరాయం)

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, కొందరు మాత్రమే సభను నడపడం అనవాయితీ అంటే అది సరైన అనవాయితీ కాదు· మీ దృష్టికి తీసుకొస్తున్నాను· ఆ తరువాత మీరు నిర్ణయం తీసుకోండి·

(అంతరాయం)

The time-limit is usually 15 minutes for each Member, excepting the Leaders of parties and the Finance Minister. The former can have 30 minutes within the overall time-limit available to their own parties while the Finance Minister is allowed as much time as he likes for his reply to the debate. If the Minister so desires he can initiate discussion on the budget. ఇవాళ వివరి రోజు, అధికార పార్టీకి సంబంధించి ప్రొపొర్షనేట్‌తో అందరిని మాట్లాడనిచ్చే పరిస్థితి లేదు· ఈ ఇబ్బందికరమైన పరిస్థితి మీ దృష్టికి తీసుకొస్తున్నాను· దీని మీద మీరు నిర్ణయం తీసుకోండి· ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ మన దగ్గర ఉన్నాయి· అందరిని ఎకామిడేట్ చేయవలసిన అవసరం ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీ వైఫల్యం కాదు· మీ ప్రభుత్వ వైఫల్యం· సభను సక్రమంగా నడిపించలేకపోతున్నారు·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, ఇవాళ 6వ రోజుకు వచ్చాము· ఇప్పటికి ముగ్గురు సభ్యులు మాత్రమే పూర్తి చేశారు· జనరల్ డిస్కషన్‌లో అందరికి మాట్లాడే అవకాశం రావాలి· ఎవరి ఇంట్రస్ట్ వాళ్ళకు చేయవలసిన అవసరం ఉంది·

As far as possible the time is divided between the party in power and the Opposition in proportion to their strength in the House; time taken by Minister is counted within the time allocated to the party in power.

Sri P. Ashoka Gajapathi Raju:- Parliamentary discussion is one thing and what we are doing in this House is the other thing. The intention is to bring to the notice of the House. Whatever the Chair directs we will obey. We have never disobeyed.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్ష, ఈ బడ్జెట్లో కేవలం 10 శాతం మాత్రమే పెరుగుదల ఉన్నప్పటికి కూడా మారిన పరిస్థితులలో ఇన్ఫ్లేషన్వల్ల ఈ 10 శాతం పెరుగుదల కూడా పోతుంది· ఈ బడ్జెట్లో ప్రధానంగా ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి వాళ్లకు వచ్చేటట్టువంటి వనరుల నుండి 87 కోట్ల రూపాయలు ప్రణాళికా పెట్టుబడిగా తెచ్చుకోవాలనే నేపథ్యంలో అంతే కాకుండా ఆర్టిసి వాళ్లు వనరల నుంచి 220 కోట్ల రూపాయలు ఈ ప్రణాళికా పెట్టుబడిలోకి వస్తుంది అని ఆశించి ఈ బడ్జెట్లో 10 శాతం ఎక్కువగా చూపించి, బడ్జెట్ను శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగింది· విద్యుచ్ఛక్తి బోర్డు కానీయండి ఆర్టిసి సంగతి గురించి కానీయండి ఎన్నో సందర్భాలలో చూస్తున్నాము· గత సంవత్సరం ఇరిగేషన్కు కాని విద్యుచ్ఛక్తికి కాని వివిధ శాఖల కేటాయింపులు కాని చూస్తే కేటాయించడమే కాని ఖర్చు పెట్టడం జరగలేదు· అంతేకాకుండా బడ్జెట్ను ప్రవేశ పెట్టకముందు మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాల వారీగా మధ్యాహ్న పించనలు మొదలుకొని ఎలాంటి పింఛనలుకాని, చెక్కులు కాని అనర్ చేయవద్దని డైరెక్టరేట్కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది· ఖర్చు కాకుండా లేక బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా ఈ డబ్బును ఆదాచేసుకొనేందుకు అప్రజాస్వామిక పద్ధతులలో డబ్బును విడుదల కాకుండా చూడడం జరిగింది· ఈ విధంగా నిరాశాజనకంగా ఉందిఅని మీ ముందు స్పష్టం చేస్తున్నాను· గత సంవత్సరం ప్రణాళికలో విద్యుత్కు 654 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 619 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది· 619 కోట్ల కేటాయించినప్పటికి ఇందులో 87 కోట్ల రూపాయలు మళ్లీ బోర్డు నుంచి ఆశించి ఈ కేటాయింపులు చేయడం జరిగింది· రవాణాకు సంబంధించి గత సంవత్సరం 312 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఇప్పుడు అందులో 8 కోట్ల రూపాయాలు తగ్గించారు· అదే విధంగా ఇరిగేషన్కు సంబంధించి గత ప్రణాళికలో 734·64 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 809·64 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది· కొంత పెచ్చుగా ఈ సంవత్సరం కేటాయించినట్లు అర్థం అయినప్పటికి ప్రణాళికేతరపద్దును మనం దృష్టిలో పెట్టుకొని మనం

1·10 మ· డిమాండు వారిగా చూసుకొంటే గత బడ్జెట్ కేటాయింపుతో పోల్చుకొంటే ఇది కూడా తక్కువ అని మీకు మనవిచేస్తున్నాను· అంతేకాకుండా ఈ ఇరిగేషన్ కేటాయింపులు,

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు కానివ్వండి, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు కానివ్వండి, కేవలం జీతభత్యాల కోసం మాత్రమే ఇందులో కేటాయించడం జరిగింది· గాలేరు, నగరి వాండ్రి నీవా సుజల స్రవంతి కానివ్వండి, తెలుగు గంగ కానివ్వండి, వీటి అన్నిటిలో కేవలం జీతభత్యాల కోసం సరిపోయేమటుకు చూపించి, ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్, నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం కోసం లక్షలాది ఎకరాలను వాగులోకి తీసుకురావడం కోసం ఇప్పుడు ఉన్న ప్రాజక్టులను కనీసం ముందుకు, ఒక ఇంచ్ ముందుకు కూడా పోనటువంటి విధంగా ఈ కేటాయింపులు చేయడం జరిగింది· శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ ఎ·పి· 3 ఫేజ్ ఉంది· దానికి రు· 850 కోట్లు ప్రపంచ బ్యాంకు ఇవ్వడానికి సిద్ధముగా ఉంది· ఈ రు· 850 కోట్లు ఇవ్వాలంటే, శ్రీరాంసాగర్ ముందుకు పోవాలంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవనీయ మంత్రి అశోకగజపతిరాజుగారి ముఖం వైపు ఒకసారి చూసి చాలా ఉత్సాహముగా ఉన్నారు, ఈ కేటాయింపుల్లో మేచింగ్ ఎమౌంట్ ఇస్తే తప్ప ప్రపంచ బ్యాంకు సహాయం అందించలేదు· మీరు ఇచ్చినటువంటి కేటాయింపులు కేవలం జీతభత్యాలకు మాత్రం సరిపోయే విధంగా ఉన్నాయని మీకు నేను మనవి చేస్తున్నాను· శ్రీరాంసాగర్ ప్రాజక్ట్‌కు రు· 48 కోట్లు కేటాయించడం జరిగింది· 1995-96 బడ్జెట్ మీద ఇది, ఇరిగేషన్‌కు రు· 90 కోట్లు తక్కువని మనవి చేస్తున్నాను· కేవలం ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ చూస్తే చాలా స్పష్టంగా ఇది పురోగమనం కాదు, ఈ ప్రభుత్వ తిరోగమనమిది· తిరోగమనారంభాన్ని అశోకగజపతిరాజుగారు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు చాలా స్పష్టం చేశారని మీకు మనవి చేస్తున్నాను·

సేల్స్‌టాక్స్ అనేది ప్రధానమైనటువంటి వనరు రాష్ట్రానికి· ఎంత సమర్థవంతముగా సేల్స్‌టాక్స్ వసూలు చేసి రాష్ట్ర బొక్కసానికి వారు చేరిస్తే ఈ కష్టాలు అన్నీ తీరే అవకాశం ఉంది· దీనిలో విఫలమైనారని నేను స్పష్టంగా మనవిచేస్తాను· గతసంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రు· 3,600 కోట్లు వసూలు చేస్తామని చెప్పారు· కాని వసూలు అయింది మాత్రం రు· 3249 కోట్లు· దీని గురించి, వైఫల్యాల గురించి ఒక్క మాట కూడా, మేము పొరపాటు చేశాము, వసూలు అవలేదు, మళ్లా పకడ్‌బందీగా వసూలు చేస్తామని ఒక్క మాట కూడా చెప్పిన పాపానపోలేదు మంత్రిగారు· కేవలం రు· 3249 కోట్లు వచ్చాయి· జీతాలు ఇవ్వుకొనే పరిస్థితి లేదు· మీరు ప్రభుత్వ రంగ సంస్థల విషయం వదలిపెట్టండి· శ్రీరాంసాగర్ ప్రాజక్ట్, ఇతర ఇరిగేషన్ ప్రాజక్ట్‌లు, అంతేకాకుండా ఎన్నో కార్యలయాలలో ఉద్యోగస్థులు జీతం ఎప్పుడు వస్తుంది, నెల ఆగాలా, సంవత్సరం అగాలా అనే ఆలోచన చేస్తూ ఉన్నారు· ఇప్పుడు బెంగాల్‌లో ఉన్నటువంటి మార్క్సిస్ట్ ప్రభుత్వముతో పోల్చుకుంటారు· అక్కడ నెలల తరబడి జీతాలు రావడం లేదు· ఆ స్థాయికి మంత్రిగారికి వచ్చిందో, లేదో జహూశా అది ఆలోచించుకోవాలి· మరి ఇక్కడ కూడా జీతభత్యాలు ఇవ్వలేటటువంటి పరిస్థితి లేకపోయినప్పుడు ఈ రు· 350 కోట్లు ఎందుకు మీరు వసూలు చేయలేదు? జీతాలు ఇవ్వుకోలేని రాష్ట్ర పరిస్థితి, లేకపోతే రు· 350 కోట్లు మీరు చెప్పిన ప్రకారంగా వసూలు చేసుకోవడంలో ఎందుకు విఫలమయ్యారో వారు చెప్పలేదు· ఈ సేల్స్‌టాక్స్ క్రింద చూపించినటువంటి ప్రగతి చాలా ఆశ్చర్యకరంగా ఉంది రు· 3547 కోట్లు ఇప్పుడు చూపించారు· కాని ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో, గత సంవత్సరం

బడ్జెట్‌లో రు- 3,600 కోట్లు వసూలు చేస్తామని అన్నారు- ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో రు- 4180 కోట్లు వసూలు చేస్తామని అన్నారు- ఇప్పుడు మాత్రం కేవలం రు- 3547 కోట్లు అంటారు- అసలు రాష్ట్రం ఏమయిపోయింది? మంత్రివర్యులకు ఏమైపోయింది, రాష్ట్రంలో వ్యాపారానికి ఏమైపోయింది- సేల్స్ టాక్స్ వసూలు చేయడములో మీరు విఫలమైనారు, ఇది తిరోగమనమని స్పష్టంగా ఇందులో అర్థమవుతోంది- ఈనాడు ఈ ఎస్టిమేట్స్‌లో రు- 120 కోట్లు సేల్స్‌టాక్స్‌ది కలిపారు- అంతేకాకుండా ప్రజల దగ్గర, రైతుల దగ్గర గోళ్ళూడగొట్టి, రాబుగారు వారి ఇష్టం వచ్చినట్లు కొరడా దెబ్బలు కొట్టి ఈనాడు వసూలు చేస్తామని చెప్పినప్పటికి ఈ సేల్స్‌టాక్స్ వసూలు లేదంటే ఎంత నిరాశాజనకంగా ఉందో మీరు అర్థం చేసుకోవాలి- ఈ ఎస్టిమేట్స్‌లో నేను ఇంతకుముందు చెప్పినట్లుగా రు- 53 కోట్లు రిజిస్ట్రేషన్ ఛార్జెస్ వల్ల కానివ్వండి, స్టాంపు రుసుములు పెంచారు- ఇవన్నీ పెంచినప్పటికి ఈనాడు ఎస్టిమేట్స్ రు- 80 కోట్లు తగ్గడం ఇది ఏవిధంగా వీరియొక్క కార్యదీక్షత ఉన్నదో చూపుతున్నట్లు ఆశ్చర్యకరంగా ఉంది- బీయ్యం సబ్సిడీ పెన, దానిని తగ్గించడం వల్ల రు- 550 కోట్లు వస్తుందని అంటున్నారు- ఈ పవర్ టారిఫ్ పెంచడం వల్ల మేము ఎన్ని అన్నప్పటికి ప్రభుత్వం రు- 850 కోట్లు వస్తుందని అనడం జరిగింది- అంతేకాకుండా ఇవన్నీ చెప్పి కూడా మళ్ళీ బడ్జెట్‌లో రు-227 కోట్ల పెంపులకు లోటు ఉంటుందని స్పష్టంగా చెప్పడం జరిగింది- ఇది టాక్స్ ఫ్రీ బడ్జెట్ ఎవరూ కూడా పన్నులు విధించకుండా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పరు- కాని బడ్జెట్ ముందు విధించి ఇందులో పన్నులు లేవని పరోక్షంగా కోట్ల రూపాయలు, బీయ్యం వల్ల రు- 550 కోట్లు, ఎలక్ట్రిసిటీ వల్ల రు- 800 కోట్లు వస్తుందని అంటారు- అయినప్పటికి రు- 227 కోట్ల లోటు ఏ విధంగా ఉంటుందనే విషయాన్ని వీరు స్పష్టంగా చెప్పలేదు- ఈ లోటు ఎక్కువగా ఉంటుంది- ఇది కేవలం రు- 227 కోట్లు కాదు, వేల కోట్లలో ఉంటుంది- ఈనాడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మళ్ళీ పన్నులు వేసి బాధించడానికి మాత్రమే ఈ అంశాన్ని మాపినారని మీకు నేను మనవి చేస్తున్నాను- 1991-92 నుంచి ప్రజాళికా పెట్టుబడులు తగ్గుతున్నాయి- అభివృద్ధి మీద ఖర్చు తక్కువ అవుతోంది- అంతేకాకుండా ఈ పెట్టుబడి స్వల్పంగా పెరిగినప్పటికి కూడా ద్రవ్యోల్బణం కారణంగా మనము ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేము- గతములో మనము అప్పుల మీద, విదేశీ లేకపోతే ఇతరరత్రా అప్పుల మీద 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం అధారపడి ఉండేది- కాని రానురాను ఈనాడు 60 శాతం అప్పుల మీదనే ఆధారపడి, మన దృష్టిని అప్పుల మీదనే కేంద్రీకరించే దుస్థితి ఈనాడు కలిగింది- ఈ విధంగానే ఈ బడ్జెట్, ఈ ప్రభుత్వ విధానం కొనసాగితే రెండు వేల సంవత్సరం తరువాత, ఇంకా నాలుగు సంవత్సరాలు పోతే, ప్రతి రోజు రు- 10 కోట్లు కేవలం అప్పులకోసం చెల్లించేటటువంటి పరిస్థితి ఉందని ఈ విషయాన్ని మాసిన తరువాత లెక్కలు వేస్తే ఇలా చెల్లించే దుస్థితి కలుగుతుంది- ఈ రెవెన్యూ లోటు విచిత్రమైన పరిస్థితి- మార్చి నెలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ మనము చూసినట్లయితే రెవెన్యూ అప్పటి దానికన్నా ఆదాయాన్ని, లోటుని చూస్తే ఇప్పుడు ఆదాయం తక్కువ ఖర్చు కూడా తక్కువనే- ఇది ఎప్పుడూ చరిత్రలో లేనటువంటి విషయం- వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌కి ఇప్పటికి మార్చి 96 ఆగష్టు 96కి కంపేర్ చేస్తే ఆదాయం మార్చి 96న

రెవెన్యూ ఆదాయం రు· 11,946 కోట్లు అయితే ఇప్పుడు రు· 11,452 కోట్లు· అదే విధంగా రెవెన్యూ ఖర్చు మార్చి 96లో రు· 12,266 కోట్లు అయితే ఇప్పుడు రు12,056 కోట్లు అని మనవి చేస్తున్నాను· ఇది తిరోగమనం ఏవిధంగా ఉందో స్పష్టంగా చెపుతోందని మనవి చేస్తున్నాను· ఇన్ని ఉన్నప్పటికి కూడా రుణభారం రు· 15,718 కోట్లు రాష్ట్రానికి ఉంటుందని చెప్పారు· గత సంవత్సరానికి ఇప్పటికే ఎంతో పెరిగింది· ఇది ప్రతి రోజుకి, ప్రతిక్షణానికి, ప్రతి నిముషానికి పెరుగుతోంది· ఈ రుణ భారం కూడా సరిగా చూపించలేదు· వారు చూపించిన పద్ధతిలో ఈనాడు ఆంధ్ర రాష్ట్రములో పుట్టబోయే ప్రతి బిడ్డ ఒక లెక్క ప్రకారం రు· 2265 ల అప్పుతో పుట్టే ప్రమాదం ఉంది· అంతేకాకుండా 9 మాసాల తరువాత పుట్టబోయే ప్రతి అడబిడ్డ ఖచ్చితముగా రు· 6,116 ల అప్పుతో పుడుతుంది· వీరు రు·5 వేలు చెల్లించినప్పటికి ఇంకా రు· 116 ల అప్పుతో బడ్జెట్‌ను వీరు రాష్ట్ర ప్రజలకు ప్రవేశపెట్టడం జరిగింది· అంతేకాకుండా మన రాష్ట్రములో అభివృద్ధేతర ఖర్చు చూస్తే 33·81 శాతం నుంచి 35·18 శాతానికి పెరిగింది· దీని పర్యవసానంగా రాష్ట్రాభివృద్ధిలో సాధించినటువంటి దానికి కావలసిన ఖర్చు 66·19 శాతం నుంచి 64·24 శాతానికి తగ్గిందని మీకు మనవి చేస్తున్నాను· ఇది కేవలం అప్పుచేయడం, అప్పుచేసి పప్పుకూడు, అప్పుచేసి పప్పుకూడు తినీ అది అరగక పోతే శ్రమదానం చేద్దామనే ఆలోచన తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వ ఏదీ చెప్పలేదు· ఈ ఫుడ్‌గ్రెయిన్స్ ఉత్పత్తిలో 95-96లో దానికి 94-95ది పోల్చి చూసుకున్నప్పుడు 3·3 శాతం తగ్గిపోయింది· అదే విధంగా ఫుడ్‌గ్రెయిన్స్ ఉత్పత్తిలో పోల్చుకుంటే 94-95లో 117·83 లక్షల టన్నులు ఉంటే 95-96లో 113·78 లక్షల టన్నులకు తగ్గిందని నేను మనవి చేస్తున్నాను· ఇందులో 1·20 షార్ట్‌ఫాల్ 3·95 పర్సెంట్ అని మనవిచేస్తున్నాను· ఈనాడు నిత్యావసర వస్తువుల ము·· ధరలు విపరీతంగా పెరిగిపోయాయి; ధరలు ఆకాశాన్నంటే పరిస్థితి ఉంది· ఇరిగేషన్ ఎలక్ట్రిసిటీ రెండు ప్రధానమైన అంశాలు ఉన్నాయి· అయితే డిమాండ్స్‌పై చర్చ సందర్భంలో వివరంగా వీటిగురించి చర్చిస్తాం కాబట్టి ఇప్పుడు సమయాన్ని తీసుకోను· కాని చేనేత కార్మికులకు సంబంధించిన అంశాన్ని నేను ప్రస్తావిస్తాను· స్వాతంత్ర్యం రాకముందు మహాత్మాగాంధీగారుగానీ, స్వాతంత్ర్యానంతరం అనేక మంది నాయకులుగానీ చేనేత రంగం, వ్యవసాయ రంగం – ఈ రెండూ మనిషికి రెండు కళ్ళవంటివిగా అభివర్ణించారు· అంతేకాకుండా చేనేత రంగం ఈ భారత దేశానికి హృదయం వంటిదని కొన్ని సందర్భాలలో చెప్పారు· అశోక్‌గజపతిరాజుగారికి హృదయం ఉందో లేదో నాకు తెలియదు కాని ఏ రంగాన్ని అయితే మన నాయకులు హృదయంగా అభివర్ణించారో అలాంటి రంగానికి చెందిన చేనేత కార్మికులకు ఆశాజనకంగా ఉండే ఒక్క అంశాన్ని గురించి అయినా ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు· ఆనాడు బ్రిటిష్ పాలకులు వారి దేశంలోని మిల్లులలో ఉత్పత్తి అయ్యే వస్త్రాలను భారతదేశంలో అమ్మి విపరీతంగా డబ్బు సంపాదించాలన్న ప్రయత్నంలో భారతదేశంలోని లేదా ఆంధ్ర రాష్ట్రంలోని కార్మికులుగాని, భారత దేశంలోని కార్మికులుగాని మగ్గాల ద్వారా వస్త్రాలను ఉత్పత్తి చేయకుండా ప్రయత్నం చేశారు· చేనేత కార్మికులకు వచ్చిన నైపుణ్యం ప్రభుత్వం ద్వారా వచ్చింది కాదని మనవిచేస్తున్నాను· ఆంధ్ర రాష్ట్రంలో కమ్మరిగాని, కుమ్మరిగానీ, నేత కార్మికులకు గానీ, గీత

కార్మికులకుగానీ – ఈ బడుగువర్గాలకు వున్న సాంకేతిక పరిజ్ఞానం ఈ ప్రభుత్వం అందించిన పరిజ్ఞానం కాదు, తరతరాలుగా వారికి వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారం చేసుకొని వారు అభివృద్ధి అవుతున్నారు, అదేవిధంగా రాష్ట్రి ఆదాయాన్ని పెంచే పరిస్థితి ఉంది· అలాంటి రంగాలలో చేనేత రంగం ఒకటి· మన భారతదేశంలో ఏవిధమైన బ్యాక్‌గ్రౌండమ్మైన చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేసేవారంటే అగ్గిపెట్టెలో కూడా అలాంటి వస్త్రాలను పెట్టిన సందర్భాలు ఉన్నాయి· అలాంటి చేనేత రంగాన్ని మీరు మరిచిపోయారు· ఈనాడు రాష్ట్రంలో 90 లక్షల మంది చేనేత కార్మికులు వుంటే వారి కనీస అవసరాలు తీరే పరిస్థితి లేక ఎన్నో ఆకలి చావులు కూడా సంభవించిన సందర్భాలు కూడా మీకు తెలుసు· ఒక సంవత్సరంగా ఏవైతే కొఆపరేటివ్ సొసైటీస్ ఉన్నాయో వాటికి ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించవలసి ఉండింది; అంటే ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు బాకీపడింది· పైగా అప్పో 36 కోట్ల విలువైన వస్త్రాలను సేకరించకపోవడంవల్ల 36 కోట్ల విలువైన బట్టలు అలాగే ఉండిపోయాయి· ఒకవైపు ఈ విధమైన పరిస్థితి ఉండి కనీసం గంజి త్రాగే పరిస్థితిలో కూడా చేనేత కార్మికులు లేరు· ఆంధ్ర రాష్ట్రంలో వున్న లక్షలాది చేనేత కార్మికుల కుటుంబాలకు ఏరకమైన ఊరట కలిగిస్తారన్న విషయాన్ని మంత్రిగారు అసలు ప్రస్తావించనే లేదు· మన రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఐడెంటిటీ కార్డ్స్ లేకపోవడం వల్ల ఎన్ని లక్షల మంది ఇబ్బందులపాలవుతున్నారో తెలియని పరిస్థితి ఉంది· మన రాష్ట్రంలో 3 లక్షల చేనేత మగ్గాలు ఉంటే 850 సొసైటీలు ఉన్నాయి· ఈ 850 సొసైటీలలో దాదాపు 620 సొసైటీలు ఈనాడు పనిచేయడం లేదు· ఈనాడు చేనేత కార్మికుడు జీవించాలంటే ఒక మగ్గానికి సాలీనా 10 వేల రూపాయలు కావాలి· ఒక మగ్గానికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తే ఆ కార్మికుడు తన జీవితాన్ని కొనసాగించే పరిస్థితులు ఉన్నాయి· అయితే ఈనాడు ఆ మగ్గం ముందు కూర్చుని చేనేత కార్మికుడు కన్నీళ్లు కారుస్తుంటే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి ఆలోచన లేకపోవడం చాలా దారుణమైన అంశమని మనవిచేస్తున్నాను·

అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రత్తిని ఎంత పండించినా నూలును ఉత్పత్తిచేసే మిల్లులు మాత్రం లేవు· నూలును ఇతర రాష్ట్రాలనుంచి తెప్పించుకోవలసిందే· ఇతర రాష్ట్రాలనుంచి నూలును తెప్పించుకోవడంవల్ల 25 శాతం అధిక భారం చేనేత కార్మికుడిపై పడుతోంది· అయినప్పటికీ రాష్ట్రంలో నూలును ఉత్పత్తి చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు· ఎంతసేపూ శ్రమదానం, ప్రజలవద్దకు పాలన కార్యక్రమాలు తప్పిస్తే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బడుగు వర్గాల ప్రజలకు అభివృద్ధి చేసేందుకు మాత్రం ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయడంలేదని మనవిచేస్తున్నాను· మన రాష్ట్రంలో ఈనాడు యార్న్ మిల్స్ లేవు· కాని తమిళనాడులో 240 మిల్స్ ఉన్నాయి, కోయంబత్తూరులోనే 80 నూలు మిల్స్ ఉన్నాయి· మన రాష్ట్రంలో ఎన్ని లక్షల బేళ్ల ప్రత్తిని ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఈ ప్రత్తిని ఇతర రాష్ట్రాలకు పంపించి మనకు కావలసిన యార్న్‌ను మాత్రం దిగుమతి చేసుకొనే దుస్థితి ఉంది· ఈ విషయంగురించి మీరు ఎలాంటి వివరణ

ఇవ్వలేదు. అంతేకాకుండా 1995లో బెజవాడ గోపాల్‌రెడ్డిగారు శాసన సభలో ఒక కమిటీని నియమించారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు కనీసం గంజి ఇవ్వడానికోసం, వారి దుస్థితిని పరిశీలించి ఒక నిర్ణయాన్ని తీసుకోవడం కోసం 1955లో గంజి వున్నయ్య కమిటీని నియమించిన సంగతి మన మంత్రిగారికి తెలియదు. అంతేకాకుండా వారికోసం 1957లో సంజీవరెడ్డిగారు ప్రత్యేకంగా ఒక ఆర్థిక సంస్థను నెలకొల్పడం జరిగింది. ఆ ఆర్థిక సంస్థద్వారా వారి జీవితాలను బాగు చేయాలని ఆలోచించినప్పటికే ఈ ప్రభుత్వం అందుకు ఎలాంటి చర్య తీసుకోలేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక అంశంగురించి మంత్రిగారికి మనవిచేస్తున్నాను. గత సంవత్సరం నాబార్డ్‌గారి, సెంట్రల్ బ్యాంక్ గాని కొంత అప్పు ఇచ్చింది. ఈ చేనేత కార్మికులకు నాబార్డ్ 27.5 కోట్ల రూపాయలు ఇస్తే సెంట్రల్ బ్యాంక్ 22.5 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ రకంగా మొత్తం 50 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. నేను మనవిచేసినట్లుగా ఒక మగ్గంమీద పనిచేసే చేనేత కార్మికుడికి సాలీనా 10 వేల రూపాయలు అవసరం అవుతాయి. ఈనాడు రాష్ట్రంలో 30 లక్షల మంది చేనేత కార్మికులు ఉంటే మీరు ఇచ్చిన 50 కోట్ల రూపాయలు 50 వేల మందికి మాత్రమే సరిపోతాయి, మిగతా 2 లక్షల 50 వేల మంది గురించి అలోచించే పరిస్థితి లేదు, వారు ఆకలి చావులకు గురయ్యే పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. ఈనాడు మీరు ఇచ్చిన డబ్బు 50 కోట్ల రూపాయల మీద సెంట్రల్ గవర్నమెంట్ వసూలుచేసే వడ్డీ 9.5 శాతం. ఇది ఒక వివిత్రమైన పరిస్థితి అని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. చేనేత కార్మికుల గురించి ప్రభుత్వంలో ఎన్నో విభాగాలు ఉన్నాయి, ఎంతో మంది ఆఫీసర్సు ఉన్నారు, ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ ఉన్నారు, అయినా వారంతా చేనేత కార్మికుల గురించి ఏం ఆలోచిస్తున్నారో తెలియదు. మంత్రిగారు బడ్జెట్‌లో వారి గురించి ఎలాగూ చెప్పలేదు. కనీసం ఇప్పుడైనా హేరిగురించి అలోచించండి. సెంట్రల్ బ్యాంకువారు ఇచ్చిన అప్పుమీద వారు 9.5 పర్సెంట్ వడ్డీని వసూలు చేస్తారు. అయితే ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో మూల ధనం క్రింద కార్మికులనుంచి వసూలుచేసిన డబ్బుపై కేవలం 5 శాతం మాత్రమే వడ్డీ చెల్లిస్తున్నారు. అంటే కార్మికుడినుంచి వసూలు చేసిన డబ్బుపై 5 శాతం మాత్రం వడ్డీని చెల్లిస్తూ కార్మికుడికి ఇచ్చిన అప్పుపై మాత్రం 9.5 శాతం వడ్డీని వసూలుచేయడం అన్యాయమని మనవిచేస్తున్నాను. అదే డబ్బును ఏ జాతీయ బ్యాంకులో వేసినా 12 శాతం వడ్డీ ఇచ్చే పరిస్థితి ఉంది. కాని ఈ ఆలోచన మీకు రాలేదు. ఇది పేదవాళ్ళైనా చేనేత కార్మికులకు సంబంధించిన సమస్య, రాష్ట్రంలోని లక్షలాది చేనేత కార్మికుల కుటుంబాలకు సంబంధించిన సమస్య కాబట్టి ఆ చేనేత కార్మికులగురించి మీరు ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఇకపోతే రాష్ట్రంలో వ్యవసాయరంగం ప్రధానమైంది. అలాంటప్పుడు ఆగ్రో ఇండస్ట్రీస్‌ను నెలకొల్పే అవకాశం ఎంతో ఉంది. కాని మీరు అసలు ఆగ్రో ఇండస్ట్రీస్‌గురించి ఆలోచించనే లేదు. అదేవిధంగా ఈనాడు పరిశ్రమలగురించి ఆలోచిస్తే ముఖ్యంగా విద్యుచ్ఛక్తి పైన ఆధారపడే పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. ఈనాడు సిమెంట్ ఇండస్ట్రీస్‌కుగాని, ఫెర్రోఎలాయిస్‌కుగానీ – ఈవిధంగా అధికంగా విద్యుత్‌ను ఉపయోగించే పరిశ్రమలకు మీరు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అయితే ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా

ఆంధ్రప్రదేశ్ నుంచి రాంగ్ సిగ్నల్స్ వెడుతున్నాయి. అందరికీ చాలా స్పష్టంగా తెలిసిపోయింది- ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమ్మైందనేది స్పష్టంగా కనపడుతోంది- ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి యంత్రాంగం -

1-30 మ- కొన్ని సందర్భాలలో సింగిల్‌విండో అంటారు, వారి వల్ల పారిశ్రామికవేత్తలు వచ్చి, సత్వరంగా పరిశ్రమలను నెలకొల్పేందుకు అవకాశం లేదు- లంచగొండితనం, రెడ్‌టేపిజం కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అధికారుల పోరపాట్ల వల్ల కానీ పరిశ్రమలు నెలకొల్పడానికి లేదు- పరిగెత్తిపోయే పరిస్థితి కనిపిస్తోంది- ఆంధ్రప్రదేశ్‌లో వరి కాని, కాటన్ కానీ, టొబాకో కానీ, జ్యూట్ కానీ, అయిల్‌సీడ్స్ కానీ ఎంతో అభివృద్ధితో ఉన్నాయి- మాంగనీస్ కానీ, లెడ్ కానీ ఐరన్ కానీ ఎంతో ఖనిజ సంపదలున్నాయి- ఈ రాష్ట్రప్రభుత్వం ఎంతసేపూ తన పదవిని ఏ విధంగా నిలుపుకోవాలి, ఏ విధంగా ప్రత్యర్థులను అధిగమించాలి అనే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చి, 5 సంవత్సరాలు గడిచింది- ఈ ప్రభుత్వం కూడ ఏ విధంగా పదవి నిలుపుకోవాలి- ఏ విధంగా పరపతి నిలుపుకోవాలి, ఏ విధంగా ప్రజల వద్దకు పోయి పేరు తెచ్చుకోవాలి అనే ఆరాటమే తప్ప, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను అభివృద్ధి చేసే విషయంలో ఒక ఆలోచనే లేదు- దేశవ్యాప్తంగానే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా రాంగ్ సిగ్నల్స్ ఇచ్చాము- దానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించాలి- ఖనిజ నిక్షేపాలున్నాయి- గ్యాస్ డిపాజిట్స్ ఉన్నాయి- పరిశ్రమలకు సంబంధించి దేశవ్యాప్తంగా 500 మంది పారిశ్రామికవేత్తలు ఉన్నారనుకుంటే మన రాష్ట్రంలో 20 మందీ కూడా లేరు- పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తారా అంటే అదీ లేదు- విదేశాల నుంచి వచ్చిన వారు డిపార్ట్‌మెంట్ పెట్టే బాధలు పడలేక, ఇక్కడి శాంతి భద్రత పరిస్థితి చూసుకుని కర్నాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి కల్పించాము- కొత్త ప్రాజెక్ట్‌లకి సంబంధించి దేశవ్యాప్తంగా పెట్టుబడులు మాస్టర్ 1991వ సంవత్సరం వరకు ఇచ్చిన నివేదిక ప్రకారం మనం ఆకర్షించిన పెట్టుబడులు రు- 51,517 కోట్ల పిలువ గల ప్రతిపాదనలు- మన ముఖ్యమంత్రిగారు ఏ చర్చలో వచ్చినా ట్యాక్స్‌ల గురించి వచ్చినా, ఇతర రాష్ట్రాలతో పోల్చి చెబుతారు- మనం ఆకర్షించిన పెట్టుబడులు రు- 51,517 కోట్లు అయితే గుజరాత్‌లో రు- 1,16,847 కోట్లు, మహారాష్ట్రంలో రు- 1,609 కోట్లు, యు-సి-లో రు- 55,689 కోట్లు ఉంది- ఈ విధంగా మనం ఘోరంగా విఫలం అయినామని మనవి చేస్తున్నాను- అట్లాగే వ్యవసాయం మీద 75 శాతం వరకూ మనం ఆధారపడి ఉన్నాము- అయినా ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ గురించిన ఆలోచనే లేదు- సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు- పవర్ లేదు- ప్రతిరోజు 125 మిలియన్ యూనిట్స్ పవర్ మనకు కావలసి ఉండగా 90 మిలియన్ యూనిట్స్ మాత్రమే ఇచ్చే పరిస్థితి ఉంది- ఆగష్టు 1991 నుంచి జనవరి 1996 వరకు మొత్తం భారతదేశంలో 100 శాతం ఎక్స్‌పోర్ట్‌కి సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి- రు- 38,987 కోట్ల పిలువగల ప్రతిపాదనలు పారిశ్రామిక వేత్తల నుండి దేశవ్యాప్తంగా ఇండస్ట్రీలు పెట్టడానికి గాను వచ్చాయి- ఈ పెట్టుబడులలో అధిక శాతం మనవే- ఇందులో విచిత్రంగా ఉంది- మొత్తం దేశంలో వచ్చిన ప్రతిపాదనలు

రు· 38 వేల కోట్లుగా పెగా ఉన్నాయి· దీనికి ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ 4·16 లక్షలుంది· మనకు వచ్చిన ప్రతిపాదనలు రు· 7,906 కోట్లు అయితే మన రాష్ట్రానికి సంబంధించి వచ్చినవి మొత్తం దేశంలో వచ్చిన వాటితో పోల్స్తే 20·3 శాతం· ఈ ప్రతిపాదనల సంఖ్య 326· 326 ప్రతిపాదనలకు సంబంధించి రు· 7,906 కోట్ల పెట్టుబడులతో మన రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తే, వాటిలో ఈనాటికీ ఒక్కటి కూడా మెటీరియలైజ్ కాలేదు· భారత దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ ఈ విషయం తెలుసు· ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టర్ చేసుకున్నప్పటికి సింగిల్ ఇండస్ట్రీ కూడా రాలేదనీ మనవి చేస్తున్నాను· ఇండస్ట్రీస్ గ్రోత్ చూస్తే, 5·9 శాతం ఉంది· 1981 నుంచి 1991 వరకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కర్నాటకలో 6·4· శాతం, మహారాష్ట్రలో 6·1 శాతం, రాజస్థాన్‌లో 7·2 శాతం, గుజరాత్‌లో 6·9 శాతం, బీహార్‌లో 7·8 శాతం ఉంది· 1981 నుంచి 91 వరకు మన గొప్పదనం చూస్తే ఇండస్ట్రియల్ రంగంలో 5·9 శాతం ఉంటే, దీనిని ఇతర రాష్ట్రాలతో పోల్స్తే దీనాదీనంగా ఉంది· ఎటువంటి అభివృద్ధి సాధించలేదు· వచ్చే సంవత్సరం కంపారిటివ్ ఫిగర్స్ చూస్తే మనది నెగిటివ్‌గా ఉంది· 2·7 శాతం నెగిటివ్‌గా ఉన్నాము· 1981 నుంచి 1991 వరకు 5·9 శాతం ఉంటే ఇప్పుడు మైనస్ 2·9 శాతం ఉన్నాము· బీహార్ వంటి రాష్ట్రంలో 8·9 శాతం, కర్నాటికలో 6·4 శాతం, కేరళలో 5·1 శాతం, మహారాష్ట్రలో 7·5 శాతం ఉంది· ఏ విధంగా ఆక్కడ ఆశాజనకంగా ఉందో చూడండి· ఏ విధంగా అభివృద్ధి చెందారో చూడండి· ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగంలో, విద్యుత్ రంగంలో, పారిశ్రామిక రంగంలో, కమర్షియల్ ట్యాక్స్‌లు వసూలులో కూడా ఘోరంగా విఫలం అయినాము· ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఈ రాష్ట్రప్రభుత్వ పని తీరు మీద ఆధారపడి ఉంటుంది· అంటే ఎన్నో పనులు ముఖ్యమంత్రిగారే చేస్తున్నారు· మంత్రుల సంఖ్య 23 మాత్రమే· అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ – 1968వ సంవత్సరంలో హనుమంతయ్య కమిటీ అని ఉంది· మొరార్జీదేశాయ్‌గారు కూడా అందులో ఉన్నారు· ఆ ప్రకారం 10 శాతం మంత్రులు ఉండాలి· 33 శాతం స్త్రీల రిజర్వేషన్ అన్నారు· చీకూచింతా లేని ఒక మహిళా మంత్రి తప్ప మిగతా ఎవరినీ తీసుకోలేదు· 33 మంది మంత్రులు ఉండాలి· రాష్ట్ర అవసరాలకు, సమర్థవంతమ్మైన పాలనకు 33 మంది కావాలి కానీ 23 మంది ఇన్‌క్లూడింగ్ చీఫ్ మినిస్టర్ ఉన్నారు· ముఖ్యమంత్రిగారి వద్ద 17 పోర్ట్‌ఫోలియోలు ఉన్నాయి· ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, పబ్లిక్ రిలేషన్స్, మైనర్ ఇరిగేషన్, లా అండ్ ఆర్డర్, అండ్ దిస్ దట్, కమిర్షియల్ ట్యాక్సెస్, షుగర్, మైనారిటీ వెల్ఫేర్, టెక్నికల్ ఎడ్యుకేషన్, ల్యాండ్ రిఫార్మ్స్ అర్బన్ ల్యాండ్ సీలింగ్ – ఈ విధంగా 17 శాఖలు వారి వద్దనే ఉన్నాయి· ముఖ్యమంత్రిగారే పెట్టుకున్నారు·

1·40 మ· అధ్యక్షా, ఇది ఒక నియంతృత్వ వైఖరి· మొత్తం పరిపాలనను కేంద్రీకరణ చేసుకోవాలని· మొత్తం భారత దేశంలో రాజ్యాంగ సవరణ చేసుకుని 73-74 రాజ్యాంగ సవరణ తరువాత మనం చాలా స్పష్టంగా అనుకున్నాము· పరిపాలనా

వికేంద్రీకరణ చేసుకోవాలనుకున్నాము. వికేంద్రీకరణకు బదులు కేంద్రీకృతం చేయడానికి ముఖ్యమంత్రిగారు ఉపయోగించుకుంటున్నారు. దాని వల్ల మంత్రులందరినీ శ్రమాదానానికి పంపిస్తున్నారు. వారి ఇంటిలో వారు కూర్చుని ఒకరికి ఒకరు మాట్లాడుకునే అవకాశం ఇస్తే అసమ్మతి పెరుగుతుందన్న భయంతో ఈ సంవత్సరం నుంచి ఒక్క మంత్రిని కూడా ఊరికే ఉంచకుండా చేస్తున్నారు. వారు తిరిగి తిరిగి శ్రమించి విసిగి పోతున్నారు. కుటుంబంలో కూడా మా ఇళ్లలోనే ఉండనివ్వండి ఎన్ని సార్లు మూడు విడతల శ్రమ దానం ఇవీ అని బాధపడిన వారు లేరు. ఈ విధంగా ప్రజల వద్దకు పాలన ఇవన్నీ అసలు మంత్రులను ఖాళీగా ఉంచడం లేదు. 17 పోర్ట్‌ఫోలియోలను వారె ఉంచుకోవడం ఆ విధంగా కేంద్రీకృతం చేయడం సరయిన అంశం కాదు. అడ్మినిస్ట్రేటివ్ రీఫార్మ్స్‌కు సంబంధించి ఆ కమిటీ రికమెండేషన్స్‌కు అనుగుణంగా సమర్థవంతమైన పరిపాలన కావాలన్నామె తప్పకుండా ఖచ్చితంగా వికేంద్రీకరణ కావాలి. 17 శాఖలను వికేంద్రీకరణ చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత సింపతీ ప్రజల యొక్క ఆలోచన – ఎన్.టి. రామారావుగారు ఆంధ్ర రాష్ట్రంలో తిరుగు లేని మెజారిటీతో గత ఎన్నికలలో అధికారంలోకి రావడం జరిగింది. తిరుగులేని మెజారిటీ అంటే కాంగ్రెస్ పార్టీ కూడా, ప్రధానంగా ఉన్న పార్టీ గుర్తింపు కలిగిన ప్రతిపక్ష హోదా లేకుండా దిగజారిపోవడం జరిగింది. కాని కొన్ని పరిణామాలలో అధ్యక్షా, అత్యధిక మెజారిటీతో వచ్చి నేను వెన్నుపోటు అవన్నీ చెప్పడం లేదు కాని పవర్ మారిపోయింది. ఎన్.టి.ఆర్ ఉన్నప్పుడు వారిని కాదన్నా, ప్రజాభిప్రాయం ఏవిధంగా ఉన్నా చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చారు. అధికారాన్ని నిలుపుకోవడం కోసం ప్రజల వద్దకు పాలన అన్నారు. దానికి సంబంధించిన అంశాలు ఇందులో మీరు మెన్షన్ చేశారు. ప్రజల వద్దకు పాలనకు సంబంధించి నోడల్ ఆఫీసర్స్‌ని పెట్టడం జరిగింది. ఇది అప్రజాస్వామిక చర్య. రాజ్యాంగ సవరణ ద్వారా పంక్చామించిన అధికారాలు సర్పంచులు కాని, మండలాలు కాని వాటిని వమ్ము చేస్తూ మీరు ఈ అంశం పెట్టారు.

ఇప్పటి వరకు మూడు విడతలుగా సాగిన ప్రజల వద్దకు పాలన కార్యక్రమంలో భాగంగా 460 కోట్ల 6 లక్షల రూపాయలు ఖర్చు కాగల 67,856 ఆర్థిక సామాజిక అవసరాలను మంజూరు చేయడం జరిగింది. వీటిలో ఈ ఏడాది జూన్ నాటికి 53,241 పనులను ప్రారంభించడం జరిగింది. ఆర్థిక ప్రమేయం లేని 1,58,971 సామాజిక అవసరాలను గుర్తించగా వాటిలో 1,24,102 అవసరాలను తీర్చడం జరిగింది. ఇక కుటుంబపరమైన 49,79,627 అవసరాల గురించి ప్రభుత్వానికి విజ్ఞప్తులందగా వాటిలో ఈ ఏడాది జూన్ నాటికి 32,55,038 అవసరాలను తీర్చడం జరిగింది అన్నారు. ఎంత డబ్బు మంజూరు చేశారు, ఎంత డబ్బు వితరణ జరిగింది, ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టని ఈ మూడు విడతల ప్రజల వద్దకు పాలన అప్రజాస్వామికం కాదా? ప్రజల అవసరాలు తీర్చామా? అధ్యక్షా, ఒక సినిమా థీయేటర్

ఉంది. ఇంటర్వెల్‌లో బయటకు వస్తారు. వారికి ఒంటికి పోవాలనే ఆలోచన వస్తే పోతారు. అక్కడ గోడ ఉంటే నాశనం చేస్తారు. గోడ ఉంది కదా, అవసరం తీరింది కదా అని అంటే ఈనాడు వేలమంది అవసరాలు తీర్చే పరిస్థితి కలిగిందని చెబుతున్నాము. What is the basis for this information? There is no information. ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. ఈనాడు అవసరాలతోబాటు కుటుంబంలోని తగాదాలు తీర్చాము. ప్రజల వద్దకు పాలనకు పోయాము ఎంతో మంది ఇచ్చిన వినతి పత్రాల ఆధారంగా చేసుకుని టాక్సెస్ పెంచామన్నారు. అని చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రజల వద్దకు పాలనకు సంబంధించి ఈనాడు పరిపాలన ఏ విధంగా చేయాలో ఆలోచించాలి. ప్రజల వద్దకు పాలన ఇది కొత్తది కాదు. రాజులు, మహారాజులు కూడా వెళ్ళారు. రాజు-మంత్రి ప్రజల వద్దకు పోదామని మారు వేషాలతో వెళ్ళారు. మూడు విడతలుగా సాగిన కార్యక్రమంలో వేషం మార్చారో లేదో కాని అశోక్‌గారు ఖచ్చితంగా నాల్గవ విడతలో మాత్రం వేషం మార్చాలి. ప్రజలు ఏ విధంగా తీసుకుంటారో తెలియదు కాని గతంలో ఒక రాజు మంత్రి ప్రజల వద్దకు పోయే మార్గంలో ఏరు దాటవలసి వచ్చింది. ఆ సందర్భంలో పడవ నడిపే వాడు వచ్చాడు. రాజుగారు, మంత్రిగారు పడవలో దాటుతున్నారు. ఆ వడ్డుకు చేరాలి. వెళ్ళటప్పుడు ఆ సరంగుని అడుగుతున్నారు. పాలన బాగుందా, రెండు రూపాయల కిలో బియ్యంఫస్తుందాఅంటే నాకా బియ్యం అవసరం లేదు. ఎందుకంటే నా భార్య హాలంలో పని చేస్తుంది. ధాన్యం వస్తాయి కాబట్టి అవసరం లేదు అన్నాడట. ఎలక్ట్రిసిటీ గురించి అడిగితే నాకు కొంపే లేదు కాబట్టి అవసరం లేదన్నాడట. కష్టపడి రాత్రికి పోతాను తెల్లారితే నావ నడుపుతాను అన్నాడట. గృహనిర్మాణ పథకం క్రింద మంజూరు చేస్తాము తీసుకుంటావా అంటే నాకు భూమి లేదు. భూమి కావాలంటే ఎం.ఆర్.ఓ. సర్టిఫికేట్ కావాలి. రు. 11 వేలు ఇన్‌కమ్ అడుగుతున్నారు. కాబట్టి నాకు గృహం అవసరం లేదన్నాడట. ప్యాకెక్టు కావాలాఅంటే భూమి లేదు నాకెందుకు అన్నాడట. రోడ్డు అవసరం లేదా అంటే నేను ఉండేది గుడిసె నాకు రోడ్డు ఎందుకంటే నీ జీవితం వ్యర్థం ఏం కావాలో తెలియనీ మూర్కుడివి అని కనీసం అడపిల్ల ఉంటే రు. 5 వేలిస్తామంటే, నాకు అడపిల్ల లేదన్నాడు. ఇవన్నీ వింటుంటే అయనకు అర్థం కాలేదు. రాజుగారికి, మంత్రిగారికి అర్థం కాలేదు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ప్రజలు కూడు, గుడ్డలేని ప్రజలు ఎంత దీన స్థితిలో ఉన్నారో కనీసం ప్రభుత్వం ఇచ్చే కార్యక్రమాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారోనన్న ఆలోచన వచ్చింది. కొంతసేపు అయిన తరువాత రాజుగారిని, మంత్రిగారిని సరంగు ప్రశ్నించాడు. అయ్యా మీరు బియ్యం గురించి ఇవన్నీ అడుగుతున్నారు. ఇవన్నీ ఇవ్వడానికి శ్రద్ధ మాపుతున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీకు ఈత వస్తుందా అంటే మాకు ఈత రాదని రాజుగారు, మంత్రిగారు చెప్పారు. ఈత రాదు కాబట్టి మీ పని అయిపోయింది. ఎందుకంటే పడవలోకి నీళ్ళు వచ్చాయి. మునిగిపోతుంది. నాకు ఈత వస్తుంది కాబట్టి నేను బయటకు పోతాను. అని ఈదుకుంటూ బయటకు పోయాడు. పరిపాలన రావాలి. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం కాదు. అసలు ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించే దక్షత ఉందా అంటే స్పష్టంగా లేదని ఎన్నో సందర్భాలలో చెప్పక తప్పదు. అది లేకుండా ఎన్ని కార్యక్రమాలు వచ్చినా విఫలం అవుతుంది.

73-74 ఎమెండ్‌మెంట్ ద్వారా మనం రాజ్యాంగ సవరణ తెచ్చి ఎన్నికలు జరిపాము. ఈ రాష్ట్రంలో షెడ్యూలు ఏరియాలలో ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు జరిగినా ఫలితాలు రాలేదు. ఆ విషయాలు ప్రజానీకానికి తెలుసా? ఇందులో చాలా స్పష్టంగా యాక్ట్ ఉంది. 243 (ఎమ్) ఆ నోట్స్‌లో పార్ట్ (9) లో 'దిస్ పిల్ అప్లయ్ టు ది షెడ్యూల్ ఏరియా" క్లాజ్ 4 ఉంది. ఈ ఆర్టికల్‌లో ఉన్నటువంటి 243 (ఎమ్) ప్రకారం పార్లమెంట్‌కు అధికారం ఇస్తుంది. పార్లమెంట్ చట్టం తెచ్చి సవరణ తీసుకు వచ్చి నెససరీ ఎమెండ్‌మెంట్స్ తెచ్చినట్లయితే ఈ షెడ్యూల్డ్ ఏరియాలకు చట్టం అప్లయ్ కాదన్న అంశం తొలగిపోతుంది. దాని ద్వారా ఎన్నికలు జరిపించే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉంటుంది. ఇంతవరకూ మన పార్లమెంట్‌లో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఒక ఫైనాన్స్ కమీషన్ పని చేయడం లేదు. పంచాయతీరాజ్ మంత్రికి ఇచ్చిన నోట్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఏదయితే ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు ఇచ్చేముందు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చాయి అన్నారు. అసలు ఫైనాన్స్ కమీషన్ రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలకు ఏ విధంగాను కో ఆపరేషన్ ఇవ్వడం లేదు, ముందుకు పోనివ్వడం లేదు. ఫైనాన్స్ కమీషన్ సమర్థవంతంగా కేంద్ర నుంచి వచ్చే నిధులు ఇవ్వకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం లో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ అప్రజాస్వామిక పద్ధతిలో ఉంది. అంతే కాకుండా షెడ్యూల్డ్ ఏరియాలో ఎన్నికలు జరపడానికి పార్లమెంట్‌లో మూవ్ జరగలేదు. మంత్రిగారిని ఛాలెంజ్ చేసి అడుగుతున్నాను. ఐ.ఎ.ఎస్ అధికారులు ఉన్నారా? ఏ స్టెప్స్ తీసుకున్నారు? ఎలాంటి వివరణ ప్రభుత్వం దగ్గర ఉండదు. వీటి గురించి ఆలోచించ లేదు. ఆంధ్ర రాష్ట్రంలో ఉప సర్పంచుల ఎన్నికలు ఆగిపోయాయి. వార్డ్ మెంబర్స్ షెడ్యూల్డ్ కులాల వారికి కొన్ని సందర్భాలలో అడవారు లేకపోవడం వల్ల ఎన్నికలు జరగలేదు. గ్రామ పంచాయతీలు ఎన్నో ఉన్నాయి. ఒక్క క్షణం పంచాయతీరాజ్ గురించి ఆలోచించండి. నోడల్ ఆఫీసర్స్ ప్రజల వద్దకు పాలన అంటే ఇవ్వాళ స్వపరిపాలనా, స్వావలంబన ప్రాతిపదిక మీద మనం ఈ చట్టాలను రూపొందించుకున్నాము. దానిని గురించి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆలోచన ఏమిటి? ఇందులో 29 సబ్జెక్టులున్నాయి. షెడ్యూల్ 11లో ఉంచాము.

1.50 ప్ర.| ఈ 29 సబ్జెక్టులను గ్రామపంచాయతీలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఆ 29 సబ్జకట్టను ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే అధికారం చెలాయించలేమని, నియంత్రత్వం చేసే అవకాశం వుండదని, పంచాయతీ రాజ్ సిస్టం ద్వారా రాష్ట్ర ప్రజలను మోసగించే అవకాశం వుండదని 29 సబ్జెక్ట్స్‌ను మార్చడం లేదు. షెడ్యూల్ లెవల్‌లో పెట్టారు. ఈ 29 సబ్జెక్ట్స్‌ను పంచాయతీ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించిన అధికారాలను వెంటనే గ్రామాలకు తరలిస్తే ఈ ఆంధ్ర రాష్ట్రంలో వుండే మారుమూల ప్రాంతాలు స్వపరిపాలనా, స్వావలంబన కేంద్రాలుగా మారుతాయి. ఈ నాడు ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా స్పష్టంగా అభివృద్ధికి వచ్చే అవకాశం వున్నది. దానిని చేయలేదు. అదే విధంగా ఆర్బన్ లోకల్ బాడీలకు సంబంధించిన 18 సబ్జెక్ట్స్‌ను 12 షెడ్యూల్‌లో పెట్టారు. ఈ 12 షెడ్యూల్ ద్వారా మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను మేయర్‌ను ప్రభుత్వం చట్టా తీర్పుకుంటున్నారు. మాకు అధికారాలు లేవు కాబట్టి కమీషనర్స్ అధికారం చెలాయిస్తున్నారు కావున మా అధికారాలు మాకు యివ్వమని మున్సిపల్ ఛైర్ పర్సన్స్, మేయర్స్ తిరుగుతున్నారు కానీ ఆ షెడ్యూల్ 12లో వున్న 18

సబ్సిడీస్, అర్బన్ లోకల్ బాడీలకు సంబంధించి ట్రాన్స్‌ఫర్ చేయలేదు· ఎందుకంటే కేవలం నియంత్రుత్వంగా పోవడం కోసం ఈ పని చేస్తున్నారు· చదువుకు సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో గతంలో 91 స్కూల్స్ వుంటే ఇప్పుడు 106 స్కూల్స్‌కు పెరిగాయి· మన ఆంధ్ర రాష్ట్రంలో సుశిక్షితులైన టీచర్లు 3 లక్షల మంది వున్నారు· వారిని ఉపయోగించుకుని ఈ విద్యా విధానాన్ని బాగు చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు· ముఖ్యమంత్రిగారి వైఖరి ప్రతిపక్షాల పట్ల కానీ, అందరిపైన చాలా బ్రహ్మాండంగా మర్యాదలు వుంటాయి· ఈ మర్యాదలు కొంచెము ప్రమాదం అవుతుంది· ఆల్మట్టి డ్యామ్ విషయంలో ఎన్నో సందర్భాలలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము వ్యతిరేకించాం· ఎప్పుడయితే కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్రంలో వుండే దాదాపు 30 లక్షల ఎకరాల సాగుకే గాకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడం కోసంనేను ఏ నిర్ణయం అయినా తీసుకుంటాను అంటే, ముఖ్యమంత్రి వెంట మేము వస్తామని మేమందరం సూట్‌కేసులు తీసుకుని డిల్లీకి బయలుదేరాము· మా ఫోటోలన్నీ పేపర్లలో వచ్చాయి· ఆ సమయంలో ప్రజలు మమ్మల్ను తప్పు పట్టారు· ఒకసారి ముఖ్యమంత్రిగారు వద్దని,! మరల రమ్మని చెబుతూనే సూట్‌కేసులు పట్టుకుని ఢిల్లీకి ప్రయాణం అవుతున్నారని అన్నారు· కానీ ముఖ్యమంత్రిగారు ఆ స్టేట్‌మెంట్ ఇచ్చారు కాబట్టి మేమంతా సహకరించాము· ఢిల్లీకి వెళ్ళాము· ఢిల్లీలో సమావేశం అయ్యాము· ఇక్కడకువచ్చిన తరువాత మరల సమావేశాలు పెట్టారు· సమావేశాల తరువాత అల్‌పార్టీ మీటింగ్‌లో ఇది చేస్తాము, అది చేస్తామన్నారు· తరువాత అసెంబ్లీ సమావేశాలు వచ్చాయి· సమావేశాలు తరువాత ఏమన్నారంటే 'మీరంతా నా వెంబడి వచ్చారు సరే, మొదలు మీ పార్టీ నిర్ణయం ఏమిటి' అన్నారు· కాంగ్రెస్ పార్టీని, మా పార్టీని పడే, పడే అనడం జరిగింది· ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ఏ ఉద్యమం, సమస్య వచ్చినా వారి వైపు మరల్చుకోడానికి సర్వ శక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు కానీ ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం లేదు· అంతే కాదు ముఖ్యమంత్రిగారికి సంబంధించి ఈనాడు చాలా అభియోగాలు వున్నాయి· ముఖ్యమంత్రిగారి మర్యాదలు చాలా బ్రహ్మాండంగా వుంటాయి· అసలు ప్రతిపక్ష పార్టీలు కూడా చాలా చక్కగా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వింటున్నాయి· మిత్ర పక్షాలను వదలిపెట్టండి· ముఖ్యమంత్రిగారు కొంత మంది పత్రికా విలేఖరులతో కూడా బాగా వుంటున్నారు· ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చాలా ప్రమాదకరమైన అంశం అని మనవిచేస్తున్నాను· ఒక రాష్ట్ర శాసనసభలో, కానీ, పార్లమెంట్‌లో కానీ రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్యంలో ఈనాడు ప్రజలకు జవాబుదారీగా వుండాలంటే ప్రతిపక్షంకు కానీ, పాలక వర్గంకు కానీ కొన్ని హద్దులు వుంటాయి· కానీ వాటిని తుడిచిపెడుతున్నారు· ఇది మహా ప్రమాదకరం· దీనిని వారికి అనుగుణంగా మార్చుకునే పరిస్థితి చాలా స్పష్టంగా కనబడుతున్నది· ఈనాడు అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ లేవు· ఎందుకంటే ఈ ఫోర్ మీద ఫోర్ లీడర్స్ స్లిప్ అవుతున్నారనే అభియోగాలు పత్రికలలో వచ్చాయి· దీనిని పరిగణనలోకి తీసుకోవాలి· ఈనాడు రాష్ట్రంలో ఒక చిన్న ల్యాండ్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి మున్సిపాలిటీకి ట్రాన్స్‌ఫర్ అయి అక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్ కావాలంటే ఎంతో డిలే అవుతోంది· ఒక చిన్న ఉదాహరణ చెబుతాను·

కరీంనగర్ డిస్ట్రిక్ట్లో ఒక ల్యాండ్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి మున్సిపాలిటీకి ట్రాన్స్ఫర్ కావాలంటే ఆ ఫైల్ అక్కడి నుంచి ఇక్కడి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ దగ్గరకి వస్తుంది. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ దగ్గర నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీకి, సెక్రటరీకి, తరువాత మంత్రిగారి దగ్గరకు, అటు తరువాత క్యాబినెట్కు వెళ్ళి ఎన్నో నిర్ణయాలు తీసుకున్న తరువాత కలెక్టర్కు పోతుంది. అప్పుడు కలెక్టర్ ఇది రెవిన్యూ డిపార్ట్మెంట్కు అధికారం వుందా, దీనికి వుందా అని క్వశ్చన్ చేసే అధికారం వారికి వుంటుంది. ఒక ఫైల్ కోసం వందలాది మంది మహిళలు, ఛేర్ పర్సన్స్ సెక్రటేరియట్లో తిరుగుతున్నారు. మేము కూడా తిరుగుతున్నాము. మేము సెక్రటేరియట్లో మంత్రుల దగ్గరకు, ముఖ్యమంత్రిగారి దగ్గరకు, లేకపోతే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ల దగ్గరకో ఒక ఫైల్ తిరిగిన సందర్భాలు అక్కడ పెట్ట క్రింద వున్న పత్రికా వీలేఖరులు మాస్తూ వీళ్ళు ఏదో ఫైరవీలు చేస్తున్నారనే ఆలోచన వారిలో వస్తుంది. ఇలాంటి అవకాశాలు రానీయ్యకుండా పరిపాలన సంస్కరణలను తీసుకురండి. ప్రతిపక్ష పార్టీలు అప్రూవ్ చేసే అవకాశం వుండదు. ఒక వేళ వున్నప్పటికి కూడా కొన్ని కొన్ని అభియోగాలు వచ్చాయి. అయ్యా, ముఖ్యమంత్రిగారితో కొంత మంది సన్నిహితంగా వున్నారు. అలా సన్నిహితంగా వుండడం వలన కాలుజారిందనే వార్తలు పత్రికలలో వచ్చాయి కాబట్టి దీని మీద ఎవరెవరితో ఏ మేరకు సన్నిహితంగా వున్నారో ఒక శ్వేత పత్రాన్ని ముఖ్యమంత్రిగారు విడుదల చేయాలనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే శాసనసభలో స్పీకర్కు వున్న అధికారం సక్రమంగా ఉపయోగించుకునే అవకాశం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి వుంటుంది. అధ్యక్షా, వీరి కబంధ హస్తాలు ఏ విధంగా వుంటాయంటే తెలుగుదేశం పార్టీ లక్ష్మీ పార్వతి (ఎన్.టి.ఆర్) గ్రూపుకు చెందిన సభ్యులు మేము వేరే సీట్లలో కూర్చుంటాము, మాకు వేరే సీట్లు ఎలాట్ చేయండి, ప్యాకోర్డు తీర్పుకు అనుగుణంగా, ఎలక్షన్ కమీషన్ తీర్పుకు అనుగుణంగా స్పష్టంగా మాది వేరే పార్టీ కాబట్టి వేరే కూర్చోబెట్టమని అంటే కనీసం వాళ్లకు వేరే సీట్లు ఎలాట్ చేసి కూర్చోబెట్టడం లేదు. ముఖ్యమంత్రిగారు ప్రతి సమస్యను తమకు అనుగుణంగా మార్చుకుంటున్నారు.

Sri K. Vidyadhara Rao:- Sir, is he questioning the discretion of the Hon'ble Speaker?

Sri Ch. Vidyasagar Rao:- This affects the functioning of the Government. పటిష్టంగా వున్న పార్టీలు కూడా అవిశ్వాస్యామిక పద్ధతులలో స్పీకర్గారు డిస్క్వాలిఫై చేయడానికి స్కోప్ తీసుకోరు. వారి హక్కున కూర్చోలేము, మాకు ఆ సీట్లు వద్దురా బాబా అంటే కూడా సీట్లు కేటాయించరు. వారి దగ్గరే కూర్చోమంటారు.

Sir P. Ashok Gajapathi Raju:- Sir, allotment of seats is the discretion of the Hon'ble Speaker. There are guidelines

and definite laws also for that. There are no two things about it. It is the Speaker's discretion, but not the Government's discretion. There is a subtle difference there. When the Speaker has to act, Speaker acts and when the Government has to act, Government acts.

శ్రీ సిపెచ్. సిద్యాసాగరరావు:– మంత్రిగారు మిస్‌గైడ్ చేస్తున్నారు. కొంత మంది సభ్యులు మా దగ్గర నుంచి కూడా పోయామన్నారు. ఇదే శాసన సభలో 30 మందికి పైగా సభ్యులు వారి పార్టీ వాళ్లు కాదని చెప్పారు. దాని తరువాత డిస్‌క్వాలిఫై గురించి తమరు ఏమీ చర్య తీసుకోలేదు. ఎందుకంటే తమరు ట్యాకిల్ చేశారు. వాళ్లనుచాలా జాగ్రత్తగా మీలో అరిగించుకోవడం కోసం మీరు ఏ స్టెప్ తీసుకోరు. దానితో రెడ్యూడ్ అవుతుంది. అక్కడి వాళ్లు ఇక్కడకు వస్తారు. ఇక్కడి వాళ్లు అక్కడకు వెడతారు. ముఖ్యమంత్రిగారు తనలో 30 శాతం కాంగ్రెస్ పార్టీ రక్తం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన మీద ఇది చాలా ఎఫెక్ట్ వుంటుంది. ఒకసారి 30 శాతం రక్తం వుందని అన్నారు. దాని తరువాత కేంద్రంలో కాంగ్రెస్ పార్టీతో కలిసిన తరువాత 50 శాతం రక్తం అయింది. ముఖ్యమంత్రిగారు అనుకున్నది ఏమిటంటే చట్టంలో వున్న వివిధ అంశాలను పరిశీలించవలసిన అవసరం లేదు, రాజ్యాంగాన్ని పరిశీలించవలసిన అవసరం లేదు, స్పీకర్‌గారి ముందు వున్న రూల్స్‌ను పరిశీలించవలసిన అవసరం లేదు, ఈ రక్తాన్ని పరిశీలిస్తే సరిపోతుందనే ఆలోచనలో ఈనాడు ఎలాంటి స్టెప్ తీసుకోవడం లేదు. వారు కేవలం పరోక్షంగా అధికారంలోకి వచ్చి దానిని నిలుపుకోవడం కోసం ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రతిపక్షాలు చాలా స్పష్టంగా అడుగుతున్నాయి. అయ్యా, తమరు నీటి తీరువా గురించి కానీ, ఎలక్ట్రిసిటీ గురించి కానీ ఆలోచన చేయమని మేము ప్రభుత్వానికి ఎన్నో సందర్భాలలో డిమాండ్ చేశాము. ఇవాళ కూడా చేసేత గురించి కాని, ఇండస్ట్రీస్ విషయంలో, కానీ, పంచాయతీ రాజ్ వ్యవస్థకు సంబంధించి కూడా ఖచ్చితంగా చక్కటి సూచనలు ఇవ్వడం జరిగింది. గతంలో కూడా 2.00 చెప్పాము. ఇది కేవలం రాష్ట్రప్రభుత్వం ఎంతసేపూ నిలద్రొక్కుకోవడానికే తప్ప ఈ మ. రాష్ట్ర ప్రజల బాధలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలేదు. మేము ఏ విషయం చెప్పినా, ఆలమెట్టి గురించి చెప్పినా, ఎలక్ట్రిసిటీ గురించి చెప్పినా, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తున్నారు. ఏదైనా విషయం చెబితే ప్రతిపక్షాల వారు వెళ్లి చూసి రిపోర్టు యివ్వండని మా మీదే పెడుతున్నారు. అధ్యక్షా, మీరే చెట్టు నాటించండి అంటారు. కుటుంబ నియంత్రణ పాటించండి అంటారు. ఇదంతా ఎలా వుందంటే, విజయదశమి రోజు అయ్యవారికి చాలు ఐదువరహాలు, పిల్లవాళ్లకు చాలు పప్పుబెల్లాలు అని ఎలా పాడతామో అలా వుంది. వారు తమకు ఐదు వరహాలు, ప్రతిపక్షాలకు పప్పు బెల్లాలు చాలు అన్నట్లు సూచనలు యిస్తున్నారు. ప్రతిపక్షాల సూచనలను గురించి ఆలోచించకుండా ఈరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, అదే విధంగా ప్రధాన ప్రతిపక్షంగా కూడా వారే బిహేవ్ చేస్తున్నారు. అదే విధంగా శాసనసభను నడిపించుకొని, అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నారు. మనకు పునరారంభ వ్యవసాయ విధానం కావాలి. ఇండస్ట్రియలైజేషన్ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెండు రోజులు అల్‌రెడీ మాట్లాడారు· త్వరగా ముగించండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, శ్రమదానం, ప్రజలవద్దకు పాలన, వీటి పేరుతో ఏమీ చేయలేరు· ప్రతిపక్ష పార్టీలు యిచ్చిన సూచనలు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి· ఈ సూచనలను కూడా ఆసరాగా తీసుకొని, అడ్డు వేయకుండా, ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని పునరారంభ విధానంలో ప్రారంభం చేయాలి· ఇంకా ఎన్నో పరిశ్రమలు, విద్యుదుత్పాదన ప్రాజెక్టులు రావాలి· నీతివంతమైన పరిపాలనను ప్రభుత్వం యిస్తుందనే నమ్మకాన్ని ప్రజలలో కలిగించాలి· పక్ష బోర్డుకు సంబంధించి ఆ ల్యాండును వెంటనే టేక్ ఓవర్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారు ఆర్డర్ వేశారు· ఇదే ముఖ్యమంత్రి, విద్యాధరరావుగార్ను కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు 304 క్రింద నోటీసు యిచ్చారు· అది ప్రభుత్వ భూమి అని రామిరెడ్డిగారు జవాబిచ్చారు· ఇప్పుడు పరిస్థితులు మారిపోయి, ప్రభుత్వ భూమి కాదని ప్రైవేట్ ల్యాండ్ అని అంటున్నారు· సింగరేణి కాలరీస్ విషయంలో కాంగ్రెస వారి మీద అభియోగం చేశాము అప్పట్లో, ఈనాడు రు· 500 కోట్లు ముడుపులు అని, ఎంక్వయిరీ చేయించాలని అడుగుతే, ఎంక్వయిరీకి సిద్ధంగా లేరు· ఇందువల్ల అనుమానాలకు అస్కారం ఏర్పడుతోంది· మీరు చేసే ప్రతి చర్య ప్రజలకు జవాబుదారీగా వుండాలి· నీతివంతమైన పరిపాలన ప్రజలకు యిస్తున్నామనే నమ్మకం కలిగించాలి· ఈ బడ్జెట్ ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు తీర్చే విధంగా లేదని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కరణం రామచంద్రరావు (మెదక్):– అధ్యక్షా, అత్యున్నతమైన చట్టనిర్మాణ సభ అయిన శాసనసభలో విజ్ఞుల సమక్షంలో, అశేష అనుభవంతో, విశేష కృషితో 1996 97 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను· ఈ సందర్భంగా ఒక విషయం ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది· లోటు బడ్జెటును ప్రవేశపెట్టారని, పన్నుల భారాన్ని పెంచారని విమర్శించే ముందు ఈనాటి ఈ ఆర్థిక స్థితిగతులకు కారణాలు ఏమిటి అనేది ఆలోచించాలి· ఒకనాటితో ఈ పరిస్థితి ఈ రాష్ట్రంలో రాలేదు· అనేక ప్రభుత్వాల విధానాల వల్ల సబ్సిడీలను పెంచిన పర్యవసానంగా, లేదా అనుత్పాదక వ్యయం వల్ల, అనుత్పాదక వ్యయాన్ని బాగా విస్తృతంగా పెంచిన పర్యవసానంగా ఈనాడు రాష్ట్రానికి ఈ పరిస్థితి దాపరించింది· ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్, యిప్పుడున్న పరిస్థితుల్లో అత్యుత్తమమైనది అనడంలో ఏమాత్రం సందేహం లేదు· ఒకసారి మనం ఆలోచిస్తే, అనుత్పాదక వ్యయం ఏ రకంగా పెరిగింది మన రాష్ట్రంలో అనేది ఆలోచిస్తే 1985–86 సంవత్సరంలో రు· 1,204 కోట్లు అనుత్పాదక వ్యయం వుండగా – జీతభత్యాలు యితరత్రా – 1995 – 96 నాటికి ఆ వ్యయం రు· 4,831 కోట్లకు పెరిగింది· అదే మాదిరిగా సబ్సిడీల విషయం మనం ఆలోచిస్తే డబ్బైరెక్టు సబ్సిడీలు కానివ్వండి, యిన్‌డైరెక్టు

సబ్సిడీలు కానివ్వండి గమనంలోకి తీసుకుంటే, డెఫిసిట్ సబ్సిడీలు 1985 – 86 సంవత్సరంలో రు· 416 కోట్లు వుండగా, 1995 – 96 నాటికి రు· 1,343 కోట్లకు పెరిగింది· అదే మాదిరిగా యిన్‌డెఫిసిట్ సబ్సిడీలు 1985 – 86లో రు· 882 కోట్లు కాగా 1995 – 96 నాటికి రు· 2,506 కోట్లకు పెరిగింది· ఈ మాదిరిగా ఒక్క సబ్సిడీల విషయంలోనే ఈ ప్రభుత్వ భారం దాదాపుగా రు· 4,000 కోట్లకు పైగా పెరిగింది· అనుత్పాదక వ్యయం, జీతభత్యాలు, యితరత్రా వాటి విషయం ఆలోచిస్తే రు· 6,000 కోట్లకు పైగా పెరిగింది· ఈ మాదిరిగా ప్లాన్, నాన్‌ప్లాన్ కలిసి రు· 14 వేల కోట్ల వరకు అంచనా వేసుకుంటే, యింతమొత్తం జీతభత్యాలు, సబ్సిడీలకు పోతూ వుంటే రాష్ట్ర ప్రగతికి కొలబద్ద అయిన కార్యక్రమాలను తీసుకోవడానికి యింతకంటే ఉత్పాదకమైన బడ్జెటును ప్రవేశపెట్టడానికి ఏవిధంగా వీలవుతుందనేది ఆలోచించవలసిన తరుణం ఆసన్నమైనది· ఈనాటి పరిస్థితుల్లో అనేక రంగాలకు అత్యుత్తమ కేటాయింపులు చేసి, ప్రాధాన్యతా రంగాలను గుర్తించి, రాష్ట్ర సమగ్రాభివృద్ధిని, సత్వరాభివృద్ధిని దృష్టిలో వుంచుకొని రు· 2,989 కోట్లతో కూడిన బడ్జెటు అత్యుత్తమమైనది అని చెప్పకతప్పని పరిస్థితి రాష్ట్రంలో వుంది· కనుక ఈ బడ్జెటును సంపూర్ణంగా బలపరుస్తున్నాను· ఈమాదిరిగా మాస్తే 1995 – 96 నాటికి, యిప్పటికే పోలుస్తే గత సంవత్సరంలో రు· 2,790 కోట్లతో బడ్జెటు పెడితే, నేడు 10 శాతం పెంచి రు· 2,989 కోట్లతో బడ్జెటు పెట్టుకున్నాము· కేటాయింపుల విషయం ఆలోచిస్తే గతంలో ఎప్పుడూ లేని మాదిరిగా మొట్టమొదటి నుండి తెలుగు దేశం ప్రభుత్వం సమాజంలోని సిరుపేద వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నదని చెప్పడం జగమెరిగిన సత్యం· అదే మాదిరిగా విద్యుత్ రంగం, వ్యవసాయ రంగం, నీటిపారుదల రంగం, వీటికి అత్యంత ప్రాధాన్యత యిచ్చి రాష్ట్రాన్ని అభ్యుదయ పథం వైపుకు తీసుకుపోతామని చెప్పడం జరుగుతోంది· అందుకని అయా రంగాలకు విస్తృత కేటాయింపులు యివ్వడం ద్వారా చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేస్తున్నది· అయా వర్గాల అభ్యుదయం కోసం ఈ కార్యక్రమాలన్నింటినీ చేస్తున్నదనేది స్పష్టంగా తెలుస్తోంది· బడ్జెటుకు ముందే పన్నులు పెంచారంటున్నారు· పన్ను ఆర్థిక పరిస్థితులను గమనించిన తరువాత, రాష్ట్రంలో నెలకొని వున్న స్థితిగతులను గమనించిన తరువాత ఆర్థిక వనరులు లేకుండా కార్యక్రమాలు ఎట్లా కొనసాగుతాయనేది కూడా సభ్యులు ఆలోచించ వలసిన అవసరం వుందని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను· ఆ విధంగా చూసినప్పుడు ఈ ప్రభుత్వం రెండు విధాలుగా ఆలోచన చేయడం జరుగుతోంది· గతానికి భిన్నంగా ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గమనించవలసిన అవసరం వున్నది· మొదటగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకోసం ఆర్థిక వనరులను పెంచుకొని, ఆర్థిక స్థితిగతులను మెరుగు పరుచుకోవడం ఒక పని· అనుత్పాదకమైన వ్యయాన్నితగ్గించి నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలన యిచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకుపోవడానికి గాను వివిధ రంగాలకు కేటాయింపులు చేసి ముందుకుపోవలసిన అవసరం ఎంతయినా వుంది· ఈ రెండు అంశాలపై ఈ ప్రభుత్వం సఫలీకృతం అయిందా లేదా అన్నది ప్రధానంగా ఆలోచన చేయాలి తప్ప,· అంకెల గారడీతో బడ్జెట్ ఉందని, పన్నులు వేశారని, అనుత్పాదక వ్యయం పెరిగిందని ఈ

2·10 ప్ర·

ప్రభుత్వాన్ని విమర్శిస్తే, దాని వల్ల ఫలితం ఏమి వస్తుంది అధ్యక్షా? ఇది ఈ ఒక్క ప్రభుత్వం వల్ల వచ్చిందికాదు, ఎన్నో ప్రభుత్వాలు చేసిన ఫలితంగా వచ్చిన స్థితి ఇది. ఈ స్థితిలో అత్యుత్తమంగా ఏది చేయగలుగుతాం, సమర్థవంతంగా ఇవ్వగలుగుతామా లేదా అనే అంశం మీద ఆలోచన చేసి, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రాధాన్యత క్రమాల్లో మీరపాటున్న ఉంటే సూచించండి. గానీ అది లేకుండా, విమర్శ చేయడమే ధ్యేయంగా పెట్టుకోవడం సరైనది కాదు. సంక్షేమ కార్యక్రమాలను, ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందా లేదా అనే విషయాల్ని ఆలోచించాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి 188 కోట్ల రూ.లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా గ్రామీణ సత్వర సమగ్రాభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని మాదిరిగా, ఇతర రాష్ట్రాల్లో లేని మాదిరిగా పెద్ద మొత్తంలో కేటాయింపులు చేసుకోవడం జరిగింది. వాస్తవాలు ఒప్పుకోండి. అంతేగాని ఈ ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొని, ఈ బడ్జెట్ బాగాలేదు, లోటు బడ్జెట్, ద్రవ్యోల్బణంకు దారి తీసే విధంగా ఉందని చెప్పడం బాగోలేదు. ద్రవ్యోల్బణం దేశ వ్యాప్తంగా ఉంది. ఎక్కడ లేదు? మన దగ్గర కూడ ఉంది. ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టుతున్నాం. గ్రామీణ ప్రాంతాల సమగ్ర, సత్వరాభివృద్ధి కోసం గతంలో 183 కోట్ల రూ.లు కేటాయిస్తే, ఈ సంవత్సరం దానిని 242 కోట్ల రూ.లకు పెంచుకోవడం జరిగింది. సమాజంలో ఉన్న దారిద్ర్యరేఖ దిగువున ఉన్న అన్ని వర్గాలకు లాభం చేకూరాలనే లక్ష్యంతోబాటు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యంతోబాటు, గతంలో అలక్ష్యం చేయబడ్డ గ్రామీణ భారతం బాగుపడాలనే సదుద్దేశ్యంతో ఈ కేటాయింపులు చేస్తే, దానిని అప్రిషియేట్ చేయడం లేదు. వాస్తవాలను మభ్యపరిచి, ఇష్టం వచ్చినట్లు విమర్శే ధ్యేయంగా పెట్టుకున్న వారికి మనం సమాధానం చెప్పలేం గాని, వాస్తవానికి గ్రామీణ భారతదేశ అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు కేటాయించామా లేదా అనే విషయాన్ని ఆలోచిస్తే, గతంలో కేటాయించిన 183 కోట్ల రూ.ల కంటే అదనంగా 242 కోట్ల రూ.లు కేటాయింపుకున్నాం. ఇంత మొత్తంలో కేటాయించిన ఉదంతం మన రాష్ట్ర చరిత్రలోనే లేదనీ మాట సుస్పష్టంగా సగర్వంగా చెపుతున్నాను. అయితే ఈ కార్యక్రమాలు అమలుజరుగుతున్నాయా, లేదా అనే విషయం ఆలోచిస్తే, ఆ కార్యక్రమాల్ని మనం విస్తృతంగా అమలు జరుపుకుంటూ, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారందరికీ లాభం చేకూర్చే విధంగా చేస్తున్నామనే విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవలసిన పరిస్థితి ఉంది.

ఇరిగేషన్ రంగం వైపు మనం ఆలోచించినప్పుడు-మన అందరికీ తెలుసు, బచావత్ అవార్డు ప్రకారం రెండు వేల సంవత్సరం వరకు కృష్ణా మిగులు జాలాలను వాడుకోవలసిన అగత్యం మనకు ఉందనే విషయం అందరికీ తెలుసు. దాని తరువాత అది పున: సమీక్షించబడుతుందని కూడ తెలుసు. గతంలో కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేసినప్పటికీ, నిధులు కేటాయించని పద్ధతులుంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే అటు ఎన్.టి.ఆర్. కాలంలోనూ, ఇటు చంద్రబాబునాయుడు కాలంలోనూ

అత్యుత్తమ నీధులు కేటాయించి, కొత్తగా నీటి వనరులను వాడుకోవడానికి, ఇతర ప్రాజెక్టులను కట్టుకోవడానికి కావలసిన ఒకఅనుమైన వాతావరణం తీసుకొని వచ్చి, కొత్త ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత ఒక్క తెలుగుదేశానికే దక్కింది· దానికనుగుణంగా మానినట్లయితే, గతంలో ఈ రంగానికి 753 కోట్ల రూ·లు ఖర్చుకొంటే ఈ సంవత్సరం దానిని పెంచుకొని, 810 కోట్ల రూ·లకు పెట్టుకోవడం జరిగింది· ఈ 810 కోట్ల రూ·లో కూడ వివిధ ప్రాజెక్టులకు విస్తృతంగా డబ్బు కేటాయించి, తద్వారా నీటి వసతుల్ని బాగా పెంచి, వ్యవసాయ రంగఅభివృద్ధి కోసం కార్యక్రమాల్ని తీసుకోవడం జరిగింది· అయినప్పటికీ ఈ నిధులు సరిపోవుఅన్నది నిర్వివాదాంశం· ఇంకా పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం అధ్యక్షా, ఎందుకంటే గతంలో పోల్చి మానుకున్నట్లయితే కార్యక్రమాల అమలుపై ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి తపన మనకు సుస్పష్టంగా అవగతం అవుతుంది·

గత సంవత్సరం ఎస్·ఎల్·బి·సి· కి 13 కోట్ల రూ·లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 50 కోట్లుకు పెంచాం· అదే విధంగా ఎస్·ఆర్·ఎస్·పి·కి గత సంవత్సరం 10 లక్షల రూ·లు పెడితే, ఈ సంవత్సరం 255 కోట్ల రూ·లు పెట్టుకున్నాం· అదే మాదిరిగా గాలేరు-నగరి విషయంలో గతంలో రెండు కోట్ల రూ·లు పెట్టుకుంటే, ఇప్పుడు 30 కోట్ల రూ·లు, హంద్రీ-నీవా ప్రాజెక్టుకు గత సం· 5·6 కోట్ల రూ·లు పెట్టుకుంటే, ఇప్పుడు 25 కోట్ల రూ·లు పెట్టుకున్నాం· అదే మాదిరిగా వెలిగొండ ప్రాజెక్టుకు గత సంవత్సరం ఏమి కేటాయించకపోగా, ఈ సంవత్సరం 25 కోట్ల రూ·లు పెట్టుకున్నాం· అదే విధంగా ఈ సంవత్సరం జూరాల ప్రాజెక్టు త్వరగా పూర్తి కావాలనే ఉద్దేశ్యంతో 25 కోట్ల రూ·లు పెట్టుకోవడం జరిగింది· ఈ విధంగా వివిధ ప్రాజెక్టుల్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకోవడానికి ఆర్థిక వనరుల్ని పెంచుకోవడం జరిగింది·

అదే మాదిరిగా విద్యుత్ రంగం వైపు మానినట్లయితే, గత సంవత్సరం కంటే ఈసారి కాస్త తక్కువుగా నిధులు కేటాయించారనే విమర్శ వస్తున్నది· గతంలో 654 కోట్ల రూ·లు అయితే ఈ సంవత్సరం 619 కోట్ల రూ·లు పెట్టారని విమర్శ చేయడం జరుగుతున్నది· అయితే ఈ సదర్భంగా మనం ఒకటి ఆలోచించవలసిన అవసరం ఉంది· ప్రయివేట్ రంగంలో పెట్టుబడుల్ని విస్తృతంగా పెంచుకోవడం జరిగింది· తక్కువ కాల వ్యవధిలో విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు గాను 1623 మెగావాట్ల విద్యుత్ తయారీకి గాను 8 పథకాలు మంజూరు చేయడం జరిగింది· ఈనాడు విద్యుత్ ఉత్పత్తి సరిపోని విషయం అందరికీ తెలిసిన వాస్తవసత్యం· ఎందుకంటే, ఎలక్ట్రిసిటీ బోర్డులో ఇబ్బందులు, పవర్ సేక్టర్స్‌లోని ఇబ్బందులు, థర్మల్ కేంద్రాల్లోని బొగ్గు వల్ల ఇబ్బందులు వస్తున్నాయి· అన్నిటికి మించి, ఉత్పత్తికి మించి అవసరాలు పెరిగిపోయాయి· పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది· కాబట్టి ఉన్న దాంట్లోనే ఉత్పత్తి చేయాలంటే సాధ్యమయ్యే పని కాదు· గతం కంటె భిన్నంగా, ఈసారి ప్రత్యేకమైన కార్యక్రమాల్ని తీసుకోవడం జరిగింది· అందుకే కొత్తగా 8 పథకాల్ని సత్వరం ముగించాలనే ఉద్దేశ్యంతో బహిరంగ టెండర్ల ద్వారా కార్యక్రమాల్ని పూర్తి చేసేందుకు

ముఖ్యమంత్రిగారు అనుమతించిన విషయం అందరికీ తెలుసు· వీటికి అదనంగా ఒక్కొక్కటి 100 కోట్ల రూపాయల కంటె తక్కువ ఖర్చుతో నెలకొల్పే 27 చిన్న తరహా విద్యుత్ కేంద్రాలకు కూడ ఆమోదం ఇవ్వడం జరిగింది· దీని వల్ల అదనంగా 858 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది· అదే మాదిరిగా, ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ధరలు పెంచిన పర్యవసాన ఫలితంగా కేంద్రంలోని పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ కొత్తగూడెం ప్రాజెక్టుకు 140 కోట్ల రూ·ల రుణం ఇచ్చిన విషయం మనం చూస్తున్నాం· అంతేకాకుండా, గ్యాస్ ఆధారిత సంస్థ ద్వారా 1997 ఫిబ్రవరి లోపల 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు కావలసిన చర్యలన్నీ తీసుకోవడం జరిగింది· గత నాలుగైదు సంవత్సరాల కాలంలో ఇంత మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి చేసుకున్న ఉదంతాలు లేవు· అయితే ప్రతి దానిని విమర్శించాలనే ఉద్దేశ్యంతో, ఇండస్ట్రీస్‌కు కరెంట్ కోత ఉందని అంటున్నారు· అయితే గత ప్రభుత్వం ఒక్క మెగావాట్ అయినా పెంచడానికి చర్యలు తీసుకోకపోవడాన్ని మనం పరిగణనలోకి తీసుకోవాలి· రాష్ట్రాభివృద్ధి అన్ని రంగాలలో జరగాలంటే, విద్యుత్‌ను సమృద్ధిగా ఉత్పత్తి చేయవలసిన అవసరం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, దానికి కావలసిన అన్ని కార్యక్రమాల్ని ఈ ప్రభుత్వం చేపట్టుతున్నది· అయితే ఈ చర్యల గురించి ఒక్కళ్లు కూడ సమర్థిస్తూ మాట్లాడకపోవడం చాల విచిత్రంగా ఉంది· విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల రైతుల మీద భారం పడిన మాట వాస్తవమే· అయినప్పటికీ బోర్డులో ఉన్న పరిస్థితుల్ని గమనించాలి· ఒక్క యూనిట్ ఖరీదు 153 పైసలు పడుతుంటే, మనం ఒక్కో యూనిట్‌కు మూడు పైసలు చొప్పున వసూలు చేస్తే, అందరికీ విధిగా ఇవ్వాలంటే సాధ్యమయ్యే పని కాదు· ఇప్పటికే, దక్షిణాది రాష్ట్రాలలో కల్లా మన రాష్ట్రంలోనే తక్కువ ధరల్ని వసూలు చేస్తూ, కరెంట్ ఇతరులకు ఇస్తున్నామనే విషయం మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది· రాష్ట్ర ప్రగతి, వ్యవసాభివృద్ధి మనకు ముఖ్యం· ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే, అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి· అందులో ప్రధానమైనది విద్యుత్· మిగిలిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలి· అవన్నీ కావాలంటే రాష్ట్ర ఆర్థిక వనరుల్ని పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది· వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొనే, విద్యుత్ రంగంలో ఉత్పత్తి పెంచడం కోసం ఎన్నో చర్యలు తీసుకోవలసి వచ్చింది· అందులో భాగంగానే విద్యుత్ టారిఫ్‌ను పెంచిన విషయాన్ని గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది·

ఇక విద్యా రంగం చూసినట్లయితే, ప్రాథమిక విద్య అందరికీ కంపల్సరీగా ఇవ్వాలనే బాధ్యత మన మీద ఉంది· అయితే ఈ రంగంలో ఇంకా కొన్ని ఇబ్బందులున్నాయి· వాటిని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఈసారి ఈ రంగానికి 54 కోట్ల రూ·లు కేటాయించడం జరిగింది· అందులో భాగంగానే, యువజనుల విభాగంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, గతంలో ఉన్న రెండు కోట్ల రూ·ల బడ్జెట్ కేటాయింపుని 71 కోట్ల రూ·లకు పెంచడం జరిగింది·

ప్రజల్ని భాగస్వాముల్ని చేయాలని, ఈ ప్రభుత్వం మాది, ఈ రాష్ట్రం మాది, ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధిలో మేము కూడ భాగస్వాములే అనే జాతీయవాదం పెంపొందించాలనే లక్ష్యంతో ప్రజల దగ్గరకే ప్రభుత్వం వెళ్లి, ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని, ప్రభుత్వంలో జరిగే దుబారాను అరికట్టే ఉద్దేశ్యంతోనూ శ్రమదానం, ప్రజల వద్దకు పాలన కార్యక్రమాల్ని చేపట్టడం జరిగింది· ప్రజలు ఏ సమస్యల పరిష్కారం కోరుతున్నారో, వాటిని పరిష్కరించేందుకు గాను చర్యలు తీసుకోవాలనే తపనతో ఈ ప్రభుత్వం ఈ రెండు కార్యక్రమాల్ని చేపడితే, వాటి యొక్క లక్ష్యాన్ని; ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోకుండా; విమర్శ చేయడం చాల శోచనీయం· ఈ కార్యక్రమాలు సాగుతున్నాయా, లేదా అనే విషయాన్ని చూడాలి· పి·వి·పి· వల్ల ప్రజల సమస్యలు బయటకు వస్తున్నాయా లేదా, గతంలో కంటే ప్రజల సమస్యలు భిన్నమైన పద్ధతిలో పరిష్కరించబడుతున్నాయా లేదా అనే విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది· వాటి గురించి చెప్పకుండా, ఈ ప్రభుత్వం డబ్బులు కేటాయించలేదు, డబ్బులు పే చేయడం లేదు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అధ్యక్షా, ఇప్పటివరకు శ్రమదానం కార్యక్రమం క్రింద చేపట్టిన ఏ కార్యక్రమానికి కూడ నిధులు ఇవ్వకపోవడం అన్నది జరగలేదు· అదే విధంగా పి·వి·పి· క్రింద ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క కార్యక్రమం తీసుకొని డబ్బులు కేటాయించడం జరిగింది· వాటన్నింటికి డబ్బులు రిలీజ్ చేయడం జరిగింది· వాటి ఫలితాలు మనం 2·20 మ· గమనిస్తున్నాం· వాస్తవాలు యిలా ఉండగా బడ్జెటు కేటాయించలేదని, కార్యక్రమాలు చూపించలేదని అంటే వాస్తవాలతో వారికి సంబంధం లేదా అని ప్రశ్నించాల్సి వస్తుంది· విమర్శ చేయాలనే ఉద్దేశంతో వేస్తే దానికి సమాధానం చెప్పలేము కాని జరిగింది వాస్తవమా కాదా చూడాలి· వివిధ ప్రక్రియలతో కార్యక్రమాలు చేస్తూ పోతున్నాం· దానికి అనుగుణంగా జరుగుతున్న పరిస్థితులను గమనించాలి· మ్మెనారిటీల సంక్షేమం విషయానికొస్తే గతంలో ఏ ప్రభుత్వం సక్రమంగా పట్టించుకోకపోతే, ఎన్·టి· రామారావుగారి హయాంలో మ్మెనారిటీస్ కార్పొరేషను పెట్టిన ఘనత వారికి దక్కింది· వట్టి కార్పొరేషను పెట్టడం వల్ల ఫలితం లేదని, డబ్బు యిచ్చి, మ్మెనారాటీల అభివృద్ధికి కృషి చేయాలని, ఆర్థిక వనరులు కల్పించడం కోసం రూ· 25 కోట్లు మొట్టమొదటిసారిగా శాంక్షను చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి దక్కింది· ఆ విధంగా మ్మెనారిటీల సంక్షేమానికి రూ· 25 కోట్లు కేటాయింపు జరిగింది· అదే విధంగా అన్ని జిల్లాలలో కమ్యూనిటీ హాల్లు కట్టించడానికి, ఆర్థిక పరమ్మైన సౌకర్యాలతో బాటు మ్మెనారిటీల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది· దీనిని ఎవరూ ఆలోచించడం లేదు· ఎంతసేపూ పన్నులు పెంచారు, నీటి తీరువా పెంచారని అంటున్నారు అభివృద్ధి కార్యక్రమాలు లేవని, లోటు బడ్జెటని అంటున్నారే తప్ప జరుగుతున్న కార్యక్రమాలను గురించి కూడా చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

అన్నిటికంటే మించి, రాష్ట్రంలో దారిద్ర్య రేఖ కంటే దిగువ వున్న వారికి గృహ సముదాయాలు ఏర్పాటు చేయడం· భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఈ గ్రామీణ గృహనిర్మాణ కార్యక్రమాలు అత్యంత

ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎట్లా చేస్తారనుకున్నది, అక్షరాలా చేసి చూపించడం జరిగింది. ఎన్.టి. రామారావుగారు, తర్వాత చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చేక 4 లక్షల యిళ్లు ఎలాట్ చేసుకుంటే, అందులో 3 లక్షల యిళ్లు గ్రౌండు అయినాయన్నది వాస్తవమా కాదా? దేశంలోనే ప్రప్రథమంగా వున్నాం. ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. సమాజంలో కనీస అవసరాల్లైన, తినడానికి తిండి, ఉండడానికి యిల్లు వీటిని సాధించడానికి ప్రథమ లక్ష్యంగా పెట్టుకుని కార్యక్రమాలు సాగిస్తోంది ప్రభుత్వం. గృహ నిర్మాణ కార్యక్రమానికి రూ. 177 కోట్లు మాత్రమే పెట్టుకుని, రూ. 250 కోట్లవరకూ పెంచాము. ఈ విధంగా గృహ నిర్మాణ సమస్యను పరిష్కారం చేయాలని కృషి సాగిస్తోంది. ఇది వాస్తవం కాదా? జరుగుతున్న కృషిని ఒప్పుకుని, యింకా చేయల్సిన దానిని గురించి సూచనలు చేస్తే సంతోషం. వట్టి విమర్శల వల్ల ప్రయోజనం వుండదు. గృహనిర్మాణ కార్యక్రమాల విషయంలో మనం దేశంలోనే మొట్టమొదటి స్థానంలో వున్నాం.

ఆ మాదిరిగానే సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కోసం రూ. 831 కోట్లు బడ్జెటులో కేటాయించాం. అన్నిటికీ మించి గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి గతంలో ఎన్నడూ లేనంతగా కార్యక్రమాలు రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. కొన్ని వేలకోట్లు ఖర్చు చేసి, అసలు శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించాలనే తపనతో కృషి జరుగుతూవుంది. బడ్జెటులో వివరాలు యివ్వడం జరిగింది. 21 వేల గ్రామాలలో ఒక 4 వేల గ్రామాలకు మాత్రమే మంచినీటి వసతి కేటాయించవలసి ఉండగా దానికి బడ్జెటులో కేటాయింపు జరిగింది. మౌలికమైన సదుపాయలను కల్పించి, సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతూవుంటే దానిని విస్మరించి, అన్నిటికీ విమర్శ చేయడం సమంజసం కాదు. అన్నిటికీ నిధులు కేటాయించి, వాటిని సమర్థవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం సాగుతూవుంది. ఈ బడ్జెటుకు అర్థం లేదని, ధన్నులు పెంచారని విమర్శలు చేస్తూ వుంటే మనం వాటి గురించి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. సంక్షేమ కార్యక్రమాల గురించి గతంలో మాటలు చెప్పడమే తప్ప, అమలు గురించి ఆలోచన చేయలేదు. మొట్టమొదటిసారిగా సమాజంలో వుండే పేదలకు, దళితవర్గాలకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టరులో అంబేడ్కర్ భవనం నిర్మించడం జరిగింది. రూ. 50 లక్షల వరకూ ప్రతి జిల్లాకు యిచ్చి ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. స్టూడెంట్సు విషయంలో వారి ఆవేదనను అర్థం చేసుకుని వారి భత్యం రూ.150 నుంచి రూ. 210 వరకూ పెంచడం జరిగింది. ఈ మాదిరిగా నిరుపేదల విషయంలో ఉచిత విద్యా సౌకర్యాలు, భోజన సౌకర్యాలు కల్పించడం కోసం కార్యక్రమాలు జరుగుతున్నాయి. దానితోబాటు రెసిడెన్షియల్ కాలేజీలు కొత్తగా ప్రారంభించడం జరిగింది. సారిజనుల పిల్లలకు, వెనుకబడిన తరగతుల వారి పిల్లలకు కావలసిన వసతి సౌకర్యాలు, విద్యాసౌకర్యాలకొరకు అధిక మొత్తంలో కేటాయింపులు చేస్తూ వుంటే యిన్ని పన్నులు ఎందుకు వేస్తున్నారు అని ప్రశ్నిస్తూవుంటే అది బాధాకరం. జరిగిన వాస్తవాలు గుర్తించడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలు, ఉత్పాదక విషయాలలో గతంలో కంటే వేగంగా యిప్పుడు జరుగుతున్నాయా లేదా ఆలోచించండి.

మంచి నీటి సమస్య విషయంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకుని, ఈ రెండు సంవత్సరాల కాలంలో మంచినీటి సమస్య రాష్ట్రంలో లేనే లేదన్న విధంగా ప్రయత్నాలు జరుగుతూ వున్నాయి· ఆర్థిక వనరులను సమీకరించుకుని, కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుంటూ సమగ్ర అభివృద్ధి పథంవైపు ప్రయత్నం చేస్తూ, యిది కాక, అధికారులలో అలసత్వం తొలగించుకోవడం కోసం ప్రయత్నం చేసూ, సమర్థవంతమైన పరిపాలన యివ్వాలని, జాప్యం లేకుండా అభివృద్ధి కుంటుపడకుండా కార్యక్రమాలు చేస్తూవుంటే విమర్శలు చేయడం హాస్యాస్పదం·

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రూ· 148 కోట్లు ఈనాడు పెట్టుకోవడం జరిగింది· గతంలో యింత పెద్ద ఎత్తున కేటాయింపులు చేసుకున్న ఉదంతం ఏమీ లేదు· గతంలో కంటే భిన్నంగా పరిపాలన సక్రమంగా సాగించాలని, నీతివంతమైన పాలనను యిచ్చి, ప్రజల అవసరాలను తీర్చాలని, మౌలికమైన సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తూ, విద్య, వైద్య రంగాలలో కృషి జరుగుతోంది· వైద్యరంగానికొస్తే, వరల్డ్‌బ్యాంకు నిధులు తెచ్చుకుని, ప్రతి తాలూకాలోనూ 100 పడకల ఆసుపత్రిను ఏర్పాటు చేసుకుంటున్నాము· డాక్టర్లు లేరని, మందులు సక్రమంగా లభించడం లేదని విమర్శలు లేకపోలేదు· డాక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నచోట పూర్తి చేయాలనే ప్రయత్నం కొనసాగుతోంది· ఇదే మాదిరిగా ఆరోగ్య సదుపాయాలు సమకూర్చడం కోసం, యింకా ఆసుపత్రుల భవన నిర్మాణాల కోసం నిధులు కేటాయించి తద్వారా గ్రామీణ ప్రాంతాలలో గతంలో అలక్ష్యం చేయబడిన విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం యివ్వడం జరుగుతోంది· ఇరిగేషను ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని పూర్తి చేయాలనే ప్రయత్నంలో ఆ దిశగా కార్యక్రమాలు సాగుతూ వుంటే అసలు చిత్తశుద్ధి లేదని, కార్యక్రమాలు సాగడం లేదని విమర్శ కోసమే విమర్శ చేస్తున్నారు· ఇది చాలా బాధాకరం అని మనవి చేస్తున్నాను: ఈ బడ్జెట్ 2·30 కేటాయింపులు రాష్ట్రప్రగతికి దోహదపడేవిధంగా ఉందని మరొకసారి సవినయంగా మ· విజ్ఞప్తిచేస్తూ, పెంచిన భారం విషయంలో కూడా ఆలోచించాలి· దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రం తీసుకున్నా దానికంటే తక్కువస్థాయితోనే మన పెంచిన పన్నులు ఉన్నాయి· ఈమాత్రం పన్నుల భారం వేయకపోతే రాష్ట్రప్రగతి కుంటుపడే పరిస్థితి ఏర్పడింది· పన్నులు వేయవద్దు, కార్యక్రమాలు యథాతథంగా వుండాలి అంటే దానికి మార్గం చెప్పండి సంతోషం· ఏదోవిధంగా విమర్శచేయడం కాదు· సూచనలు ఇవ్వాలి·

పబ్లిక్ అండర్‌టేకింగ్స్ విషయంలో ఆలోచన చేయాల్సిన తరుణం ఆసన్నమయింది· ఈ సంస్థలలో ప్రభుత్వ నిధులు చాలా పేరుకొని పోతున్నాయి· ఈ బారోయింగ్స్ వలన ప్రభుత్వ ఆర్థికస్థితిపై విపరీతమయిన భారం పడుతోంది· వడ్డీ కట్టలేని స్థితికి ప్రభుత్వం వస్తోంది· నీటిని వినియోగించుకొని తద్వారా ఆర్థిక సోమతు పెంచుకోడానికి కావలసిన వాతావరణం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది· ప్రభుత్వరంగ పెట్టుబడులను గురించి ఆలోచించితే గుండెలు అదిరిపోయే పరిస్థితి ఉంది· 93-94లో 1943 కోట్లు ఈ సంస్థలపై పెట్టుబడి పెట్టాము· ఈ డబ్బు ఆన్‌ప్రొడక్టివ్‌గా నిలువ

వుండిపోవడం వలన దీనిని దుర్వినియోగం చేసినట్లు అవుతోంది. దీనిపై కనీసం 3 శాతం కూడా మనకు రావడంలేదు. కాబట్టి ఈ రంగంపై దృష్టిని కేంద్రీకరించి నష్టాలలో వున్న వీటిని సంస్కరించి సమర్థవంతంగా పని చేయించడానికి కృషి చేయాలి. ఈ పరిస్థితి ఇతర రాష్ట్రాలలో కూడా ఉంది. బారోయింగ్స్‌లో డెఫిసిట్ రావడానికి కారణం అప్పులు అనేది గమనించాలి. 85-86లో ఈ వడ్డీ రు. 190.65 కోట్లు వుంటే, 95-96లో రు. 1525.07కు పెరిగింది. అదేవిధంగా పబ్లిక్ డెబ్ట్ పెరిగింది. 85లో 3585 కోట్లు వుంటే మార్చి 97 నాటికి అది 19675 కోట్లకు పెరుగుతోంది. ఈవిధంగా అప్పులు పెరిగిపోతుంటే అభివృద్ధి కుంటుపడడానికి అవకాశం కలుగుతోంది కాబట్టి, ప్రభుత్వయంత్రాంగం, అధికారులు దీనిని గమనించి సమర్థవంతంగా దీనికి తగుచర్యలు చేపట్టకపోతే ముందు ముందు మనం చాలా ఇబ్బందిపడవలసిన అవసరం ఏర్పడుతుంది. కాబట్టి ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటి అవుట్‌పుట్ వచ్చేమాదిరిగా చూడాలని కోరుతున్నాను. అనుత్పాదకత పెరిగితే రాష్ట్రానికి నష్టం వస్తుంది కాబట్టి దానిని సవరించవలసిన అవసరం ఉంది. పబ్లిక్ బారోయింగ్స్‌లో కూడా ప్రభుత్వరంగ సంస్థల ద్వారా వచ్చిన డబ్బు, ప్రజల దగ్గర బాండ్స్ రూపంగా తీసుకొన్న డబ్బు దుబారా కాకుండా తగ్గించి నీతివంతమయిన పాలనను ఇవ్వడానికి ప్రభుత్వం సమర్థవంతమయిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, గౌరవనీయులైన అశోక గజపతిరాజుగారు ప్రవేశపెట్టిన 96-97 బడ్జెట్‌ప్రసంగం చూచిన తరువాత, ఇందులో పేజెస్ ఎక్కువ ఉన్నాయి కానీ అందులో పస తక్కువ ఉంది. వారు బడ్జెట్‌ప్రసంగం చదువుతూ రెండుగ్లాసులు నీరుతాగారు కానీ దానివలన రాష్ట్రప్రజలకు రెండు చెరువుల నీళ్లు త్రాగే పరిస్థితి ఉత్పన్నం అయిందనీ తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, కాంగ్రెస్ వ్యతిరేకత నుండి వచ్చిన ఈ ప్రభుత్వం కాంగ్రెస్ అడుగుజాడల్లో, వారి నూతన ఆర్థిక విధానానికి అనుగుణంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారు. మొదటినుండి ఆ విధానాన్ని వ్యతిరేకించిన పార్టీ తన బడ్జెట్‌లో దానిని ఫాలో అయిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రం యొక్క మూడు నాలుగు ప్రధాన సమస్యలను ఇందులో ప్రస్తావించడం జరిగింది. ముఖ్యమయింది ఆల్మట్టి డ్యామ్ సమస్య. మద్యపాన నిషేధం అమలులో వైఫల్యం. శాంతిభద్రతల వైఫల్యం గురించి బడ్జెట్‌లో తగినవిధంగా సూచించలేదు. ఇప్పుడు రు.227 కోట్లతో ఈ లోటు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అంతకుముందే ధరలు పెరిగి ఆ భారం తమపైన పడుతుందనే భావన ప్రజలలో కల్పించారు. ప్రధానరంగాలయిన ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ విషయాలలో కేటాయింపులు అనుకొన్నదానికంటే తక్కువ చేశారు. రెండింటికి మాత్రం ప్రాముఖ్యం ఇచ్చారు. యూత్ వెల్ఫేర్, హౌసింగ్ దీనికి ప్రభుత్వాన్ని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. మిగిలిన రంగాలకు తక్కువ కేటాయించారు. శ్వేతపత్రాలలో ప్రజల సలహాలు అనేది ఒక కొత్త ఒరవడిని ఈ ప్రభుత్వం సృష్టించింది. ముఖ్యమంత్రిగారికి ఉన్న అనుభవం ప్రకారం బడ్జెట్‌లో కొత్త దనం ఉంటుంది. రాష్ట్రప్రజల ఆకాంక్షలకు

అనుగుణంగా, మా సలహాలకు అనుగుణంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేస్తారని మేము అశించాము· కానీ అందరి ఎక్స్‌పెక్టేషన్స్‌ను తల్లక్రిందులు చేస్తూ, రొటీన్‌లో ఏమాత్రం కొత్తదనం లేకుండా ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేశారు· మేము అశించిన రీతిగా ఇది లేదు·

(అధ్యక్షస్థానంలో శ్రీ జి· అప్పల సూర్యనారాయణ ఉన్నారు)

పెంచిన సబ్సిడీ విషయానికి వస్తే, విద్యుత్ ట్యారిఫ్, వాటర్ సెస్, టర్నోవర్ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్ ఇవన్నీ వేసుకొని బడ్జెట్‌ను పెంచుకొన్నారు కానీ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేద్దామనే ఆలోచనతో చేసిన బడ్జెట్ కాదు అని కూడా మనవిచేస్తున్నాను· ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక 2988 కోట్ల 77 లక్షలు పెట్టాము· పోయినసారి మూడువేల చిల్లరపెట్టాము· ప్లానింగ్ కమీషన్ 650 కోట్లు ఇస్తామనే మాట చెప్పారు· ఆకారణంగా కూడా కొంత బడ్జెట్ కుదించినట్లు కనిపిస్తున్నది· మేము ఈసారి 2·40 అనుకున్నాము, యున్నెటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉంది, చంద్రబాబు నాయుడుగారి మ· మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అయినా కూడా ఈ సంవత్సరం 650 కోట్ల రూపాయలే కాకుండా ఇంకొక 400 లేక 500 కోట్ల రూపాయలు తీసుకువస్తారని అనుకున్నాం· అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం ఉండేది కాబట్టి మాకు ఇవ్వలేదని అన్నారు, ఇప్పుడు వేరు సపోర్టు చేసే ప్రభుత్వం ఉంది కాబట్టి మేము అందరం ఆశలు పెట్టుకున్నాము, రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆశలు పెట్టుకున్నారు· ఇంకా ఎక్కువ నిధులను రాబట్టుకుంటారని మాకుండే ఆశలన్నీ నిరాశలైపోయాయి·

పోయిన సంవత్సరం ప్రజల వద్దకు పాలన అనుకోండి, శ్రమాదానం అనుకోండి· వీటి విషయంలో వారు అభినందనీయులే· మీరు కాని, మేము కాని, ఫ్లోర్ లీడర్స్‌గా ఉన్నప్పటికీ కూడా ఒక నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ఈ కార్యక్రమాలను చేశాం· అయితే ఈ కార్యక్రమాలకోసం డబ్బు ఎక్కడ నుంచి ఖర్చు పెట్టాం? బడ్జెట్‌లో కేటాయించామా, లేక ప్లాన్‌లో చూపించామా, నాన్ ప్లాన్‌లో చూపించామా? లేక లోకల్ బాడీస్‌లో చూపించామా? ఈ రకమైన ఆలోచన లేకుండా మనం ఏ ఖర్చులు పెట్టినా కూడా రొటీన్‌గా అయ్యే ఖర్చులాగ మేము మంజూరు ఇచ్చేశాము అనడం మంచిది కాదు· ఉద్దేశ్యాలు మంచివే, కాని నేను అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్‌లో కాని, నాన్ ప్లాన్‌లో కాని కేటాయించవలసిన నిధులను సరిగా కేటాయించలేదు· లోకల్ బాడీస్‌లో, 80 శాతం జె·ఆర్·వై నిధులు కాని, ఎస్·సి·కార్పొరేషన్‌లో మాపించే యాక్షన్ ప్లాన్ అనుకోండి, డి·ఆర్·డి·ఎ·కు ఇచ్చే నిధులు అనుకోండి, అన్నీ లెక్కలు కట్టి మేము ఇన్ని కోట్ల రూపాయలు మంజూరు చేశామని చెప్పడం మంచిది కాదు·

ఈ రెండు కార్యక్రమాలలో కూడా ఎస్·సి·కార్పొరేషన్‌కు, డి·ఆర్·డి·ఎ·కు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రొటీన్‌గా ఇచ్చే నిధులను అన్నిటినీ కలిపి మేము ఇంత మొత్తం ఖర్చు పెట్టామని చెప్పడం సమంజసం కాదు· ఇష్టమొచ్చినా సరే, ఈ కార్యక్రమాలు మంచివి కాబట్టి వాటికి ఎక్కువ కేటాయింపులు చేసుకోవడం మంచిది·

50 శాతం నిధులు దుర్వినియోగం అవుతున్నాయి· జీతభత్యాల క్రింద కాని, పర్సంటేజీలు క్రింద కాని, దుబారాగా కాని, రు· 100/– లలో రు· 50/–లు పోతున్నాయి· ఈ దుర్వినియోగం అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నాం? దానికి తగ్గ కార్యక్రమాలు ఏమి చేస్తున్నాం? ఇవేమీ బడ్జెట్‌లో సరిగా మూడలేదనే విషయాన్ని నేను తెలియజేసుకుంటున్నాను·

రెవిన్యూ కలెక్షన్ పెంచుకోవడానికి ప్రయత్నమేమీ చెయ్యలేదు· రెవిన్యూ రాబడులు ఏ విధంగా ఇంప్రూవ్ చేసుకోవాలనేది ఆలోచించవలసిన విషయం· ఈనాడు యున్నెటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కేంద్రంలో ఉంది కాబట్టి మనకు కోట్లకు కోట్లు వస్తాయని చెప్పలేము· ఏ ప్రభుత్వం అయినా కాని, కేంద్ర ప్రభుత్వానికి కొన్ని గ్రేడ్‌లెన్స్ ఉంటాయి· మనం రాబడి పెంచుకోవాలి· ప్రణాళికా నిధులు కాని, ఇతరత్రా వచ్చే రుణాలు కాని సమీకరించి నిధులు పెంచుకోవాలి· అలా కాకుండా వరల్డ్ బ్యాంకు అప్పులు చేస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం అని కాకుండా మన రాబడిని పెంచుకుని రెవిన్యూ లోటును పూడ్చుకోడానికి చేసే కార్యక్రమాలు ఏమిటి? అందుకు కూడా మనం ఏమీ ప్రయత్నం చేయలేదు·

సేద్యపు నీటి విషయానికి వచ్చినపుడు, ఇరిగేషన్ సెక్టార్‌కు మనం చాలా తక్కువ నిధులను కేటాయించాము· బడ్జెట్‌లో చెప్పారు, 2 కోట్ల 17 లక్షల ఎకరాలకు నీరు అందించాలంటే, రు· 45,000 కోట్లు కావాలి· అవి ఎక్కడనుంచి వస్తాయి? అనే ఆలోచన చేయలేకపోయాము· రు· 45,000 కోట్లంటే ఎన్ని తరాలకు, ఎన్ని పంచవర్ష ప్రణాళికలకు పూడ్చుకుంటామో మీకు తెలుసు, మాకూ తెలుసు, మనకందరికీ తెలుసు· ఇన్ని కోట్ల ఎకరాలకు రు· 45,000 కోట్లు తీసుకురానప్పుడు, దీనిని ఏ విధంగా పూర్తి చేయగలం? ఆన్ గోయింగ్ ప్రాజక్టులను నిర్లక్ష్యం చేసి పెద్ద పెద్ద ప్రాజక్టులను రాజకీయ లబ్ధి కోసం కాని, వేరే ఇతర లబ్ధికోసం కాని తలపెడుతున్నాం· ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఆలోచన లేకుండా వాటికి రు· 3·00 కోట్లు ఇస్తాం, రు· 4·00 కోట్లు ఇస్తామని, అన్నిటికి కలిపి రు· 45,000 కోట్లు కావాలని అనుకోవడం మన సంతృప్తి కోసమే చెప్పుకోవడం తప్ప, ఆచరణలో, అమలులో అది సాధ్యం కాదు· ఆన్‌గోయింగ్ ప్రాజక్టులలో కొన్ని కొన్ని ప్రాజక్టులకు – జూరాల కాని, ఎస్·ఆర్·ఎస్·పి·కాని, ప్రాజక్టులు కడితే కాల్వలు కట్టలేదు, కాల్వలు కడితే సబ్ కెనాల్స్ కట్టలేదు· ఈ విధంగా డబ్బు ఖర్చు పెట్టాం· మీకు తెలుసు; శ్రీరాం సాగర్ ప్రాజక్టు వరంగల్లు జిల్లాకు లక్ష ఎకరాలకు నీరు ఇవ్వగలిగేది, దానికి కావలసిన రు· 5·00 కోట్లు ఇవ్వకపోవడంవల్ల గత 2 సంవత్సరాలలో ఖర్చు పెట్టిన రు· 30·00 కోట్లు కూడా నిరుపయోగంగా ఉంది· ప్రభుత్వం తలపెట్టిన ప్రాజక్టులను సకాలంలో పూర్తి చేయలేకపోతే, ఎప్పటికప్పుడు, ప్రతి సంవత్సరం 10 శాతం, 20 శాతం ఖర్చు పెరిగిపోతుంది· అలా 5 సంవత్సరాలు అయితే ప్రాజక్టు అంచనా విలువను ఖర్చు మించిపోతుంది· తెలుగు గంగ ప్రాజక్టును ఎప్పుడు అనుకున్నాం? ఈవాళ ఎంత

పెరిగింది? ఒక దీర్ఘ కాలిక ప్రణాళికను మనం రూపొందించుకోవాలి. మీ ప్రభుత్వం ఉండే 5 ఏళ్ల కాలంలో అయినా కాని మేజర్‌గా ఈ కార్యక్రమాలను చేద్దాం, వీటికి ఇంత కేటాయిద్దాం అని అనుకోకుండా అసెంబ్లీ ఎన్నికలకు ముందో, పార్లమెంటు ఎలక్షన్లకు ముందో గాలేరు నగరి అని, మరొకటని, వాటికి శంకుస్థాపనలు చేస్తూంటే, ఇవే కాకుండా పోతున్నాయి, అవే కాకుండా పోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. నిధులను కేటాయించినపుడు పాత ప్రాజక్టులకు కూడా కొంత ఖర్చు పెడితే, కనీసం 20 శాతం అయినా ఖర్చు పెడితే అవి పూర్తయి ఎక్కువ సాగునీటిని ఉపయోగించుకోవచ్చు. ఇరిగేషన్‌కు మీరు చేసే కేటాయింపులు తక్కువ. పోయినసారి రు. 1200.00 కోట్లు కేటాయించుకున్నాము. ఈ సంవత్సరం కూడా బాలా తక్కువ నిధులను కేటాయించుకున్నాము. వాటిని పెంచవలసిన అవసరం ఉంది. ఇరిగేషన్ విషయంలో తెలంగాణా ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతోంది. మాకు ఉన్న ప్రాజక్టులు తక్కువ. పారిశ్రామికంగా గాని, ఇరిగేషన్‌లో కాని, శాంతిభద్రతల విషయంలో కాని తెలంగాణా ప్రాంతం ఎంతో వెనుకబడి ఉన్నా కూడా, ఈ బడ్జెట్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కాని, అన్నీ కలిపి రు. 65.00 కోట్లో రు. 90.00 కోట్లో కేటాయించారు. వీటిని పెంచవలసిన అవసరం ఉంది. తెలంగాణాలో ప్రజలలో ఏ విధమైన ఆలోచన ఉందంటే, మరొక తెలంగాణా కోరకపోతే మన సమస్యలు పరిష్కారం కావా? మనం ఆందోళన చేయకపోతే, మన సమస్యలను పట్టించుకోరా అనే భావన ఉంది. అటువంటి భావనను ప్రజలలో రానివ్వవద్దని నేను కోరుతున్నాను. మేము అభివృద్ధిని కోరుకుంటాం కాని, సెపరేటిజమ్ గురించి మేము ఎప్పుడూ ప్రయత్నాలు చేయలేదు. కాని తెలంగాణాను నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు వస్తాయి. మునుపటి పాలకులు కాని, ప్రస్తుత పాలకులు కాని ఇరిగేషన్ విషయంలో జరిగే అన్యాయాలను అరికట్టలేదు.

గిరిజన ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్స్ ఏమీ ఖర్చు కావు. సంవత్సర ఆరంభంలో రు. 100 కోట్లు నిధులు వస్తే, సంవత్సరాంతానికి కేవలం రు. 10 రు. 20.00 కోట్లు కూడా ఖర్చు కావు. ఉన్న డబ్బులను కూడా ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదు. చేసిన కార్యక్రమాలు కూడా కంటితుడుపుగానే ఉంటున్నాయి. సరియైన అంచనాలు లేక, సరియైన కర్యాక్రమాలు లేక, నూటికి 80 శాతం చెక్ డ్యామ్‌లు కాని చెరువులు కాని, సరియైన క్యాచ్‌మెంట్ ఏరియాలలో ఏర్పాటు చేయకపోవడం, సోర్స్ లేకుండా కొన్ని కార్యక్రమాలు చేయడం వల్ల అవి నిరుపయోగమవుతున్నాయి.

గిరిజన ప్రణాళికా పద్దుల క్రింద చేసిన కేటాయింపులు కూడా ఖర్చు పెట్టడంలేదు. అవి దుర్వినియోగం అవుతున్నాయి. ఇరిగేషన్‌కు కేటాయింపులు ఎక్కువ చేయాలి.

ఇంక విద్యుత్ విషయానికి వస్తే, బోర్డు పరిస్థితి అంచరికీ తెలుసు. ప్రైవేటు పరంగా ప్రాజక్టులను ఇస్తున్నామని అంటున్నాము. డి.వి.కె.వారు వస్తే, ఇన్ని వేల

కోట్ల రూపాయలు వస్తాయని అంటున్నాం· అది ఏ విధంగా వస్తుంది? ఆ ప్రైవేటు సెక్టార్ నుంచి వచ్చే విద్యుత్‌కు కూడా సబ్సిడీ ఇవ్వడమా? వారు చెప్పిన పద్ధతి ప్రకారం యూనిట్ ప్రకారంగా విద్యుత్‌ను కొనుక్కోవడమా? ప్రభుత్వ రంగ సంస్థ అయిన మన రాష్ట్ర విద్యుత్ బోర్డు పురాతనమైంది, పేరు ప్రఖ్యాతులు కలిగినది· దీనిని ప్రైవేటైజ్ చేయాలి· అలా కాకుండా ప్రభుత్వం ప్రైవేటు పరం చేసినా లేక ప్రజలమీద ఆర్థిక భారం పడినా కూడా అందువల్ల ప్రయోజనం ఉండదు· దానిని ఎట్లా అయినా చేయాలి· దీనికి కారణాలు చాలా ఉన్నాయి· దాదాపు 2, 3 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి బాకీ ఉన్నాం· అది ఈక్విటీకి ఇచ్చేశాము· మనం ఇచ్చే డబ్బు అంతా కూడా ఈక్విటీ క్రింద జమకట్టేశాము· కేంద్ర ప్రభుత్వానికి అప్పు ఉన్న డబ్బును కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు కట్టలేని పరిస్థితి ఉంది· కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డు బాగుపడాలంటే కేంద్ర ప్రభుత్వం అప్పురూపంలో ఇచ్చిన దానిని మనం మాఫీ చేయించుకునే పరిస్థితికి రావాలి· అందుకు ప్రయత్నం చేయాలి·

ప్రతి సంవత్సరం 1 లక్ష, 1 లక్ష 50 వేల విద్యుత్ కనెక్షన్లను ఇస్తామని మనం గత నాలుగైదేళ్లలో అనుకుంటే, ఈసారి బడ్జెట్‌లో 4,5 లక్షల కనెక్షన్లు ఇస్తామని అంటున్నాం· పోల్స్ లేకనో, కండక్టర్లు లేకనో, ఇతర మెటీరియల్ లేకనో మనం క్రొత్త కనెక్షన్లు ఇచ్చే పద్ధతి ఏ విధంగా ఉంది? మనం బావులు త్రవ్వించాం· అదే విధంగా ఎస్·సి·, ఎస్·టి·ల వారికి రు· 25,000 రు· 27,000లతో బావులను ఇచ్చినా కూడా 2·50 ఎలక్ట్రిక్ కనెక్షన్లు ఇచ్చేపరిస్థితి లేదు నిరుపయోగంగా ఉన్నాయి బావులు త్రవించి మ· ఇస్తున్నారు కానీ విద్యుత్ లైన్స్ వేయడం లేదు· కరెంటు ఇవ్వకపోతే ఉపయోగం, ఉండదు· ఇలాంటి పరిస్థితులలో ఆర్థిక మంత్రిగారు ఇంత కేటాయింపులు చేశాం, అంత చేశామని చెప్పడం చాలా అన్యాయం· ఈ విషయంలో బడ్జెటు పెంచాలని కోరుతున్నాను· వ్యవసాయకంగా రాష్ట్రం అభివృద్ధి చెందిన నాడే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది· కాబట్టి రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తమై కరెంటు తప్పకుండా ఇవ్వాలని, ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని నొక్కి చెపుతున్నాను· అలాగే విద్యుత్ శాఖను అప్పుల భారం నుంచి తప్పించాలని కూడా కోరుతున్నాను·

తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతములో పరిశ్రమలు రావడం లేదు· అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు· ప్రజల యొక్క దారిద్ర్యాన్ని రూపు మాపాలి· లేకపోతే వారు ఏ కార్యక్రమాల వైపు మొగ్గుచూపుతారో మీకందరకు తెలుసు· నూతన ఆర్థిక విధానంలో కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వం పదే పదే చెపుతున్నా అవి అమలు చేయడం లేదు· తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వం పరిశ్రమలను నెలకొల్పడం లేదు, అలాగే ప్రయివేటు వారు నెలకొల్పడానికి మందుకు రావడం లేదు· ప్రభుత్వం ఈ ప్రాంతాలలోని వారికి ఉద్యోగాలు కల్పించలేక పోతోంది· అక్కడ నిరుద్యోగ సమస్య తీర్చి అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచిస్తారని అనుకొన్నాము, కానీ జరుగలేదు· చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యములో క్రొత్త పథకాలు చేపడతారని అనుకొన్నాము·

అవేవీ ఈ బడ్జెటు ప్రసంగంలో చోటు చేసుకోలేదు. తేవ్రవాదులపై బ్యాన్ పెడితే సమస్య తీరిపోతుంది అనుకొన్నారు. మా తెలంగాణా ప్రాంతం యొక్క అభివృద్ధికి గాను 50 నుంచి 70 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరుతున్నాను. అలాగే ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాములు చేస్తారని అనుకొంటున్నాను.

మంచి నీటి సరఫరా విషయంలో 1995-96వ సంవత్సరానికి గాను 154 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయిస్తే నేడు కేవలం రు. 164 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే కేవలం 10 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని తెలియజేస్తున్నాను. జిల్లాలలో అతిసార, తదితర వ్యాధులు ప్రబలుతున్నాయి. చాలా మంది మరణిస్తున్నారు. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి చేయల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. కేవలం 10 కోట్ల రూపాయలు పెంచితే సరిపోదు. ఇది మంచి పద్ధతి కాదని కూడా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

సాంఘిక సంక్షేమ విషయంలో 1995-96వ సంవత్సరం బడ్జెటులో 598 కోట్ల రూపాయలు కేటాయించారు. నేడు 831 కోట్ల రూపాయలు కేటాయించారు. బాగానే ఉంది. కానీ ఈ డబ్బుని సక్రమంగా ఖర్చు చేయడం జరుగుతుందా లేదా అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. అధికారులు ఏదో ఏ.సి. రూంలలో కూర్చొని పథకాలు చేస్తే సరిపోదు. గ్రామాలలో ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకొని కుటీర పరిశ్రమలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయాలి. గ్రామాలలో ఆటోలు అవసరం లేని చోట ఆటోలు ఇచ్చే కార్యక్రమాలు చేయకూడదు. ఆయా ప్రాంతాలలో ఉన్న అవసరాలను గుర్తించి కార్యక్రమాలు రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఓపెన్ వెల్స్ ఇరిగేషన్ తీసుకోవాలని అనుకొంటున్నట్లు చెపుతున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పావర్టీ లైన్ క్రింద ఉన్న వారిని ఎలా పైకి తేవాలని అనుకొంటున్నారు. అదీ ఎలా సాధ్యమౌతుంది. ఏదో కాగితాలపై ఇవన్నీ అభివృద్ధి కార్యక్రమాలు జరిపినట్లు చూపిస్తున్నారు కానీ, కాగితాలపై కనిపించే విధంగా ఇవన్నీ జరుగుతున్నట్లు భావించడం పొరపాటు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేదని అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. అలాగే పన్నులు కూడా బాగా పెంచారు. రైతులపైన, సామాన్య ప్రజలపైన అధిక భారం పడింది. కాంగ్రెస్ వారు పెంచలేదా అని ఒకరిపై ఒకరు ఎదురు దాడి చేసుకొంటున్నారు. 1994-95వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కిలో బియ్యం రెండు రూపాయలకే ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టుకొని అధికారంలోకి రావడం జరిగింది. అలాగే పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా చెప్పి నేడు మాట తప్పారు. ఇప్పటికైనా మించింది ఏమీ లేదు; పెంచిన దరలను వెంటనే తగ్గించడానికి నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది. రాష్ట్రంలో దాదాపు 40 శాతం బోగస్ కార్డులు ఉన్నాయి. వాటిని ఏరివేయాలన్న ఆలోచన మీకు రాదు. భయపడతారు. అనర్హులైన వారికి కార్డులు తీసివేయండి. అందరం కలిసి రాజకీయాలకు అతీతంగా పని చేయాలి. శ్రీ ఎన్. టి. రామారావుగారు ప్రవేశ పెట్టిన రెండు

రూపాయలకు కిలో బియ్యం పథకం మెచ్చుకో తగ్గది· ఇది నిరుపేదలకు అక్కరకు వచ్చే పథకం· బోగస్ కార్డులు ఏరివేతకు మేము సలహాలు చేసినప్పటికి వాటిని మీరు పాటించడం లేదు· ప్రభుత్వ ఆదాయం పెంచడానికి కూడా అనేక సూచనలు చేశాము· మూడు వేల కోట్ల , చేసినప్పటికీ మీరు వాటిపైన మాట్లాడరు·

మరొకసారి తెలియజేస్తున్నాను·

శ్రీమతి పి: అరుణ:– బోగస్ కార్డులు మొదట ఆయన నియోజక వర్గంలో ఎన్ని ఉన్నాయి? వాటిని తిసివేస్తే మనమందరం తరువాత సహకరిద్దాం·

శ్రీ పి· పురుషోత్తమరావు:– శ్రీమతి అరుణగారు మాట్లాడుతూ మా నియోజకవర్గంలో బోగస్ కార్డులను తొలుత తీసివేయమన్నారు· నేను మా నియోజకవర్గంని దృష్టిలో పెట్టుకొని చెప్పడం లేదు· మొత్తం రాష్ట్రం విషయం చెపుతున్నాను· చట్టమన్నది అందరికీ ఒకటే· ఏదేమైనప్పటికీ మేము ప్రభుత్వానికి ఎన్నో సలహాలు ఇచ్చాము· విద్యుత్ చౌర్యం చాలా జరుగుతోంది· హర్యానాలో విద్యుత్ చౌర్యం కానీయకుండా రబ్బరు తొడుగులు వేయడం జరిగింది· అలాగే మన రాష్ట్రంలో కూడా వేసి విద్యుత్ చౌర్యంని అపండని మేము సూచనలు చేసినప్పటికీ మీరు పట్టించుకోలేదు· అలా చేయడం వల్ల డబ్బు ఆదా అవుతుంది మరియు ఇల్లీగల్ ట్యాపింగ్ ఉండకుండా పోతుంది· దీనిని మీరు యింప్లిమెంట్ చేయండి· డిబేటు పెట్టామనీ, అదనే అంటూ మేము డిబేటులో 3·00 | చెప్పిన మాటలను పెడచెవిన పెట్టి ఈ విధంగా ధరలు పెంచడం సమంజసం కాదు· మ·

అలాగే తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక పరిస్థితులు వున్నాయి· కనుక భవిష్యత్తులో మనం అధికారంలో వుండాలనే వుద్దేశ్యంతో ఏదో చేయాలి, చేస్తాము అని కాకుండా దీర్ఘకాలిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు చేపట్టండి·

ఇందాక రామచంద్రరావు గారన్నట్లుగా అనుత్పాదకత, ఉత్పాదకత అన్నదికాదు· ప్రజలు మనలను మీరు అది చేయండి· యిది చేయండి, ఆ పనులు మీరు చేస్తేనే మేము ఓట్లు వేస్తాము అని అడగలేదు· మనమే మన రాజకీయ ప్రయోజనాల కోసం, ఓట్లకోసం మ్యానిఫెస్టోలో అనుత్పాదకతలపై ఎక్కువ డబ్బు పెట్టడం, సబ్సిడీలు యివ్వడం చేస్తున్నాము· ఈ విషయాలన్నీ మంత్రిగా చేసిన రామచంద్రరావుగారికి తెలియనివి కావు· ప్రజలు మనను డిమాండు చేయలేదు· మనమే వారికి అలవాటు చేశాం, అవకాశాలిచ్చాము· అలాచేసి యిప్పుడు ఈ విధంగా పేద ప్రజలపై భారం వేయడం మంచిది కాదు·

అలా చేసి చేసి కాంగ్రెసు పార్టీ వారు యిక్కడ 26 మందికి తేలారు. కనుక ఈ ధరలు పెంచడం విషయంలో పునరాలోచన చేయాల్సిందిగాను, తెలంగాణలో ప్రత్యేక పరిస్థితులున్నాయి కనుక, ఇరిగేషను, ఇండస్ట్రీస్ విషయంలో తెలంగాణాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, the Annual Budget presented in the House by the Minister for Finance indicates a new financial environment, but if viewed from public angle, it has failed to convince the people in general and the economists in particular. This Budget seems to be essentially a part of the liberalised economic approach of the Indian Government which it has implemented, but has nothing new adventures or realistic measures in providing relief to the masses. The Government ignores the philosophy of Welfare State and acts like a trading firm. The very concept 'for the people and by the people' failed. No doubt, tax-free budget has been presented, but can it be rightfully claimed that the State Government did not raise any taxes? This has becomes an un-realistic exercise by every Government in our country.

In the sector of Irrigation, as a Member representing Telangana region, I have certain questions to pose to the Government seeking answer and explanation from them. How amny Irrigation Projects are going on in the State of Andhra Pradesh, particularly in the region of Telangana? What is the total investment required for completion of these irrigation projects? According to certain expert economists with whom I have discussion, for completion of on-going projects, an amount of Rs. 4500 crores would be required? This year, the budget allocation for irrigation projects is Rs. 27.09 crores out of total plan outlay of Rs. 2988.77 crores.

Sir, the people of Hyderabad and Secunderabad have a valid complaint and grouse on the Government. The State Government has not come up with nay concrete proposals to

provide drinking water to the residents of twin cities. The Government is searching for various alternatives. It is considering external assistance for funding the scheme to bring water from Krishna river to the extent of 5.5 TMC. It is a matter of concern for citizens of twin cities. The Government could have raised the funds by issuing Bonds as has been done in the case of Almatti Dam by the Karanataka Government. The successive Governments which have ruled the State of Andhra Pradesh completely ignored the scheme for providing drinking water to twin cities. People from various districts are migrating to Hyderabad as they can have their standard of living improved. In the present Budget, the Government has provided Rs. 100.00 crores for completion of Telugu Ganga Project in order to supply drinking water to the people of Madras. Hyderabad is the capital of Andhra Pradesh and it is the first and foremost duty of the Government to provide drinking water to Hyderabad.

Coming to the Youth Policy sir, the Government has totally and wholly neglected the aspirations of the younger generation for creating new opportunities. The Universities are sending out some thousands of candidates every year. The Government have failed to utilise their services and talents. There is a brain-drain from the State of Andhra Pradesh to Western countries. What is the Government doing to tap their talents? This year, the Budget is totally silent over the issue of eradication of un-employment and evolving a comprehensive policy for providing self-employment.

Regarding non-plan expenditure sir, I am surprised over the policy of the Government in curtailing the non-plan expenditure. The non-plan expenditure is Rs. 11,965.96 crores whereas the plan expenditure is Rs. 2988.77 crores. Why should there be a wide gap between plan and non-plan expenditure? Sir, I am not an economist and I plead my ignorance, but as far as my knowledge goes, if we have an excess non-plan expenditure, there is going to be inflation and the inflation leads to un-employment and price rise.

As regards the Public Distribution system, I would like to say that because of various popular schemes which have been propagated and implemented by various Governments, the poor people are suffering as they are not able to get ration cards. In this city itself, genuine people are being denied ration cards. In Rangareddy district, what is required to get a ration card is that they should get a proof of their residence in a particular area for twelve years. People migrate from place to place and if they are required so, it would be difficult for them. If the proof is produced from the voters' list of 1990 and 1994, that will not been accepted. Still, there is corruption in the issue of ration cards. Even in Hyderabad, if somebody pays Rs. 150/- or 200/- he will be issued with the ration card. The genuine and poor people who stand in the queues day in and day out are not able to get ration cards. The Government has decreased the supply of kerosen which is used as fuel by the poor people. The Hon'ble Minister for Finance in his budget speech has stated that the main aim of the Government was to eradicate the poverty. Sir, my question is if the Government decreases the supply of kerosene to the people who are very poor and who are under poverty line, how can the Government eradicate the poverty. The Government had promised to issue multi-purpose photo identity cards to the people, but so far, they have not yet been given these cards.

3-10 మ·

As regards power, Sir, the National Thermal Power Corporation has sanctioned a separate power plant for Hyderabad city. But, so far, the State Government has not come forward to build this power project. The Government has allocated only 20.73% in the total outlay whereas the state of West Bengal has allocated about 37% of the total outlay which shows their increasing attention towards their power generation. Sir, in order to increase the generation of power, the Government should seriously think that political bickerings should not come in the way of power generation

which could hamper the development and progress of the state in all spheres. I would like to bring to the kind attention of the Government that there are very less 133 KV sub-stations in Telangana region, hence there is a need to increase their number as immediately as possible and there should not be any dispartiy in this matter. Sir, there is a saying "Justice delayed is justice denied" like-wise "Power delayed is prosperty denied."

Besides, as per the statement given by the Hon'ble Minister for Finance regarding eradication of poverty, People living in slum areas will be given 'Slum Certificates' by the concerned Collectors stating that they are below the poverty line. But, the people who paid only Rs. 150/-, hitherto, towards electric meter, now have to pay Rs. 1,000/- Is it possible for them to pay such a huge amount towards an electric meter? What is the use of giving them 'Slum Certificates'? What is the use of stating that the people residing in the particular area are living below poverty line? I request the Government, as it has reviesed the prices of agricultural pumpsets to agriculturists, to review the prices on electric meters to the people living in slum areas and bring it down to Rs. 300/- or Rs. 400/- if not completely, as the poor people cannot be in a position to afford Rs. 1,000/- towards electric meters.

With regard to primary education, it has completely collapsed in our state. The performance of schools of Government and aided is very poor. The results every year are very poor as compared to other schools in the private sector. The requisite qualification for a Government School Teacher is B.Ed. whereas in the private institutions it is only either any Degree or any Post-graduation. The teachers are lacking professionalism and commitment. The Government had allocated very less amount towards primary education. I request, through you, the Government to focuss more on primary education as it is very essential for the

development of the society. The Government has recently announced that they are going to form 'Parent-Teachers' Committies' through-out the state. But, so far, it has not been fulfilled.

As regards higher education, Nizam College which is a very old college in Hyderabad city is being used for marriages and its grounds are used for political purposes. Sir, the Hyderabad Public School which was established around 25 years ago is supposed to be the school of high standard. I will give a basic example. I had an opportunity of studying in that school. Still a grave-yard is lying over there. This is how the standard has gone down.

Sir, the Government has recently sanctioned additional 300 Urdu Teacher Posts. But the required passing marks are 50 out of 80 which means 63% of the marks have to be acquired in order to qualify for an interview. Now where in India, such high marks are required for a person to qualify for B.Ed. I request the Government to bring down the passing marks upto 40% on par with the Telugu Medium Teachers.

Sir, regarding Social Welfare Hospitals, the Government should take more interest for the establishment of such Hospital as the poor people are eagerly looking for them for their needs.

Sir, as regards PVP and Shramdhanam, we appreciate the idea of the Government and its intentions. But, it is administratively impracticable. The PVP is done in every three months with a slogan 'Taking the administration to the door step of the people'. Does it mean that 90 days' work will be done in one day? Is it possible? If the Government is efficient and if the Government's administration is prompt and effective, all these programmes are not required to solve the problems of the people. Does the Government want a person to wait for three months to get the problem solved?

Further, on the completion of 100 days in Government, the United Front Government has proposed to introduce 100 days employment scheme to the youth in the country. In view of this programme, I request the Government to allocate more funds under this programme for the development of Telangana region.

Sir, without adequate power generation, development and mass industrialisation cannot take place in any part of the state. Therefore, there is an urgent need to focus its attention on power generation. We oppose the Entry Tax on Motor Vehicles especially on Two Wheelers as it is common mode of transport for the common man. Increase in Entry Tax will be an additional burden on the part of the common man.

Sir, though the Raja chellaiah Committee was constituted with a view to bring in reforms in taxation, nothing has been done so far.

Sir, before parliamentary elections, the Hon'ble Chief Minister had laid foundation stones for about 17 Fly-overs in Twin-cities, but single brick has not been laid, only inaguration plates are lying. The Government is not serious about it. Again, elections have been denied to the Municipal Corporation of Hyderabad. I request the Government to conduct immediate elections so as to enable the people to have their elected representatives to get solved their problems on local basis.

Regarding problems of minorities, I have no hesitation in saying that the present Government is different as compared to the earlier successful Governments. There is no doubt, the intentions of the Hon'ble Chief Minister are very clear. Recently, about the Idga land controversy at Begumpet, the Chief Minister was very kind enough to accept our party's demand in booking cases against the land-grabbers and in arresting the persons responsible for it.

Sir, the allocation of Rs. 24.81 crores of rupees to the Minorities Welfare Department, is a healthy departure from the past. But, I am pained to state that the amount allotted last year was not yet utilised because of the inefficiency of the bureaucrats. Again, last year, the Government has sanctioned Rs. 1.00 crore to the Wakf Board, but, out of this amount only Rs. 5.00 lakhs was incurred while the balance amount is still unutilised. Why cannot the Government use this remaining amount for the construction of walls around the Wakf property in various parts of the state for the purpose of protecting them from further encroachments? In this connection, I request the Government to confer executive powers to the Wakf Board on par with the Endowments Department. As per the Central Wakf Act, 1995 the State Government can give executive powers to the local Wakf Board. As regard Minorities Finance Corporation, I am unaware of the manner in which this corporation is working and to what extent it has succeded in fulfiling its task. We were never informed by the Government about the work done by this organisation, nor have we received its annual report about its functioning and performance. This year, the Government has provided Rs. 12.50 crores to the minorities Finance Corporation. But, the Hon'ble Minister for Finance has failed to divulge the manner in which this organisation is going to spend this amount. I don't understand how this higher allocation is going to benefit the minorities. I request the Finance Minister to answer it.

3.20 మ·· Further, I request the Government to give adequate powers to the Minorities Finance Corporation to enable it to give loans to the needy without any hurdles. There are also many educated people who can buy an Auto or a Car to run it as Taxy for their livelihood. The approach of the National Co-operative Banks and other banks is very negative as 70% of the muslims are denied loans as the concerned banks are not releasing the margin money. My humble suggestion is that the Minorities Finance Corporation should give direct

loans to the needy and if necessary the Corporation can keep the ownership with it. I would also like to state that the National Minorities Finance Corporation is going to sanction Rs. 500 crores, So I request the state Government to urge for more funds for the benefit of minorities.

The Government has recently announced that it is going to make Urdu as the Second Official Language in the State, but the concerned bill is still lying. I request the Government to pass this bill as immediately as pssible with necessary amendments and put it for implementation.

Sir, I would like to add that merely making Urdu as the Second Official Language, does not serve the actual purpose, unless six more districts are added. When the Urdu movement was started in the year 1977, the then Hon'ble Chief Minister had agreed and issued a G.O. to this effect. The Government [illegible] establish Residential Colleges, but it has not yet been disclosed where they are going to establish these Colleges. The Government has also stated that it is going to convert three Residential Colleges into Junior Colleges, This has also been not done, so far.

Sir, regarding a grant to Madarase where religious knowledge is being imparted, we are completely against this proposal and we oppose the Government's interference in this connection. Instead of granting such an amount to the Madarase, the same amount can be granted to Urdu Medium Colleges for the purpose of providing necessary infrastructure and other facilities. It is very surprised to note that the Government has recently made an announcement to sanction Rs. 2.00 crores towards cnstruction of Shadikhanas. Sir, construction of Shadikhanas is nothing to do with the welfare and development of the minorities. Sir, my suggestion is that instead of sanctioning that amount to Shadikhanas, the same can be given to the Minorities Finance Corporation which could enable the youngsters and poor people to start self-employment schemes.

Sir, with regard to Quli Qutub Shah Urban Development Authority, since its formation, the Chairman of this Authority is the Hon'ble Chief Minister and the Vice-Chairman is the Hon'ble Minister for Municipal Administration. Though the Hon'ble Chief Minister promised to hold meetings once in a week or twice in a week, so far not even a single meeting was conducted. It is a very, very sad state-of-affairs. We welcome the Chief Minister's recent visits to the Old City. But, despite his visits, though there is improvement in the civic amenities, a lot of problems are still to be solved.

Apart from the above, there is no mention about SETWIN which is earning millions of dollars of foreign exchange to the Government of India. There is nobody to look-after it. I request the Government to take steps to close the APTECH as there is a lot of corruption in arranging loans to the minorities. Sometimes they are collecting about Rs. 4,000/- form each candidate. There is no necessity for them to charge fees to arrange the loans to the needy.

In conclusion, I want to say that there is a historical research centre in Osmania University which is meant for translating books in Arabic in the fields of medicine, mathematics, astronomy etc. Previously, it was under the purview of Higher Education. Recently it has been transferred to Minorities Welfare Department. As it is a renowned research centre, people from different parts of the globe are coming over here to refer various books. I request the Government to transfer it back to the Education Department and provide necessary additional grants for its further development. I also request the Government to transfer its Director, Shri Mustapha to the Education Department.

I thank you very much for giving me this opportunity.

శ్రీ వి. శ్రీనివాసరెడ్డి (బన్సీవాడ):- అధ్యక్ష, ఈ బడ్జెట్ మీద మాట్లాడే ముందు నాకు అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. రాష్ట్ర

ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి నాయకత్వములో ఆర్థికశాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి 1996-97 బడ్జెట్ను నేను మనస్ఫూర్తిగా నా యొక్క విశ్వాసాన్ని, సంపూర్ణమైన మద్దతును ప్రకటిస్తున్నాను- ఈరోజు ఈ 96-97 బడ్జెటుకు సంబంధించి పెద్దలందరు మాట్లాడిన ప్రకారంగా ప్రణాళికా పద్దు క్రింద రు- 2,988 కోట్లు కాని ప్రణాళికేతర బడ్జెట్ క్రింద రు- 11,965 కోట్లు కాని బడ్జెట్ అంచనాలు తయారు చేసుకోవడం జరిగింది- నేను మనవి చేసేది ఈ బడ్జెట్ కేటాయింపుల కంటె ముఖ్యంగా సర్వవర్గ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలనను అందించడం కూడా అంతే ముఖ్యమన్న సంగతి దృష్టిలో పెట్టుకొని అదే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు సమర్థవంతమైన పరిపాలనను, నీతివంతమైన పరిపాలనను అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని, అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు రూపొందించడం జరుగుతూ ఉంది-

3-30 మ- అధ్యక్షా, ఈరోజు అందరూ అంగీకరించక తప్పదు, రాష్ట్రంలో 75 నుంచి 80 శాతం మంది రైతులే ఉన్నారు- అంటే జనాభాలో అత్యధిక శాతం గ్రామాలలో ఉన్నారు- అందువల్ల గ్రామీణ ప్రాంతాలయొక్క సత్వర సర్వతోముఖాభివృద్ధి జరగాలన్నా, గ్రామీణ ప్రాంతాలలోని రైతుల సమస్యలు, పేద ప్రజానీకం సమస్యల్ని తీర్చాలన్నా మన ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సక్రమంగా అమలుజరిగితేనే అది సాధ్యమవుతుందన్న సంగతి మనవిచేస్తున్నాను- ఇంతకు ముందు పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ గతంలో మాదిరి పనులు చేయవద్దన్నారు- అందుకే మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేవలం రాయితీలు మాత్రమే కల్పించి అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకుండా రాయితీలు కల్పించడం, అభివృద్ధిని సాధించడం – ఈ రెంటినీ సమాంతరంగా తీసుకువెళ్లాలన్న పదుద్దేశంతోనే ఈనాడు బడ్జెట్ను రూపొందించడం జరిగింది- కేవలం రాయితీలకే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ను రూపొందించడం జరిగిందని ఈ సందర్భంగా తమకు మనవిచేస్తున్నాను-

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో59 లక్షల 3 వేల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంది- అందులో ఇప్పటివరకూ, అంటే 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం అందులో 43 లక్షల 51 వేల హెక్టార్లకు నీటి వసతి కల్పించడం జరిగింది- దీనికి అయిన ఖర్చును మనం బేరీజు వేసుకొంటే ఈ 50 సంవత్సరాల కాలంలో కేవలం 15 వేల కోట్ల రూపాయలు మాత్రమే అందుకు కేటాయించడం జరిగింది- ఈ 50 సంవత్సరాలుగా చూస్తే అందులో కేవలం 10, 12 సంవత్సరాలు మినహాయిస్తే మిగతా కాలమంతా ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్వారే పరిపాలించారు- ఈ 50 సంవత్సరాల కాలంలో కేవలం 15 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారంటే గ్రామీణ ప్రాంతాలను, వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేసిందో దీనిని బట్టి అర్థమవుతోంది- రాయితీలు ఇవ్వడానికి నేను వ్యతిరేకం కాదు- అయితే ఈ వాటి పరిస్థితి చూస్తే గ్రామీణ ప్రాంతాలనుంచి ప్రజానీకం పట్టణాలకు వలసపోవడం రోజురోజుకూ పెరిగిపోతున్నది, ఫలితంగా పట్టణ ప్రాంతాలలో జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది- గ్రామీణ ప్రాంతాలో పంటలు పండించే

రైతులకు సరైన వసతులు కల్పించకపోవడం మూలంగా గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణాలకు వలసపోవడం అధికమై పట్టణ ప్రాంతాలలో జనాభా రెట్టింపు కావడం జరిగింది. అందువల్ల ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రధానంగా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతు తన కాళ్లమీద తాను నిలబడే విధంగా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నేను మొట్టమొదటిసారిగా శాసన సభ్యుడిగా ఈ సభలోకి రావడం జరిగింది. ఇక్కడ వున్నటువంటి శాసన సభ్యులమందరం రైతు కుటుంబాలనుంచి వచ్చినవాళ్లమే. అందువల్ల ఈరోజున అందరం కలిసి రైతాంగానికి సంబంధించిన సమస్యల్ని గురించి, ప్రధానంగా అటు విద్యుచ్ఛక్తి ఇటు నీటి పారుదల సమస్యలనుగురించి సమగ్రంగా ఆలోచించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లినట్లయితే ఈ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దడానికి చక్కటి అవకాశాలు ఉన్నాయని కూడా మీకు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు విమర్శలు చేయడం అన్నది ప్రతిపక్షంలో వున్న వారికి సహజమే. అయినప్పటికీ అన్నింటికంటే ముఖ్యంగా ఈనాడు కావలసింది అవినీతిరహితమైన పరిపాలన. గతంలో నేను బయటవుండి ఈ శాసన సభ పనితీరును పరిశీలించినప్పుడు 1989 నుంచి 1994 వరకూ కాంగ్రెస్ అధికారంలో వుండగా కేవలం వారు చేసిన కుంభకోణాలకే ఈ శాసనసభ యొక్క వీలువైన సమయాన్ని వెచ్చించడం జరిగిందని కూడా నేను చెప్పకతప్పదు. ఇది వాస్తవం. ప్రతిసారీ ఏదో ఒక కుంభకోణం. అలాగే నిన్నకాక మొన్న యూరియా కొరత వచ్చింది, అయ్యా, ఎవరి పుణ్యం ఇది? ఎవరి మహత్యం ఇది? విదేశాలనుంచి మన దేశానికి దిగుమతి చేసుకోవలసిన 133 కోట్ల యూరియాను కూడా దిగమింగి ఈనాడు దేశంలోని రైతాంగానికి కీరని అన్యాయాన్ని పరిస్థితిని కాంగ్రెస్‌వారే కల్పించారని చెప్పకతప్పదు. ఈనాడు ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, చక్కటి కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఇంతకుముందు కేటాయింపుల వివరాలు పెద్దలు కరణం రామచంద్రావుగారు సభముందు ఉంచడం జరిగింది. అయితే ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవిచేయదలచుకొన్నాను. ఈ రాష్ట్రంలోనదీ జలాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి నదీ జలాలను సద్వినియోగపరచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈనాడు బచావత్ ఎవార్డ్ ప్రకారం గోదావరి ద్వారా 1400 టి.ఎం.సి ల నీటిని మనం వాడుకొనే అవకాశం వున్నప్పటికీ 50 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో మన రాష్ట్రంలో పోవంపాడు ద్వారా ఇప్పటికీ కేవలం 500 టి.ఎం.సి. ల నీటిని మాత్రమే వాడుకొనే పరిస్థితి ఉంది. మిగతా 900 టి.ఎం.సి. ల నీరు సముద్రంలోకి వృధాగా ప్రవహిస్తున్న పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. అందువల్ల నేను మనవిచేసేది నీరు వృధాగా పోకుండా మనకు లభ్యంగా వున్న నీటిని మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులద్వారా సద్వినియోగం చేసుకొన్నట్లయితే, అందుకు ఈ రాష్ట్రంలో కృష్ణా గోదావరి నదుల అనుసంధానం జరిగినట్లయితే దుర్భిక్షాన్ని శాశ్వతంగా పారద్రోలేందుకు చక్కటి అవకాశాలు ఉన్నాయన్న

విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను· ఇకపోతే ఈనాడు నీటి తీరువాను పెంచారని కొందరు పెద్దలు విమర్శిస్తున్నారు· నీటి తీరువాను కొంతమేరకు పెంచివుండవచ్చు· ప్రధానంగా ఈనాడు మనం ప్రాజెక్టులను, చెరువులను నిర్మించుకొన్నాం అనేక స్కీములను చేపట్టాం· అయితే ఆ స్కీము క్రింద ఎంత ఆయకట్టుకు నీరు అందాలని నిర్దేశించబడిందో అంత ఆయకట్టు సాగులోకి వస్తోందా అన్న విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది· రోజురోజుకూ ఈ శాతం తగ్గిపోయి ఆయకట్టు చివరి భూముల రైతాంగానికి నీరు అందకుండా పోయే ప్రమాదం వస్తోంది· అందువల్ల ఆయకట్టు చివరి భూములకు కూడా స్కీములో నిర్దేశించిన మేరకు నీరు అందాలన్న ఉద్దేశంతో, ఆ రైతాంగానికి భాగస్వామ్యం కల్పించడానికి, రైతుల సంక్షేమానికి కొంతమేరకు నీటి తీరువాను పెంచినప్పటికీ విమర్శించవలసిన అవసరం లేదు· వృధాగాపోతున్న నీటిని కాపాడడానికి కాలువలకు తగిన మరమ్మతులుచేసి ఆయకట్టు చివరి భూముల రైతాంగానికి నీరు అందించాలన్న ధృడ సంకల్పమే నీటి తీరువాను పెంచడానికి దోహదంచేసిందన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను· 40 శాతం నీటి తీరువాను రైతులకు అప్పగిస్తే రాబోయే రోజులలో కూడా ఈ విధమైన కేటాయింపులు జరిగితే చెరువుల క్రిందగానీ, ప్రాజెక్టుల క్రింద గానీ ఒక్కొక్క నీటి బొట్టు కూడా వృధాగాపోకుండా కాలువ చివరి ప్రాంత భూములకు కూడా సక్రమంగా నీరు అంది ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడానికి దోహదపడుతుందని ఈ సభాముఖంగా మీకు మనవిచేస్తున్నాను· ఇక ఈనాడు విద్యుత్ 3·40 సమస్య విషయానికి వస్తే మన రాష్ట్రంలో 18 లక్షల బిల్లర పంప్ సెట్స్ ఉ· ఉన్నాయి; మా నిజామాబాద్ జిల్లాలో 1 లక్ష 30 వేల పంప్ సెట్స్ ఉన్నాయి· అయితే గతంలో కాంగ్రెస్ పార్టీ హయాములో అంటే ముఖ్యమంత్రిగా విజయభాస్కరరెడ్డిగారు వున్నప్పుడు ఇంటరప్షన్స్ లేకుండా ఒక గంటపాటు హార్స్ పవర్‌తో మోటారు నడిపే విధంగా కరెంటు సరఫరా కాని సంఘటనలు కూడా మనం ఒకసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది· అయినప్పటికీ గత సంవత్సరం శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో సమృద్ధిగా నీరు రాకపోయినప్పటికీ, ఉత్పత్తి లేకపోయినప్పటికీ రబీలో విద్యుత్ ఉత్పత్తి క్రమబద్ధం చేసి· ఏ రోజుకి ఆ రోజు రెవ్యూ చేసి రైతాంగానికి 9 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి, ఒక్క నిమిషం కూడా తగ్గకుండా హార్స్ పవర్‌తో కరెంటు ఇచ్చి, రైతాంగాన్ని కాపాడిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను· స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి – ఏ ప్రభుత్వం అయినా రావచ్చు, పోవచ్చు – దీర్ఘకాలిక ప్రయోజనాలను, శాశ్వత ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకోకుండా కేవలం 6200 మెగావాట్ల మాత్రమే ఉత్పత్తి అయితే ఆ ఉత్పత్తి ఈ నాటి అవసరాలకు ఇంకా 2000 మెగావాట్ల తక్కువగా ఉంటోంది· ఉత్పత్తికి, వాడకానికి 2000 మెగావాట్ల వ్యత్యాసం ఉంది· ముఖ్యమంత్రిగారు ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క పరిధిలో కానీ ప్రయివేటు వారితో కానీ కార్యక్రమం చేసి, ఉత్పత్తి పెంచాలనే సదుద్దేశంతో ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, రాబోయే రోజులలో వ్యవసాయ, పారిశ్రామిక, గృహ, ఇతరత్రా అవసరాలకు విద్యుత్‌ని సక్రమంగా సరఫరా చెయ్యాలనే ఉద్దేశంతో

సర్వేన పద్ధతులను ఎంపిక చేశారు. కరణం రామచంద్రరావుగారు మాట్లాడినట్లు అందులో భాగంగానే రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలోను, పారిశ్రామిక వేత్తలకు అందరికీ సౌలభ్యం కలిగే విధంగా అభివృద్ధి చెయ్యాలని, ఉత్పత్తి పెంచాలని బోర్డు ద్వారా 8 ప్రాజెక్టులకు 1623 మెగావాట్ల ఉత్పత్తికి గాను క్లియరెన్స్ తీసుకున్నారు. అదే కాకుండా 27 మినీ పవర్ ప్లాంట్స్ ఒక్కొక్కటి 100 మెగావాట్లను ఉత్పత్తిచేసేదానికి గాను 858 ప్రాజెక్టులకు క్లియరెన్స్ తీసుకున్నారు. గ్యాస్‌బేస్డ్ ఇండస్ట్రీలు 160 మెగావాట్ల ఉత్పత్తిలో ఫిబ్రవరి, మార్చి 1997 నాటికల్లా ఉత్పత్తి పొందడానికి కార్యక్రమాలు తీసుకున్నారు. 1000 మెగావాట్ల హిందూజా నేషనల్ పవర్ ప్రాజెక్ట్, 1000 మెగావాట్లతో సింహాద్రి ప్రాజెక్టు - ఎన్.టి.పి.సి - ఈ రెండు వెంచర్‌లో బొగ్గు ఆధారంగా ఉత్పత్తి చేసే కార్యక్రమం చేశారు. టి.పి.ఎల్. సంస్థ ద్వారా రామగుండంలో 500 మెగావాట్ల, డి.వి.కె సంస్థ ద్వారా కృష్ణపట్నంలో 500 మెగావాట్ల, మరొక 6000 మెగావాట్ల ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని తీసుకున్నారంటే మనస్ఫూర్తిగా నిండు హృదయంతో ముఖ్యమంత్రిగారిని రైతుగా నేను అభినందిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ 6200 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి అయితే ఈనాడు మరొక మూడు, నాలుగు సంవత్సరాలలో ఈ వ్యత్యాసం తగ్గించి, రైతాంగానికి, అన్ని వర్గాల వారికి ఉత్పత్తి లభించాలనే కార్యక్రమం తీసుకున్నారు. లోడ్ ఫ్యాక్టర్‌ని తీసుకుంటే దేశంలోనే మనకున్న లోడ్ ఫ్యాక్టర్ 78 శాతంగా ప్రథమ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తున్నాను.

నీటి పారుదల అంశానికి వస్తే మన ప్రభుత్వం యొక్క డబ్బుతో కానీ ఇతర విదేశీ సంస్థల ద్వారా తీసుకున్న అప్పుల ద్వారా కానీ నాబార్డ్ ద్వారా కానీ సుమారు రు. 207 కోట్లతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. 217 లక్షల ఎకరాలకు నీటిపారుదల కావలసి ఉండగా ఇప్పటికి 120 లక్షల ఎకరాలకే నీరు ఇస్తున్నాము. 2 లక్షల 43 వేల ఎకరాలకు రాబోయే రోజులలో నాబార్డ్ ద్వారా చేపట్టిన కొన్ని పథకాలకు సంబంధించి 74 స్కీములకు ఈ డబ్బు కేటాయించడం జరిగింది. మా నిజామాబాద్‌లో కూడా రెండు స్కీములకు నాబార్డ్ ద్వారా చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత క్లియరెన్స్ ఇచ్చారు. కార్యక్రమం మొదలయ్యింది.

ఆర్.టి.సి. సంస్థ ఉంది. ఇంతకు ముందు పురుషోత్తమరావుగారు మాట్లాడారు. 1993-94, 1994-95 వరకూ నష్టాలతో నడిచింది. 1995-96లో రు. 42 కోట్ల లాభానికి చేరుకుందంటే ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చింది? ప్రభుత్వం మారడంతోటే లాభాల శాతం ఎందుకు మారిందో ఒకసారి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్.టి.సి ఒక పైసా ఛార్జీ పెంచింది. 1989-94 మధ్య ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. చెన్నారెడ్డిగారు ఉండగా ఒక పైసా, జనార్ధన్‌రెడ్డిగారు ఉండగా మూడు పైసలు, విజయభాస్కర రెడ్డిగారు నాలుగు పైసలు చేశారు. ఈ విధంగా 9 పైసల నుండి 10 పైసలు ఛార్జీలు పెంచిన సంగతి మరచిపోరాదు. ప్రస్తుతం ఒక్క పైసా మాత్రమే పెంచారు. ఈ సంస్థ పేదలు తిరిగే బస్సుల సంస్థ. దీనిలో ఇంకా అదనంగా లాభాలు

రావడానికి నేను ఒక సలహా ఇస్తున్నాను. ప్రతిరోజు 50 లక్షల కి.మీ. బస్సులు తిరుగుతున్నాయి. బస్సు 300 కి.మీ.లకు తక్కువ కాకుండా తిరగాలనేది నిర్దేశించారు. కొన్ని బస్సులకి కి.మీ. కి రు. 10/, కి.మీ.కి రు. 8/- కి.మీ.కి రు. 12/-అవుతుంది. ఇది ప్రక్కకు పెట్టి, 50 లక్షల వరకూ బస్సు తిరుగుతుంటే రోజుకి రు. 1/- చొప్పున ఆర్.టి.సి.కి సంబంధం లేకుండా ప్రక్కకు రిజర్వ్ ఫండ్ క్రింద పెడితే, సంవత్సరానికి రు. 182 కోట్లు కనిపిస్తుంది. ఈ విధంగా రిజర్వ్ ఫండ్ పెట్టాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించాలని కోరుతున్నాను. మరొక సలహా ఇస్తాను. రైతాంగానికి ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కనెక్షన్స్ ఇచ్చారు. మెటీరియల్ ఇచ్చారు. రెగ్యులరైజ్ చెయ్యలేదు. ఇల్లీగల్ కనెక్షన్స్ గతవారం రు. 2000 హెచ్.పి. కట్టమంటే, సక్రమంగా దరఖాస్తు కట్టి, డి.డి.కట్టి, మెటీరియల్ ఇచ్చినా, అథరైజ్డ్గా పాసీబుక్స్ ఇవ్వకపోవడం వల్ల ఇప్పటికీ ఇల్లీగల్గా ఉన్నాయి. అటువంటివి విచారణ చేసి, రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

హౌసింగ్ స్కీము: రాష్ట్రంలో మొదటిసారిగా 1983లో పక్కా గృహ నిర్మాణ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అంతకు ముందు 1978లో చెన్నారెడ్డిగారు ఉండగా రు. 400 లతో గుడిసెలు వేశారు. కొన్ని సందర్భాలలో ఆ తరువాత రు. 1000 చేశారు. మనిషికి కావలసింది కనీసం కూడు, గూడు, గుడ్డ, నీరు. అందులో భాగంగానే 1983లో రామారావుగారు ప్రవేశపెట్టిన బలహీన వర్గాలకు 3:50 పక్కా ఇళ్ల నిర్మాణం పథకాన్ని చంద్రబాబు నాయుడుగారు సంవత్సరానికి మ- 1,50,000 ఇళ్లు అని కాకుండా ఈ రాష్ట్రంలో రాబోయే నాలుగు సంవత్సరాలలో గుడిసెలలో ఉంటూ, అగ్ని ప్రమాదాలకు, తీవ్ర నష్టాలకు గురి అయ్యే వారిని ఆదుకోవానికి పక్కా ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని తీసుకున్నందుకు వారిని అభినందించక తప్పదు. గత సంవత్సరం 3 లక్షల కుటుంబాలకే కాక ఈ సంవత్సరం సంవత్సరానికి 7 లక్షల చొప్పున రాబోయే రోజులలో 25, 30 లక్షల వరకూ కట్టించడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం వల్ల పేద వారికి మంచి చెయ్యాలనే వారి ఉద్దేశానికి కార్యాచరణంగా ఉంది.

వ్యవసాయదారులకు సంబంధించి కొన్ని విషయాలు చెప్పక తప్పదు. యూరియా రావడంలోనే కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ, కొంత కొరత ఉన్నప్పటికీ, ఈ మధ్య ప్రతిరోజు ప్రతికలలో చూస్తున్నాము - సాంబశివరావు, ప్రభాకరరావు, కుంభకోణాలు, అరెస్టులు, సి.బి.ఐ. విచారణలు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రు. 133 కోట్ల విలువ గల యూరియా కుంభకోణం చూస్తే మన రైతుల గతి ఏ విధంగా తయారయిందో చూడండి. ఏ కొరత వచ్చినా రైతుకే వస్తుంది. ఈ కొరతకు కారణం ఎవరు? ఇవన్నీ ఆలోచిస్తే ఇటువంటి రు. 133 కోట్ల కుంభకోణాలు ఇంకెన్నో జరిగాయో అనే దానికి దర్పణం పడుతుంది. ఉన్న దానిలో కూడా ఈ రాష్ట్రంలో కృత్రిమ కొరతను వ్యాపారులు సృష్టించకుండా, వారి బారి నుంచి తప్పించడానికి సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు ఇస్తే, గ్రామాలలో రైతుల పొలానికే సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ

కొరత నుంచి కొంతవరకూ నివారించగలుగుతాము. రైతులకు మేలు చేస్తాము. సరసమైన ధరలకు, కంట్రోల్ రేటుకు ఇవ్వగలుగుతాము. కనుక సహకార సంఘాల ద్వారా ఉన్న సరుకును పంపిణీ చేసేటట్లు ముఖ్యమంత్రిగారు ఆదేశాలివ్వాలని మనవి చేస్తున్నాను...

సాంఘిక సంక్షేమ శాఖ ఉంది. ఈ రాష్ట్రంలో 44 రెసిడెన్షియల్ స్కూల్సునీ, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలుగా మార్చడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎంతో మంది పేద విద్యార్థులకు, బ్యాక్‌వర్డ్ స్టూడెంట్స్‌కు చక్కటి కార్యక్రమం తీసుకున్నారని మనవి చేస్తున్నాను. అంతేకాక, రెసిడెన్షియల్ పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీలలో చదువుకునే పేద విద్యార్థులకు మెస్ ఛార్జీలు గతంలో తక్కువగా ఉండేవి. హాస్టల్స్ విజిట్స్‌కి వెడితే విద్యార్థులు తమ కడుపులు నిండడం లేదని, సర్మైన విధంగా భోజనం పెట్టడం లేదని అనేవారు. ఎన్నో సంవత్సరాల నుంచి నెలకు రు. 150 కేటాయించారే కానీ పెంచలేదు. పేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని వారికి కడుపు నిండా భోజనం పెడుతున్నారు. నా నియోజక వర్గంలో చూస్తున్నాను. ఇంతకు ముందు పౌష్టికాహారం ఎప్పుడిచ్చారో కానీ ఇప్పుడు క్రమబద్ధం చేశారు. జిల్లా మంత్రి కడియం శ్రీహరిగారు వచ్చారు. వారానికి మూడు సార్లు గుడ్లు, వారానికి మూడు సార్లు అరటిపండు, రోజూ పెరుగు ఇస్తున్నారు. గతంలో ఇచ్చే వారు కాదు. హాస్టల్స్ విజిట్‌కు వెడితే అయ్యా మాకు కడుపు నిండా భోజనం పెడుతున్నారు అని చెబుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- శ్రీనివాసరెడ్డిగారు చెబుతున్నారు. నేను మాత్రం ఇంత వరకూ ఏ హాస్టల్‌లో కూడా చూడలేదు. వారెక్కడ చూశారో తెలీదు. చూస్తే చెప్పమనండి. ఎక్కడా వారానికి మూడు సార్లు గుడ్లు, అరటిపండు, రోజూ పెరుగూ ఎక్కడా లేదు.

శ్రీ పి. పురుషోత్తమ రావు:- స్పీకర్ ఇప్పి విజిట్‌కి వెళ్లి ఉంటారు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- నల్గొండ వెళ్లి చూడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రోజూ చూస్తున్నాను. ఏ హాస్టల్‌లో చూసినా పాపిపోయిన కూరగాయలే ఇస్తున్నారు. చెప్పాలంటే చాలా ఉన్నాయి. శ్రీనివాసరెడ్డి గారూ వచ్చేట్లయితే రేపే వెడదాము. ఆ రకంగా ఇస్తున్నట్లు చూపిస్తే నేను ఏ శిక్షకయినా సిద్ధమే. ఒప్పుకుంటాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- పెద్దలు రాఘవ రెడ్డిగారు చెప్పారు. కొన్ని చోట్ల ఉండవచ్చు. కొందరు వార్డెన్స్ ఆ విధంగా పొరపాట్లు చేయవచ్చు. కాదనడం లేదు. మా వద్ద కూడా కొన్ని హాస్టల్స్‌లో ఇదివరకు పొరపాట్లు జరిగేవి. పురుషోత్తమ రావుగారు వెళ్ళి వెళ్లి ఉంటారన్నారు. కాదు. నడెన్‌గానే వెళ్ళాను. పిల్లలు చెప్పారు.

మైనారిటీలకు గాను మొదటిసారిగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచారు. బీ.సీలకు రాష్ట్రంలో రు. 50 కోట్లతో ఈ నాడు 10 వేల బోర్‌వెల్స్‌కు అవకాశం ఇచ్చారు. యువకులకు సంబంధించి ప్రతి జిల్లాలో యువజన హాస్టల్స్ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. యువజన సంక్షేమం కోసం – జారాభాలో 35 శాతంగా ఉన్న వీరి సంక్షేమం, ఉపాధి వంటి వాటికి రు. 150 కోట్లు పెట్టడం హర్షించవదగిన అంశం.

స్త్రీలకు డ్వాక్రా -స్కీము ద్వారా రాష్ట్రవ్యాపితంగా సద్వినియోగం చేసుకుని లాభం పొందేట్లు చేశారు. మొదటిసారిగా పుట్టిన అడపిల్లకు డబ్బు ఇచ్చే పథకం క్రింద రు. 25 కోట్లు పెట్టి, వారి అవసరాలు, పెళ్ళిళ్ళు వంటి కార్యక్రమాలకు ఇచ్చేందుకు గాను కేటాయించడం సంతోషించదగిన విషయం.

మంచినీరు విషయానికి వస్తే గ్రామాలలో సమస్యగా ఉంది. ఏ సమస్య అయినా ఎట్లా ఉత్పన్నం అవుతోందంటే కారణం ఒకటే. అవినీతి. ఎన్ని కోట్లు కేటాయించినా, నీటి వసతులు కల్పించడంలో విఫలం అవుతోంది. అవినీతి అక్రమాల వల్ల మోటార్లు కొనుగోలు చెయ్యడంలో కాని, పైప్‌లైన్స్ కొనుగోలులో నాసిరకమైనవి కొనడం వల్ల వేసిన పైప్‌లైన్స్ పగిలిపోయి, అందులో మరికినీరు చేరి అతిసార వ్యాధి రావడానికి దోహదపడుతోంది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. మోటారు పర్చేజ్ చేసే వాటిలో కానీ, బోర్స్ వేసే దానిలో, ఇతరత్రా కార్యక్రమాలలో అవినీతి అడ్డం రాకపోతే చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో అదర్శ పరిపాలనలో రాబోయే నాలుగు సంవత్సరాలలో వారు ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నారో ఆ విధంగా తీర్చి దిద్దే అవకాశం కలుగుతుందని మనవి చేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో ముగిస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్ష, బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు. గాలా అభివృద్ధి కార్యక్రమాలలో – నీటిపారుదల శాఖ మీద కానీ ఎలక్ట్రిసిటీ బోర్డు మీద కానీ రోడ్స్ మీద కానీ, ఇటువంటి మౌళిక రంగాలకు డబ్బు ఎక్కువ కేటాయిస్తారని భావించాను. ఎందుకంటే దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరగనట్లుగా, ఎప్పుడూ లేని విధంగా ఒకే రోజున రాష్ట్ర మంత్రి వర్గం కూర్పుని, కనీ వినీ ఎరగని రీతిలో రాష్ట్రంలో ఉండే ఏడు కోట్ల జనాభా బీదాబిక్కి, పేదా సాదా అనే తేడా లేకుండా రు. 3000 కోట్ల పన్నులు వేశారు కనుక ఆ పన్నుల ద్వారా వచ్చేడబ్బుని అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తారని నేను భావించాను. కానీ బడ్జెట్ మూసిన తరువాత ఎంతో నిరాశానిస్పృహ కలిగింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు, తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో వెట్‌కార్డ్ గలవారందరికీ తాము ఉండే 5 సంవత్సరాల కాలంలో, తామున్నంత వరకూ కూడా పేదలకు రు. 2 కిలో బియ్యం, 25 కిలోల బొప్పున కార్డు హోల్డర్‌కి ఇస్తామని వాగ్దానం చేశారు. అట్లాగే రైతులకు పాచీ.పి.కి. రు. 50 బొప్పున రోజుకి 18 గంటలు సరఫరా చేస్తామన్నారు. అదే విధంగా తమ ప్రభుత్వం రాగానే అర్ధగంటలోనే ఈ రాష్ట్రంలో గల ప్రజలెవరూ కూడా సారా, బ్యాండీ, విస్కీ, గుడంబా వంటి వాటి జోలికి పోకుండా మద్యనిషేధాన్ని అమలుచేసి,

ఈ రాష్ట్రంలోని ప్రజానీకం యొక్క ఆరోగ్యాన్ని, ఆర్థికస్థితిని మెరుగు చేస్తామని
4·00 వాగ్దానం చేశారు· అధ్యక్షా, మనందరికీ తెలుసు· ప్రజలు ఈ ప్రభుత్వం మీద
సా· ఎంతోనమ్మకం, ఆశలు పెట్టుకున్నారు· ఒకవేళ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే
రెండు రూపాయలకే కిలో బియ్యం యిస్తారు,. యింతకుముందు రు· 3·50 కి
యిచ్చేవారు అని ప్రజలు అనుకున్నారు· అదీ కాకుండా 25 కిలోలు యిస్తారని, హెచ్‌పి
విద్యుత్తు రు· 50 కే యిస్తారని, అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మద్యపాన నిషేధాన్ని
అమలు చేస్తారని, ప్రజానీకాన్ని బాగుచేస్తారనే నమ్మకంతో, రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం
పార్టీకి కనివినీ ఎరుగని మెజారిటీ యిచ్చారు· ఏ ఎన్నికల్లోను, గతంలో ఏ పార్టీకి అంత
మెజారిటీ ప్రజలు యివ్వలేదు· మీత్రపక్షాలతో కలిపి 250 సీట్లతో అధికారం యిస్తే,
ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి? రెండు రూపాయలకు కిలో బియ్యం
అని చెప్పి రు· 3·50 చేశారు· 25 కిలోలు యిస్తున్న దానిని 20 కిలోలు చేశారు· అదే
విధంగా హెచ్‌పి విద్యుత్తు 50 రూపాయలు వున్నదాన్ని 250 రూపాయలకు పెంచి, 10
హెచ్‌పికి రు· 400 చేశారు· ఈనాడు ప్రజలు ఏవయితే ఆశలు పెంచుకున్నారో, నమ్మారో,
వాటిని తెలుగుదేశం ప్రభుత్వం వమ్ము చేయాలేదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని
అడుగుతున్నాను· నేను ముఖ్యమంత్రిగారిని సూటిగా ఒకే ప్రశ్న అడుగుతున్నాను· మరలా
మీరు ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకొని, ఏ సోల్లగన్‌తో వెడతారు? ఏ సోల్లగన్‌తో
ఓటు అడుగుతారు అని ప్రశ్నిస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి· తరువాత మాట్లాడండి· రెండు రూపాయలకే కిలో బియ్యం యిస్తామని
చెప్పిన మీకు, ఏడ్నెనా సోల్లగన్ మిగిలిందా అని సూటిగా అడుగుతున్నాను· హెచ్‌పి విద్యుత్తు
రు· 50 అని చెప్పే అవకాశం వుందా?.

అధ్యక్షా, మద్యపాన నిషేధం విషయం తీసుకోండి· ఇది ప్రజలను మభ్యపెట్టే
విషయం తప్ప, కల్లబొల్లి కార్యక్రమమే తప్ప వాస్తవంగా మద్యపాన నిషేధం అమలు
జరగడం లేదు· ఈ మధ్య మద్యనిషేధ శాఖ మంత్రిగారు మారి క్రొత్త మంత్రిగారు
వచ్చారు· వారు మా పక్క జిల్లా వారే· నాకు బాగా తెలుసు· ఆయనను గుండె మీద
చెయ్యి వేసుకొని చెప్పమనండి· ఈ రాష్ట్రంలో మద్య నిషేధం ఎక్కడయినా అమలు
జరుగుతున్నదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను· బ్యాండీ, విస్కీ ఎక్కడ కావలంటే
అక్కడ దొరుకుతున్నాయి· సారా ఎక్కడ కావాలంటే అక్కడ దొరుకుతుంది· గుడుంబా ప్రతి
గ్రామంలో, ప్రతి తాండాలో ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా ప్రవహిస్తూ వుంది·
మద్యపాన నిషేధాన్ని స్క్రిప్టుగా అమలు చేస్తున్నామనీ, వేల, లక్షల కేసులు పెట్టి
జైలుకు పంపుతున్నామని చెప్పి ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతోంది తప్ప మరేమీ కాదు·
ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే తప్పకుండా మద్య నిషేధం అమలు జరుగుతుంది· కానీ
ప్రభుత్వానికి మద్య నిషేధాన్ని అమలు జరపాలనే చిత్తశుద్ధి లేదు· వారిలో చిత్తశుద్ధి
లోపించింది కాబట్టి ఈ స్కీము నడవకుండా చేయాలనీ, దీన్ని ఫెయిల్ చేస్తానే, అమలు

జరగకుండా చేస్తానే, లాభపడగలం అనే ఉద్దేశంతో కొంతమంది ఎత్తు వేసి ఇది అమలు జరక్కుండా కార్యక్రమాలు తీసుకుంటున్నారు. అమలు చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే తప్పకుండా అమలుచేసేవారు అని మనవి చేస్తున్నాను. మద్యాన్ని తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మంత్రులు లారీలలో తీసుకొని వచ్చి పిచ్చలపిడిగా రాష్ట్రంలో అమ్ముతున్నారు. బ్రాందీ, విస్కీ వారే అమ్మి మద్య నిషేధానికి తూట్లు పొడుస్తున్నారు. మద్య నిషేధం అమలు కాకుండా చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

మీరు మాట్లాడేటప్పుడు ఖండించవచ్చు. నన్ను మాట్లాడనీయండి.

ఛైర్మన్:- స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- మీరే అమ్ముతున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మీ చేతిలోనే అధికార యంత్రాంగం వుంది. కావాలంటే నా మీద ఎంక్వయిరీ వేయండి. బ్రాందీ, విస్కీ అమ్మినట్లు ఋజువయితే రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నానని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఇలాంటి ఎలిగేషన్స్ చేయడం మంచిది కాదు. అవకాశాన్ని వారు మిస్‌యూజ్ చేస్తున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- నేను అందరినీ అనలేదు. కొంతమంది తెలుగుదేశం ఎం.ఎల్.ఏలు అన్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- మరలా రిపీట్ చేయడం మంచిదీ కాదు. జనరలైజ్ చేసి మాట్లాడండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. అన్నెససరీ కాంట్రావర్సీ క్రియేట్ చేసి టైమ్ కిల్ చేయడం మంచిది కాదు.

Sri R. Chandrasekhar Reddy:- If you have got any specific allegation, come prepared. This is not good.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- తెలుగుదేశం ప్రభుత్వం మద్య నిషేధాన్ని నీరు కారుస్తోంది. దాని మీద మాట్లాడే హక్కు నాకు వుంది. అందులో వున్న లోపాలను ఎత్తిచూపి స్ట్రిక్ట్‌గా అమలు కావాలని అడిగే హక్కు వాకు వుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి· భద్రయ్య:– తెలుగుదేశం ఎం·ఎల్·ఏలు, కార్యకర్తలు అనే పదాలను విత్‌డ్రా చేయండి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– మీకు చిత్తశుద్ధి వుంటే మద్య నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయండి· ఏ పార్టీ వారు బ్రాందీ, విస్కీ సీసాలను అక్రమంగా రవాణా చేస్తున్నా వారిని అరెస్టు చేయండి· మీ చేతుల్లో అధికార యంత్రాంగం వుంది· ఎక్సయిజ్ శాఖ వుంది· ఎవరు ఎక్కడినుండి తెచ్చేది, అది ఎక్కడెక్కడికి పోయేది మీకు తెలుసు· అయినప్పటికీ కావాలని ఈ ప్రభుత్వం మద్య నిషేధం అమలు కారాదనే ఆలోచనతో దీనికి తూట్లు పొడివి అమలు కాకుండా చూస్తున్నారు· మద్యపాన నిషేధం వీఫలం అయినట్లయితే దానికి పూర్తి బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం వహించవలసి వుంటుంది· ప్రజలకు యిచ్చిన వాగ్దానం మీరు పూర్తిగా విస్మరించారు· ముఖ్యంగా ప్రజలకు యిచ్చిన మూడు వాగ్దానాలను విస్మరించి, మద్య నిషేధానికి తూట్లు పొడుస్తున్నారు· మీ ద్వారా క్రొత్తగా వచ్చిన మంత్రిగారికి చెబుతున్నాను· ఖచ్చితంగా మద్య నిషేధం అమలుకు నిర్ణయాలు తీసుకోండి· బ్రాందీ, విస్కీ మాత్రమే కాకుండా గ్రామ ప్రాంతాలలో గుడుంబా విచ్చలవిడిగా ప్రవహిస్తు వుంది· దీన్ని కంట్రోలు చేస్తే 50 శాతం మద్యనిషేధాన్ని అమలుచేసినట్లే అనేది నా అభిప్రాయం· బెల్టం, పటిక, నవాసారం మొదల్నైనవి బందు పెట్టే కార్యక్రమం తీసుకుంటే తప్ప ఇది ఆగదనేది తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను·

ఏ దేశం అయినా, ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలు చాలా ముఖ్యమైనవి· ఈ రెండు రంగాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ఆర్థికంగా బాగుపడే అవకాశం వుంది·

(యూరియా కుంభకోణం గురించి చెప్పమనండి అని అధికార పార్టీ సభ్యులు అనసాగారు)

మీ యంపిలను అక్కడ కేంద్రంలో మాట్లాడమనండి· నేను వద్దనడం లేదు· నేను ఒకటే మనవి చేస్తున్నాను· ఎలక్ట్రిసిటీ విషయం తీసుకోండి· ఒక్క రూపాయి కూడా ప్రభుత్వపరంగా విద్యుచ్ఛక్తి శాఖ మీద బడ్జెట్‌లో కేటాయించలేదని చెబుతున్నాను· ఈ రాష్ట్రంలో దాదాపు 16 లక్షల 50 వేల పంప్‌సెట్స్ వుంటే హార్స్ పవర్‌కు రు· 50 వున్న విద్యుత్ ఛార్జీలను రు· 250 చేశారు· వాగ్దానాన్ని అధిగమించారు· ప్రజలు ఆందోళన చేసి ధర్నాలు, బందులు చేసిన తరువాత ఒక్కొక్క వీడత 50 రూపాయల చొప్పున రెండు వీడతలుగా 100 రూపాయలు తగ్గించారు· మొదట రూ· 250 కి పెంచడం ఎందుకు? ప్రజల్లో ఆందోళన నెలకొల్పడం ఎందుకు? ప్రజలను యిబ్బందులపాలు చేయడం ఎందుకు? ప్రభుత్వం చేసింది తప్పు కాదాఅని తమ ద్వారా అడుగుతున్నాను· రాష్ట్రంలో వ్యవసాయ పంప్‌సెట్స్ కాకుండా డొమెస్టిక్ కనెక్షన్స్ కానీయండి, యిండస్ట్రియల్ కనెక్షన్స్ కానీయండి సుమారు 95 లక్షల కనెక్షన్స్ దాకావున్నాయి· ఆ కనెక్షన్స్ మీద సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో రు· 575 నుండి రు· 2075 వరకు వసూలు చేస్తున్నారు· కరెంటీ బిల్లుతోబాటు సెక్యూరిటీ డిపాజిట్స్ కూడా వసూలు చేస్తున్నారు· సుమారు 4 కోట్ల

విద్యుత్ వినియోగ దార్ల మీద భారం మోపుతున్నారు· నిజమా, కాదా అనేది ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను· పేదవాడు ఒక్క బల్బుకు కనెక్షన్ తీసుకోవాలన్నా గతంలో రు· 130 కడుతూ వుంటే ఈనాడు రు· 575 సెక్యూరిటీ డిపాజిట్ కట్టవలసి వస్తోంది· ఇది రూరల్ ఏరియా విషయం·

4·10 సా· అదే విధంగా మండలాలలో, టౌన్స్‌లో ఇంటికి డొమెస్టిక్ కనెక్షన్ కావాలంటే రు· 1075 సెక్యూరిటీ డిపాజిట్ కట్టించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు· అంతకంటే పెద్ద పట్టణాలలో అయితే రు· 2075 సెక్యూరిటీ డిపాజిట్ కట్టాలని నిర్ణయించి ఈ రాష్ట్ర ప్రజానీకం మీద, మధ్యతరగతి, పేద వర్గాల వారి మీద పెను భారం మోపి డొమెస్టిక్ కనెక్షన్స్ తీసుకునే పరిస్థితి లేకుండా చేయడం ఎంతవరకు భావ్యమో ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· బడ్జెటును ఒకసారి చూడండి· ప్రైవేటు సంస్థల ద్వారా వచ్చినట్టువంటి థర్మల్ స్టేషన్స్ ద్వారా వచ్చిన డబ్బు తప్ప ప్రభుత్వపరంగా ఒక్క రూపాయి కూడా ఈరోజు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించలేదు· ఈనాడు రాష్ట్రంలో పాతిక వేల నుండి 30 వేల బావుల విషయంలో హరిజనులకు, గిరిజనులకు కేటాయించిన జీవనధార బావుల విషయంలో పోల్స్ మాత్రమే యివ్వడం జరిగింది· వారు సబ్ స్టేషన్స్ చూట్టూ, ఎ·ఇ·, డి·ఇ·,ల చుట్టూ కండక్టర్ల మ్యావింగ్ గ్యాంట్స్ ఎప్పుడు యిస్తారని తిరగడం జరుగుతోంది· ఎప్పుడు యిస్తారనేది ప్రభుత్వపరంగా చెప్పలేదు· దాదాపు లక్ష కిలోమీటర్లు వైర్ వుంటే ఈ కనెక్షన్స్, ఈ కండక్టర్లు కావాలి· ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకొని వెంటనే యివ్వవలసిన అవసరం వుంది· కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం లక్ష నుండి లక్ష ఏభై వేల బావుల వరకు క్రొత్త కనెక్షన్స్ యిస్తూ రాష్ట్ర రైతాంగానికి, గత 10, 15 సంవత్సరాలుగా దరఖాస్తులు పెట్టుకున్న వారికి విద్యుత్ కనెక్షన్లు యివ్వాలనే ఆలోచనతో బడ్జెట్ కేటాయింపులు చేసేవారు· 1993-94 బడ్జెట్‌లో హరిజనుల, గిరిజనుల బావులకు 50 వేల బావులకు కనెక్షన్ యివ్వడం జరిగింది· ఈ బడ్జెట్‌లో కనీసం ఒక్క న్యూ కనెక్షన్ యివ్వడానికి కూడా కేటాయింపు చేయలేదంటే రాష్ట్రాభివృద్ధి పట్ల వారికి ఎంత చిత్తశుద్ధి, వుందనేది అర్థం అవుతుంది· ఒక క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్ కొనడానికి కానివ్వండి, 33 కెవి సబ్ స్టేషన్ కట్టడానికి కానివ్వండి బడ్జెట్‌లో డబ్బు లేదు· ప్రతి సంవత్సరం ఎం·ఎల్·ఏస్ కోటా క్రింద రెండు హ్యామ్లెట్స్ ఎలక్ట్రిఫికేషన్ చేయడానికి అవకాశం వుండేది· యం·యల్·ఏల కోటా కూడా రద్దు చేసి నయాపైసాకూడా బడ్జెట్‌లో యివ్వకుండా, రాష్ట్రం తిరోగమనంలో పయనించే విధంగా ఈ ప్రభుత్వం చర్య తీసుకొని, ఎంతో అభివృద్ధి చేయబోతున్నాము అని మీ ప్రభుత్వం గొప్పలు చెప్పడం సమంజసమా అని తమ ద్వారా అడుగుతున్నాను· ఆశోక్ గజపతిరాజు గారిని ఒక్క విషయం అడుగుతున్నాను· రు· 3000 కోట్లకు పైగా పన్నులు వేస్తే చాలా పెద్ద బడ్జెట్ వుంటుందని అనుకున్నాను· వారు వేసిన పన్నుల కంటే తక్కువగా రు· 2,989 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు 2989 కోట్ల రూపాయల బడ్జెటు వుంటే, కేంద్ర ప్రభుత్వం నుండి కానివ్వండి ఇతరుల నుండి కానివ్వండి తీసుకున్న అప్పులు 96 మార్చి వరకు రు· 2,900 కోట్ల వరకు వున్నట్లు చెప్పారు· మేము పన్నులు వేశారు గనుక అప్పులు తీసుకోరని అనుకున్నాను· ఎంత బడ్జెటు

వుందో అంత అప్పు తీసుకొని, మేము ఎంతో అభివృద్ధి చేయబోతున్నామని చెబుతున్నారు. బడ్జెటులో రు. 287 కోట్ల లోటు చూపించారు. రు. 3000 కోట్ల పెన పన్ను వేసిందే గాక రు. 287 కోట్లు లోటు చూపించారు. ఈ మధ్య కాలంలో ముఖ్య మంత్రిగారు తగ్గించినవి రు. 200 కోట్ల వరకు వుండవచ్చు. వెరసి దాదాపు 500 కోట్లు ఏ విధంగా భర్తీ చేస్తారు. గత సంవత్సరం బడ్జెటు పెడుతూ రు. 3,159 కోట్లతో యింత పెద్ద బడ్జెటు ఎప్పుడూ ఎవరూ పెట్టలేదని చెప్పారు. ఒకే సారి చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి రు. 1000 కోట్లు పెంచామని చెప్పి ఆఖరికి రు. 2,700 కోట్లకు కుదించారు. రు. 500 కోట్లో, రు. 600 కోట్లో తగ్గించారు. ఈ సంవత్సరం కూడా ఆర్థికమంత్రిగారు వచ్చే మార్చి నాటికి రు. 400 కోట్ల దాకా తగించడం లేదా పన్నులు పెంచడం, లేదా క్రొత్త పన్నులు వేయడం చేస్తారని అనుకుంటున్నాను. ఆర్థిక మంత్రిగారు తప్పక జవాబు చెప్పవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ మాత్రమే కాదు, చాలా విషయాల్లో వీరు వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చాలా తెలివైన వారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రతి జిల్లా తిరిగారు. ఉదాహరణకు మా వరంగల్ జిల్లా వచ్చారు. 251 వాగ్దానాలు చేశారు. నా దగ్గర ఛార్టు వుంది. దానికి అందాజుగా రు. 150 కోట్లు ఖర్చవుతుంది. కనీసం 5, 6 వాగ్దానాలు కూడా యింతవరకు నెరవేరలేదు. రు. 150 కోట్లకుగాను కనీసం కోటి రూపాయలు కూడా కేటాయించలేదు. దీన్నిబట్టి నాకు ఒక విషయం అర్థం అవుతోంది. ఈ లెక్కన చూస్తే 23 జిల్లాలు తిరిగినప్పుడు కనీసం 3 వేల కోట్ల వాగ్దానాలు యిచ్చివుంటారు. వాటి సంగతి ఏమిటి? ముఖ్యమంత్రిగారు ప్రజా ప్రతినిధుల సమావేశాలు, మండలవారీ సమావేశాలు, జిల్లా ప్రజా పరిషత్ వారీ సమావేశాలు ఏర్పాటు చేసి యిచ్చిన వాగ్దానాలు యివి. కలెక్టర్ల దగ్గర, సెక్రటేరియట్ వద్ద రికార్డు వుంది. వీటి గురించి ముఖ్యమంత్రి బడ్జెటులో ఒక్క మాట చెప్పలేదు.

ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా వచ్చినప్పుడు మహాబూబాద్ లో ఒక బహిరంగ సభ జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రధమంగా వచ్చినందున చాలామంది వచ్చారు. అక్కడ శ్రీరాంసాగర్ ఉపకాల్వ కిందా – వెన్నవరం కాల్వ – లక్షా ఏభైవేల ఎకరాల భూమి సాగు అవుతుంది. ముఖ్యమంత్రిగారు వచ్చే బడ్జెటులో రు. 50 కోట్లు కేటాయించి వెన్నవరం కాల్వను పూర్తి చేస్తాను అని సభాముఖంగా హామీ యిచ్చారు. గౌరవ జిల్లా మంత్రిగారు కూడా స్టేజ్ మీదనే వున్నారు. కానీ బడ్జెటులో కనీసం రెండు పదుల కోట్ల రూపాయలు కూడా కేటాయించలేదు. ముఖ్యమంత్రిగారు వెళ్లిన ప్రతిచోటా వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని, ఈనాడు యిచ్చిన వాగ్దానాలను మరచిపోయి ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సబబు అని మీ ద్వారా అడుగుతున్నాను.

అధ్యక్షా, నీటిపారుదల విషయంలో ఎప్పుడూ తెలంగాణాకు అన్యాయమే జరుగుతోంది. ఈ సంవత్సరం యన్ఆర్ఈపి కి రు. 43 కోట్లు కేటాయిస్తామని

అన్నారు. అందులో ఎక్కడా అదనంగా కనీసం వంద ఎకరాలు సాగులోకి వస్తుందని అనలేదు. రు: 40 కోట్లు నిర్వహణ కర్చు క్రింద పోగా రు. 3 కోట్లతో ఎంతవరకు అభివృద్ధి జరుగుతుందనేది ఆలోచించండి. 1994-95లో కూడా రు. 175 కోట్లు యిస్తున్నామని చెప్పారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కేటాయిస్తామని చెప్పిన డబ్బు అదీ. ఖర్చు విషయానికి వచ్చినప్పుడు రు. 20 కోట్లు కూడా ఖర్చు చయలేదు. మా డీల్లా మంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఈ విషయం చెప్పారు. వెన్నవరం కాల్వకు 1994-95 బడ్జెటులో రు. 10 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కనీసం పది రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు. అధ్యక్ష, ఈ విధంగా తెలంగాణా ప్రాంతానికి ఎప్పుడూ అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం ప్రాంతీయ అసమానతలను తొలగించి, తెలంగాణా ప్రాంతానికి, ముఖ్యంగా యస్.ఆర్.యస్. పి. రెండవ దశకు వెంటనే నిధులను యిచ్చి పనులను చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అధ్యక్ష,

4.20 సా.

ఇంకొక విషయం చెబుతాను. బడ్జెట్లోనూ చెప్పలేదు, ఏ సభ్యుడు ప్రస్తావించలేదు మన రాష్ట్రంలో దాదాపు 200 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. నేను అనుకొంటాను-ఇందులో 100 స్కీమ్స్ పైగా మూతపడి ఉన్నాయి. దాని వల్ల 50 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రాకుండా పోయింది. ఈ స్కీమ్స్లో చాల వరకు ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు చెందినవే ఎక్కువుగా ఉన్నాయి. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మంచి పథకం పెట్టింది. అది ఏమిటంటే, మీకు (రైతులకు) భాగస్వామ్యం కల్పిస్తున్నామని చెప్పడం మొదలుపెట్టింది. ఏ తండ్రి అయినా కొడుకులు వేరుపడితే, ఉన్న భూములిన్ని అన్నదమ్ములు పంచుతారు. కానీ ఈ ప్రభుత్వం ఒకటే చెపుతున్నది మా దగ్గర ఒక్క రూపాయి కూడ లేదు, మీకు స్కీమ్ వ్యాండోవర్ చేస్తున్నాం, మీ పాట్లు మీరు పడండి, మోటారు కాలిపోయినా మీరే బాగుచేసుకోవాలి, స్టార్టర్ కాలిపోయినా మీరే బాగు చేసుకోవాలి, ఎలక్ట్రిసిటీ ఛార్జీలు మీరే కట్టుకోవాలి అని ఒకేసారి వారి నెత్తి మీద భారం వేయడం వల్ల, రైతులు వాటిని మరమ్మతులు చేయించుకోలేకపోవడం వల్ల దాదాపు 100 స్కీమ్స్ మూతపడిపోయి ఉన్నాయి. ఈ విషయం గురించి బడ్జెట్లో ఒక్క ముక్క కూడ చెప్పలేదు.

అధ్యక్ష, ఇకపోతే ప్రజల వద్దకు పాలన. ఈ కార్యక్రమం చెప్పుకోవడానికి మంచి పథకమే గాని ఆచరణలో ఏమీ జరగడం లేదు. 460 కోట్ల రూ.ల ఖర్చు కాగల సుమారు 60 వేల పనులు ఈ కార్యక్రమం క్రింద చేపట్టడం జరిగిందని చెప్పారు. అది అంతా బూటకం, అబద్ధమని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. ఈ 460 కోట్ల రూపాయల్లో జె.ఆర్.వై. ఫండ్స్ క్రింద గ్రామ పంచాయితీలకు ఇచ్చిన నిధులే కాని, ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడ కేటాయించలేదు. ఏదైనా కార్యక్రమం చేయాలని చెప్పి, ఎం.ఎల్.ఏలు గాని, ప్రజాప్రతినిధులు గాని వెళ్ళి అధికారులను అడిగితే, పి.వి.పి. క్రింద చేస్తామని చెపుతున్నారు. ఈ పి.వి.పి. కార్యక్రమం క్రింద డీల్లాకు కనీసం ఒక కోటి రూపాయలు అయినా కేటాయించలేదని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

ఇక శ్రమదానం సంగతి అందరికీ తలిసిందే· ఖాస్తవానికి కనీసం 50 శాతం పనులు అయినా పూర్తి చేసే పరిస్థితి లేదు· 50 శాతం డబ్బులు కట్టిన దగ్గర జిల్లాకు ఒకటి, రెండు పనులు జరిగాయమమో గాని, వాస్తవానికి ఏ మాత్రం పనులు పూర్తి కావడం లేదు·

ఇక రోడ్ల విషయానికి వస్తే అధ్యక్షా, కమ్యూనికేషన్స్ వ్యవస్థ బాగుపడితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది· రోడ్లు బాగుంటునే ప్రజల్లో చైతన్యం వస్తుంది, అభివృద్ధి జరుగుతుంది· మన రాష్ట్రంలో ఆర్ అండ్ బి శాఖ ఉంది· దాని ఆధీనంలో 46 వేల కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి· ప్రతి సంవత్సరం ఎస్·ఎస్·ఆర్ రేట్లు పెరిగిపోతున్నాయి· ప్రతి సంవత్సరం ధరలు పెరిగిపోతున్నాయి· కాని అధ్యక్షా, చాలీ చాలని డబ్బులు ఇచ్చి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామనే ఈ ప్రభుత్వ వాదనలో వాస్తవం లేదని మీకు మనవి చేస్తున్నాను·అధ్యక్షా, 46 వేల కి·మీటర్ల రోడ్డులో ఆరు, ఏడు వేల కిలోమీటర్ల రోడ్లు జిల్లా పరిషత్ నుండి ఆర్· అండ్ బి తీసుకొన్న రోడ్లు ఉన్నాయి· వాటిని తీసుకోవడం అయితే జరిగింది కాని, దాని మీద ఇంతవరకు ఒక్క రూపాయి కూడ కేటాయించలేదు· మిగతా ఆర్ అండ్ బి రోడ్లతోబాటు ఈ ఆరు, ఏడు వేల కిలోమీటర్ల రోడ్లను, ఎక్కడయినా ఉండనీయండి, వాటి అభివృద్ధి కోసం డబ్బులు కేటాయించవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను·

జిల్లా పరిషత్ రోడ్ల విషయానికి వస్తే అధ్యక్షా, జిల్లా పరిషత్‌లో డబ్బులు లేవు· మండలాల్లో డబ్బులు లేవు· వారి సిబ్బంది జీతభత్యాలకే డబ్బులు సరిపోవడం లేదు· ఇక రోడ్ల అభివృద్ధి కోసం ఖర్చు చేసే పరిస్థితిలో లేరు· ఇక మిగిలింది ఇ·ఎ·ఎస్· అది కూడ అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఉపాధి కల్పించేదిగా ఉంది···

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎస్·టి· వర్గాల నుండి నేను ఒకడినే మాట్లాడుతున్నాను· చెప్పనీయండి· ఈ స్కీమ్ క్రింద నిధులు అధికార పక్ష కార్యకర్తలకు తప్ప ఇతరులకు మంజూరు కావడం లేదు· ఇతర పార్టీల ఎం·ఎల్·ఏ·లు ఏమి చెప్పినా ఒక పని కూడ మంజూరు చేయడం లేదు· మా జిల్లాలో నా నియోజకవర్గంలో ఇ·ఎ·ఎస్· ఉంది· దీని క్రింద··

శ్రీ సి· కృష్ణయాదవ్:– సార్ మాకు కూడ అవకాశం ఇవ్వాలి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– పి·వి· నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన ఈ పథకం క్రింద వచ్చే డబ్బుని · కనీసం కాంగ్రెస్ ఎం·ఎల్·ఏ·లకు 50 శాతం అయినా ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి వీలు చిక్కడం లేదంటే, కలెక్టర్ల మీద అధికార పార్టీ యొక్క ఒత్తిడి ఎంత పెరిగిందో అర్థం అవుతున్నది· మేము కూడ శాసనసభ్యులమే·

మేము కూడ ప్రజల చేత ఎన్నుకోబడిన వాళ్ళమే· కాబట్టి ఎక్కడ ఏ పని అవసరం ఉందో, ఎక్కడ ఏ రోడ్డు వేయాలో, ఎక్కడ పర్కులేషన్ ట్యాంక్ అవసరం ఉందో తెలుసుకొని, అక్కడ వాటిని నిర్మించేందుకు కావలసిన డబ్బు కేటాయించే విధంగా కలెక్టర్లకు నిష్పక్షపాతమైన ఆర్డర్సు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

ఎందుకంటే, పంచాయితీరాజ్ శాఖామంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ ఎం·ఎల్·ఏ·ల లిస్ట్ పెట్టుకొని గతంలో కొన్ని పనులు శాంక్షన్ చేశారు· వరంగల్ జిల్లాలో 55 లక్షల రూ·లు ఇస్తే, అపోజిషన్ ఎం·ఎల్·ఏ·లు ఉన్న దగ్గర కేవలం 10 లక్షల రూ· ల కంటె ఎక్కువ ఇవ్వలేదు· ఇది మంచి పద్ధతి కాదు· ఈ విషయాన్ని దయచేసి ప్రభుత్వం గమనించవలసిందిగా కోరుతున్నాను· ఇక రెవెన్యూ విషయానికి వస్తే, వరంగల్ జిల్లాలో ఇంతవరకు 50 శాతం అయినా పట్టా పుస్తకాలు ఇవ్వలేదు· ఇది చాల అన్యాయం, శోచనీయం· ఇప్పటికైనా సరే ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది·

ఛైర్మన్:– రెడ్యానాయక్‌గారు చాలా సేపు అయిందండీ· కూర్చోండి· బండారు సత్యనారాయణమూర్తిగారు మాట్లాడండి·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి (పరవాడ):– అధ్యక్ష, 1996వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం····

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– సార్, అసెంబ్లీ స్టార్ట్ అయిన తరువాత ఈ రోజే నేను మాట్లాడుతున్నాను, నన్ను కంప్లీట్ చేయనీయండి···

శ్రీ పెచ్· అప్పయ్యదొర:– సార్ మా సంగతి ఏమిటి, మేము ఎనమండుగురం ఉన్నాం· మాకు అవకాశం ఇవ్వండి· మేము మాట్లాడే అవకాశమే లేదా ఈ సభలో·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్ష, స్పెషల్ టీచర్స్ ద్వారా నడుస్తున్న స్కూల్స్‌లో 150 వరకు మూతపడివోయి ఉన్నాయి· వాటికి నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది· అధ్యక్ష, ఇంకొక విషయం – 30, 40 ఏళ్ళ క్రితం కట్టిన జిల్లా పరిషత్ వి స్కూల్స్ బిల్డింగ్స్ పూర్తిగా కూలిపోతున్నాయి·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్ష···

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్ష, ఇక టెంబల్ విషయం ఒకటి మీకు చెపుతాను···

శ్రీ హెచ్· అప్పయ్యదొర:- అధ్యక్ష, మాకు ఏ టైమ్‌కు ఇస్తారో చెపితే, మేము ఆ టైమ్‌కే వస్తాం·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- అధ్యక్ష··· ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ కూడ తెరవలేదు· దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- అధ్యక్ష, 1996వ సంవత్సరపు బడ్జెట్ గురించి మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను··· అధ్యక్ష···

శ్రీ డి·ఎస్· డెడ్యానాయక్:- తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత····

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- సార్ హౌస్ ఆర్డరులో లేదు·

ఛైర్మన్:-రెడ్యానాయక్‌గారు ఐ హావ్ గివెన్ సఫిసెంట్ టైమ్··· ప్లీజ్ కూర్చోండి·

4·30 సా· శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- అధ్యక్ష, బడ్జెటు గురించి నాకు మాట్లాడే అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు· చంద్రబాబునాయుడుగారు ఎంతో ప్రశంసనీయమైన···

(శ్రీ హెచ్· అప్పయ్యదొర, శ్రీ పి· ఇంద్రారెడ్డి లేచి మాట్లాడటానికి ప్రయత్నించారు·)

(అంతరాయం)

శ్రీ హెచ్· అప్పయ్యదొర:- మమ్మల్ని పట్టించుకోరా? మాకు కూడా అవకాశం యివ్వండి·

ఛైర్మన్:- స్పీకరుగారు నాకు యిచ్చిన పేర్ల ప్రకారం పిలుస్తున్నాను· లిస్టు ప్రకారం వున్న వాళ్లందరికీ యిస్తాను·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:- మీకు *** చెప్పండి·

ఛైర్మన్:- స్పీకరుగారు డెసిషన్ తీసుకుని మీకు సెపరేట్‌గా ఏమీ యివ్వలేదు కదా?

** Expunged as ordered by the Chair.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా, తమరు నిర్ణయం తీసుకుని చెప్పండి. గౌరవ సభ్యులు ఇంద్రారెడ్డిగారు స్పీకరు గారి పైన ఆరోపణలు చేసినవి వారంతట వారు విత్‌డ్రా చేసుకుంటే సరిపోతుంది. లేకపోతే, విజ్ఞత తో చేసుకోకపోతే తమరు ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– స్పీకరును *** అన్నారండి.

ఛైర్మన్:– ఎక్స్‌పంజ్ చేస్తున్నానండి. మీరు (శ్రీ పి. ఇంద్రారెడ్డిని ఉద్దేశించి) సీనియర్ మెంబర్. స్పీకరును అనకూడదని తెలియదా? మీరు విత్‌డ్రా చేసుకుంటే చేసుకోండి. లేకపోతే నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

శ్రీ పెచ్. అప్పయ్యదొర:– మాకు అవకాశం యిస్తారా యివ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి. మీరు కూర్చుంటేనే కదా నేను చెప్పేది. ఇంద్రారెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, తమరు నాకు 1996-97 బడ్జెటుపైన ప్రసంగించడానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. ఈరోజు పరిపాలనాదక్షుడు, నీతివంతమైన పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారావందబాబునాయుడుగారు రాష్ట్రానికి అందిస్తున్న బడ్జెటును సంపూర్ణంగా సమర్థిస్తూ, మనవి చేసేది, ఈ రోజు ఉదయం చాలామంది బడ్జెటు పైన మాట్లాడుతూ, ముఖ్యంగా కాంగ్రెసు ప్రతిపక్షనాయకుడు శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ విమర్శించారు. నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. గాదె వెంకటరెడ్డిగారు, బాపిరాజుగారు, జనార్దన్‌రెడ్డిగారు రైతాంగం పైన ప్రేమ, మక్కువ ఉన్నట్లు మాట్లాడేరు. అలా అయితే కీర్తిశేషులు ఎన్. టి. రామారావుగారు కరెంటు ఛార్జీ రూ. 50 చేసిన రేటును రూ. 200 పెంచినపుడు ఆనాడు చెన్నారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, విజయభాస్కరరెడ్డి క్యాబినెట్‌లో వున్న ఈ నాయకులు రాజీనామా చేసి వుంటే, ఈనాడు యిలా రైతుల పట్ల మక్కువ మాపుతున్నారని షర్మించివుండేవాళ్ళం. రైతాంగానికి మీరు ఎమి చేశారని అడుగుతున్నారేవేళ. మేము కూడా రెండు రూపాయలకే కిలో బియ్యం యిస్తామని విజయభాస్కరరెడ్డిగారన్నారు. చెన్నారెడ్డిగారు రెండు రూపాయల బియ్యం పథకాన్ని రద్దు చేస్తామని తిరుపతిలో అన్నారు. జనార్ధన్‌రెడ్డిగారు వచ్చేక రూ. 3.50 చేశారు. ఈ జనార్ధన్‌రెడ్డిగారు ఆనాడు క్యాబినేట్‌లో వున్నారు. పేదప్రజల పైన మక్కువ ఉన్నట్లయితే ప్రజా వ్యతిరేక విధానాలు చేసేవారు కాదు. ఈవేళ రైతాంగం పట్ల, పేదప్రజల పట్ల మక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. రెండేళ్ళలో ఏమి చేశారంటున్నారు.

***Expunged as ordered by the Chair.

ఎన్·టి· రామారావుగారు, తర్వాత చంద్రబాబునాయుడుగారు వచ్చేక కిలో బియ్యాన్ని రెండు రూపాయలకు మొన్న ఆగస్టు వరకూ యిచ్చాం· రూ· 50 కి కరెంటు యిచ్చాం· పేద బడుగు వర్గాలకు ఏమి చేశారంటున్నారు· లెక్కలు చూసుకోండి· హౌసింగు తీసుకోండి· ఎన్·టి· రామారావుగారు సుమారు 11 లక్షల యిళ్లు కడితే, నా నియోజకవర్గంలో చంద్రబాబునాయుడుగారు ఒక్క సంవత్సరంలో 1470 యిళ్లు కట్టారు· అది అభివృద్ధి కాదా? ఈ సంవత్సరం బడ్జెటులో 7 లక్షల యిళ్లు ముఖ్యమంత్రిగారు బడ్జెటులో పెట్టారు· ఇది పేద ప్రజానీకానికి యిచ్చినవి కావా? ఈ సంక్షేమ కార్యక్రమాలను బట్టి చూస్తే యిది పేదల ప్రభుత్వం కాదా? ప్రజానీకానికి యిచ్చేది ఎవరి స్వార్థం కోసమూ కాదు· నీతివంతమైన ప్రభుత్వం కోసం· మేము రెండేళ్లు పరిపాలన చేశాం· లంచం తీసుకుని ఒక్క జీ·ఓ· ఏడ్నైనా యిచ్చామంటారా? రెండేళ్లలో అవినీతికి సంబంధించి ఒక్క అవకాశం కూడా చంద్రబాబునాయుడుగారు కలుగజేయలేదు· నేను 5 ఏళ్లు ప్రతిపక్షంలో వున్నాను· ఆ 5 ఏళ్లలో అధికార పక్షం అవినీతిమయం అయిపోయింది· కాంగ్రెస్ ముఖ్యమంత్రులపైన ఎన్నో అవినీతి ఆరోపణలు 4·40 వస్తే శాసనసభలో కానీ, పత్రికలలో కానీ వచ్చినప్పుడు, అనేక జీ·వోలు అవినీతిగా సా· మీరు వీడుదల చేసినప్పుడు రాష్ట్రం మొత్తం గగ్గోలు పెడితే మీరు సిగ్గుపడి ఆ జీ·వోలు ఉపసంహరించుకొని ఈరోజు ప్రతిపక్షంలో వుండి మాట్లాడుతున్నారు· వారి పాలనలో ఏనాడు పేదల పైన ప్రేమ చూపించలేదు· అనాడు వెబుతుండేవారు· కేంద్రంలో పి·వి· నరసింహారావుగారు చాలా చక్కగా పరిపాలిస్తున్నారు అని చెబితే చేస్తున్నారని అనుకొనేవారం· ఈనాడు చూస్తుంటే ప్రపంచదేశాలలోనే ఐదేండ్లపాటు కాంగ్రెస్‌పార్టీ చేసిన అవినీతి భారతదేశంలో ఎప్పుడూ మాడలేదు, గిన్నిస్‌బుక్‌లో ఎక్కబోయే పరిస్థితి కనిపిస్తోంది· ఇంకా దురదృష్టం ఏమిటంటే రైతాంగానికి సబ్సిడీ తీసివేశారు· కాంగ్రెస్ సోదరులు రైతాంగం గురించి కృషి చేయలేదు· రామారావుగారి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వెన్నారెడ్డిగారి కుటుంబం గౌతిగూడా బస్‌డిపోలో కూర్చున్నారు· జనార్థన్‌రెడ్డిగారు నెల్లూరులో కూర్చున్నారు· వెంకటరెడ్డిగారు ప్రకాశం జిల్లాలో కూర్చున్నారు· ఐదేండ్లపాటు కిలోమీటరుకు 26 పైసలు పెంచారు· ఇప్పుడు కేంద్రం పెట్రోలుధర పెంచినందుకు ముఖ్యమంత్రిగారు కిలోమీటరుకు ఒక్కపైసా పెంచితే ఆందోళన చేస్తున్నారు· ధరలు పెంచారని ఆందోళన చేసే హక్కు తమకు ఎక్కడిదని తమద్వారా వారిని అడుగుతున్నాను· ఎ·పి·ఎస్·ఇ·బీకి ఒక కిలోమీటరు వైరు కొనడానికి కూడా డబ్బులు లేవు దిగజారిపోయింది అని అన్నారు· ఎవరి వలన దిగజారిపోయింది? ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకొని ఆ సంస్థ అభివృద్ధికి మా నాయకుడు కృషిచేస్తున్నారు· కరంటు సక్రమంగా ఇవ్వక పంటలు దెబ్బతింటే రైతాంగం అంతా వచ్చి మీ సబ్ స్టేషన్లు మూసివేయగా, ఈనాడు మా ముఖ్యమంత్రి వచ్చిన సంవత్సర కాలంలో రైతులకు మేమే ఇచ్చిన విధంగా సక్రమంగా కరంటు ఇచ్చి పంటలు పండించి రైతాంగానికి మేలు చేసిన ఘనకీర్తి మా చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది· ఐదేండ్లపాటు మీరు కేంద్ర రాష్ట్రాలలో అధికారంలో వున్నారు· ప్రధానమంత్రి అందుబాటిగా వుండి కూడా ఐదేండ్లు

కాలంలో ఒక్క మెగావాట్ కరంటు అయినా రాష్ట్రానికి ఇప్పించారా? అని అడుగుతున్నాను. పి.వి.గారు విశాఖపట్నంలో హిందుజా థర్మల్ పవర్ స్టేషన్‌కు సంకుస్థాపన చేశారు. ఎలక్షన్ల ముందు ఆదరాబాదరా వచ్చి శంకుస్థాపన చేశారు గానీ భారతదేశ ప్రధానిగా వున్న పి.వి. గారు దానికి కొంటర్ గ్యారంటీ ఇచ్చారా? దానికి ఏ క్లియరెన్స్ కూడా లేదు. మరి ఏవిధంగా దానికి శంకుస్థాపన చేశారు? ఈరోజు మన ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్లి....

శ్రీ గాదె వెంకట రెడ్డి (ఫర్టూచరు):- అధ్యక్షా, మనకు ఒక సంప్రదాయం ఉంది. ఈ శాసనసభలో లేనివ్యక్తుల గురించి వ్యక్తిగతంగా ఆరోపణ చేయడం మంచి సంప్రదాయం కాదు.

(అంతరాయం)

ముందుననున్న మాట్లాడనివ్వండి. కూర్చోండి. ఇది మంచి సంప్రదాయం కాదు. ప్రధానమంత్రి గురించి, వారి కుమారుని గురించి నిర్ధారణ జరిగేంతవరకు స్కాంలకు వారే బాధ్యులు అని చెప్పడం ధర్మం కాదు. ఇది సంప్రదాయం కాదు. కాబట్టి నేర్చుకోవాలని మనవి చేస్తున్నాను. తొందరపడి అసెంబ్లీలో సత్యదూరమయిన మాటలు మాట్లాడడం చాలా తప్పు, ఇది మర్యాద కాదు. వారు మాజీ ముఖ్యమంత్రుల గురించి, జనార్ధన్‌రెడ్డి గురించి, వెంకట రెడ్డిగారి గురించి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. నేను ఎప్పుడూ రియాక్ట్ కాలేదు. నీవు కుర్రవాడవు, చంద్రబాబు గురించి ఇప్పుడు చెబుతున్నావు. యన్.టి. రామారావుగారి గురించి అపుడు మాట్లాడావు. ఆ మాట ఒకసారి జ్ఞాపకం చేసుకో.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక ముఖ్య విషయం. తుంగభద్ర కెనాల్ ఎమర్జెన్సీ గేట్లు ఎత్తివేసినందున కర్నూలు జిల్లాలో కొన్ని గ్రామాలు మునిగిపోయి, ప్రాణనష్టం కూడా జరిగింది. దీనిపై ఇరిగేషన్ మంత్రిగారు వివరణ ఇస్తే, లేక దీనిపై సమాచారాన్ని తెప్పిస్తే...

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- ఆరోజు రాష్ట్రానికి ఎన్ని మెగావాట్లు అధికంగా ఇవ్వగలిగారని అడుగుతున్నాను. మన రాష్ట్రానికి చెందిన ప్రధానమంత్రిగారు...

డాక్టర్ కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, సమాచారం ఇవ్వడం కాదు. చర్యలు తీసుకొంటున్నాము. తుంగభద్రకు అధికమయిన వరదనీరు రావడం వలన దానిని గాజులదిన్నె మీడియం ప్రాజెక్టుకు వదలడం జరిగింది. దీనివలన కొన్ని గ్రామాలు జలమయం అయినాయి. 4 వేల మంది జనాభాను అక్కడినుండి తరలిస్తున్నాము. ఇప్పుడు శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డిగారు కర్నూలు జిల్లాకు తరలి వెళుతున్నారు. అన్ని చర్యలు తీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి· సత్యనారాయణ మూర్తి:– హిందుజాకు శంకుస్థాపన చేసినప్పుడు దానికి కావలసిన అనుమతులు ఇచ్చి, ఆ తరువాత శంకుస్థాపన చేయవలసి ఉంది· కౌంటర్ గ్యారంటీ లేదు· కోల్ లింకేజ్ క్లియరెన్స్ లేదు· వొల్యూషన్ క్లియరెన్స్ లేదు· ఏమీ లేకుండా సాక్షాత్తు ప్రధానమంత్రిగారు శంకుస్థాపన చేయడం ఎంతవరకు సబబు? పోనీ ఒక మంత్రి, లేక శాసనసభ్యుడు కాదు·

మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అధికారులతో కలిపి ఢిల్లీ వెళ్లి హిందుజా ప్రాజెక్టును ముందుకు తీసుకురావడం జరిగింది· ఆరోజు రాష్ట్రప్రభుత్వం 1000 ఎం·పి· తయారుచేసుకొంటాము అనుమతి ఇవ్వమనీ అడిగితే ఇవ్వలేదు· మొన్న నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రి ఈ పెండింగ్ ప్రాజెక్టుకు మా పార్లమెంటు సభ్యుడు, కేంద్రమంత్రి అయిన వేణు గోపాలాచారి సమక్షంలో జపాన్ వారి సహాయంతో 1000 ఎం·పి· ధర్మల్ స్టేషన్‌కు అనుమతి తెచ్చారు· త్వరలో దానికి శంకుస్థాపన చేయబోతున్నాము· మీ కాలంలో శంకుస్థాపన చేసిన ధర్మల్ ప్రాజెక్టు మీ కాంగ్రెస్ కేంద్రంలో వుండగానే పశ్చిమ బెంగాల్‌కు ఇవ్వడం జరిగింది· ఈ మూడు మాసాల నేషనల్‌ఫ్రంట్ గవర్నమెంట్‌లో అనేక పెండింగ్ ప్రాజెక్టులను క్లియర్ చేసుకోవడం జరిగింది· ఈ విధంగా ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు, వారి కాలంలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా కేవలం అవినీతి ఆరోపణలతోనే కాలం గడిపిన కాంగ్రెస్ పార్టీకి విమర్శించే అధికారం లేదని తెలియజేస్తున్నాను· ఈరోజు కాంగ్రెస్‌వారు ప్రజల వద్దకు పాలనను విమర్శిస్తున్నారు· వారి నియోజకవర్గాలకు వెళ్లి ప్రజల వద్దకు పాలన ఒక ఫార్సు అని చెప్పమనండి· చాలామంది మంత్రులు కాంగ్రెస్ మిత్రుల నియోజకవర్గాలలో కూడా ఈ కార్యక్రమం చేశారు· వీరు అక్కడ మాట్లాడలేరు· ఎందుకుంటే ప్రజలంటే భయం· ఇక్కడకు వచ్చి మాట్లాడడం కాదు· స్వాతంత్ర్య వచ్చిన తరువాత అంకిత భావంతో పనిచేసిన ప్రభుత్వం ఒక్క చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వమే అని చెబుతున్నాను· అనేక సమస్యలు పరిష్కారం చేసి, గ్రామాలలో 1500 కోట్ల రూపాయల వీలువగల కార్యక్రమాలు చేస్తుంటే కాంగ్రెస్ మిత్రులు ఎక్కడ జరుగుతోంది అని అడుగుతున్నారు· మరి వారికి వోట్లు వేయించుకొన్న తరువాత 5 ఏండ్లపాటు ప్రజల వద్దకు వెళ్లే అలవాటు లేదు· ఆ అనవాయితీ లేదు కాబట్టి ప్రజల వద్దకు పాలన వారికి ఒక తప్పుగానే కనిపిస్తుంది·

4·50 సా· ఇంతాక మిత్రులు మాట్లాడుతూ సుమారు రు· 200 కోట్లు అప్పులకే కడుతున్నారని అన్నారు· 1989వ సంవత్సరంలో కే।।శే।। ఎన్·టి·రామారావుగారి ప్రభుత్వం వెళ్లిపోయే నాటికి ఎన్ని అప్పులున్నాయి, 1994లో తిరిగి వారు పదవిలోకి వచ్చేసరికి ఎన్ని అప్పులున్నాయి? రు· 8,000 కోట్ల అప్పులను రు· 9,000 కోట్లకు ఎవరు తీసుకెళ్లారు? వాటినన్నిటికీ తిరిగి చెల్లిస్తూ, తిరిగి కొత్త ప్రాజక్టులకు అనుమతిని తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారికే

దక్కుతుంది. ఈ రకంగా ఇంతకుముందు ప్రభుత్వంలో వారు కలిగించిన అనేక ఇబ్బందులను అధిగమిస్తూ స్వచ్ఛమైన, నీతివంతమైన పరిపాలనను సమర్థవంతంగా మన ముఖ్యమంత్రిగారు మన ఆంధ్ర రాష్ట్రానికి అందిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెసు మిత్రులు ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతునిచ్చి తెలుగుదేశం ప్రభుత్వంముందుకు వెళ్ళడానికి సహకరించవలసిందిగా కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు నా ధన్యవాదాలను తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చింతలపూడి): - జనాబ్ స్పీకర్ సాహెబ్ ఫైనాన్స్ మినిస్టర్ సాహెబ్ నే జో బడ్జెట్ పేశ్ కియా హై ఉస్కే తాల్లుక్ సే మైం కుఛ్ కహ్నా చాహ్తా హూం కి యే గవర్నమెంట్ నే ఎలక్షన్స్ కే టైమ్ పర్ కహా థా కి రెండు రూపాయే కిలో చావల్ హోగా, షరాబ్ బందీ పర్ పాబందీ ఔర్ కోయీ భీ దామ్ నహీం బఢాయేంగే లేకిన్ యే హుకూమత్ ఇస్ బాత్ కే పాబంద్ నహీం రహీ క్యోంకి దో రూపాయే కిలో చావల్ కీ స్కీమ్ కో ఖత్మ్ కర్ దియా. దో రూపయే సే తీన్ రూపయే పచాస్ పైసే ఫీ కిలో చావల్ కా దామ్ రఖా గయా. గరీబ్ అవామ్ కే సాథ్ నాఇన్సాఫీ కీ గయీ. యే సహీ హై కి యే గవర్నమెంట్ ఫ్రెండ్లీ కాంపిటీషన్ కే సాథ్ కామ్ కరనే కీ కోషిష్ కర్ రహీ హై. లేకిన్ ఇస్ తాల్లుక్ సే కోయీ మష్‌వరా నహీం కియా గయా థా. ఇస్ సే పహ్లే ఫైనాన్షియల్ క్రైసిస్ కా మసీలా ఉఠాయా గయా. ఇస్కో దూర్ కరనే కే లియే ఆప్ నే హర్ చీజ్ పర్ టైక్స్ బఢాయే హైం. దో రూపయే సే ౩.౫౦ రూపయే కిలో చావల్ కరనే సే కోయీ మాలీ హాలాత్ ఠీక్ నహీం హోతే. యహాం పర్ జో రిశ్వత్ స్తాని ఆమ్ హో చుకీ హై ఓహ్దేదార్ రిశ్వత్ కో అపనా హక్ సమ్ఝ్ కర్ బే ఖౌఫ్ ఔర్ బే ఖౌఫ్ రిశ్వత్ లే రహే హైం. గరీబ్ లోగోం కో సతాయా జా రహా హై. ఆప్ కే బీవీ కర్ కీ రేంగ్ బాక్స్ మే డాల్ రహే హైం. ఇన్ లోగోం కే గలత్ సమ్ఝానే పర్ ఆప్ టైక్స్ మే ఇజాఫా కర్ దియా. జిస్ కీ వజహ్ సే గరీబ్ అవామ్ పరేషాన్ హో రహీ హై. యహాం పర్ రిశ్వత్ స్తాని కో పాలా జా రహా హై. ఆంధ్రా ప్రదేశ్ మే కుఛ్ కారపొరేషన్స్ ఐసే హైం జో బంద్ హో గయే హైం ఇన్ కారపొరేషన్స్ సే కోయీ హుకూమత్ కో ఫాయిదా నహీం హో రహా హై లేకిన్ సియాసీ తౌర్ పర్ సర్ పరస్తీ బర్‌ఖరార్ రఖ్నే కే లియే ఐసే కారపొరేషన్స్ కో బాఖీ రఖా హుఆ హై. ఇన్ తమామ్ చీజోం పర్ చీఫ్ మినిస్టర్ ఔర్ వజీర్ ఫైనాన్స్ కో సోచ్నా చాహియే. దో రూపయే ఫీ కిలో చావల్ సే ౩.౫౦ రూపయే కర్నే కీ కోయీ జరూరత్ నహీం థీ. నషా బందీ కే తాల్లుక్ సే హమ్ నే పహ్లే హీ కహ్ చుకే థే కి యహాం పర్ ముకమ్మల్ నషా బందీ హోనీ చాహియే లేకిన్ ఆజ్ భీ నషా బందీ ఖత్మ్ నహీం హోఈ ఔర్ న హీ కోయీ జ్యాదా కంట్రోల్ హువా హై. ౫ ఎక్సైజ్ కమిషనర్ కో తబ్దీల్ కర్ దియే హైం. ఇస్ సే కుఛ్ ఖామియాం హైం జిస్ కో దూర్ నహీం కియా జా రహా హై. నషా బందీ పర్ ముకమ్మల్ కంట్రోల్ కర్ పా నహీం రహే హైం. యే ఏక్ ఖులీ బాత్ హై. ఖుద్ ముఖ్యమంత్రీ కే అహ్మ్ అహ్మ్ బడే బడే ఓహ్దేదారోం కీ సర్ పరస్తీ హాసిల్ హై. యహీ లోగ్ నషా బందీ కో కంట్రోల్ కర్నే నహీం దే రహే హైం జో కుఛ్ భీ కంట్రోల్ కర్ రహే హైం ఉస్ కో తోడ్నే కీ కోషిష్ కర్ రహే హైం. ఇన్ లోగోం కో కంట్రోల్ కర్నే కే లియే కోయీ పాలిసీ నహీం హై. ఇస్ కో ఖత్మ్ కర్నే కీ కోషిష్ కర్ రహే హైం. నషా బందీ కా ఏక్ సాల్ మనా రహే హైం. ప్రొహిబిషన్ బిల్కుల్ ఫెయిల్ హో చుకా హై. ఇస్ పర్ సఖ్తీ సే అమల్ నహీం కియా జా రహా హై. సమాజ్ మే తబ్దీలీ లానే కీ జరూరత్ హై. సమాజ్ మే ఇస్ కీ పబ్లిసిటీ కర్నే కీ జరూరత్ హై. ఆంధ్రా ప్రదేశ్ మే జితనీ భీ మహిళాఓం కీ తంజీమేం హైం ఉన్ సే బాత్ కర్నా చాహియే. వాయిలార్ కృష్ణారావ్ సాహెబ్ జో ఇస్ కమిటీ కే సదర్ థే వో నారాజ్ హో కర్ అపనా ఇస్తీఫా పేశ్ కర్ దియా హై. వో ఇస్తీఫా క్యోం దియే ఇస్ తాల్లుక్ సే హుకూమత్ కో చాహియే కి గౌర్ కరేం. ఆప్ నే దో రూపయే కిలో చావల్, ఔర్ జ్యుడీషియల్ ఫీస్, సీవరేజ్ టైక్స్ ఇన్ సబ్ పర్ టైక్స్ బఢాయే హైం. ఇస్ సే జ్యాదా గరీబ్ అవామ్ పర్ బోఝ్ పడ్ రహా హై. ఆప్ నే ఆటో వాలోం కే కిరాయే మే ఇజాఫా కర్ దియా.

آر ٹی سی کا سفر کوئی سرمایہ دار نہیں کرتا بلکہ غریب عوام ہی اس سے سفر کرتی ہے۔ تقریباً ۹۵ فیصد غریب عوام ہی اس سے سفر کرتی ہے۔ کرایہ میں جو اضافہ کیا گیا اس کا اثر سیدھا غریب عوام پر ہی پڑ رہا ہے۔ اس تعلق سے حکومت غور کرنا چاہیئے۔ آفیسرس آفس میں بیٹھ کر کہہ دیتے ہیں کہ اتنا جمع اور اتنا خرچ ہو رہا ہے اور اتنا نقصان ہو رہا ہے۔ ویٹس میں اضافہ کیا جائیگا۔ میں حکومت کے علم میں یہ لانا چاہتا ہوں کہ کوئی خانگی آدمی اپنے پاس دو سرویس رکھکر چلا لیتا ہے اس سے اسکو اتنا فائدہ ہوتا ہے کہ وہ اپنے پاس دو موٹر کار استعمال کیلئے رکھتا ہے۔ آر ٹی سی اتنا بڑا کارپوریشن ہے۔ یہ آندھرا پردیش میں ہی نہیں بلکہ مہاراشٹرا، مدراس میں بھی اتنا بڑا کارپوریشن نہیں ہے۔ اسکے باوجود بھی یہاں کیوں نقصان میں چلتا ہے۔ اس میں کیا کوتاہیاں ہیں اسکو دیکھنے کی ضرورت ہے۔ کرایہ میں اضافہ کا مشورہ آپ کو اندھیرے کی طرف ڈالنے کی کوشش کر رہے ہیں۔ ٹیکس میں اضافہ کرنا یہ ایک غلط اقدام ہے۔ مائنارٹیز ڈپارٹمنٹ کیلئے ۴۱ کروڑ روپیہ گذشتہ سال کیلئے دیئے تھے۔ اس سال آپ ۴۲ کروڑ روپیئے مائنارٹیز ڈپارٹمنٹ کیلئے دیتے ہیں۔ گذشتہ سال آپ نے جو ۴۱ کروڑ روپیئے دیئے تھے اس میں سے ایک کروڑ روپیئے بھی استعمال نہیں ہوئے۔ اب آپ نے جو ۴۲ کروڑ روپیئے دے رہے ہیں اسکی کیا گیارنٹی ہے۔ مائنارٹیز فینانس کارپوریشن کیلئے اپنے بجٹ میں کوئی رقم مختص نہیں کی ہے۔ گذشتہ سال اس کارپوریشن کیلئے ۴۱ کروڑ روپیئے رکھے تھے لیکن ایک پائی کا روپیہ بھی نہیں آیا۔ اسمیں کیا کیا کوتاہیاں ہیں اسپر غور کرنا چاہیئے۔ ۴۲ کروڑ روپیئے مائنارٹیز کیلئے رکھے ہیں یہ ایک اچھی بات ہے۔ ایک بڑی خوشی کی بات ہے۔ مائنارٹیز فینانس کارپوریشن کیلئے ۱۲ کروڑ روپیہ رکھے ہیں یہ بات بھی اچھی ہے۔ گذشتہ سال ایک کروڑ کا گرانٹ دیئے تھے اس سال ۱۲ کروڑ روپیئے اس کارپوریشن کو دے رہے ہیں یہ بڑی خوشی کی بات ہے۔ آپ نے گذشتہ جو ایک کروڑ روپیہ دیئے تھے یہاں پر مسلمانوں کی آبادی ایک کروڑ ہے اگر آبادی کے حساب سے تقسیم کریں تو تین روپیہ بھی نہیں آتے۔ ۱۲ کروڑ روپیہ مائنارٹیز فینانس کارپوریشن کو دیئے ہیں۔ ایس سی کارپوریشن اور بی سی کارپوریشن اور ایس ٹی کارپوریشن کو جتنی رقم الاٹ کرتے ہیں اسی طریقہ سے اس کارپوریشن کو الاٹ کرنا چاہیئے۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ کم از کم اس کارپوریشن کو ۲۵ کروڑ روپیئے دیئے جائیں تاکہ اس سے مسلمانوں کی معاشی حالات ٹھیک ہوسکے۔ یہ کارپوریشن پوسٹ آفس کی طرح کام کر رہا ہے۔ وہ صرف مارجینل منی دیکر بنک والوں کو بھیج دیتا ہے۔ بنک والے کوئی کام نہیں کر رہے ہیں۔ بنک والوں کو پابند کرنا چاہیئے۔ غریب لوگ پرانے شہر سے مائنارٹیز فینانس کارپوریشن کے چکر لگاتے ہیں۔ پیدل چلتے ہوئے، بس کے ذریعہ اس کارپوریشن کے چکر لگاتے ہیں۔ ایک ایک سال پھرنے کے بعد بھی ان لوگوں کو لون جاری نہیں ہوتا۔ اس کارپوریشن کو ۲۵ کروڑ روپیئے دینے کی ضرورت ہے۔ وقف بورڈ کے تعلق سے میں ۱۹ سال سے کہہ رہا ہوں کہ وقف بورڈ کے اندر جو مسلمانوں کی جائیدادیں ہیں اسکا سروے ہونا چاہیئے تھا۔ صرف تلنگانہ ریجن کا سروے ہوا تھا اسوقت اس سروے کے مطابق ۱۸ کروڑ روپیہ کی جائیدادیں تھیں۔ پورے اسٹیٹ کا

సర్వే కరాయిస్తే తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ కు అనుబంధంగా 2,000 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి. వక్ఫ్ బోర్డ్ లో చైర్మన్ ను నామినేట్ చేస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను వక్ఫ్ బోర్డ్ లో నామినేట్ చేసేవారు. వక్ఫ్ బోర్డ్ లో ఎప్పుడూ ఇలాగే జరుగుతూ వస్తోంది. ఇక్కడ ప్రతిపక్షాలకు చెందిన ముస్లిం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఉన్నారు. వారిలో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకోవాలి. ఇది మంచి పద్ధతి. వక్ఫ్ బోర్డ్ కు చెందిన ఆస్తి హైదరాబాద్ లో ఉంది. అది లక్డీకాపూల్ లో ఉంది. అక్కడ ఒక స్కూల్ ఉంది. ఆ స్కూల్ ను లీజుకు ఇచ్చారు. ఆ లీజు గడువు ముగిసిపోయింది. ఆ స్కూల్ ను ఖాళీ చేయించి వక్ఫ్ బోర్డ్ కు అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఆ స్కూల్ ను ఖాళీ చేయించి వక్ఫ్ బోర్డ్ కు అప్పగించాలని ఆదేశాలు ఇచ్చాం

دیئے۔ اسکی گرانٹ میں اضافہ کرنیکے بجائے اسکو آئندہ سال کیلئے ۶۵ کروڑ روپئے کردیئے۔ لیکن اب دو سال سے اس ادارہ کو کوئی بجٹ نہیں دے رہے ہیں۔ خود یہ اتھارٹی کنٹراکٹرس کو ۳۰۰ لاکھ روپئے دیتا ہے۔ مسٹر رمنا چاری کو اڈمنسٹریٹر مقرر کیا تھا اس ادارہ کے پاس کوئی بجٹ نہیں ہونے کی وجہ سے وہ بالکل خالی بیٹھے رہے کوئی کام نہیں کیا۔ بعد میں انکا یہاں سے تبادلہ کردیا گیا۔ یہاں پر اب کوئی اڈمنسٹریٹر نہیں ہے۔ اولڈ سٹی میں گذشتہ ۱۵ سال سے سڑک کی توسیع کا کام چل رہا ہے۔ جیسے پتھر گٹی سے شاہ علی بنڈہ۔ یہ کام ۱۵ سال سے چل رہا ہے۔ ابھی تک یہ کام تکمیل نہیں پایا ہے۔ فینانس منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ قلی قطب شاہ کیلئے کم از کم ۲۰ کروڑ روپئے دیئے جائیں۔ جنگی بنیادوں پر یہاں پر کام ہونا چاہیئے۔ اولڈ سٹی کو ترقی دینے کیلئے کام کرنا چاہیئے۔ شہر حیدرآباد میں پینے کے پانی کا مسئلہ ہے۔ یہاں پر سارے آندھرا پردیش سے لوگ آکر رہنا چاہتے ہیں۔ شہر حیدرآباد ایک کاسموپولیٹن شہر بن چکا ہے۔ ہر آدمی آکر یہاں پر بنگلہ بنالیتا ہے۔ کامپلکس بنا رہے ہیں یہاں پر تجارت کررہے ہیں۔ بڑے بڑے بلڈنگ بنا رہے ہیں۔ لیکن یہاں کے مسائل کو حل کرنا نہیں چاہتے۔ کرشنا سے پانی لانے کیلئے وعدے کئے جاتے ہیں۔ لیکن اس پر فوری عمل نہیں ہوتا ہے۔ سابق میونسپل منسٹر مسٹر موہن ریڈی صاحب نے کہا تھا کہ شہر حیدرآباد کو پانی ۲۰۰۰ عیسوی تک نہیں لائیں تو میرا کان پکڑ سکتے ہیں۔ لیکن اب وہ اسمبلی میں نظر نہیں آرہے ہیں وہ کہاں جاکر بیٹھ گئے ہیں۔ خیر اس بجٹ کے اندر اس تعلق سے ایک روپیہ بھی الاٹ نہیں کیا گیا۔ کچھ کام بھی شروع نہیں ہوا۔ پھر کس طریقہ سے شہر حیدرآباد میں ۲۰۰۰ تک پانی لاسکیں گے۔ آپ پانی لانے کا کنٹراکٹ خانگی ایجنسیوں کو دینا چاہتے ہیں۔ ہمیں کوئی اعتراض نہیں ہے۔ آپ چاہے تو امریکہ کے ایجنسی کو دیں۔ یا چین کی ایجنسی کو دیں ہمیں کوئی اعتراض نہیں ہے۔ لیکن آپ کوئی ٹائم باونڈ پروگرام بنائیں۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ مسٹر این ٹی راماراؤ نے وعدہ کیا تھا کہ ۲۰۰۰ تک شہر حیدرآباد کو پانی کرشنا سے لایا جائیگا۔ ان کے وعدہ کی تکمیل کریں۔ جنگی بنیادوں پر کام کریں۔ اس کام کیلئے ٹنڈر کیسا کال کئے ہیں کون یہ کام کرنے کیلئے سامنے آئے ہیں۔

مسٹر ڈپٹی اسپیکر:۔ آپ کافی دیر سے بات کررہے ہیں اب ختم کردیجیئے۔

شری محمد امان اللہ خان:۔ اردو کے تعلق سے چندرا بابو نائیڈو صاحب کو مبارکباد دیتا ہوں۔ انھوں نے اردو کی ترقی کیلئے کچھ کرنا چاہتے ہیں۔ آندھرا پردیش کی آفیشیل زبان تلگو ہے میں بھی تلگو میں روزآنہ بات کرنیکی کوشش کررہا ہوں۔ ہمارے فینانس منسٹر صاحب بھی تلگو میں بولنے کی کوشش کررہے ہیں۔ چندرا بابو نائیڈو صاحب کو چاہیئے کہ وہ اردو بولنا سیکھیں۔ وہ اردو تو سمجھ لیتے ہیں لیکن بات نہیں کرسکتے۔ اس لئے بات کرنیکی کوشش کریں۔ اردو ٹیچرس کی ۷۵۰ جائیدادیں خالی ہیں۔ پھر مزید ۳۰۰ نئے نکالنے کی کوئی ضرورت نہیں ہے۔ یہاں پر جو جائیدادیں خالی ہیں اسکو پر کردیں۔ یہ جائیدادیں تقریباً ۲ سال سے خالی پڑی ہوئی ہیں۔ جلد سے جلد ان جائیدادوں پر تقررات عمل میں

లాయీ. ఈ సంబంధంలో ఫైనాన్స్ మినిస్టర్ గారు తన బడ్జెట్ ప్రసంగంలో ఏమీ చెప్పలేదు

ముఖ్యంగా ఇరిగేషను ప్రాజెక్టుల గూర్చి మాసినట్లయితే యిది ఏటో మొక్కుబడి కేటాయింపులుగా వున్నాయి· అయితే ఈ రాష్ట్రంలోని, తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు చెందిన దీర్ఘకాలంగా పెండింగులో వున్న ఇరిగేషను ప్రాజెక్టులు కనీసం 2 వేల సంవత్సరానికి పూర్తి చేయాలనుకున్నాం· అయితే ఈ రకపు కేటాయింపుల ద్వారా ఎలా పూర్తి చేయగలుగుతామన్నది ప్రశ్న· వాటిని పూర్తి చేయడానికి 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి· అయితే బడ్జెటులో యిందుకుగాను 800 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు· మరి ఈ విధంగా అభివృద్ధినీ ఎలా సాధించగలుగుతాము? ముఖ్యంగా కృష్ణా డెల్టా ఆధునీకీకరణలోను, పులిచింతల ప్రాజెక్టుకు తగు కేటాయింపులు చేయలేదు· తెలంగాణా ప్రాంతంలో శంకు స్థాపన చేసిన ప్రాజెక్టులకు కూడా నిరీక్షమ్మెన కేటాయింపులు చేయలేదు· 1989లో గౌరవ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి· రామారావుగారు శంకు స్థాపన చేసిన కృష్ణా తీర మెట్ట ప్రాంతాల్నెన గన్నవరం, మ్మెలవరం ప్రాజెక్టులకు, తారకరామ ఎత్తి పోతల ప్రాజెక్టులకు కనీస కేటాయింపులు కూడా లేవు· ప్రకాశం బ్యారేజ్ పరిస్థితి బాలా ఆందోళన కరంగా వుంది· అక్కడ గేట్స్ అన్నీ లేకేజీతో ముంపుకు గుర్నెనప్పుడు ప్రమాదం వచ్చే అవకాశం వుంది· అలాంటి దానికి 10 లక్షల రూపాయలు ఏర్పాటు చేశారు· అలాగే కేంద్ర జలవనరుల శాఖ ఆమోదించిన పులిచింతల ప్రాజెక్ట్‌కు గత బడ్జెట్‌లో 25 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి అందులో 4 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు· అసలు దీనికి 600 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి· రాష్ట్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి వుంది· అందుకుగాను ప్రపంచ బ్యాంకు ద్వారా, ఇంకా ఇతర ఆర్థిక సంస్థల ద్వారా, బాండ్ల ద్వారా డబ్బు సేకరించి ప్రాజెక్టులు పూర్తి చేసే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

ఇకపోతే మద్యపాన నిషేధం విషయానికి వస్తే ఇది ప్రజానీకం అంతా హర్షించే విషయం· వేద ప్రజలకు ఊరట కలిగించే విషయం యిదే· అయితే అనేక ప్రాంతాలలో దీనిని నీరుకార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి· ఇక్కడ దొరకదు అక్కడ దొరకుతుందన్న పరిస్థితి లేకుండా ఎక్కడ పడితే అక్కడ అన్ని ప్రాంతాలలో అక్రమ మద్యపానం అమ్మకాలు సాగుతున్నాయి· మరి నిజానికి ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్త శుద్ధి వుంటే ఈ సంవత్సరంన్నర కాలంలో గ్రామస్థాయి, కమిటీలను కూడా ఏర్పాటు చేయలేదు అలాకాకుండా కనీసం వున్న జిల్లాస్థాయి, ఇతర స్థాయిలలో గల కమిటీలు కూడా సక్రమంగా పని చేయడంలేదు· మరి ఈ అక్రమ సారా అమ్మకాలను ఎదుర్కొనేందుకు ఎక్సైజు శాఖ, సంబంధిత అధికారులు, పోలీసు, పౌర సరఫరాల శాఖ, ఇతర అనేక విభాగాల వారు తగు చర్యలు తీసుకోకుండా వున్నట్లువుపిస్తున్నది· కనుక వారంతా ఈ విషయంలో సత్వరం సక్రమమ్మెన చర్యలు చేపట్టి అక్రమ సారాను ఆపి పేదలకు మేలు చేయాల్సిందిగా కోరుతున్నాను·

ఇకపోతే విద్యుత్ రంగం విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు రాయితీలు యిచ్చారు, సంతోషం· నివాస గృహ విద్యుత్తుకు కూడా రాయితీలు యిస్తే బాగుంటుంది· అయితే బడ్జెటుకు ముందే ఒకసారి విద్యుత్ చార్జీలు పెంచడం జరిగింది· అయితే విద్యుత్

బోర్డు అనేక రకాల నిబంధనలు, అంక్షలు ఫీధిస్తున్నది· ఇది ఎలా వుందంటే కొండవాలుకకు ముందు అడిగితే, వున్న నాలుకను తీసి వేసిన ఫీధంగా వుంది· రక రకాలుగా డిపాజిటు వసూలు చేస్తున్నారు· కొత్త కనెక్షన్స్‌కు, ట్రాన్స్‌ఫార్మర్స్‌కు, పోల్స్‌కు వెరిందుల పేరుతో వీవిధ రకాలుగా వసూలు చేస్తున్నారు· గృహ అవసరాలకు కరెంటు ఫీనియోగించుకునే వారిపై తీవ్ర భారం వేస్తున్నారు· ఫీడ్యుత్ ఫీనియోగదారులందరీ నుండి 3 మాసాలు సెక్యురిటీ డిపాజిటల పెరుతో ఫీర్భంద వసూళ్లు చెస్తున్నారు· కనుక ఈ ఫీషయాలను ఆలోఫించాల్సిందిగా కోరుతున్నాను·

5·20 వ్యవసాయ పంపు సెట్లకు గతంలో దాదాపు ఒక కనక్షన్‌కు 15 వేల రూపాయలు సా· ఖర్చు అయితే 8 వేల నుంచి 11 వేల వరకు ప్రభుత్వం సబ్సిడీ పేరుతో ఇచ్చేది ఇవాళ ఈ రకమ్మైనటువంటివి అన్నీ ఆపివేశారు· 1994 నుంచి ఇవాళ విజయవాడ రూరల్ మండలం కావమ్మ ఇతర ప్రాంతాలు కావమ్మ్యపంపు సెట్ల కనక్షన్‌లకు దరఖాస్తులు పెట్టుకొని వాళ్లు 2 సంవత్సరాల తరబడి ఎదురు చూడవలసిన దుస్థితి ఉన్నదని మనవిచేస్తున్నాను· ఇవాళ ఫీడ్యుత్ చౌర్యం పేరుతో 250 కోట్ల రూపాయలు, అక్రమ కనక్షన్‌ల పేరుతో 250 కోట్ల రూపాయలు వస్తాయని అఫీస్తున్నారు· దీని మీద ఖచ్చితమ్మైన చర్యలు తీసుకొంటే ఇంకా ఎక్కువ మొత్తంలో రాడానికి అవకాశం ఉంది· ఇవాళ ర్వెతాంగానికి సంబంధించి పంపు సెట్లు తదితర ఫీషయాల్లో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది· వ్వెద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించి నంతవరకు అవి దయనీయమ్మైన స్థితిలో ఉన్నాయి చెప్పడానికి వీలులేని పరిస్థితిలో ఉన్నాయి· హాస్పటల్సుకు కనీసం డాక్టర్లు లేరు, మందులు లేవు· ఇవాళ అనేక ప్రాంతాలలో బ్యాండేజ్ క్లాత్ లేదు, సీడిల్సు లేవు, ఎక్స్‌రే ఫల్మ్స్ లేవు, కరెంటు కూడా లేని పరిస్థితి ఉన్నది· నెలల తరబడి రోగులు పెరుగుతున్నారు· ఇవాళ ప్రభుత్వ వ్వెద్యశాలలో ప్రతి ఒక్కరినీ కూడా మందులు తెమ్మకోమని రిపోర్టులు కూడబయట తెమ్మ కోమన్నేటటువంటి పరిస్థితి గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది· విజయవాడలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనేటటువంటి పేరుతో అత్యాధునికమ్మైనటువంటి హాస్పిటల్‌ను ఏర్పాటు చేస్తామని గత బడ్జెటు సందర్భంలో చెప్పి ఉన్నారు· దానికి సంబంధించినంతవరకు నిర్దిష్టమ్మైనటువంటి చర్చలు లేవని చెప్పి మనవిచేస్తున్నాను· పౌర సరఫరాలకు సంబంధించినంతవరకు కొత్త కార్డులు ఇవ్వి ఉన్నారు· కొత్త కార్డులు ఉన్నవారికి ఇవాళ కిరోసిన్ సరఫరా జరగడం లేదు· అందువల్ల కార్డు వచ్చి ఏమి ఉపయోగం? దానికి సంబంధించినటువంటి నిత్యావసర వస్తువులు సప్లయి సక్రమంగా జరుగుతున్నాయా అనేది చూడవలసిన అవసరం ఉంది· రోడ్లు అధ్వాన్నమ్మైన పరిస్థితిలో ఉన్నాయి· ఇవ్వాళ గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో రోడ్ల యొక్క పరిస్థితి అందోళనకరంగా ఉన్నది· ఇవ్వాళ రోడ్డు వేసిన 2, 3 నెలలకు రోడ్డు కనిపించనటువంటి పరిస్థితి ఉంటే క్వాలిటీని చూడవలసిన ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుందో ఆలోచించవలసిన అవసరం ఉంది· జాతీయ రహదారులకు సంబంధించినంతవరకు ప్రమాదాలు నివారించడానికి కావలసినటువంటి పద్ధతులు కనీసం ప్రణమ్మైనటువంటి జాతీయరహదారులమ్మీన్నా డివ్వెడర్ ఏర్పాటుచేసి ఆ రకమ్మైన ప్రమాదాలు నివారించడానికి

నిర్దిష్టమైనటువంటి చర్యలు చేపట్టాలి ఎడిటి సహాయంతో వేసినటువంటి రోడ్లు కాని ఇతరత్రా కాని దానిని ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఉంది. రేవులకు సంబంధించినంత వరకు ఈ రోజు వ్యాపార అవకాశాలు ఉన్నటువంటి మచిలీపట్నం లాంటి రేవులు గుర్తించి మేము చిన్నప్పటి నుంచి వింటున్నాము, ఆచరణాత్మక మైనటువంటి చర్యలు తీసుకొవలసిన అవసరం ఉంది. మైనారిటీ సంస్థలకు సంబంధించినంతవరకు చాలా సంతోషం. ఈ ప్రభుత్వం ఎంతో మంచి ఆలోచనతో ఫైనాన్సు కార్పొరేషన్ ఇచ్చినటువంటి రుణాల పెట్టుబడిని 4 కోట్ల 8 లక్షల రూపాయల నుంచి 24 కోట్ల 8 లక్షల రూపాయలకు పెంచారు. ఇది చాలా మంది విషయంగా మేము భావిస్తున్నాము. ఇవాళ మైనారిటీస్‌కు చెందిన వర్గాలు అందరూ ఆఫీసులు చుట్టూ తిరగడం తప్ప గత సంవత్సరం కేటాయించినటువంటి కేటాయింపులు అయిన కనీసం ఎక్కడ కూడా అమలు జరపనటువంటి పరిస్థితిలో ఉన్నాము. ఇటువంటి కేటాయింపులు వల్ల ప్రయోజనం లేదు. అది అమలు జరిపినప్పుడే ప్రయోజనం ఉంటుంది. బ్యాంకు వాళ్లు వీటికి రెస్పాన్సు చేసేటటువంటి పరిస్థితి లేదు. అనిబంధనలు సులభతరంచేసి అబ్దారునికి సులభంగా ఉండే పద్ధతులు చేపట్ట వలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్నటువంటి రకరకాలైన అభివృద్ధి బ్యాంకులు పేద వర్గాలకు సంబంధించిన లోను ఇచ్చేటటువంటి బ్యాంకులు ఉన్నాయి. వీటి అమలు జరుగుతున్న పద్ధతి చూస్తే ఏ జిల్లాలో కూడా ఇవాళ పేద వారికి రుణాలు వచ్చేటటువంటి పరిస్థితి లేదు. కోటానుకోట్ల రూపాయలు భూస్వాములకు, పారిశ్రామిక అధిపతులకు బ్యాంకుల ద్వారా ఋణాలు ఇస్తారు తప్ప పేదవారికి అందించేటటువంటి పద్ధతిలో బ్యాంకులు పనిచేయడం లేదు. 5 వేల రూపాయలు కావాలన్నా రకరకాల అంక్షలతో రోజుల తరబడి తిప్పుకొనడం వివరికి వారికి శూన్యహస్తాలు చూపించే పరిస్థితి వేడు ఉన్నది. కొన్ని నిర్దిష్టమైనటువంటి నామ్స్ పెట్టి ఎవరయితే ఎగ్గొట్టారో వారిమీద చర్యతీసుకొని అదే రకమైనటువంటిది పునరావృత్తం కాకుండా చూడాలి. పేద వర్గాలకు ఉపయోగపడేటటువంటి రుణాలు కేవలం పుస్తకాలకు పరిమితంకాకుండా ఆచరణలో అమలు జరపడానికి కావలసిన పద్ధతులు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇవాళ టర్నోవర్ ట్యాక్స్ ద్వారా కేవలం 120 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పి అశిస్తున్నాను. ఇవాళ పన్నుల శాఖను ప్రక్షాళనచేస్తే కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశం ఉన్నది. అనినేతికి ఆలవాలమైనటువంటి పరిస్థితి ఈ డిపార్టుమెంటులో ఉన్నది. పన్ను కట్ట గట్టేవారు సిద్ధంగా ఉన్నప్పటికి అది ప్రభుత్వానికి రాకుండా అనినేతిపరులైన అధికారులు దానిని డైవర్టు చేసే పద్ధతులు జరుగుతున్నాయి అందువల్ల ఖచ్చితమైనటువంటి చర్యలు తీసుకొంటే కట్టగలినవారు కూడ చెల్లించుట ద్వారా ఆదాయం పెరిగే అవకాశం ఉన్నది. ఇవాళ పన్ను పెరగడం అనేటటువంటిది దానిని వ్యాపారస్థులు ఆసరాగా వినియోగించుకొని పేద వర్గాల మీద రకరకాలైన భారాలను మోసి మూటగలను వీల్చినేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. అందువల్ల దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక సరళీ కృతమైనటువంటి పద్ధతిలో పన్నుల విధానాన్ని ఆలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతల తదితర విషయాలకు సంబంధించి ఈ బడ్జెటులో సరైనటువంటి పద్ధతిలో వొందుపరచలేదు. పోలీసు వ్యవస్థను కూడా ప్రజలకు అందుబాటులో ఉండే పద్ధతిలో దానిని

తీర్చిదిద్దవలసిన అవసరం ఉన్నది· పేదవాడికి హోలీస్ స్టేషనలో కనీసమ్మైన న్యాయం జరగని పద్ధతిలో ఇవాళ ఉన్నది అని చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది· కనీసం గౌరవ మర్యాదలు లేనటువంటి పద్ధతిలో ఈ పోలీసు స్టేషన్లు తయారు అవుతున్నాయి అనే అభిప్రాయం ఉన్నది· ఇవాళ ఉదయమే ముఖ్యమంత్రిగారు ఫ్లానాను కమిషన్ పేరుతో గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించారు· అనేక సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీలకు కాని కార్పొరేషన్‌ల కాని వాళ్ల సిబ్బంది యొక్క జీతభత్యాలు చెల్లించడానికి వీలులేని దుస్థితిలో ఉన్నాయి· ఇవాళ ఏరకంగా పంచాయితీలకు నిధులు ఇచ్చారో అదే రకంగా మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లుకు నిధులను ఇచ్చి ఆ రకంగా ఆదుకోవలసిన అవసరం ఉంది· ప్రజల నుంచి వసూలు చేసేటటువంటి పన్నులు కేవలం జీతభత్యాలకు కాకుండా అభివృద్ధి కొరకు ఉపయోగించుకొనే పద్ధతిలో నిధులు నిడుదల చేయవలసిన అవసరం ఉన్నది· వృత్తి పన్ను వసూలు చేసి, దానిని ప్రభుత్వం వినియోగించుకొని, మున్సిపాలిటీలకు చెందకుండా చేయడం వల్ల అనేక మున్సిపాలిటీలు ఇప్పటికే వృత్తి పన్ను బకాయిలు రావాలని కోరుతున్నటువంటి విషయం తెలిసిందే· అవి నిడుదల చేయడానికి కావలసినటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది· అవినీతి గురించి అనేక మంది చెప్పారు· ఇది చాలా తీవ్రమ్మైనటు వంటి విషయం· అవినీతిని ప్రక్షాళన చేయడానికి దోహదపడే చర్యలకు ప్రజలు కూడా బాధ్యత వహించ వలసిన అవసరం ఉన్నది· అవినీతిపరులెననటువంటి వారి మీద నిర్దిష్టమ్మైనటువంటి చర్యలు తీసుకోవడం ద్వారా అవినీతిని రూపుమాపడానికి కావలసినటువంటి కొత్త పద్ధతులు ఈ ప్రభుత్వం ఆలోచించవలసినటువంటి ఉవసరం ఉంది· అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి నిజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

5·30 సా· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు మన బడ్జెట్ చూస్తే అసలు మొత్తం చెప్పిన దానిలో ఆర్థికమంత్రిగారు – మా దగ్గర రేటులు అంటూ ఉంటారు· ఎన్ని అరకలుకడతావయ్యా అంటే దొడ్లో పడి ఉన్న ఎద్దు లెక్కే, నిధుడు పోయింది దొరికితే, మా అత్తగారు ఒక దానిని ఇస్తే, షావుకారు ఒక దానికి అప్పు ఇస్తే రెండు అరకలు కడతానని అన్నట్లుగా ఉంది అన్నమాట· ఎందుకంటే ఎ·డి·బి· ఇంతో అంతో ఇస్తే, వారు చేస్తే మేము ఇది చేస్తే ఇది చేస్తాము అన్నట్లుగా ఉంది· ఇది మొదటి విషయం· ఇప్పుడు పన్నులు ఏమో రు· 2500 కోట్లు ప్రజల మీద వేసారు· సరే మీరు రు· 2 వేల కోట్లు అంటున్నారు, వీరు రు· 3 వేల కోట్లు అంటున్నారు· ఏడ్నెనా లెక్కలు మీ దగ్గర ఉన్నాయి, మా దగ్గర లేవు కనుక రు· 2500 అనుకుందాము· ఇది చూస్తే జనం ఏమయ్యా నీకు ఏమ్నెనా అభివృద్ధి కనపడిందా అంటే పెళ్లిలో బ్యాచ్‌మాడు అదుగుతాడు అరుంధతి చుక్క కనిపించిందా అంటే అరుంధతి చుక్క కనిపించలేదు ఆరు వేల అప్పు కనిపించింది అన్నట్లుగా ఉంది· ఈ రకంగా అభివృద్ధి కనపడలేదు· అందుకని మీకు ముఖ్యంగా చెప్పదలచుకొన్నది· మనకు ప్రధానంగా షీరే చెప్పారు రు· 45 వేల కోట్లు ఇరిగేషన్ ప్రాజక్టులకు కావాలని· రెండు వేల సంవత్సరం అంటే ఇక నాలుగేళ్లలో కృష్ణా బేసిన్ మీద ఉన్న ప్రాజక్టులు అన్నీ పూర్తి చేసుకోవాలి· ఇప్పుడు ఉన్న ఆన్‌గోయింగ్ ప్రాజక్టులకు రు· 10 వేల కోట్లు కావాలి· కొత్తగా మరి వచ్చేవి అన్నీ కలుపుకుంటే ఇంకా

దాదాపు రు. 20 వేల కోట్లు పెన్షన్ కావాలి. మరి ఎక్కడ తెస్తాము? ఇక్కడ మీ క్షేటాయింపులు చూస్తే రెండు వేల సంవత్సరానికి ప్రాజక్టులు పూర్తి చేసుకొనే పరిస్థితులు ఉన్నాయా అనేది ఒక సమస్య. ఇక ఫిర్యుక్ కాడికి వస్తే – రెండు ప్రధానంగా అభివృద్ధికి సంబంధించినవి. ఫిర్యుక్ కాడికి వస్తే ఎంత సేపు చెప్పినా హిందూజా, ఫిశాఖపట్నం అని రెండేళ్లు వారు చెప్పారు. ఆ తరువాత కృష్ణపట్నం అన్నారు. భేగుర్‌పాడు, కాకినాడ. ఇవి మనము పెట్టేవి ఏమీ కాదు, వాటే. ప్రైవటైజేషన్ చేసినవి, మీరు ఏమి చేశారు. నేను మా దొర కలిపి 101 అరకలు కడతామని చెప్పినట్లుగా ఉంది. నాది ఒక అరక నా దొరవి 100 అరకలు మొత్తం కలిపి 101 అరకలు. ప్రైవేటు వారికి తప్ప మనము ఎంత ఉత్పత్తి చేస్తున్నామనేది కావాలి, అసలు అది ప్రైవేటు రంగములో ఉత్పత్తి అవుతుంది. ఇకపోతే పరిశ్రమలు. లక్ష కోట్లు వస్తాయి, నిరుద్యోగ సమస్య పోతుందని చెప్పాము. ఎంతమందికి ఈ సంవత్సరములో మీరు ఉద్యోగాలు కల్పిస్తారు అన్నది చెప్పలేకపోయారు. ఈనేత సుమారు 40 లక్షల మంది రాష్ట్రములో వదువుకున్న వారు వీధుల వెంబడి తిరుగుతూ ఉన్నారు. వారికి ఎలాంటి ఆశ, అవకాశం కనిపించడం లేదు. ఉద్యోగవసతి కలగకుండా, ఫిర్యుక్ ఉత్పత్తి కాకుండా, ప్రాజక్టులు రాకుండా ఇక అభివృద్ధి జరుగుతుంది అంటే దానిలో మీ నేతలు, ఫింటూ ఉంటే ఆ పంచాయితి. ఇది ఏమన్నా మాటల అభివృద్ధి తప్ప చేతల అభివృద్ధి ఎలా జరుగుతుంది అన్నది నాకు అర్థం కాని పంచాయితి. దయచేసి మీకు ఉదాహరణ చెపుతాను. శ్రీశైలం ఎడమ కాలవకు పోయిన సంవత్సరం రు.100 కోట్లు క్షేటాయించారు. ఖర్చు పెట్టినది రు.13 కోట్లు అని చెప్పారు. అందులో ఐదారు కోట్లు జీతాల క్రిందే పోయింది. మిగిలింది ఎంత దానికి అది దీనికి ఇది అన్నట్లుగా ఉంది. అట్లాగే ఈ సంవత్సరం రు. 50 కోట్లు పెట్టారు. ఆ రు. 50 కోట్లు ఖర్చు పెడతారా లేకపోతే ఇంతకుముందు వారు మేము 20 కోట్ల రూపాయలు పెట్టామన్నారు. తీరా చూస్తే మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది ఉద్యోగుల జీతాలకే అయింది. ఇది ఇలా అవుతుందని చెప్పడం తప్ప పనులు మాత్రం జరగడం లేదు. ఈ విధంగా ప్రాజక్టుల పరిస్థితి ఉన్నది. మరి సంవత్సరానికి సంవత్సరానికి క్షేటాయించిన దాని కంటె కాస్ట్ పెరుగుతూ ఉన్న దాని గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. అన్నిటి రేట్లు పెరుగుతున్నాయి. ఆ పెరిగే రేట్లకు మనము క్షేటాయించినది సరిపోతుంది తప్ప ఏదో నక్షత్రకుడు వారిశ్చంద్రుడి వెంబడి పోతే నీకు మొత్తం అప్పు కట్టాను అంటే నీవు ఇచ్చినది నా దారి భత్యాలకే పరిపోయింది అన్నట్లుగా ఉంది. భార్యను అమ్మినా అడవే ఉంది. తాను అమ్ముడు పోయినా అడవే ఉంది. ఇది తప్ప ఏ పనీ ముందుకు జరగడంలేదని గుర్తెరగవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఏదో ఒక విధంగా ఈ మూడు నేల కోట్లు వేస్తేనే ఈ పరిస్థితి ఉంటే ఇంక ఎన్ని కోట్లు ప్రజల మీద వేస్తే సాధ్యమవుతుంది ఈ అభివృద్ధి అనేది ఒకసారి ఆలోచించమంటున్నాను. రెండవ వైపున ఈ పనులు జరగాలంటే మీ ఇంజనీరింగ్ – ఇదివరకు పత్రికలలో వచ్చివే ఉంటారు. మధ్యప్రదేశ్ ఇంజనీర్స్ మొత్తం వందల కోట్లు మేసేసారు. ఇంజనీరింగు డిపార్టుమెంటుని బయటపెట్టవలసి వచ్చింది. మరి మనకు

ఏ ఒక్క శాఖలో లేకుండా అవినీతి పూర్తిగా నిండా పీకల దాకా మునిగి ఉన్నది· అవినీతిని బాగు చేస్తాము అన్న ఆశ నాకు కనిపించడం లేదు· వాస్తవ పరిస్థితి చూస్తున్నది చెపుతున్నాను· అసలు ఎస్టిమేట్ దగ్గర మొదలు పెడితే డబ్బులు తే, పో అని మొట్టమొదలు కంట్రాక్టు అవసరం ఉంది అంటే ఎస్టిమేట్ చేసుకురా, పో అని ఎస్టిమేట్ చేయాలంటే డబ్బులు, అది అక్కర ఉన్నా లేకున్నా ఎస్టిమేట్ చేసే పద్ధతి ఉంది· అట్లాగే చేసిన ఎస్టిమేట్‌కి, సరే మీరు అన్నారు ఎక్సెస్ చేము లేకుండా అరికడతాము అన్నారు· కాని ఉన్న రేటుకన్నా ఈ పెద్ద పనులు కోట్లాది రూపాయల ప్రాజక్టులు తప్ప మిగిలినవి పావలా వంతు పెట్టి ఈ నామినేషన్ మీద కాదు జనం చేస్తాము అంటే అప్పగించండి· కనీసం పావలా వంతు కాంట్రిబ్యూషన్ పెట్టండి· ఎక్కువ కాకుండా అయినా కొంత తక్కువ తోటి ఎక్కువ పనులు చేసుకోడానికి అవకాశం ఉంటుంది· ఆ పని అయినా చేయండి· రోడ్లు చూస్తే అధ్వాన్నముగా ఉన్నాయి· అట్లాగే హాస్పిటల్స్ చూస్తే అసలు మన ఎమ్·ఎల్·ఎ క్వార్టర్స్‌లో డిస్పెన్సరీ· పోయినసారి·మాధవరెడ్డిగారు మెడికల్ మంత్రిగా ఉన్నప్పుడు రు· 1·40 లక్షల బాకీ· ఇప్పుడు రు· 2·70 లక్షలకు వచ్చింది, మందులకు· అందుకనీ వాడు మందులు ఇవ్వడం లేదు· ఎప్పటికప్పుడు తెప్పించి తాత్కాలికంగా ఇవ్వడం జరుగుతూ ఉంది· నేను 25, 30 ఏళ్ల నుంచి చూస్తున్నాను· ఇప్పుడు ఆ డైరక్టర్‌గారు కొత్త ఆర్డర్ ఇచ్చారు· ఎమ్·ఎల్·ఏలకు తప్ప ఎవరికి మందులు ఇవ్వకంటే జనము వస్తున్నారు అని చెపితే జనాన్ని అంతా వెళ్లగొట్టు అంటే ఎక్కడికి వెళ్లగొట్టాలి జనాన్ని? దేశములో లేకుండా, రాష్ట్రములో లేకుండా వెళ్లగొడదామా, అది నాకు అర్థం కాలేదు· డాక్టరీ ఉంటే మందులు, ఏ సౌకర్యమూ లేదనే పద్ధతి ఏమీ బాగాలేదు· అట్లాగే టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి· రోశయ్యగారు మంత్రిగా ఉన్నప్పుడు నేను ఒక క్వశ్చన్ వేస్తే రు· 2·70 కోట్లు బాకీ ఉంది అని ఇక్కడే చెప్పారు, రాజుగారు కూడా ఇక్కడే ఉండి సిన్నారు· ఆ బాకీ ఇప్పటికి కొనసాగుతూ ఉంది· ఉస్మానియాకి పోయినా, గాంధీకి పోయినా ఎక్కడికి పోయినా చేతికి బేటీ ఇస్తే ముందుతో వాడు తిరిగిరాడు· ఈనాడు ఉన్న పరిస్థితి అది· ఎక్స్‌రేకి వ్యాస్తే ఫిలిమ్ లేదు పొమ్మంటున్నారు· పోతే ఏడ్నెనా పరీక్షకి వ్యాస్తే ఆ మెషీన్ పనిచేయడం లేదంగున్నారు· అసలు ఇట్లాంటివి కావలసినన్ని కనపడుతున్నాయి· అందుకని అభివృద్ధి అనేది ఏ రూపంలో చేస్తాము· అసలు దీనివి అరికట్టే మార్గం చూడండి· బడిలో చూస్తే పంతుళ్లు లేరు, పిల్లలకు చదువులేదు· హాస్పిటల్స్ చూస్తే మందులు లేవు· డాక్టరూ లేడు, మందులూ లేవు· మరి గ్రామాలలో ఫీ·హెచ్·సీలలో డాక్టర్స్ లేరు···

(ఇంటరప్షన్స్)

నేను ఈ శాసన సభలో ఎంత మంది మెడికల్ మంత్రులు, పేర్లు చెప్పమంటే చెపుతాను, అడిగినప్పుడు అప్పాయింట్ చేస్తాము, రెండు మూడు నెలల్లో డాక్టర్స్‌ని పోస్ట్ చేస్తున్నాని అంటూ ఉండేవారు···

(ఇంటరప్షన్స్)

ముత్యంరెడ్డిగారు మేరు ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌తో పంచాయితీ పెట్టుకొని ఉన్న లైన్స్ కొంటపోయారు కాని మేము డబ్బులు పెట్టి కొన్ని ట్రాన్స్‌ఫార్మర్స్‌కి తీగ గతిలేదు· పోల్ లేదు, ఏమి చెప్పమంటావు· చెప్పుకొందామంటే అసలు డబ్బులు పెట్టి నల్లగొండ జిల్లాలో రెండు ఫేల ట్రాన్స్‌ఫార్మర్స్ కొన్నాము పోయిన సంవత్సరం· వాటికి తీగ, పోల్ గతిలేక అడనే పడి ఉన్నాయి· అట్లాగే మూడు సంవత్సరాల నుంచి ఎమ్·ఎల్·ఏ కోటాకు ఇచ్చినటువంటి· కాలనీలకు పోల్స్‌పాత అట్లాగే పిలబడి ఉన్నాయి· తీగలేదు· అది ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క స్థితి· ఏది చెప్పమంటే ఫలానా, ఫలానాది చెపుతాను· ఈ విధంగా పరిస్థితి ఉంటే ఈ బడ్జెట్ సెషన్‌లో ముఖ్యమంత్రిగారు మాదగ్గరకు వచ్చినప్పుడు మాకు ప్రకటించారు· అసిఫ్‌నగర్ అని నిజాం కాలంలో ఈ మూసీ నది నుంచి ఒక ఇరవై, ముప్పయి చెరువులు నింపడం కొరకు కాలవ తీసారు· ఆ కాలవ క్రింద 20 వేల ఎకరాల పైరుకి పారుతుంది· ఆ కాలవకు 30, 40 ఏళ్ల నుంచి రిపేర్స్ లేవు· ఈ అవస్థ ఇట్లా ఉన్నది అంటే వారు అప్పటికప్పుడు నేను రేపు ఆర్డర్ తెచ్చి మాపెడతాను, వారు చెప్పినటువంటి మీనిట్స్ తెచ్చి చూపిస్తాను· ఆర్డర్ ఇచ్చారు· చూస్తే ఇందులో అది లేదు· అసలు దాదాపు మూసీ ప్రాజక్ట్‌లో గేట్లు పోయాయి· అది నిండినప్పుడల్లా కొట్టుకుపోతున్నాయి· గేట్లు పెట్టాలంటే దానికి కావలసినవి ప్రకటించి వచ్చారు· అది అడనే ఉంది, డబ్బులేని స్థితిలో, ఏది చెప్పాలన్నా బాధాకరంగా ఉంది· ఇకపోతే నాకు ఇబ్బంది కలుగుతోంది ఏమిటి అంటే మంత్రి ఆర్డర్ ఇస్తే, ఒక అప్లికేషన్ మంత్రికి ఇచ్చాము, వారం రోజులలో పని జరగడం ఒకవేళ నీకు అవదు అని లెటర్ రావడం జరగాలి· నేను ఒక ఉదాహరణ చెపుతాను· ఒక ముస్లిం 5·40 మహిళ ఇక్కడికి 150 కిలోమీటర్ల దూరంలో నల్లగొండ జిల్లాలో టీచర్‌గా సా· పనిచేస్తోంది, ఆమె భర్త ఇక్కడ వున్నాడు కాబట్టి హైదరాబాదు దగ్గరకు తనను ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆవిడ అప్లికేషన్ పెట్టుకొంది, అయితే అక్కడ ఆమె 5 ఏళ్లు పూర్తి చేయలేదు కాబట్టి ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలులేదు అన్నారు· అమె నా దగ్గరికి వస్తే జుల్మె ఫస్టునాడు మంత్రిగారికి దరఖాస్తు ఇచ్చాను· మంత్రిగారికి అప్లికేషన్ ఇస్తే అయన సంబంధిత సెక్షన్‌కు పంపించారు, అయితే ఆ అప్లికేషన్‌ను సెక్షన్ మింగిసేసింది· 24వ తేదీనాడు నేను సెక్షన్‌కు వెళ్లి ఏమ్మెంది సార్ అని అడిగితే అప్లికేషన్ కనపడడంలేదు· అన్నారు· తిరిగి మేము 24వ తారీఖున మరో అప్లికేషన్ ఇచ్చి ఏమ్మెందో కనుక్కొనేందుకు 30వ తారీఖునాడు వెడితే 30వ తేదీనుంచి ముఖ్యమంత్రిగారు ట్రాన్స్‌ఫర్స్‌ను బ్యాన్ చేశారు కాబట్టి కాదు పొమ్మన్నారు· ఆ తరువాత నేను ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి పరిస్థితిని చెప్పి హైదరాబాదుకు 50 కిలోమీటర్ల దూరంలో వేకెన్సీ వుంది, మీరు కొత్తవారివి నీయమిస్తే ఇక ఆమెను ఎప్పటికీ ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలుపడదని చెపితే ముఖ్యమంత్రిగారు చెప్పి కూడా ఈరోజుకు 15 రోజులు అయింది· ఏమిటంటే సెక్షన్‌కు పంపామంటారు· ఒక ఎంఎల్ఏ పరిస్థితే ఈ విధంగా ఉంటే, జుల్మె ఫస్టు నుంచి ఆగస్టు ఎండింగ్‌దాకా ఒక· ఆర్డరు రాని పరిస్థితి ఉంటే ఇక ఏ జనానికి పని అవుతుందో ఆలోచించమని కోరుతున్నాను· అది భార్యా భర్తల కేసు, జనియన్ కేసులోనే ఈ గతి పట్టింది· కానీ నా కంటే వెనకవచ్చిన వారు

డబ్బులు ఇచ్చి అర్డర్ తేసుకొని పోయారు. నేను కూడా వెయ్యి రూపాయలు ఇచ్చివుంటే పని అయ్యేది. నేను వాస్తవం చెపుతున్నాను. నా ఖర్మకాలి నేను మంత్రుల చుట్టూ తిరుగుతున్నానుకాబట్టి నేను అక్కడే ఉండిపోయాను. అదీ పరిస్థితి. చెప్పాలంటే ఇట్లాంటివి ఎన్నో ఉదాహరణలు చెప్పగలుగుతాను. అందువల్ల నేను మనవిచేసేది ఉద్యోగస్థులు ఈ లంచగొండి వీదానం వల్ల మీరు కేటాయించే డబ్బు స్వాహా అయిపోతున్నది. లంచగొండితనం అన్ని చోట్లా ఉంది. "ఇందు గలడు, అందు లేడని సందేహము వలదు, చక్రి సర్వోపగతుండు, ఎందెందు వెదకి చూసిన అందందే గానవచ్చు దానవాగ్రణి" అనే పద్యం వున్నట్లుగా పరిస్థితి ఉంది, ఇది భాగవతంలోని పద్యం. అందువల్ల మీరు అవినీతిని అరికట్టకుండా ఏం చేయగలుగుతారని అడుగుతున్నాను. ఒక సామాన్యుడు అప్లికేషన్ ఇస్తే దానిగురించి ఔననిగానీ, కాదని గానీ సమాధానం రావడం లేదు. పోనీ, ఒక శాసన సభ్యుడు మంత్రిగారికి అప్లికేషన్ ఇస్తే దానికి సమాధానం రావడంలేదు. అయ్యా, నాకు అప్లికేషన్ ముట్టిందీ, దానిపైన చర్య తేసుకొంటున్నామని ముఖ్యమంత్రిగారు సమాధానం పంపుతున్నారే కాని మంత్రులు ఇంకా ఆ సాంప్రదాయాన్ని నేర్చుకోలేదు. అందువల్ల ఈ సాంప్రదాయం పెట్టండి, ఈ సాంప్రదాయాన్ని పాటిస్తే అప్లికేషన్ ఏమైందో అడగడానికైనా అవకాశం ఉంటుంది. పరిపాలనలో కనీసం ఇలాంటి మార్పులైనా చేయకుండా మీరు బాగుచేస్తామంటే మాత్రం అది అసంభవమని మనవిచేస్తున్నాను. పరిపాలనలో మార్పులు చేయకుండా ముఖ్యమంత్రిగారు రాత్రింబగళ్లు కష్టపడ్డా, రోజుకు 18 గంటలు పనిచేసినా ఫలితం ఏమిటి? అసలు ఫలితం ప్రజలకు కనపడాలి. మీరు కష్టపడితే, ఆ కష్టంయొక్క ఫలితం ప్రజలకు సంతృప్తి కలుగుతుంది, ఫరవాలేదు. ఈ పని చేస్తున్నారని అనుకొంటారు. ప్రాజెక్టుల పరిస్థితి ఎట్లా ఉందో చెపుతాను. శ్రీశైలంలో పనులకు 23 కోట్లకు ఎస్టిమేట్ అవుతే 26 కోట్లకు టెండర్లు పిలిచారు, అయితే ఆ టెండర్స్‌ను కేన్సిల్ చేసి మళ్లీ పెడితే 53 పర్సెంట్ లెస్ వచ్చింది, అంటే 10 1/2 కోట్లకు వచ్చింది. కాంట్రాక్టరు ఆ పనిని చేస్తే సకాలంలో బిల్లు ఇవ్వనందున వాడు పారిపోయే పరిస్థితి ఉంది. అలాంటప్పుడు మీరు అతనిని ఎంకరేజ్ చేసినట్టా లేక డిస్కరేజ్ చేసినట్టా అని అడుగుతున్నాను. అందువల్ల పనులు చేసిన వారికి వెంట వెంటనే డబ్బును ధిలీజ్ చేసే పద్ధతిలో మీరు ఆలోచించండి. నేను ఈ విషయాలన్నీ ఎక్కడినుంచో తెచ్చి చెప్పడంలేదు, నా అనుభవంలోకి వచ్చిన ప్రతి విషయాన్నీ మీ దృష్టికి తెస్తున్నాను, దయచేసి ఈ పరిస్థితిలో మార్పు తెండి. లేకుంటే మేము బడ్జెట్ గురించి చర్చించాం, బడ్జెట్‌ను పాస్ చేశాం అంటే ఊర్లోకి పోతే ఏం తెచ్చావని జనం అడుగుతున్నారు. వాడికి ఏమీ తెలియదు; మన ప్రాంతానికి ఫలానా ఫథకం వచ్చింది అంటే ఏది, ఎక్కడ, ఏడంగ వచ్చింది అని జనం పశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. వారు ఏ విధంగా ప్రశ్నిస్తారంటే ఒక మోటు సామెత చెప్పినట్టు వుంటుంది. ఒక ఉదాహరణ చెపుతాను. నీటాం కాలంలో నవాబు పిల్లలే గెజిటెడ్ ఆఫీసర్లు. ఆ కాలంలో ఒక తహసిల్దారు ఒక ఊరికి వస్తే ఆ ఊరి పట్వారీ అతనికి ఈత నేర్పుతున్నాడు. చెరువులో అతనికి ఈత నేర్పుతుంటే ఒక గొర్రెల కాపరి గొర్రెలను మేపుతూ అటువెపు వచ్చి గట్టుమీద నీలబడి చూస్తూ అంత పెద్దాయనకు ఈత రాదా అని హీ హీ అని నవ్వాడు. అతను నవ్వితే పట్వారీకి కోపం వచ్చి అరేయ్, నువ్వేమో గొర్రెలు కాసే మనిసివి, అయన నీ ఎత్తు పుస్తకాలు చదివిండు, ఎరికేనా అని అన్నాడు. అప్పుడు ఆ గొర్రెల కాపరి ఏమన్నాడంటే నిజమే, ఆయన

నా ఎత్తు పుస్తకాలు చదిపిండు, కాని గిన్నిస్ బుక్స్ నోట్స్‌కి పోతే అరుగుతుందా అని అడిగాడు· అంటే వాడు అంత సింపుల్‌గా అడుగుతాడు· ఈనాడు జనం అనేక ప్రశ్నలు అడుగుతున్నారు, మనను తినేయగలిగే పరిస్థితిలో జనం ఉన్నారు ఈవేళ· అది గమనించాలని కోరుతున్నాను· ఈరోజున పరిస్థితులు వివిధంగా ఉన్నాయో, పరిపాలన ఏ విధంగా ఉందో ఒక ఉదాహరణ చెప్పదలచుకొన్నాను· ఈ విషయాన్ని సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి· నక్కెకల్‌లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఒక మేట్రన్ ఉంది, అది అడ పిల్లల హాస్టల్· ఆమె అడ పిల్లల హాస్టల్‌లో ఉండి తప్పుడు పనులు చేస్తుంటే మేము కలక్టరుకు చెపితే ఆమెను ప్రక్కకు వేశారు· కాని ఆమె ఎవరికి డబ్బులు ఇచ్చిందో, ఏం కాలపెట్టిందో కాని రాత్రికి రాత్రే అక్కడ వున్నామెను ట్రాన్స్‌ఫర్ చేయించింది· నేను కలక్టరు దగ్గరకు పోయి ఇదెక్కడి అన్యాయం, ఇక్కడ ఏమైనా అయితే ఆ బద్‌లాం నీకూ, నాకే అందరికీ మచ్చుకొంటుంది, మెదక్ జిల్లాలో ఇప్పటికే చాలా గోల జరిగిందని చెపితే ఆ మేట్రన్ సోషల్‌వెల్ఫేర్ ఆఫీసర్ దగ్గరకు వెళ్లి కలక్టర్ చెపితే నన్ను, మారుస్తావా, నిన్ను తంతానని బెదిరించింది· అంటే ఈరోజున ఎవరు మీద పెత్తనం చేసే పరిస్థితి ఉందో ఆలోచించండి· ఇలాంటి స్థితిలో ప్రభుత్వం ఉందని మనవిచేస్తున్నాను· ఇలాంటి ఉదహరణలు ఎన్ని చెప్పాలన్నా చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను· అందువల్ల నేను చెప్పదలచుకొన్నది ఒక్కటే, మీరు డబ్బు సక్రమంగా ఉపయోగపడేట్టు చూడకపోతే, ప్రజలపై పన్నులువేస్తే పన్నుల మోత మీగులుతుంది తప్ప అభివృద్ధి మాత్రం కనపడదు· కాబట్టి మీరు మొదట పరిపాలనను సంస్కరించండి, అవిధంగా చేసినప్పుడే అభివృద్ధి గోచరమవుతుంది, లేకుంటే ఎక్కడికక్కడే డబ్బు మాయమై అభివృద్ధి అనేది కాగితాలకు మాత్రమే పరిమితమవుతుంది, అవిధంగా కాకుండా చూడాలని మాత్రం మనవిచేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్ష, 1996-97 సంవత్సరానికి గాను ప్రణాళికేతర బడ్జెట్ క్రింద 11,965 కోట్ల 96 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది· అదేవిధంగా 2,988 కోట్ల 77 లక్షలు ప్రణాళిక క్రింద ఖర్చుపెట్టడానికి ఈ బడ్జెట్‌ను సమర్పించడం జరిగింది· గౌరవ ఆర్థిక శాఖ మంత్రి అశోక్ గజపతిరాజుగారు బడ్జెట్‌ను సమర్పించేటప్పుడు "కష్టసాధ్యమైన బడ్జెట్‌ను రూపొందించడంలో శ్వేతపత్రాలపై వివిధ వర్గాల ప్రజలనుంచి ప్రభుత్వానికి అందిన అభిప్రాయాలు అనే ఒక నూతన ఉపకరణం నాకు ఎంతగానో తోడ్పడింది" అని చెప్పారు· అంటే అశోక్ గజపతిరాజుగారికి ఇది కష్టతరమైన బడ్జెట్· అని ప్రజలనుంచి కితాబు అందిందా అని ఈవేళ నేను మీద్వారా వారిని అడగదలచుకొన్నాను· ఈ బడ్జెట్ అనేది పురోగమనంలోకి ప్రవేశిస్తుందని మేము కూడా ఆశించాం, ప్రజలు కూడా ఆశించారు· కాని పురోగమనంలోకి ప్రవేశించలేదు సరికదా ఏరకంగా తిరోగమనంలోకి ప్రవేశించిందో మనమంతా ఆలోచించవలసిన అవసరం ఉంది· ఈవేళ బడ్జెట్‌వల్ల ఏమైనా అభివృద్ధి పనులు కొనసాగుతాయని మేము ఆశించాం కాని అభివృద్ధి పనులు ఒక్కటికూడా కొనసాగే పరిస్థితి లేదని తెలిసిపోయింది· అయితే గత మాసంలో జరిగిన సమావేశాలలో మంత్రిగారు ఒక విషయం చెప్పారు· శ్వేతపత్రంపై

చర్చించడానికి తగిన సమయం లభించిందని వారు చెప్పారు. అప్పుడు శ్వేతపత్రంపై చర్చించి ఈ మాసంలో జరిగే సమావేశాలలో కేవలం అభినేతిగురించే, కుంభకోణాలగురించే చర్చిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. కానీ ఇప్పుడు పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు అభినేతి ఎంతదాకా వచ్చిందంటే మనం గొంతుదాకా మునిగిపోయే పరిస్థితి వచ్చిందని మనవిచేస్తున్నాను. అంటే ఈ ప్రభుత్వం అభినేతిలో కూడుకొన్న ప్రభుత్వంగా ఉండని అందరూ బాధపడుతున్నారు. మరోవైపున ధరల పరిస్థితి చూస్తే ధరలు ఆకాశాన్నంటుతూ ప్రజలు పాతాళానికి దిగజారే పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. అసలే ధరలు పెరిగిపోయి ప్రజలు పాతాళానికి క్రుంగిపోయే పరిస్థితులు ఉంటే మరోవైపు పన్నులను పెంచడం జరిగింది. ఈనాడు నీటితీరువాను పెంచారు, కరెంట్ ఛార్జీలను పెంచారు, కరెంట్ ఛార్జీలను తగ్గించామని చెప్పి రైతులను ఉపశమింపజేసే ప్రయత్నం చేస్తున్నారు, అయినా రైతులంతా ఉద్యమించడానికే ముందుకువచ్చారన్న విషయాన్ని ఈ ప్రభుత్వం మర్చిపోకూడదని మనవిచేస్తున్నాను.

5.50 సా. అదే రకంగా కరెంటు విషయంలో గతంలో రు. 50 లు ఇచ్చిన దానిని పెంచారు. మొదటి సారి రు. 50 లు తగ్గించారు. రెండవ సారి రు. 50 లు మొత్తం రు.100లు తగ్గించారు. ఈ రకంగా మూడు హెచ్.పి కి రు. 450లు కట్టవలసిన పరిస్థితి వచ్చింది. అనాడు కేవలం రు. 150 లు కట్టవలసిన పరిస్థితి ఉండేది. పెంచిన దానికి కారణం ఏమంటే ఏదో రకంగా బోర్డు నడపాలనే ఉద్దేశ్యం వారికి ఉంది. మీగతా ప్రజలకు కాని, రైతులకు కాని ఇచ్చినట్లయితే బోర్డు మూయవలసిన పరిస్థితి ఉందా? బోర్డు ఎప్పుడూ కూడా మూయవలసిన పరిస్థితి లేదు. కరెంటు ఉత్పత్తి సక్రమంగా చేసి, లో వోల్టేజీ ప్రాబ్లమ్ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్ కాకుండా రైతులకు అందించడానికి ప్రయత్నం చేసిందా? 18 గంటలు కరెంటు ఇస్తామని ప్రభుత్వాలు చెప్పడం జరిగింది. చంద్రబాబునాయుడుగారు ఖచ్చితంగా 9 గంటలిస్తామంటున్నారు. కాని 9 గంటలు కూడా ఇవ్వడం లేదు. రైతులు బాధ పడుతున్నారు.

హైదరాబాదు సిటీలో కూడా కేవలం రెండు గంటల కోత అన్నారు. ఉదయం రెండు గంటలు సాయంత్రం రెండు గంటలన్నారు. కాని హైదరాబాదులో 8 గంటలు కూడా ఇవ్వడం లేదు. ఈనాడు కరెంటు లేకపోవడం వల్ల నీరు స్టాగ్నేషన్ ఉండడం వల్ల చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు పెరిగిపోయాయి. దోమల మందు కొట్టలేని పరిస్థితి. దోమలను నివారించలేని పరిస్థితికి ఇవ్వాళ ప్రభుత్వం దిగజారిపోయింది. కార్పొరేషన్ వారు కాని, మలేరియా డిపార్ట్‌మెంట్ వారు కాని చెత్తా చెదారం ఎత్తేయడం లో కాని, దోమలను నివారించడంలో కాని ఒక్క పైసా ఖర్చు పెట్టడం లేదు. దీని వల్ల ప్రజలు అందోళన చెంది అనారోగ్యానికి గురవుతున్నారు.

పెట్రోలు, డీజిల్ ధర పెరగడం వల్ల బస్ ఛార్జీలు పెంచామన్నారు· మెట్రోఎక్స్‌నర్ పేరుతో బస్‌లు వేశారు· చార్మినార్ నుంచి అలియాబాద్‌కు వస్తే ఆటోలో 2, 3 వెళితే రు·5 లవుతుంది· అదే మెట్రోఎక్స్‌నర్‌లో ఒక్క మనిషి వెళితే రు· 5లు అవుతుంది· పేరు కొత్తగా పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారు· ఆర్·టి·సి వారు స్వచ్ఛందంగా సేవ కొత్తగా పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారు· ఆర్·టి·సి· వారు స్వచ్ఛందంగా సేవ చేస్తారు· లాభాలు పొందుతున్నారు· ప్రజల సేవే మా కర్తవ్యం అంటున్నారు· దానికి వారిని అభినందించాలి· ఒక వ్యక్తికి రు· 5/-లు వసూలు చేస్తున్నారు· దీనికి ఎవరు బాధ్యులు? ఒక్క పైసా పెంచినంత మాత్రాన గగ్గోలు పెడుతున్నారంటున్నారు· చెప్పడానికి ఒక్క పైసా కాని మీరు ఇచ్చిన బస్‌లలో ఏ రకంగా వసూలు చేస్తున్నారు?

అదే విధంగా ఎంప్రో టాక్స్, ప్రొఫెషనల్ టాక్స్ పెంచారు· అదే రకంగా అన్ని టాక్స్‌లు పెంచుతున్నారు· పాల ధర పెంచారు· డెయిరీ పాల ధర పెంచడమే కాకుండా మినరల్ వాటర్ అమ్ముతున్నారు· నిజంగా రైతుకు న్యాయం చేస్తున్నారా? ప్రభుత్వం అర్థం చేసుకోవాలి· పాల ధర రు· 8, 10 లు లీటర్‌కు ఇస్తున్నాము· మినరల్ వాటర్ రు· 12 నుంచి 15 లకు అమ్ముతున్నారు· ఈ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదు? మినరల్ వాటర్ రు· 5 లకు ఇస్తూ పాల ధరలో సగం ధరకే ఇచ్చినట్లయితే ప్రజలకు కొంత సేవ చేసిన వారవుతారు· అది ఎందుకు చేయలేకపోతున్నారు?

చిన్న పిల్లలకు ఒకటవ తరగతి పుస్తకం రంగులలో ఓ·డి·ఎ· బ్రిటిష్ గవర్నమెంట్ అందిస్తోంది· మూడు నెలలవుతోంది· పాఠ్యపుస్తకాలను ముద్రించి అందించలేకపోతున్నారు· ప్రింట్ చేసే వారు రు· 6 కోట్ల రూపాయలను సద్వినియోగం చేయడం లేదు· నాశిరకమైన క్వాలిటీ పేపర్ తెచ్చి రంగు రంగుల పుస్తకాన్ని ప్రింట్ చేస్తామని చెప్పిన వ్యక్తి ఈ రోజుకు కూడా ఇవ్వలేకపోవడం కారణం ఏమిటి? జీరో అవర్‌లో చెప్పాము· ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము· కాని ఈరోజుకు కూడా ఈ సభలో ఎడ్యుకేషన్ మినిస్టర్ గాని, ముఖ్యమంత్రిగాని ఏమీ చర్య తీసుకోలేదు· చిన్న పిల్లలకు పుస్తకాలు ఇవ్వలేని దుస్థితి ఎందుకు? అవినీతిగా ఉండడం వల్లే ఈ దుస్థితికి కారణం·

గ్రంథాలయాలలో పుస్తకాలు 35 శాతం· నుంచి 50 శాతం డిస్కౌంట్ తీసుకుంటున్నారు· ఈ విషయం ఉదయం కూడా చర్చించాము· దానికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయమంటే వెనుకంజవేస్తున్నారు· కమీషన్ వేశాము, రిపోర్టు రావాలి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూస్తున్నారని తప్పుగా సభకు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని ఎవరయితే అధికారులు అవినీతికి పాల్పడుతున్నారో వారి మీద చర్య తీసుకునే ధైర్యం ఉందా?

అదే రకంగా కలప విషయం· ముఖ్యమంత్రిగారు చెట్ల నాటే కార్యక్రమం చేప్పారు· అందరినీ భాగస్వాములు కమ్మన్నారు· సర్పంచ్ మొదలు ఎం·ఎల్·ఎ·,

ఎం.పి.లను, అధికారులను భాగస్వాములను చేయమన్నారు. కలప ఏ విధంగా దొంగతనంగా అమ్ముకంటున్నారో ఎవరి చర్యల వల్ల అడవులు నష్టపోతున్నాయో ఆ ఫీల్డ్ కన్సర్వేటర్ ఆఫీసర్ మీద చర్య తీసుకుంటుందా? అతని అవినీతి సభ దృష్టికి తీసుకు వచ్చాము. దాని మీద ఇంతవరకూ చర్య తీసుకోలేదు. ఎందుకు తాత్సారం చేస్తున్నారు? ఎందుకు డిలే చేస్తున్నారు?

ప్రాజెక్టు విషయంలో చెబుతున్నారు. మద్దాసుకు చంద్రబాబునాయుడుగారు ఈ సంవత్సరం మంచినీళ్లు అందిస్తామంటున్నారు. కానీ హైదరాబాదు సిటీకి, జంటనగరాలకు నీళ్లు అందిస్తామని గత దశాబ్దం నుంచి కూడా చెబుతున్నారు. ఈ ప్రభుత్వం గతంలో రెండు సార్లు ఉంది. ఈ సారి వచ్చినా హైదరాబాదు సిటీకి కృష్ణా జలాలను తరలించడానికి 2000 సంవత్సరంలో పూర్తి చేస్తామంటున్నారు. కానీ నేను అడుగుతున్నాను. 5.5 బి.ఎం.సీలు కూడా కేంద్ర ప్రభుత్వం రు. 640 కోట్లు గ్రాంట్ చేసినా కానీ ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. ఒక్క తెలుగు గంగకు రు. 1000 కోట్లు ఖర్చుపెట్టుకోవడం జరిగింది. జంటనగర ప్రజలకు నీటి ఎద్దడిని శాశ్వతంగా నిర్మూలించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? కాలయాపన జరుగుతోంది. తెలంగాణా ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఎన్ని ప్రాజెక్టులకు పూర్తి చేయడానికి ఎన్ని వందల కోట్ల రూపాయలు కేటాయించారు? తెలంగాణా ప్రాంతం అభివృద్ధి పరచడానికి, అసమానతలను తొలగించడానికి ఏమీ ప్రయత్నం చేయడం లేదు. ఎంత సేపూ చెప్పేది ఒకటి. చేసేది ఒకటి. జంటనగరాలకు నీళ్లు లేవు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులకు నీళ్ల గురించి చర్య తీసుకోలేదు. ఏమీ కేటాయించలేదు.

ఉద్యోగస్థులకు కూడా ఎన్నో ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఇంజనీర్లు, ఉపాధ్యాయులున్నారు. పోలీసు డిపార్టుమెంటు వారున్నారు. తెలంగాణా వారికి ప్రమోషన్లు ఇవ్వండి. ఎందుకంటే రిటైర్ అయ్యే ముందు పదవితో రిటైర్ అయ్యామన్న సంతోషం కలుగజేయాలి. ప్రమోషన్స్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారు. డి.పి.సీ. లిస్టులు రాలేదు, కోర్టుకి వెళ్లారని అంటూ జాప్యం చేస్తున్నారు. అదే రకంగా డి.పి.సి పెట్టడం లేదు. కోర్టులలో కేసులు పెండింగ్ ఉన్నాయని తెలంగాణా అధికారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉద్యోగస్థుల పట్ల సెక్రటేరియట్‌లో ఏవిధంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది. పోలీసు డిపార్టుమెంట్‌లో మొన్ననే జరిగింది. ఎస్.ఐ. నుంచి డి.ఎస్.పి, డి.ఎస్.పి నుంచి అడిషనల్ ఎస్.పీ., ఎస్.పీ. ప్రమోషన్స్ దొరకడం లేదు. ఇంజనీర్ల విషయంలో ఎ.ఇ.లకు డి.ఇ.ఇ.లు, ఇ.ఇ.లు, ఎస్.ఇ.లు., సి.ఇ.లు పోస్టులకు ప్రమోషన్స్ ఇవ్వడం లేదు. ఎవరయినా వారి మనుషులుంటే, దగ్గర బంధువులు ఉంటే వారికి మాత్రం ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం. తెలంగాణా వారికి అన్యాయం జరుగుతోంది. అది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ ఓల్డ్ సిటీలో ఉంది. ప్రతి సంవత్సరం రు.4.50 కోట్లు కేటాయించేవారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా

కేటాయించలేదు· కారణం ఏమిటి? 1981 లో అంజయ్యగారు ఉన్నప్పుడు పాత పట్టణం పొందూ, ముస్లింల సమ్మక్కత గురించి పాత పట్టణం డెవలప్ చేయడానికి రు· 4·50 కోట్లు కేటాయించారు· ఈ ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్నాము· ముఖ్యమంత్రిగారు పాత పట్టణం సందర్శించినప్పుడల్లా మేము ప్రతి సారి చెబుతున్నాము· రు· 10 కోట్లు కేటాయించమని అడుగుతున్నాము· ఇప్పుడు ఈ రు· 4·50 కోట్లు కూడా కేటాయించకపోవడం శోచనీయం· పాత పట్టణం అభివృద్ధి పరచడానికి, మత సామరస్యం పెంచడానికి కృషి చేయాలి· 1990-91లో మత సంఘర్షణలు జరిగినప్పుడు 200 మంది ప్రాణాలు కోల్పోయిన దానిలో కె·వి· రమణాచారి కమిషన్ ఏర్పాటు చేశారు· దానిని ఇంతవరకూ అమలు చేయలేకపోతున్నారు· అతను ఇచ్చిన సూచనలు ఏమిటి? ఆ రిపోర్టులో ఏముంది? ఇంతవరకూ ఆ రిపోర్టు చూడడానికి వీరికి సమయం లేదు· వీరు అభివృద్ధి చేయడం లేదు·

అదే రకంగా స్కూల్స్ విషయం· హైదరాబాదు సిటీలో మారుమూల గ్రామాలలో కూడా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికి వాటికి బిల్డింగ్స్ లేవు· ఉపాధ్యాయులు లేరు· ఒక్కో బిల్డింగ్‌లో మొదటి షిఫ్ట్, రెండవ షిఫ్ట్, మూడవ షిఫ్ట్ నడుపుతున్నారు· ఇంత అధ్వాన్న పరిస్థితిలో ఉంది· టీరో రిజల్ట్స్ వస్తున్నాయి· 30 వేల మంది టీచర్ పోస్టులను అపాయింట్ చేస్తామని చేయడం లేదు· అలస్యం చేస్తున్నారు·

మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చిన భూములను కానపాడతామంటున్నారు· 12 సంవత్సరాల నుంచి మేము ఎన్నో విషయాల గురించి చెబుతున్నాము· శాతం చెరువు 100 ఎకరాల భూమి, దానిని కబ్జా చేస్తున్నా ఈ ప్రభుత్వం ఏమీ అనడం లేదు· అదే విధంగా చరిత్రాత్మకమైన గోలుకొండ అఠారా సిడి ఉంది· దానిని ఎంక్రోచ్ చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· లంగర్ హౌస్ చెరువు ఆక్రమించినా పట్టించుకోవడం లేదు· ఇవ్వాళ మునిసిపాలిటీ ప్లే గ్రౌండ్స్, కార్పొరేషన్‌వి కూడా దొంగడాక్యుమెంట్స్ తో కబ్జా చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు· ఈ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను· మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది· ప్రభుత్వ దృష్టికి 12 సంవత్సరాల నుంచి తెస్తున్నా ఏ చర్యా తీసుకోవడం లేదు· ప్రభుత్వ భూములన్నీ కూడా భూ బకాసురులు కబ్జా చేస్తున్నారు·

శ్రీ ఎం· శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ కావాలి· నీటిని గురించి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు లేరు· తరువాత అడగండి·

శ్రీ ఎం· శేషగిరిరావు:- అసెంబ్లీలో కూడా బోర్ నీళ్ళు లాగిస్తున్నారు· ఒక ప్లేస్ వేసుకునే గతి లేకుండా పోయింది· ముందు ఇక్కడ నీళ్ళ సంగతి చూడండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– సభ్యులు అడిగిన దానిలో అర్థం ఉంది· బోర్ నీళ్ళు తాగిస్తున్నారు· దానివల్ల ఇబ్బందులు వస్తాయి· మంచినీళ్ళు తాగించమని అడుగుతున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను చూస్తాను·

6·00 సా· *శ్రీ వై· కిష్టా రెడ్డి (కల్వకుర్తి):– అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల రాష్ట్ర ప్రజానీకానికే కాదు, పాలక పక్షమైన తెలుగు దేశం పార్టీకి పని చేసి పోట్ల వేసిన మీత్ర పక్షాలకు కూడా చాలా నిరాశను, నిస్పృహను కలుగజేసింది· పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారు హామీలు ఇచ్చిన మేరకు ప్రకటన చేసిన మేరకు రాష్ట్ర బడ్జెటు రూపొందించబడలేదని సభా ముఖంగా తెలియజేస్తున్నాను·

కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ రెండు రూపాయల కిలో బియ్యాన్నీ రు· 3·50కు పెంచడం 20 కిలోలకు తగ్గించడం అదే విధంగా స్టాంప్ వడ్డతి పెంచడం రాష్ట్రంలో ప్రొఫెషనల్ టాక్స్, ఎంట్రీ టాక్స్, ఎంటర్ టాక్స్ నీటితీరువా పెంచడం వల్ల అన్నీ విషయాలకు సంబంధించి ప్రజలు మోయలేని భారం మోస్తున్నారు· వాస్తవ విషయాన్ని పాలక పక్షానికి సంబంధించిన వారు సహృదయంతో గుర్తించాలని కోరుతున్నాను· అధ్యక్షా, ఈనాడు బడ్జెటు రూపొందించిన సందర్భంలో అన్ని రంగాలలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, అభివృద్ధి చెందిన ప్రాంతాలలో సమానంగా వెనుకబడిన జిల్లాలను ముందుకు తీసుకు పోవడానికి బడ్జెటులో నిధులు కేటాయించే విధంగా రూపొందించబడలేదు·

ఈనాడు ఏ మాత్రం నీటి పారుదల సౌకర్యం లేని ప్రాంతాలకు తరచుగా కరువు పరిస్థితులకు గురయ్యే ప్రాంతాలకు కేవలం బోర్ల ద్వారా, బావుల ద్వారా, కరెంటు పైన ఆధార పడి వ్యవసాయం చేసుకునే ప్రాంతాలకు అన్ని రంగాలలో వెనుకబడిన ప్రాంతాలకు బడ్జెటులో ప్రత్యేకమైన కేటాయింపులు జరగలేదు· సభా ముఖంగా తెలంగాణా శాసన సభ్యునిగా, వెనుకబడిన జిల్లా శాసన సభ్యునిగా మీ ద్వారా ఆర్థికమంత్రి గారిని అడుగుతున్నాను· వేదనా పూర్వకంగా మనవి చేస్తున్నాను· ఇలాంటి వెనుక బడిన ప్రాంతాలు సౌకర్యం లేని ప్రాంతాలు తెలంగాణాలో, రాయలసీమలో కోస్తాలో వున్న అట్టి ప్రాంతాలకు మానవతా హృదయంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి పరచడానికి ప్రయత్నాలు కొన సాగించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను·

విద్యుచ్ఛక్తి విషయం తీసుకున్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం బోర్ల యొక్క పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మొత్తం మీద వ్యవసాయానికి 9 గంటలు ఇవ్వడానికి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

నిర్ణయం తీసుకోవడం ఇది ఏ రకంగా వెనుకబడిన ప్రాంతాలకు నీటి వనరులు లేక బావుల పైన అధారపడి వ్యవసాయం చేసే ప్రాంతాలకు న్యాయం చేసేటట్లుగా లేదు· చాలా అన్యాయం జరుగుతుంది· కరువు అంటె అంతగా తెలియని జిల్లాలో సారవంతమైన భూములు ఉన్న జిల్లాలకు సాగునీటి సౌకర్యాలు అధికంగా ఉన్న జిల్లాల్లో 9 గంటలు కరెంటు ఇచ్చి 5 సంవత్సరాలలో మూడు సంవత్సరాలు కరువుకు గురయ్యే ప్రాంతానికి, త్యాగడానికి మంచినీళ్లు దొరకని ప్రాంతాలకు 9 గంటలు కరెంటు ఇస్తామంటే న్యాయం కాదు· దాని వల్ల ఆ ప్రాంతంలో వ్యవసాయం చేయలేని దుర్భరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది· రాష్ట్రం మొత్తం ఒకే తీరుగా కాకుండా అక్కడి పరిస్థితులను అవసరాలను, అక్కడి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కరెంటు సరఫరా చేయాలని బోర్డు వారికి మనవి చేస్తున్నాను· అని ముఖ్యమంత్రిగారు పదే పదే చెబుతున్నారు· మనం అందరమూ కష్టపడి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుద్దామని, అన్ని రంగాలలో ముందుకు తీసుకు వద్దాము, రాజకీయం చేయవద్దని అంటున్నారు· సభా ముఖంగా అడుగుతున్నాను· ఈరోజు జిల్లాలో జరుగుతున్నది ఏమిటి? ప్రతిపక్షానికి సంబంధించిన వారు, స్వతంత్ర అభ్యర్థులు ఉన్న నియోజక వర్గాలలో కనీసం రైతులు డబ్బు కడితే ట్రాన్స్‌ఫార్మర్స్ వచ్చి నాలుగు నెలలు అయినా ఆ జిల్లాకు సంబంధించిన మంత్రిగారి చర్యవలన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చిన పాపాన పోలేదు·

వారి నియోజక వర్గంలో 1300, 1400 పక్కా ఇళ్లు మంజూరు చేస్తే మా నియోజక వర్గాలలో 700 ఇళ్లు మంజూరు చేయడం ఏ రకమైన న్యాయం? ఇ·ఎ·ఎస్·లో పాలక పక్షానికి సంబంధించిన శాసన సభ్యులు నూటికి నూరు శాతం, 90 శాతం పనులు ప్రతిపాదనలు వస్తే, అవసరమైనవి, న్యాయమైనవి ప్రజలు కోరుకున్న పనులు 50 శాతం కూడా మాకు ఇవ్వడం లేదు· ఇవ్వకపోవడం ఏ రకమైన న్యాయం? జిల్లా ప్రజా పరిషత్తు నిధుల నుంచి కాని, ఇతర నిధుల నుంచి కాని మొజారిటీ ఉన్న చోట ఇలా జరుగుతోంది· న్యాయంగా, ధర్మంగా ముఖ్యమంత్రిగారు వ్యవహరిస్తే మేము కూడా వారితోబాటు చిత్తశుద్ధితో, నిజాయితీగా, సేవా భావంతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడానికి వారికి చేయూతనిస్తామని మనవి చేస్తున్నాను· వారు కూడా మంచి సంప్రదాయం నెలకొల్పి అదరినీ న్యాయమైన, సమానమైన దృష్టితో చూడడానికి ప్రయత్నం చేస్తే మా సహాయ సహకారాలు ఉంటాయి·

6·10 సా· మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకు సంబంధించి తెలంగాణా ప్రాంతంలో ఈ నాటికి కూడా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి కూడా నీటి వనరులను కల్పించడంలో కానీ, అభివృద్ధి పరచడంలో కానీ పాలక పక్షాలు నిర్లక్ష్యం చేస్తున్నాయనే అభిప్రాయాన్ని తొలగించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలో వున్న ప్రాంతాలకు ప్రత్యేకించి ఎడారిగా మారే ప్రమాదం వున్న పాలమూరు కరువు జిల్లాకు నీటి పారుదల పథకాలు ఎత్తిపోతల పథకం కానీ, నెట్టంపాడు ప్రాజెక్టు కానీ, భీమా ఫేజ్ వన్ మరియు

ఫేజ్ ఐ కానీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకము ఏదయినా కానీ ప్రాధాన్యత ఇచ్చి ఆ జిల్లా రైతాంగాన్ని సంవత్సరం మొత్తం మీద బ్రతుకుతెరువు కల్పించే ఉపాధి కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను· ఈనాడు తీవ్రవాద సమస్య వున్నది· సామాజిక సమస్యలు గతంలో అనేక సందర్భాలలో మంత్రులు కానీ, జిల్లాకు సంబంధించిన అధికారులు కానీ ఆ ప్రాంతాలకు వచ్చినప్పుడు ఆ ప్రాంతాలలో ప్రత్యేకమైన ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆ ప్రజానీకానికి పని కల్పిస్తామని చెబుతున్నారు· ఈ పాలమూర్ జిల్లాలో ప్రతి సంవత్సరం 10 లక్షల మంది సంవత్సరం మొత్తం మీద ఉపాధి దొరకక ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు బ్రతుకుతెరువు కోసం వలస పోతున్నారు· ఇది అందరికి తెలిసిన విషయమే· తీవ్రవాద ప్రాంతాలుగా గుర్తించబడిన ప్రాంతాలలో కానీ, డార్క్ ఏరియాగా ప్రకటించబడిన ప్రాంతాలలో కానీ అక్కడున్న ప్రజానీకానికి ఉపాధి కల్పించే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి వారిని అదుకోవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· ఇవాళ విద్యా అభివృద్ధి పైన దేశ ప్రగతి అధారపడి వున్నది· ఈ నాడు వున్న విద్యా విధానం పైన ప్రజలకు నమ్మకం లేకుండా పోతున్నదికాబట్టి అందరికి ఒకే రకమైన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది· అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వ అధ్యక్షులు శ్రీ ఎన్·టి· రామారావుగారు కూడా మహబూబ్నగర్ జిల్లాకు ప్రత్యేకించి ఎత్తిపోతల పథకం చేపట్టి జిల్లాను ఆదుకొంటామని చెప్పడం జరిగింది· ఫైనాన్స్ మరియు రెవిన్యూ మంత్రిగా గౌరవనీయ చంద్రబాబునాయుడు వున్న కాలంలో అన్నగారు అనంతపురం జిల్లాను దత్తు తీసుకుని అభివృద్ధి పరచిన విధంగా ఈ వెనుకబడిన మహబూబ్నగర్ జిల్లాను కూడా తమరు దత్తు తీసుకోని అభివృద్ధి పరచాలని జిల్లాశాసన సభ్యులందరు తమరినీ అభ్యర్థించడము జరిగినదని తమరితో మనవిచేస్తున్నాను· ఈ నాడు ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో చాలా అభివృద్ధి చెందిందని చెప్పారు· ఈ నాడు మండల్ సర్వ సభ్య సమావేశంలో తీర్మానాలు చుస్తున్నాము కానీ ఈ నాటి వరకు ప్రతి మండల్ సర్వ సభ్య సమావేశానికి సంబంధించిన అధికారులు హాజరు కావడం లేదని, ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోతున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి· ఇళ్ల నిర్మాణంలో సకాలంలో సిమెంట్ ఇవ్వక, ఇనుప ఊచలు ఇవ్వక, లబ్దిదారులకు డబ్బులు ఇవ్వక పోవడం వలన ఈనాటి వరకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఇళ్ల నిర్మాణం కొనసాగడం లేదు· ఇళ్ల నిర్మాణంలో లబ్దిదారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి· పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఈ అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ఏ రకమైన కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టినా దానికి మేమంతా సహకరించి ఈ రాష్ట్రం అభివృద్ధి చేయడానికి తోడ్పడతామని మనవిచేస్తున్నాను· ఇంతవరకు పెద్దలు రాఘవరెడ్డిగారు ఎంతో అనుభవంతో చెప్పిన మాట నూటికి నూరుపాళ్లు సత్యం· ఈనాడు ప్రతి కార్యాలయంలో కూడా అవినీతి కూరుకుపోవడం వలన ఈ నాడు శాసన సభ్యుడిగా పాలక పక్షానికి చెందిన వారు· చెడితే కూడా వినలేని సరిస్థితి వున్నది· జిల్లాకు సంబంధించిన సర్వ సభ్య సమావేశంలోను, సమీక్షా సమావేశాలలోను కూడా పనులు సరిగా జరగడములేదని శాసన సభ్యులంతా అంటున్నారనే ఇదే విషయం తమరికి మనవిచేస్తున్నాను·

దీనితో బాటుగా నిరుద్యోగ సమస్య అతి ప్రధానమైనది· నిరుద్యోగులంతా కూడా ఈ నూతన ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి మీద ప్రత్యేకమైన ఆశలు పెట్టుకున్నారు కానీ వారందరికి కూడా నిరాశ, నిస్పృహ కలిగింది· నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టాలని మనవిచేస్తూ వున్నాను· మద్యపాన నిషేధం ముఖ్యమైన కార్యక్రమంగా ప్రభుత్వం భావిస్తున్నది· నిజంగా చెప్పాలంటే ఈ ప్రభుత్వం మొట్టమొదట ఈ మద్యపాన నిషేధాన్ని ఎత్తివేయాలని, బియ్యం ధర పెంచకూడదని, కరెంట్ ఛార్జీలు పెంచకూడదని వారి పార్టీకి సంబంధించిన జిల్లా నాయకులే మండల్ సర్వ సభ్య సమావేశాల్లో, మంత్రులు పాల్గొన్న సమావేశాల్లోనే తీర్మానాలు చేస్తూ వుంటే మాకు చాలా ఆశ్చర్యంకలిగింది· అసలు ఇంతకు ముందు మంత్రిగా వున్న వారి స్వగ్రామం అయిన నాగర్ కర్నూల్‌లో అనేక సందర్భాలలో బాటిల్స్ దొరికాయి·· మద్యపాన నిషేధం నిజంగా చాలా మంచి కార్యక్రమం· రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని అమలుపరచినట్లయితే మేము కూడా మా వంతుగా కృషి చేసి మంచి ఫలితాలను అందించడానికి సహకరిస్తామని మనవిచేస్తున్నాను·

ఇక గిరిజనుల గురించి ఒక మాట చెప్పదలచుకున్నాను· స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికి కూడా ఈ నాటి వరకు మా ప్రాంతంలో వున్న లంబాడీలకు కేనస సౌకర్యాలు లేవు, నా నియోజక వర్గంలో 200 తాండాలు వున్నాయి· స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా మా తాండాలకు రోడ్లు లేవు బడులు లేవు వీధి దీపాలు లేవు, పక్కా ఇళ్లు లేవు, మంచి నీటి వసతి లేదని వారు అంటున్నారు· ప్రతి సంవత్సరం నా నియోజక వర్గంలో గిరిజనులు దాదాపు 10 మంది పాముకాటుకు గురి అయి చనిపోతున్న సంఘటనలు వున్నాయి· దయచేసి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమం చేపట్టి వారిని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను· నాకు మొదటిసారిగా బడ్జెట్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్ష, ఈ రోజు····

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– అధ్యక్ష, నాకు సమయం ఇవ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి· అయన మాట్లాడిన తరువాత మీకు ఇస్తాను·

(అంతరాయం)

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్ష, అధికార పార్టీగా మమ్మలను విన్నమాపు పూస్తున్నారు· మేము ఉదయం నుంచి కాచుకొని వున్నాము· 200 షెడ్యులుకు సభ్యులు

వుంటే ఇప్పటికి కూడా మాట్లాడడానికి అవకాశం కలుగలేదు· అదే బి·జె·పి· పార్టీ సభ్యులు ముగ్గురు వుంటే ఇద్దరికి అవకాశం దొరికింది· దామాషా ప్రకారం మాకు 80 మందికి ఛాన్స్ రావాలి· కాంగ్రెస్ పార్టీ వారు 26 మంది వుంటే అయిదుగురికి ఛాన్స్ రావాలి· కానీ అయిదుగురిలో ముగ్గురికి ఛాన్స్ ఇచ్చారు· మాకు మాత్రం ఛాన్స్ రాలేదు·· సాయంత్రం అయిపోతున్నది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇవన్నీ అవసరం లేదు·

Sri R. Chandrasekhar Reddy:- We cannot claim it as a matter of right. No Member can claim to speak as a matter of right. He should try to catch the attention of the Chair and wait for his turn to speak.

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– బడ్జెట్ మీద మాకు మాట్లాడే హక్కు వున్నది· రైతుల సమస్య మీద మాట్లాడవలసినవి చాలా వున్నాయి· అవకాశం యివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇస్తాను కూర్చోండి· చంద్రమోహన్‌రెడ్డిగారు మాట్లాడండి·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, ఎట్టకేలకు నాకు అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను· ఈ బడ్జెట్ కేటాయింపులలో వ్యవసాయ రంగానికి అదే విధంగా సాంఘిక సంక్షేమానికి, యువత సంక్షేమానికి నిధుల కేటాయింపు చూస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల మీద, బలహీన వర్గాల మీద, యువత మీద శ్రద్ధ వున్నదనేది ఉదాహరణగా చెబుతున్నాను· బడ్జెట్ కేటాయింపులలో ఈ రంగాలకు కేటాయించడమే గాకుండా రెండు సంవత్సరాల నుంచే ఇంచుమించు సంవత్సరం తొమ్మిది నెలల తెలుగుదేశ ప్రభుత్వ పరిపాలనలో శాంతి భద్రతలు కూడా కాపాడబడ్డాయి· 6·20 ఉదాహరణకు పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇక్కడ కూడా ఎలాంటి సా· అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఈ ప్రభుత్వం కాపాడగలిగింది· గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రులను పదవి నుంచి దించే దానికోసం కొన్ని వందల మంది అమాయకుల ప్రాణాలను తీసే దానికి కూడా ఆ ప్రభుత్వాలు వెనుకాడలేదు· అదే విధంగా ముఠా రాజకీయాలు మాస్తే కాంగ్రెస్ పరిపాలనలో వాళ్ల శాసన సభ్యులను వాళ్లే చంపుకున్న ఘనత ఆ ప్రభుత్వానికి దక్కింది· ఈ నాడు ఈ ప్రభుత్వం అలాంటివి లేకుండా కాపాడగలిగింది· 8 1/2 పరిపాలనా కాలంలో మత సామరస్యాన్ని కాపాడగలిగాము· కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు మత సామరస్యానికి భంగం కలిగింది· వ్యవసాయ రంగం విషయానికి వస్తే రు· 800 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది· ప్రధానమైన తెలుగుగంగ ప్రాజెక్టుకు రు· 100 కోట్లు యివ్వడం జరిగింది· ఎస్·ఆర్·బి·సి·కి రు· 40 కోట్లు, ఎస్·ఎల్·బి·సి·కి రు· 50 కోట్లు ఈ విధంగా

బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి· ఒక విషయంలో మాత్రం మేము కేవలం హొగడ్తలే గాకుండా కొన్ని సూచనలు ఇచ్చే దానికి కూడా వెనుకాడము· కానీ కొన్ని ప్రతిపక్షాలు మాత్రం కేవలం విమర్శించడానికి పనిగట్టుకున్నాయి· మంచిని మంచి అనే సహృదయం కూడా వాళ్లకు లేకుండా పోవడం దురదృష్టకరం· ఉదాహరణకు సోమశిల ప్రాజెక్టు నెల్లూరు జిల్లాలో వున్నది· దానికి రు· 50 కోట్లు ఇస్తే ఆ ప్రాజెక్టు పనులు పూర్తి అవుతాయి· గత 10 సంవత్సరాలుగా గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు కానీ, ఇప్పుడు కానీ కేవలం రు· 8 కోట్లే కేటాయించారు· దీనిలో రు· 5 కోట్లు జీతాలకే పోతున్నాయి· మిగతా రు· 3 కోట్లు మాత్రం పనులకు ఖర్చు పెట్టడం జరుగుతున్నది· ఆ రు·3 కోట్లలో గత సంవత్సరం అరియర్స్ వుంటే వాటికి కట్టడానికి సరిపోతుంది· ఈ విధంగా ప్రతి సంవత్సరం రేట్లు పెరిగే దానిలో ఆ ప్రాజెక్ట్ కాస్ట్ రు· 50 కోట్లు రు· 50 కోట్లగానే మిగిలిపోతుంది తప్ప ఆ ప్రాజెకుట్ల ఎప్పుడు పూర్తి అవుతుందో ఆర్థం కాని పరిస్థితి ఏర్పడింది· కాబట్టి ఇలాంటివిషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోని ఒకటి, రెండు సంవత్సరాలలో ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి వున్నదని నేను సూచిస్తున్నాను· అంతేకాదు, ఈ రోజు తెలుగుగంగ ప్రాజెక్టుకు రు· 1000 కోట్లు ఖర్చు పెడుతున్నారు, మిగతా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని కొంత మంది మాట్లాడడం శోచనీయం తమిళనాడు ప్రభుత్వం తెలుగుగంగ పథకం కోసం రు· 500 కోట్లు ఇస్తే మనం మరో రు· 500 కోట్లతో కలుపుకుని మొత్తం రు· 1000 కోట్లు ఖర్చు పెట్టడానికి కూడా వీమర్శించడం అంటే ఇది గౌరవమైన విషయమా అధ్యక్షా· ఈ రోజు మనం తెలుగుగంగ పథకం క్రింద కండలేరు రిజర్వాయర్‌ను పూర్తి చేసుకోవడం జరిగింది· కృష్ణా జిలాలు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కండలేరులో నీల్వ చేసుకునే పరిస్థితికి ఈ రోజు వచ్చాము· నేను ఒక్కటే మనవిచేస్తున్నాను· ఇవాళ వుండే రిజర్వాయర్‌కు నీరు ఇచ్చే దానికి అభ్యంతరం లేని పరిస్థితి ఏర్పడింది· వాళ్ల పైప్ లైన్ పూర్తి అయితే తెలుగుగంగ పథకం ద్వారా తమిళనాడుకు మంచి నీరు ఇచ్చే దానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది· ఈ సంవత్సరం మనం కండలేరు రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసుకున్నాము· మా నెల్లూరు జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే 2,90,000 ఎకరాల అయకట్టు తెలుగుగంగ పథకం క్రింద సాగుకు రాబోతున్నది· అంతేకాదు, మొత్తం తెలుగుగంగ పథకం క్రింద ఆంధ్ర రాష్ట్రంలో రాయలసీమ, నెల్లూరు జిల్లాకు సంబంధించి 5,40,000 ఎకరాలకు నీరు అందించే అవకాశం కలుగుతుంది· ఈ రోజు ఇంకో రు· 1000 కోట్లు తెలుగుగంగ పథకం క్రింద ప్రభుత్వం ఖర్చు పెడితే తప్ప ప్రాజెక్టు పనులు పూర్తి కావు· మొత్తం నీటి సౌకర్యం కలుగదు· కండలేరు రిజర్వాయర్‌లో నీరు నిల్వచేసుకున్నందు వలన నెల్లూరు జిల్లాలో కొన్ని వేల ఎకరాలు సాగుకు అవకాశం వున్నది· కేవలం ఆ రిజర్వాయర్ నుంచి చిన్న కాలువలు మనం త్రవ్వుకోగలిగితే ఈ రోజు నీటిపారుదల సౌకర్యం నెల్లూరు జిల్లా రైతాంగానికి కలిగే అవకాశం వున్నది· ఇలాంటి రిజర్వాయర్స్‌లో నీటిని నిల్వ చేసుకుంటే రైతులకు నీరు అందించే దానికి అవకాశం ఏర్పడుతుంది· కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్ని ఎకరాలు

సాగులోకి రాబోతున్నదనేది మరి ప్రభుత్వం అంచనా వేసి చూడాలి· కావున రైతు కమిటీలను పిలిచి అయ్యా ఈ ప్రభుత్వం అదనంగా రు· 1000 కోట్లు ఖర్చు పెట్టాలంటే ఇంకా ఎక్కువ సంవత్సరాలు పడుతుంది· కొన్ని కోట్ల రూపాయలతో రైతులకు నీరు ఇచ్చే అవకాశం వున్నది· కండలేరు రిజర్వాయర్లో మేము నీటిని నిల్వ చేశాము కాబట్టి మీరు ఎకరాకు ఎంత ఇస్తారో, ఎంత ఇవ్వగలరో అని రైతులను అడగటమూ, లేకపోతే వాళ్లకు ఏదయినా నాబార్డ్ నుంచి కానీ, కో ఆపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్ నుంచి కానీ ఎకరాకు ఇంత అని అప్పు ఇప్పించి ఆ డబ్బును ప్రభుత్వం తీసుకుని వాళ్లకు నీరు అందించే సౌకర్యం ఏదయినా వుంటే ఆలోచన చేయవలసిన అవసరం ప్రభుత్వం దగ్గర వున్నది· నా సూచన ఏమిటంటే కొంత డబ్బుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే అవకాశం ఏదన్నా వుంటే ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం వున్నది· ఈ రోజు కొంత మంది కాంగ్రెస్ నాయకులు సోమశిల ప్రాజెక్టును, కండలేరు ప్రాజెక్టును ఘాశారు· కానీ వాళ్లు ఇచ్చిన స్టేట్మెంట్ చూస్తే చాలా హాస్యాస్పదంగా వున్నది· కొంత మంది నెల్లూరు జిల్లా కాంగ్రెస్ నాయకులు అసలు కృష్ణా జలాలు సోమశిలకు ఎలా వస్తాయని పెద్దలు అన్నారు· ఈ రోజు తెలుగుగంగ ప్రాజెక్టు పూర్తి కాకపోయినా శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీరు కనకపర్ల రెగ్యులేటర్ దగ్గరకు వస్తున్నాయి· అక్కడి నుంచి సిప్పుల వాగులో పడి, కుందు రివర్లో పడి, అక్కడి నుంచి అది సిమ్మాయపల్లి అయకట్టు దగ్గర పెన్నా నదిలోకి నీరు వెళ్లి సోమశిల ప్రాజెక్టుకు నీరు వస్తుంది· గత సంవత్సరం కరువు ఏర్పడింది· మా జిల్లాలో పెన్నా డెల్టా క్రింద వుండే రైతాంగం పైర్లను కాపాడడం కోసం 11 టి·ఎం·సి ల నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సోమశిలకు తరలించడం జరిగింది· దానిలో 9 టి·ఎం·సి నీటిని నెల్లూరు రైతాంగానికి వదలడం జరిగింది· దానిని కూడా మనసులో పెట్టుకోకుండా నీరు ఎలా వస్తుందని అడుగుతున్నారు· నిన్నటి వరకు కండలేరుకు నీరు ఎందుకు వదిలారు అన్నారు· 34 టి·ఎం·సి ల నీటిని సోమశిల రిజర్వాయర్లో వుంటే వర్షాలు పడితే సముద్రానికి నీరు ఫదలవలసిన పరిస్థితి వున్నదని చెప్పి తెలిసి కూడా ఎందుకు యివ్వవలసి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు· ఈ రోజు సోమశిల రిజర్వాయర్లో నేటి మట్టం 38 టి·ఎం·సి లు దాటి పోయిన తరువాత సముద్రానికి నీరు వదలివేయవలసిన పరిస్థితి వచ్చింది· ఆ విధంగా కండలేరుకు ఎందుకు నీరు వదలాలి, సోమశిల రిజర్వాయర్లో ఎందుకు స్టోర్ చేయాలని ఇలా ఎందుకు స్టేట్మెంట్లు ఇస్తున్నారో కాంగ్రెస్ నాయకులు, అర్థం కావడం లేదు·

సాంఘిక సంక్షేమానికి సంబంధించి రు· 350 కోట్లు కేటాయించడమే గాకుండా అంబేద్కర్ బాండ్ల కోసం ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్లో రు· 50 లక్షలు కేటాయించడమే గాకుండా ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్లో కాలేజీ బాలికల కోసం హాస్టల్స్ను ఈ ప్రభుత్వం క్రొత్తగా ఓపన్ చేసిందని మనవిచేస్తున్నాను· అదే విధంగా బ్యాక్లాగ్ పోస్టులు ఎస్·సి·, ఎస్·టి·లకు సంబంధించి 15 సంవత్సరాల నుంచీ పేరుకుపోయిన వాటిని కూడా క్లియర్ చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయం· అది ఒక్కటే కాదు· పక్కా గృహ నిర్మాణ పథకం సక్రమంగా అమలు చేసిన ప్రతిష్ట తెలుగుదేశ ప్రభుత్వానికే

దక్కుతుందని మనవిచేస్తున్నాను· ఆనాడు 1983వ సంవత్సరంలో పక్కా గృహ నిర్మాణ పథకానికి సంబంధించి ఒక్కొక్క ఇంటికి రు· 6 వేలు కేటాయిస్తే సిమెంటు ధర, ఇనుము ధర పెరిగిపోయిందని తెలుగుదేశ ప్రభుత్వం ఇంటికి రు· 8 వేలు పెంచింది· కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం 1994వ సంవత్సరం డిసెంబర్‌లో శాసన సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జుల్నై, ఆగస్ట్ నెలలోనే రు· 8 వేల నుంచి రు· 10 వేలకు పెంచడం జరిగింది· తప్ప రాష్ట్రంలో ఎక్కడా కూడా రు·· 10 వేలతోటి పక్కా ఇళ్ల నిర్మాణం జరగలేదని మనవిచేస్తున్నాను· మరల ఈనాడు చంద్రబాబునాయుడుగారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానిని రు· 12 వేలకు పెంచిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కింది· 7 లక్షల పక్కా ఇళ్లు అంటే దాదాపు రు· 840 కోట్లు ఖర్చు పెట్టి ఈ సంవత్సరం పేదల కోసం పక్కా గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వున్నది· ఈ రోజు రు· 2 లకు కిలో బియ్యం ధరను రు· 3·50 లకు పెంచినందువలన కేవలం ప్రభుత్వానికి ఒక రు· 500 కోట్లు మిగులుతుంది· గత సంవత్సరం 3 లక్షలు ఇళ్లు ఇచ్చిన ఈ ప్రభుత్వం 3 లక్షల ఇళ్లకు రు· 360 కోట్లు కేటాయించింది· ఈ రోజు 7 లక్షల ఇళ్లకు రు· 841 కోట్లు కేటాయించింది· కిలో రు· 2 ల బియ్యంలో మిగిలిన డబ్బు రు· 500 కోట్లు గృహ నిర్మాణ పథకంలో అదనంగా వెచ్చిస్తున్నది· ఏ విధంగా కూడా పేదలకు మాత్రం అన్యాయం చేయలేదు ఈ ప్రభుత్వం అని మనవిచేస్తున్నాను· తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 8 1/2 సంవత్సరాల కాలంలో ఒక చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగానే కాదు, కీర్తి శేషులు ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా అవినీతి, కుంభకోణాల వాసన కూడా దరిదాపులకు రానియ్యకుండా స్వచ్ఛమైన పరిపాలనను ప్రజలకు అందించగలిగిన ప్రతిష్ట ఈ తెలుగుదేశ ప్రభుత్వానికే దక్కింది· ఈ ప్రభుత్వం అవినీతి మయం అయిపోయిందని కాంగ్రెస్ నాయకులు వెబుతున్నారు· మరి రాఘవరెడ్డిగారు చెప్పినదేమంటే డిపార్ట్‌మెంట్స్‌లో అధికారులు చేస్తున్న అవినీతిని తగ్గించాలని చెబితే దానికి కొంత మంది బి·జె·పి· మరియు ఇండిపెండెంట్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అవినీతి మయం అని మాట్లాడుతున్నారు· ఈ రాష్ట్రంలో అధికారులు అవినీతికి పాల్పడే దానికి ఎవరయితే ముద్ర వేసారో అది 1978వ సంవత్సరంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఆ నాటి ముఖ్యమంత్రి, కేంద్రంలో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి అధికారం లేదు కాబట్టి డబ్బులు ఇక్కడి నుంచి పంపిచము· అన్నారని అధికారికంగా ఇంత పర్సంట్ అని చెప్పి దండండి ఫరవాలేదని చెప్పి కరప్షన్‌ను అఫీషియల్‌గ్ చేసిన నాటి నుంచి అధికారులు 5 శాతం, 10 శాతం అని ప్రభుత్వం పేరు చెప్పి చేశారు· ఇరిగేషన్ శాఖలో లక్ష రూపాయల బిల్లు తీసుకోవాలంటే 30 శాతం వాళ్ల వాక్కులాగా కట్టి మరీ బిల్లు తీసుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితికి కారకులు ఆ నాటి కాంగ్రెస్ వారే అని మనవిచేస్తున్నాను· మరల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రు· 100 కోట్లకు సంబందించి ఇరిగేషన్ శాఖలో పని జరగాలంటే 200 శాతం, 300 శాతం అధిక రేట్లు వేసి రాజకీయనాయకులు, మంత్రులు, శాసన సభ్యులు అంతా కలసి పంచుకున్నందువల్లనే ఈనాడు బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులలో సగము కూడా పనులు జరగని పరిస్థితి ఏర్పడింది· ఈ ప్రభుత్వంలో అధికారుల అవినీతిని తగ్గించే దానికి కృషి అయితే జరుగుతుంది కానీ ఎక్కడ కూడా రాజకీయనాయకులు కుంభకోణాలకు

పాల్పడడం లేదని నేను మనవిచేస్తున్నాను· అఖరుకు తెలుగువాడు అయి వుండి ఈ దేశాన్ని ఒక 420గా 5 సంవత్సరాలు పరిపాలించాడనే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని నేను మనవిచేస్తున్నాను· వంద సంవత్సరాల చరిత్ర వున్నదని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు అలాంటి 420 నాయకత్వంలో ఇంకా ఈ శాసన సభలో కొనసాగుతున్నారంటే అంతకంటే సిగ్గుచేటు మరొకటి లేదని మనవిచేస్తున్నాను· అలాంటి వాళ్ళు ఈ రోజు ఈ రాష్ట్రంలో అవినీతి గురించి మాట్లాడే హక్కు, అర్హత లేదని మనవి చేస్తున్నాను· ఈ పరిస్థితులలో ఈ రాష్ట్రం చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో చిత్తశుద్ధితో రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తారనే నమ్మకం ఈ రాష్ట్ర ప్రజానీకానికి వున్నది· ఒక వేళ విధి లేని పరిస్థితులలో రెండు మాసాలు డిబేట్ పెట్టి ఎరువుల మీద కానీ, వాటర్ సెస్ మీద కానీ, లేకపోతే విద్యుత్ ఛార్జీల మీద కానీ పెంచిన రేట్స్‌ను రాష్ట్ర ప్రజానీకం అర్థం చేసుకోగలదని మనవిచేస్తున్నాను· అనాడు పి·వి· నరసింహారావుగారి పరిపాలనలో ఒక దుక్కపిండి బస్తా మీద సబ్సిడీ తగ్గించి ఒక బస్తాకు రు· 200 లు పెంచితే ఎకరాకు రెండు బస్తాల ఎరువు వేయవలసిన పరిస్థితి రైతుకు వుంటే రు·'400 లు ఒక ఎకరానికి భారం పడితే మరి అప్పుడు ఈ కాంగ్రెస్ నాయకులకు నోటి నుంచి మాట రాలేదు· కేవలం నేటితీరువా మీద రు· 100 చిల్లర పెరిగితే వీళ్ళు గొంతు చించుకోవడం చూస్తూ వుంటే ఆశ్చర్యంగా వున్నది· ఈ విధంగా వాళ్ళకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని మనవిచేస్తున్నాను· అదే విధంగా బి·జె·పి· నాయకులు, లక్ష్మీ పార్వతి పార్టీ నాయకులు కూడా ప్రభుత్వాన్ని విమర్శించడానికే ఒకటి అవుతున్నారు బడ్జెట్ కేటాయింపులలో వాస్తవంగా వున్న వాటి గురించి మంచిగా మాట్లాడే అవకాశం వాళ్ళకు లేకుండా పోతున్నదని మనవిచేస్తున్నాను·

6·30 సా· మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంద్రారెడ్డిగారూ మాట్లాడండి·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడే బెల్ కొడతారు· నేను ఇంతకుముందే చెప్పాను – మా సంఖ్యను బట్టి అయినా మాకు ఇవ్వాలి· కాని ఇంతవరకు నల్గురికి మాత్రమే ఇచ్చారు· ఆ నల్గురికి కూడ ఎంత టైమ్ ఇచ్చారో రికార్డులు చూడండి· మిగతా పార్టీ వాళ్ళకు ఒక్కొక్కరికి గంట ఇస్తే, అధికార పక్షానికి చెందిన నల్గురు శాసనసభ్యులు కలిసి అర గంట కూడ తీసుకోలేదు· మీరు బెల్ కొడుతున్నారు· ఎవరయితే అపోజిషన్‌లో కూర్చొని, గట్టిగా మాట్లాడుతారో, వారికే మైక్ ఇస్తున్నారు· మాకు రావడం లేదు·

ప్రజల సంక్షేమం కోసమే ఈ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సార్, 1996-97 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్, 1994 ఎన్నికల్లో అప్పటి తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుగారు ఒక నిర్దిష్టమైన, ఎన్నికల ప్రణాళికతోనూ, నిర్దిష్టమైన వాగ్దానాలతోనూ ప్రజల ముందుకు వెళ్ళిన దానికి భిన్నంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ప్రతికూలంగా స్పందిస్తూ ఎన్.టి.ఆర్. విధానాలకు అనుకూలంగా ఓట్లు వేసి, ఎన్.టి.ఆర్. నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీని ప్రజలు అధికారంలోకి పంపించడం జరిగింది. ఎన్నికల వాగ్దానాల్లోని ముఖ్యమైన రెండు రూ.ల కిలో బియ్యం పథకం, మద్యపాన నిషేధం, హార్స్ పవర్ 50 రూ.లకు నీతివంతమైన పరిపాలన, హరిజన, గిరిజన, వెనుకబడినతరగతుల సంక్షేమం, శాంతిభద్రతలు, పన్నులు భారం లేని క్రమశిక్షణతో కూడిన ఆర్థిక విధానాలు మొదల్నైన ప్రధానాంశాల్ని ప్రజలు నమ్మి, తెలుగుదేశం పార్టీకి ఓట్లు కురిపించి, అధికారంలోకి పంపించిన సంగతి మీకు తెలియనిది కాదు. ఇక్కడ మెజార్టీ శాసనసభ్యులు ఎన్.టి.ఆర్. ఆశయ సాధన కోసం పాటుపడతామని చెపుతున్నవారే, కాని నిజానికి బడ్జెట్ ఆ విధంగా లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 3150 కోట్ల రూపాయల బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టి, మన అందరి ఆమోదం పొందిన విషయం అందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా నేను రాజకీయాల జోలికి వెళ్లదలచుకోలేదు.

భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రభుత్వాలు పన్నులు వేయవలసిందే, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగవలసిందే, ఏ ప్రజలయితే ఏ పార్టీని అధికారంలోకి తెస్తారో, ఆ ప్రభుత్వం ప్రజల యొక్క మనోభావాల్ని అర్థం చేసుకొని, సామాజిక హక్కుల్ని కాపాడేందుకు, వారి హక్కుల్ని కపాడవలసిన నైతిక బాధ్యత ప్రజాస్వామ్యంలోని ప్రతీ ప్రభుత్వంపైన ఉంది.

ఈ రోజున ఆలోచించినట్లయితే, ఏ ప్రజలయితే తెలుగుదేశం పార్టీ విధానాల్ని విశ్వసించారో, అధికారంలోకి పంపించారో, ఆ విధానాల్ని ఈ రోజు ఈ ప్రభుత్వం, ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులు ఆ ప్రజల విశ్వాసాల్ని దెబ్బతీసే విధంగా ఈ 1996-97 సం.పు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ కార్మిక వ్యతిరేకంగానూ, రైతు వ్యతిరేకంగానూ, సమాజ వ్యతిరేకంగానూ ఉందని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు. భారతదేశంలోని ప్రజాస్వామిక ప్రభుత్వాల్ని అనేక సంవత్సరాలుగా చూస్తున్నాం. నేను శాసనసభ్యుడిగా 10, 11 సంవత్సరాలుగా ఉన్నాను. అయితే ఈ రోజు ఈ ప్రభుత్వం వార్షిక ప్రణాళిక కంటె మించి పన్నులు వేసిన ప్రభుత్వం ఈ దేశంలోనే లేదని చెప్పడానికి ఈ సందర్భంగా నాకు బాధగా ఉంది. ఈ వార్షిక ప్రణాళికలో 2988 కోట్ల 36 లక్షల రూపాయిలు కేటాయించారు. అయితే ఇందులో సుమారుగా నాలుగు, అయిదు వేల కోట్ల రూపాయల పై చిలుకు పన్నులు ద్వారా ఆ భారాన్ని రాష్ట్ర ప్రజల మీద పడుతున్నదని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు. అన్నమో రామచంద్రా అనే పేద వాళ్ల మీద, శ్రామిక, కార్మిక రైతుల, మైనార్టీల మీద పన్నుల భారం వేసి బడ్జెట్‌ను సమా.ం

క్షమించదని మనవి చేస్తున్నాను· ఎన్నికల వాగ్దానాల్లో ప్రధానమైనది రెండు రూ·ల కిలో బియ్యం· స్పీకర్ సార్, నేను 10 నిమిషాల్లో కుప్పంగా మాట్లాడి ముగిస్తాను· వ్యక్తుల గురించి ప్రసంగం చేయదలచుకోలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కాంట్రవర్సీలోకి పోకండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– మా గొంతు నొక్కకముందే నేనే మీమీ ఇస్తున్నాను· 1984వ సం·లో రెండు రూ·ల కిలో బియ్యం పథకం క్రింద 140 కోట్ల రూ· ల సబ్సిడీ ఉంటే, 1994కి వచ్చేసరికి అది 670 కోట్ల రూ·లకు పెరిగింది· అయితే పార్లమెంట్ ఎన్నికలలో మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, కేంద్రప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ ఇచ్చిన నిర్దిష్టమైన గైడ్‌లైన్స్‌కు భిన్నంగా, తాడిత, పీడిత ప్రజల ఆశల్ని మమ్ము చేస్తూ, ఎన్నికల వాగ్దానాల్ని ఇవ్వడం జరిగింది· అయితే ఒకే సంవత్సరంలో 700 కోట్ల రూ·· ల సబ్సిడీ భారాన్ని మోయవలసి రావడంతో రాష్ట్ర ఆర్థిక దుస్థితికి దారితీసింది· ఒక్క సంవత్సర కాలపు పరిపాలనలోనే చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలని అనుకోవడం సమంజసం కాదు· ఒక్క సంవత్సర కాలంలో ఎవరూ ఏమీ చేయలేరు· అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ యొక్క తప్పుడు ఆర్థిక విధానాలే ఈ ఆర్థిక దుస్థితికి మూలకారణం· ఒక్క సంవత్సర కాలంలోనే చంద్రబాబునాయుడు సరిదిద్దుతాడని, చక్కదిద్దుతాడని, సక్రమమైన పరిపాలన అందిస్తారని ఎవరైనా అనుకొంటే అది పొరపాటు· అయితే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 30 శాతం పేదవర్గాల అకలి తీర్చేందుకు ఉద్దేశించిన రెండు రూ·ల కిలో బియ్యం పథకాన్ని కొనసాగిస్తామని, నాలుగు పార్లమెంట్ సీట్ల కోసం రాజకీయ లబ్ధి కోసం ప్రజలకు వాగ్దానం చేసినా, దానిని నిలబెట్టుకోలేక, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు· ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి·బడ్జెట్‌కు ముందే రెండు రూ·ల కిలో బియ్యాన్ని రు· 3·50 లకు పెంచారు· దాని గురించి బడ్జెట్‌లో ఒక్క మాట కూడ చెప్పలేదు· ప్రభుత్వానికి గుండె ధైర్యం, నిబ్బరం, ధైర్యసాహసాలు ఉండాలి చేసిన పనుల గురించి ప్రజలకు చెప్పుకోవడానికి· అయితే బడ్జెట్‌లో ఒక్క మాట కూడ పొందుపరచలేకపోయారు· ఒ··కే ·· దానిని వారికే వదిలివేస్తున్నాను·

ఎన్నికల వాగ్దానాల్లో మరోప్రధానమైనది ఒక హార్స్ పవర్ గల మోటారు పంపుల విద్యుత్ ఛార్జీలు 50 రూ·లుగా నిర్ణయిస్తామని అనాటి ముఖ్యమంత్రి రామారావుగారు ప్రజలకు వాగ్దానం చేశారు· అయితే ఒక్క సంవత్సరంలోనే 418 కోట్ల రూ·ల విలువ గల విద్యుత్ చౌర్యం చేసుకోమని, విద్యుత్ ఉపయోగించుకోండి అని బడా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు కల్పించడం జరిగింది· దీని వల్ల ప్రభుత్వం రమారమి 750 కోట్ల రూ·ల భారాన్ని రైతాంగం మీద, మధ్యతరగతి వినియోగదార్ల మీద వేయడం ఎంతవరకు సమంజసం అధ్యక్షా? మన ముఖ్యమంత్రిగారు వివిధ రాష్ట్రాలతో పోల్చుకుంటే మన

రాష్ట్రంలోనే తక్కువ అని అన్నారు. అయితే మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలలోని రైతుల పరిస్థితి ఇక్కడి రైతుల పరిస్థితిగా లేదు. అక్కడిలాగా మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేవు ఇక్కడ. మన రాష్ట్రంలో రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక గిలగిలలాడుతున్నారు. మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేసి, రైతుల్ని సముదాయించవచ్చు, నచ్చచెప్పవచ్చు. లేదా రైతు ప్రతినిధుల్ని పిలిచి, టీ, బిస్కెట్స్ ఇచ్చి, పంపించవచ్చు...

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, టీ, బిస్కెట్స్ అని చెప్పి రైతుల్ని కించపరచేటట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదు. రైతులంటే అంత చిన్నచూపా సార్?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– భారతి అక్కగారూ, నేను ఏమి తప్పు మాట్లాడలేదు. అక్కా
6.40 టీ బిస్కెట్లంటే తప్పేముందక్కా?
సా.

శ్రీ బదం బాల్‌రెడ్డి:– ఆయనను మాట్లాడనివ్వండి అధ్యక్షా.

శ్రీ డి. నాగేందర్:– ఆయనను మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– భారతక్కా, యిందులో తప్పేముందక్కా? నీకు ఎందుకు కోపం వస్తోందో అర్థం కావడం లేదు. నీకేం మంత్రి పదవి యివ్వరక్కా.

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– నేను ఏడున్నర సంవత్సరాలు మంత్రిగా వున్నాను. ఐ డోంట్ వాంట్ ద బ్లడీ మినిస్ట్రీ. దానికోసమే అనుకోనక్కరలేదు. మీ రింతసేపు మాట్లాడేది బహుశా ఎందుకోసమో?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– తుపాకులతో రైతులను కొట్టారని చెప్పలేదు కదా? మర్యాదతోనే మాట్లాడుతున్నాను. మర్యాదగానే మందలిస్తాను ప్రభుత్వాన్ని. పెట్టుబడిదారీ దేశాలలో కూడా, అమెరికా వంటి దేశాలలో కూడా 30 నుంచి 40 శాతం వరకూ రైతులకు రాయితీలు ఎరువుల మీద, విద్యుత్తు మీద యిస్తున్నారు. అన్నపూర్ణగా పేరు ఉన్న మన రైతాంగం మీద యిలా భారం వేయడం మంచిదీ కాదు. ముఖ్యమంత్రిగారు మీట్లకు, శాసనసభ్యులకు – వెళ్లండి, వెళ్లి రైతులకు చెప్పి, ప్రచారం చేయమంటే, అలా వెళ్లినే

విద్యాధరరావుగారి వేపులు పగిలిపోయాయి· వైద్యశాఖామంత్రి సత్యనారాయణ మీద రాళ్లు పడ్డాయి· రైతులు ఏ విధంగా ఆవేశపడుతున్నారో, ఏ విధంగా ఘెరావు చేశారో చెబుతున్నాను· పాపం వాళ్లు జనంలోకి వెళ్లలేకపోతున్నారు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– ఎవరి వేపులు పగిలాయో ప్రజలకు తెలుసు·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– విద్యాధరరావు అన్నా, నీ మీద ప్రేమతో చెబుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవసరం లేదు ఇంద్రారెడ్డి గారూ·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, సభను ఎంతవరకూ నడుపుతారు?

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– రైతులు అసంఘటితం కావమ్మ· మీ నిర్ణయాలను భరించవమ్మ· వ్యవసాయాన్ని నమ్ముకున్న 80శాతం రైతులు, రైతుకూలీలు సమయం కోసం వేచి చూసారు· ప్రభుత్వం ఆలోచించాలి· నేను రైతు బీడ్‌గా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి· ఎన్·టి·రామారావుగారు ప్రవేశపెట్టిన రూ· 50 శ్లాబ్‌ను కొనసాగించాలి· ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను· పవర్ హాలిడేను విషయంలో ప్రస్తుతం 6 వేల మెగావాట్లను ఉత్పత్తి చేస్తున్న పరిస్థితులలో ఇంకా 14 వేల మెగావాట్ల అవసరం వుంది· ప్రైవేటు రంగంలో ఉత్పత్తి చేపట్టాల్సిన అవసరం వుంది· వారిని ప్రోత్సహించాలనడంలో భేదాభిప్రాయాలు లేవు· కాని త్వరితగతిన ప్రైవేటు వారిని ఎక్రాస్ ద బోర్డ్ చర్చించివెళ్యం లేకుండా చూడాలని కోరుతున్నాను· డిస్ట్రిబ్యూషనులో లోపాలను సరిచేయాలని కోరుతున్నాను· పారిశ్రామిక వేత్తలకు మీటర్లను తొలగించాలి· రైతులకు మీటర్లు బిగించాలి· మీటర్లు లేకుండా వేలాది మంది పారిశ్రామికవేత్తలు దొంగతనంగా కరెంటును వాడుకుంటున్నారు· బోర్డులో లెక్కలున్నాయి· వారి మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? ఎలక్ట్రిసిటీ మీద రూ·800 కోట్ల ఆర్థిక భారం ప్రజల మీద పడుతోంది· దానిని వసూలు చేయడానికి నిర్ణయాన్ని, బడ్జెటులో పాజిటివ్‌గా చెప్పలేదు· అశోకగజపతిరాజుగారు చెప్పాలి·

ఇక ప్రొపొజిషను· ఎందెందు వెదకి చూసిన అందందే మందు కలదు· ముఖ్యమంత్రిగారు చెప్పాలి· రాజకీయ టోక్యం లేకుండా మద్యనిషేధం చేయాల్సిన అవసరం వుంది· సమర్థవంతమైన పరిపాలన సాగిస్తున్నారు కాని, చీటిక వేస్తే సారా పేకట్లు· అసెంబ్లీలో సారా పేకట్లు· సెక్రటేరియట్‌లో సారా పేకట్లు· సామాజిక న్యాయం కోసం గాంధీజీ కన్న కలలు, సామాజిక వ్యవస్థ కోసం దాని నిర్మాణం కోసం ఎన్·టి· రామారావు గారు ప్రజలకు యిచ్చిన వాగ్దానాన్ని, ప్రభుత్వంలోకి వచ్చిన 15 నిముషాలలోనే అమలు

వేసిన ఘనత చరిత్రలో వారికే దక్కింది· ఆ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి· ముఖ్యమంత్రిగారు చెప్పారు· అన్ని రాజకీయ పార్టీలతో జిల్లాలలో కమిటీలు వేస్తామని· స్వచ్ఛంద సంస్థలను, పత్రికా ప్రతినిధులతో కమిటీలు వేస్తామని అన్నారు· ఎందుకు వేయలేకపోయారు· జిల్లాలలో సమర్థవంతంగా మద్యపాన నిషేధాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించి, దానిని ఎందుకు అమలు చేయలేకపోయారు? ప్లానును మినిస్టరుగారు చెప్పాలి·

నీటి పారుదల విషయంలో ఉత్తర తెలంగాణాలోనూ, రాయలసీమలోనూ పెండింగు ప్రాజెక్టుల విషయంలో రూ· 650 కోట్లు కేటాయించడానికి ఆలోచిస్తున్నామన్నారు· వరల్డ్ బ్యాంకు, ఏషియన్ బ్యాంకు, ప్లానును కమీషను నుంచి ఎన్ని కోట్లు వస్తున్నాయి? బృహత్తరమైన శ్రీశైలం ఎడమ కాలువ, బీరాల, బీమా, పులిచింతల, వాండ్రీనీవాల గురించి నిర్దుష్టంగా బడ్జెటులో చెప్పలేకపోయారు· దీనికి స్పష్టంగా జవాబు చెప్పాలి·

అన్నిటికన్నా ముఖ్యమయినది లా అండ్ ఆర్డర్· అధ్యక్షా, దయచేసి మాడండి· అశోక్‌గజపతిరాజుగారు లా అండ్ ఆర్డరు గురించి యిందులో అసలు చెప్పలేదు· అంటే శాంతి భద్రతల పరిస్థితి బాగా వుందని అర్థమా? లా అండ్ ఆర్డరు బ్రహ్మాండంగా వున్నట్లా? చాలా సంతోషం· స్పీకర్ సార్, ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రవాదం, మతోన్మాదం, ముఠా తగాదాలు ఎన్నో వున్నాయి·

(అంతరాయం)

డిస్టర్బ్ చేయకండి· డిస్టరు చేస్తే మునిగిపోక తప్పదు· కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ముట్టుకున్న వాళ్ల గతి ఏమయింది? మీ గతీ అదే అవుతుంది· లా అండ్ ఆర్డరు ఎందుకు మెయిన్ చేయలేదు? ఎందుకు పొందుపరచలేకపోయారు? ఒకవైపు పి·డబ్ల్యు·జి·ని నిషేధించారు· ఉత్తర తెలంగాణాలో తమ యిళ్లను శాసనసభ్యులు తాము ధ్వంసం చేయించుకునే పరిస్థితి వుంది· శాసనసభ్యులకు 12 మంది గన్‌మెన్‌ను యిస్తే గాని వారు ప్రజల మధ్యకు వెళ్లలేని పరిస్థితి వుంది· ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు పి·డబ్ల్యు·జి తీవ్రవాదాన్ని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఒక సమస్యగా పరిగణించారు· 3 వేల మంది తీవ్రవాద కార్యకర్తలను లొంగదీసుకోడానికి ప్రయత్నం చేశాం·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంద్రారెడ్డిగారు వైండప్ చేయండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, నాకెదురుగా వున్న టైమును నేను చూస్తున్నాను· గాంధీ తాత మమ్మల్ని చూస్తున్నాడు··

6·50 సా· ఇక ప్రజల వద్దకు పాలన సార్· ఈ ప్రభుత్వ విధానం ఏమిటంటే, దానాలలోకెల్లా గొప్పదానం వాగ్దానం· అదే శ్రమదానం· అదే ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమం· దీనికి 460 కోట్లు కేటాయించారు· కలక్టర్లు సమావేశంలో మరి ప్రజలు సూచించిన పనులకు 28 వేల కోట్ల రూపాయలు కావాలని ప్రతిపాదన పంపితే, కేవలం 460 కోట్లు మంజూరు చేశారని చెబుతున్నారు· ఇది ఏమాత్రము చాలదని చెబుతున్నాను· శ్రమదాన కార్యక్రమానికి 6 లక్షల దరఖాస్తులు వచ్చాయి· దీనికి 8 వేల కోట్లు కావాలని కలక్టర్లు ప్రతిపాదన పంపితే దానికి 50, 60 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు· ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి ఆ కార్యక్రమాలు చేసినదానికోసం, అమలు చేయడానికి కేటాయించకపోతే, ఏవిధంగా ఒక మాట, బాట, విధానం అమలు చేసుకొంటున్నారో చెప్పాల్సిన అవసరం ఉంది·

ఈరోజు నీతివంతమయిన పరిపాలన విషయానికి వస్తే, వెంకటరావుగారు చుట్టుపక్కల ఉన్న భూమి – భూసంస్కరణల విషయం ఇందులో ప్రస్తావించలేదు· దానిమీద సి·పి·ఐ·, సి·పి·ఎం·, సోదరులు మాట్లాడారు· శ్రామికుల కోసం నిరంతరం పోరాటం చేసే మార్క్సిస్టు సోదరులు ప్రభుత్వాన్ని నిలదీశారు· చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ప్రారంభం అయిన తరువాత రెండు వందల కోట్ల రూపాయల విలువ గల ప్రభుత్వ భూములను అధికారులు క్రెంకరక్కం చేసుకొన్నారని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను·

(అంతరాయం)

యస్··· ఇస్తాను· దీనికి ఒక ఉదాహరణ చెబుతాను· 30 లక్షల మంది పేదవారు ఇండ్ల స్థలాలకోసం ప్రస్తుతం దరఖాస్తు పెట్టుకొని వున్నారు· నేను ఎవరినీ నిందించడం లేదు·

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:– నగర మాలిమేర్లలో ఎవరయితే కబ్జా చేసుకొన్నారో, వారి పేర్లు బయటకు రావాలి· మేమంతా రెడీగా వున్నాము·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– డిమాండ్ చేశారు· చాలా సంతోషం· గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకొంటారు సార్· నన్ను మాట్లాడనివ్వండి· దమ్ములుంటే, చేతనయితే, వచ్చి విచారణ జరిపించండి· స్పీకర్ సార్··

(అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వండి· ప్రభుత్వం వారి చేతుల్లో ఉంది· స్పీకర్ సార్··· నేను ఒక్కడినే సరిపోతాను సార్ వీరికి··

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్రెడ్డి:- మీరంతా ఎందుకు మాట్లాడుతున్నారు. అయనను మాట్లాడనిస్తారా లేదా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సార్. నన్ను మాట్లాడనివ్వండి సార్. ఐపోతుంది. రెండు నిముషాలలో కంప్లీట్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరంతా కూర్చోండి. ఎందుకు ప్రతిదానికి లేస్తున్నారు? కూర్చోండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మనమంతా అన్నదమ్ములం. సోదరభావంతో ఉండాలి. నేను వ్యక్తిగతంగా ఎవరినీ కామెంట్ చేయడం లేదు. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను.

(అంతరాయం)

ఒక హోటల్ యజమాని రంగారెడ్డి జిల్లాలోని హయత్నగర్ మండలంలో, మన సోదరుడు రంగారెడ్డిగారి నియోజకవర్గం. ముఖ్యమంత్రిగారి పేరు వాడుకొని, ముఖ్యమంత్రిగారి కార్యాలయం పేరుతో 30 కోట్ల రూపాయల విలువగల త్రీస్టార్ హోటల్ను ప్రభాకర్ క్రైంకర్యం చేసుకొంటున్నారు అని చెబుతున్నాను.

(అంతరాయం)

గుమ్మడికాయల దొంగ సామెత వద్దు. నేను ముఖ్యమంత్రిగారు అని చెప్పడం లేదు. అయన చాలా మంచివారు. ముఖ్యమంత్రిగారి పేరు వాడుకొంటున్నారు. ఇది నేను నిరూపించకపోతే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. నేను అనేది అయన మంచివారే. ఆ వ్యక్తి భూమి కబ్జా చేశారని చెబుతున్నాను. లేకపోతే మా దేవేందర్ అన్నను చెప్పమనండి. ఆయన కూడా మంచివాడే. మా రంగారెడ్డి అన్న కూడా చాలా మంచివాడే. ఆయనను కూడా నేను ఏమీ అనడం లేదు.

శ్రీ టి. దేవేందర్గౌడ్:- అధ్యక్షా, ఒకవేళ వారు అన్నట్లుగా అవకతవకలు జరిగితే, వేరే ఫామ్స్లో రండి. నోటీసు ఇవ్వండి. చర్చిస్తాము. అలాంటి అవకతవకలు ఉంటే, ఎవరయినా సరే తప్పకుండా యాక్షన్ తీసుకోడానికి మేము సిద్ధంగా వున్నాము. ఇందులో దాచవలసినది ఏమీ లేదు. ఆ ఛాయిస్ వారికే ఇవ్వబడిందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- చాలా సంతోషం సార్. రెవిన్యూ మంత్రిగారు స్పందించారు. ఆ వివరాలు నేను మీకు పంపుతాను.

(ఈ దశలో శ్రీ మల్రెడ్డి రంగారెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

రంగారెడ్డిగారూ, మీరు కూడా మంచివారే సార్, కూర్చోండి సార్· అధ్యక్షా, రంగారెడ్డిగారిని ఈ హౌస్‌లో వున్న మహాత్మాగాంధీ ముందు ప్రమాణం చేసి చెప్పమనండి· ప్రభుత్వ భూమి కాదు అని చెప్పమనండి· నేను ఈ ఉపన్యాసం కూడా చేయను· కూర్చుంటాను·

(అంతరాయం)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట్):– అధ్యక్షా, హయత్‌నగర్ మండలంలో నా నియోజకవర్గం ఉంది· నేను ఎప్పుడూ అక్కడే వుంటాను· ముఖ్యమంత్రిగారు పేరు వాడుకొన్న దాఖలాలు అక్కడ ఎక్కడా కూడా లేవు· హయత్‌నగర్ మండలంలో ముఖ్యమంత్రిగారి పేరు మీద ఈనాటి వరకు కూడా··· ప్రభుత్వభూమి ఉంటే ప్రభుత్వం చూస్తుంది, రక్షిస్తుంది· దాని గురించి చెప్పండి వారు వెంటనే యాక్షన్ తీసుకొంటారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంద్రారెడ్డిగారూ, వైండప్ చేయండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:–కేంద్రంలో వున్న ప్రభుత్వం స్వయం సమర్థత కలిగిన, పరిపాలనా దక్షత కలిగిన నాయకుడి పుణ్యాన ప్రభుత్వం ఏర్పడింది· అయనే దేవగౌడ· దేవుడు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి వైండప్ చేయండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– దేవగౌడ దేవలోకానికి, చంద్రబాబు చంద్రలోకానికి వేళ్లారోజు తప్పకుండా వస్తుంది·

(అంతరాయం)

కేంద్రంలో పి·వి·గారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రం పట్ల సవితితల్లి ప్రేమ మాపిస్తున్నారని, 10వ ఫైనాన్స్ కమీషన్ డబ్బులు 1000 కోట్లు రాకుండా చేస్తున్నారని నిందలు వేసిన చంద్రబాబునాయుడుగారు రాష్ట్రప్రజల కోసం, పేదబడుగు వర్గాల సంక్షేమం కోసం రాష్ట్రాన్ని ఇపాన్‌లాగా చేస్తాననే కార్యక్రమంతో ముందుకు తీసుకువెళ్లడం కోసం···

(అంతరాయం)

డైనాసెలస్ అని ఒక జాతి ఉండేది అది క్షీణించి పోయింది· తెలుగుజాతి కూడా అట్లాగే ఐపోతుంది సార్·

(అంతరాయం)

ఈరోజు 1000 కోట్ల రూపాయలు 10వ ఫైనాన్స్ కమీషన్ నుండి రాబట్టడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

నీటిపారుదలకు సంబంధించి మార్చి 21న ముఖ్యమంత్రిగారు ఒక తీర్మానం పెట్టారు· ఆల్‌మట్టి డ్యామ్ నీర్మాణం అపుతాను, లేకపోతే ప్రాణత్యాగం చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు· రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం ఆయన ప్రాణత్యాగం చేయవలసిన అవసరం లేదు· తెలుగుజాతి సమగ్రత కోసం వారు బ్రతకాలి·

యన్·టి· రామారావుగారి ప్రభుత్వం పడగొట్టి, వాజ్‌పాయిగారి ప్రభుత్వం పడగొట్టి, ఇంకా కుట్రలు, కుతంత్రాలు చేసే కార్యక్రమం ఉంది కాబట్టి ఆయన చాలా భద్రంగా వుండాలి· నూరేండ్లు బ్రతకాలి·

(అంతరాయం)

7·00 సా· ఈ డిస్టర్బెన్స్ ఏమిటి సర్, నా మైకు లాక్కున్నారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు అవకాశం ఇస్తే మీరేమి మాట్లాడుతున్నారు?

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– సర్, సభాపతి స్థానంలో ఉండి మీరు సభను కంట్రోల్ చేయాలి· సభ్యుల హక్కులను కాపాడాలి· చాలా బాధాకరంగా ఉంది· ఫైనల్‌గా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు గురించి ఒకటి చెబుతాను· లేకేడీలు పరంపరగా కొనసాగుతున్నాయి· ఎస్·ఎస్·సి· లేకేడీ, ఇంటర్మీడియట్ లేకేడీ, ఎంసెట్, ఎంబిఎ సెట్, అన్నీ లేకేడీ అవుతున్నాయి· లేకేడీలకు సారధ్యం వహిస్తోంది ఈ ప్రభుత్వం· లేకేడీలను అరికట్టడానికి గతంలో···

(అంతరాయం)

సమర్థవంతమైన పరిపాలన ఎక్కడకు పోయింది? లేకేడీలో పోయిందా? అందుచేత లేకేడీ పరంపరగా సాగుతోంది· లక్షలాది విద్యార్థులకు అన్యాయం జరిగింది· అక్షలాది విద్యార్థుల తల్లితండ్రులు మనస్థాపానికి గురయ్యారు· విద్యారంగాన్ని నడిబజారులో పెట్టకూడదని మనవి చేస్తున్నాను· 1996-97లో విద్యారంగానికి సంబంధించి ఒక్క పాఠశాలకు కాని, ఒక్క కళాశాలకు కాని, ఒక్క కళాశాల అధ్యాపకుని కోసం కాని మంజూరు ఇవ్వలేదని మనవిచేస్తున్నాను· సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు· 1994లో ఎన్·టి·ఆర్ యొక్క ఏ ఎన్నికల వాగ్దానాల మీద అధికారంలోకి వచ్చారో, ఆ కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడుగారు పూర్తిగా రద్దు చేయడం జరిగింది· ఆయనకు నైతికంగా కొనసాగే హక్కులేదు· చంద్రబాబు నాయుడుగారికి ధైర్యం

ఉంటే, తన పరిపాలనా సమర్థతతో తిరిగి ప్రజలలోకి వెళ్లిపోమనండి· ప్రజల విశ్వాసాన్ని మూరగొనమనండి· రు· 3·50 కు బియ్యాన్ని ఇస్తామని, కరెంటు రేటు పెంచుతామని, మద్య నిషేధాన్ని మేము, మా కార్యకర్తలు మంత్రులు సాగిస్తారని, పరిపాలనా వ్యవస్థను అంతా స్తంభింప చేస్తామని, మంత్రులు భూములు కబ్జా చేస్తారని···

(అధికార పక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– చేవెళ్ల కాన్‌స్టిట్యుయెన్సీలో 4వ స్థానానికి వెళ్లారు· సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు·

(తీరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నా పర్మిషన్ లేకుండా మాట్లాడితే అది రికార్డులలోకి పోదు·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– సర్, నన్ను కన్‌క్లూడ్ చేయనివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు· వెంకటరెడ్డిగారూ, మీరు మాట్లాడండి·

(తీవ్ర అంతరాయం)

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– బడ్జెట్ విషయంలో మా అభిప్రాయం మేము చెప్పాం· ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని అన్నాను· ఎన్·టి· రామారావుగారి ఏ సంక్షేమ కార్యక్రమాల ఆధారంగా రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని పంపించారో, ఆ కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం ఈనాడు డైల్యూట్ చేసింది కాబట్టి నైతికంగా ఈ ప్రభుత్వానికి కొనసాగే హక్కు లేదని, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని మీద్వారా వారిని కోరుతున్నాను·

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్ష, మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు చాలా కష్టపడి బడ్జెట్‌ను తయారుచేశారనే మాట వారి ప్రసంగంలోనే చెప్పారు· అదే కాదు, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి వైట్ పేపర్స్ అన్నీ కూడా ప్రకటించాము, మేధావుల యొక్క, పాత్రికేయుల యొక్క సలహాలు, ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి సలహాలను తీసుకుని ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందనే మాట కూడా చెప్పారు· కనీసం ఒప్పుకున్నారు, చాలా సంతోషం· నేను ఒకటే మనవిచేస్తున్నాను· బడ్జెట్ అంటే, ఇంత ఆదాయం వస్తుంది, ఇంత ఖర్చు చేస్తున్నామనే పద్ధతి కాకుండా శాసన సభలో బడ్జెట్

ప్రవేశపెట్టడం కాని, పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడం కాని, ఆర్థికపరమైన విషయాలు కాని, రాజకీయపరమైన విషయాలు కాని, దీంట్లో చోటు చేసుకున్న విషయం వారు కూడా అంగీకరించారు. ఈ సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకోవాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 49 సంవత్సరాలైంది. మీ పార్టీ పుట్టింది 1983లో. కాని భారత దేశం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని, కాంగ్రెసువారు ఈ దేశాన్ని దోమకు తిన్నారనే మాట వారనడం, గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించడం అనే పద్ధతిలో ఉందనే మాటను నేను మనవి చేస్తున్నాను. ఇది నగ్న సత్యం. 55 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఆనాడు ఉంటే, 170 లక్షల మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఈనాడు మనం పండించుకోగలుగుతున్నామని మనవి చేస్తున్నాను. అనేక ప్రాజక్టులు కట్టుకొన్నాము. 7.10 నాగార్జున సాగర్ ప్రాజక్టు కట్టుకొన్నాము, ఇతర ప్రాజక్టులకు శంకుస్థాపనలు రా. చేశాము. అయినా ఈ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసింది అని మీరు అనడం ధర్మం కాదు పద్ధతి కాదు. మీరు ఆ విధంగా మాయ మాటలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేయడం మంచిది కాదు.

(అంతరాయం)

సహనం అనేది ఉండాలి. మమ్ము మాట్లాడవద్దంటే మేము కూర్చొంటాము. సహనం లేకపోతే రాజకీయాలలో బ్రతకడం కష్టం. ఈ విషయాలు మీరు తెలుసుకోవాలి. ఒక్క విషయం గుర్తు చేస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు బ్రతికున్న కాలంలో మీరందరు చెప్పారు. ఆయనే మా ఏకైక నాయకుడు, అని అలానే లక్ష్మీపార్వతి గురించి మాట్లాడి నేడు ఈ విధంగా గొడవ చేయడం, అల్లరి చేయడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను. మీరు కాంగ్రెస్ పార్టీ వారినే, ఇతర పార్టీల వారిని దూషిస్తున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. శాసనసభ చాలా పవిత్రమైనది. 7 కోట్ల ప్రజానీకానికి చెందింది ఈ సభ. ఉన్న విషయాలను వక్రీకరించి మాట్లాడడం మంచిది కాదు. అలాగే ఎవరుపడితే వారు లేచి మాట్లాడడం కూడా సాంప్రదాయం కాదు. నేను అన్ని విషయాలు వాస్తవాలతో మాట్లాడతాను, తప్పులు ఉంటే చెప్పండి. నేను అంగీకరిస్తాను. సభ్యులు మధ్యలో లేచి మాట్లాడడం మంచిది కాదు అధ్యక్షులైన మీరు, లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగారు సభ్యులను కంట్రోల్‌లో ఉండేలా చూడాలని కోరుతున్నాను. డిసిప్లిన్డ్‌గా ఉండాలని అందరికి మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మించారంటే అది తెలుగుదేశం హయాంలో కట్టబడిందా అని అడుగుతున్నాను. అలాగే శ్రీశైలం ప్రాజక్టు ఎవరి హయాంలో కట్టారు? గాలేరు, నగరి, హంద్రీ నీవా, ఎస్.ఎల్.బి.సి. ఎస్.ఆర్.బి.సి మొదలైన వాటికి పునాది వేసింది ఎవరని అడుగుతున్నాను. వంశధార స్టేజ్ 2 ఎవరి హయాంలో చేపట్టారని అడుగుతున్నాను. ఆహారధాన్యాల ఉత్పత్తి కోసం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కోసం కృష్ణా నదిపైన అనేక ప్రాజక్టులు నిర్మించుకొన్నాము. దేశం మొత్తం పైన

ఆలోచన చేసినట్లయితే మొదటి పంచవర్ష ప్రణాళికలో చేసింది జవహర్‌లాల్ నెహ్రూగారి కాలంలోనే, దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యంతో మేము ఆ పథకాలను చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అనేక రకాలుగా అభివృద్ధి చెందినప్పటికి గత నాలుగైదు సంవత్సరాలకుగాను అభివృద్ధి రేటు అయిదు శాతం కంటే పెరగలేదు. సరళీకృత విధానం వల్ల 1995-96వ సంవత్సరంలో 7 శాతానికి పెరిగింది. తైవాన్, చైనా, థాయిలాండ్ దక్షిణ కొరియా తదితర దేశాలలో అభివృద్ధి రేటు సంవత్సరానికి 10 శాతం పెరుగుతోంది. మన దేశం అభివృద్ధి చెందలేదు అనుకోవద్దు. మనం ఇంకా సాధించాల్సింది ఉంది. అభివృద్ధి కార్యక్రమాలను మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ఏదేమైనప్పటికీ, భారతీయ సంస్కృతి, విభిన్న భాషలు, విభిన్న వర్గాలు, విభిన్న ప్రాంతాలు ఉన్నాయి. ఈ భారతదేశ సాంస్కృతికి కట్టుబడి మనం నడుచుకోవాలి. ఇంటిగ్రేషన్‌కి సంబంధించినంతవరకు మేము ఏమి చేశామన్నది మీరంతా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సామాజిక పరిస్థితి రాజకీయ స్థితి తోబాటు, ఆర్థిక స్థితి పెంపొందించాలని, సామాన్యుడికి న్యాయం చేయాలని, పేద వాడికి పెద వాడికీ వ్యత్యాసాలు తగ్గించాలన్న సోషలిస్ట్ సామాజిక సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని అనాడు జవహర్‌లాల్ నెహ్రూ పాలన చేశారని గుర్తు చేస్తున్నాను. సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈనాడు దేశంలో దాదాపు 70 వేల కోట్ల రూపాయలకు పైగా బ్లాక్‌మనీ ఉంది. దానిని ఏ విధంగా కంట్రోల్ చేయాలి. ఏ విధమైన సంస్కరణలు తీసుకురావాలని అన్నది మనమందరం కలిసి ఆలోచించాలి. మన రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి ఏదో కొద్ది మంది చేతుల్లోనూ, ఇలా సంపద ఉన్న వారి చేతుల్లోనూ ఉంటే మనం దీనిని వ్యతిరేకించాలి. అందుకు గాను మనమందరం కలసికట్టుగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ బ్లాక్ మనీని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో ఆలోచించాల్సి ఉంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో చెప్పాల్సి ఉంది. ఈ విషయాలు ఈ బడ్జెట్‌లో తెలియజేయలేదు. అంతేకాదు ఈనాడు నేరప్రవృత్తి కూడా బాగా పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మేధావులు, డాక్టర్లు, లాయర్లు మొదలైన వారితోనూ, సభ్యతా, సంస్కారములతో నిండిన పరిస్థితులలో అనాడు శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు ఉన్న పరిస్థితులు ఉండేవి. సమాజంలో శాంతి భద్రతల పరిస్థితి బాగుండేది. 1972వ సంవత్సరంలో రాజకీయాలలో వాయిలెన్స్ పరిస్థితి కేవలం 5 శాతం మాత్రమే ఉండేది. క్రిమినల్ అది పెరిగింది. 1969వ సంవత్సరంలో బ్యాంకుల జాతీయకరణ జరిగింది. ఇందిరాగాంధీగారి నాయకత్వంలో ప్రజలలో చైతన్యం వచ్చింది. అనాడు భూస్వాముల చేతుల్లో అణిగి ఉన్న పేద ప్రజానీకం, సామాన్య ప్రజానీకం చైతన్యమైన పిదప వారి హక్కులను కాపాడుకోవడానికి, అనేక ప్రయత్నాలు చేశారు. జమిందారీలు రద్దైనాయి.

భూస్వాములు, ధనికులు, పెట్టుబడిదారులు వీరందరూ వారి వారి ఆస్తులను ఏ విధంగా

కాపాడుకోవాలా? అని ఆలోచించి రాజకీయాలలోకి రావడం జరిగింది· రాజకీయాలలోకి వచ్చారు సరే· ఏ విధంగానైనా రాజకీయాలలో గెలవడానికి దౌర్జన్యాలను, గుండాలను ఉపయోగించుకొన్నారు· రిగ్గింగ్ చేయడం మొదలుపెట్టారు· ఆ విధంగా వారే తిరిగి రాజ్యాలు ఏలుతున్నారు· మొన్న జరిగిన ఉత్తరప్రదేశ్ పార్లమెంట్ ఎన్నికలలో 85 మంది పార్లమెంట్ సభ్యులకుగాను 27 మందికి పైన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని బ్లిట్జ్ పేపర్‌లో వచ్చింది· నేర చరిత్ర కల వారే వచ్చారని తెలియజేస్తున్నాను· ధనబలం కండబలం తో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ రిగ్గింగ్ చేసి గెలుస్తున్నారన్నది నగ్నసత్యం· ఇది ఎవర్నీ బ్లేమ్ చేస్తున్నది కాదు· ఎవర్ని వేలెత్తి చూపడ మన్నది కాదు· ఈ పద్ధతి సమాజంలో ఉన్నదని తెలియజేస్తున్నాను·

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి· దానిని పరిష్కరించే మార్గాలు ఈ బడ్జెట్ ప్రసంగంలో చూపించలేకపోయారు· ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షాలకు ఒక క్రమశిక్షణ ఉండాలి· అంతర్గత ప్రజాస్వామ్యం ప్రతి పార్టీలోనూ ఉండాలి· అది మా పార్టీలో ఉందా? లేదా? అన్న సమస్యలోకి నేను పోదలచుకోలేదు· ఏ పార్టీ అయినప్పటికి దానిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేనిదే ప్రజాస్వామ్య పార్టీలకు మనుగడ ఉండదని తెలియజేస్తున్నాను· ఈ సమాజంలో ఉన్న పరిస్థితులను చూసినట్లయితే ఎక్స్‌ప్లయిటేషన్ ఎక్కువగా ఉంది· ఈ సమాజంలో ఉన్న రుగ్మతలను, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని కొంత మంది ఈ ధనాన్ని చేతుల్లో అచ్చేపెట్టుకోవాలని అనుకొంటున్నారు· దీని వల్లనే ఎక్స్‌ప్లయిటేషన్ జరుగుతోంది· దీనిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది· సామ్యవాద సమాజాన్ని నిర్మించాలి· పేదవారికి భాగ్యవంతులకు వీలైనంత వరకు వ్యత్యాసం తగ్గించాలి· As far as possible, try to understand and try to reduce the gap between the haves and have-nots. That is the theory-- అని మనవి చేస్తున్నాను· అదే సోషలిస్టిక్ సిద్ధాంతము· ఇదే సోషలిస్టిక్ ప్యాట్రన్ ఆఫ్ సొసైటీ అన్నమాట· మీరనవచ్చు, దేశంలో పరిశ్రమలు స్థాపించకపోతే, దేశంలో పెట్టుబడులు పెట్టకపోతే, పరిశ్రమలు పెంచకపోతే ఈ దారిద్ర్యాన్ని పంచుకొంటూ అని అడగవచ్చు· ఇదీ

7·20 సా·

ఎవరి పాలనలో అన్నదానిని గూర్చి నేను చెప్పడం లేదు· 5వేల కోట్ల రూపాయలు, 6 వేల కోట్ల రూపాయలు, 10 వేల కోట్ల రూపాయల చొప్పున పెద్ద పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకుగాను, ఇతర దేశాల నుంచి అప్పుతీసుకుని భారత దేశంలోని ప్రతి పరిశ్రమను కూడా ప్రొవైజ్ చేసేందుకు మనం తప్పకుండా వ్యతిరేకించాలి· The liberalisation policy is meant for big projects of more than Rs. 2000/- or Rs. 5000/- crores, but not for small issues. ఇక కరప్షన్ గురించి చెప్పవలసి వస్తే, 1983లో ఎన్·టి·ఆర్ గారు అధికారంలోకి వచ్చారు· ఆయన పాలనలో జరిగిన అవకతవకలు, లంచగొండితనాల గూర్చి, ఆస్తుల విషయంలో హైకోర్టులో ప్రాథమికంగా 7 అంశాల మీద హైకోర్టులో చార్జ్‌షీట్ పెట్టడం జరిగింది· అవి ప్రూవ్ కూడా అయినాయి· అందులో ఒక చార్జ్ చంద్రబాబునాయుడిగారి మీద కూడా వుంది· కనుక మనం ఒకరలా, యిలా అని

అనడం భావ్యంకాదు; మన ప్రజాస్వామ్యంలో మనం ఏమీ చేయలేము; ఆ విషయాలు కొన్ని యిప్పటికే సుప్రీంకోర్టులో వున్నాయి. ఇంతవరకూ వాటికి గతీ మోక్షం లేదు; చంద్రబాబు నాయుడిగారి పైన కూడా చార్జ్‌షీట్ వుంది. దేవెగౌడగారు ప్రధానమంత్రిగా వుండి కరప్షన్ గురించి it was said that it has become order of the day. నేను సమర్థించడం కాదు; వ్యక్తిగతంగా పి.వి. నరసింహారావును, వారి కుమారులను, ఇతరులను అని తొందరపడి మాట్లాడటం కాదు; ఎవరి చరిత్ర ఏమిటి? పాత చరిత్ర, ఇప్పటి చరిత్ర ఏమిటన్నవి ఒక్కసారి అత్మ పరిశీలన చేసుకోవాలి; నేటి పరిస్థితులలో ఎవరినీ పలుచన చేయకూడదు; ఈ విషయాన్ని శాసన సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రులందరికీ వుండాలని మనవి చేస్తున్నాను; ఒక పక్షం పైన, ఒక పార్టీపైన అపవాదులు, నిందలు వేయడం మంచిదీ కాదని తెలుపుతున్నాను; సభా వాక్కుల పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ ప్రివిలేజ్ కలిగి వున్నాము; In a democarcy Government excesses must be checked by judiciary. In any part of democratic world, is judiciary called upon to decide matters which are for the Government to tackle? This is something peculiar to the Indian scenario as exists today. It has become the tendency of the Government to put politically sensitive issues in the purview of judiciary. అంటే ఏమిటి మనం చేసే తప్పులన్నిటినీ పక్కాశన చేసుకోవాలి. If the judiciary assumes or is compelled to assume the role of the Government and becomes super Government, who will check the judiciary-- is a million dollar question. Suppose the judiciary checks the activities of the Legislature and runs actually the Government or directs the Government or directs the Government to do this or that, then who will be there to control them? This is a million dollar question so far as judiciary is concerned. Sir, I would like to quote Lord Action who says, "Power corrupts and absolute power corrupts absolutely," So, we must think of all these things before speaking about corruption. We must have in mind all these bearings. We should not give scope to the judiciary to interfere in every affair. How far judicial activism is derived - all depends on our behaviour, on our attitude towards the society to solve the problems without favour or ill-will.

ఈనాటి పబ్లిక్‌లో లిబిగేషన్ రాకుండా వుండాలంటే, పాలకలోపాలు, ప్రజా ప్రతినిధులలో లోపాలు లేకుండా, రాకుండా చూసుకోవాలని తెలుపుతున్నాను· రాజకీయ సంస్కృతిని నేర చరిత్రలేని విధంగా, యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌కు దూరంగా వుండే విధంగా చూసుకోవాలి· నేను ఎవరినీ వ్యక్తి గతంగా దూషించడం, మాట్లాడటం చేయడం లేదు·

మద్యపాన నిషేధం పేరుతో ఈనాడు జరుగుతున్న వ్యాపారం, కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు, నెలకు 10, 20, 30 లక్షల రూపాయల ఆర్జనకు దారి తీస్తున్నది· మరి ఈ సంపాదన ప్రభుత్వ అండదండలు లేకుండా జరుగుతున్నదంటారా? ఆ పెద్దలు కొందరు సమాజాన్ని, అధికారాన్ని వారి చేతుల్లో పెట్టుకుంటున్నారు· గుజరాతులో మద్యపాన నిషేధం విధించిన కొంత కాలం తరువాత మాఫియా గ్యాంగు తయారైనది· గుజరాతులో లాంటి మాఫియా గ్యాంగులు మన రాష్ట్రంలో మొదలవకుండాను వాటిని నడిపే వారి చేతులలో అధికారం, పాలన పోకుండాను మనం చర్యలు తీసుకోవాలి· నేను అధికారంలో వున్నటువంటి మంత్రుల, ముఖ్యమంత్రుల ఇంకొకరి బంధువుల గురించి చెప్పడం లేదు· ఏవిధంగా! అయినా స్వచ్ఛమైన పరిపాలన మనం అందించాలని కోరుతున్నాను· ఎవరినీ విమర్శించడం లేదు· It is an established fact that there are certain people in the State who are exploiting the situation and accumulating money to the extent of lakhs of rupees. ఒక విషయం నేను మనవి చేస్తాను· మన ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్లినా యిక్కడ సారాయి దొరుకుతున్నదాఅని, బ్రాందీ దొరుకుతున్నదాఅని ప్రశ్నిస్తున్నారు· అలా ఆయన అడిగిన చోటల్లా దొరుకుతున్నదనే జవాబు వస్తున్నది· మరి అలాంటప్పుడు మద్యపాన నిషేధం ఎక్కడ వుందో ఒకసారి మీరు ఆలోచించండి· ఈలాంటి పరిస్థితులలో మనం సక్రమంగా మద్యపాన నిషేధం జరిగేలా చేయాలంటే ఏమి చర్యలు తీసుకోవాలన్న దానిని గూర్చి ఆలోచించండి·

ఈనాడు బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు వున్న అంశాలను, నేను ఒకప్పుడు మన ఫైనాన్స్ మినిష్టరుగా శ్రీ చంద్రబాబునాయుడుగారన్న మాటలను 2, 3 నిమిషాలు చదివి వినిపిస్తాను· ఈనాడు ఆయన బడ్జెటును ప్రవేశ పెట్టినప్పుడు ఘుమ ఘుమ లాడే ఒక బ్రహ్మాండమైన ఫిలాసఫీని 1995-96లో సమర్పిస్తున్నట్లుగా తెలిపారు· మరి ఆయన చెప్పిన ఫిలాసఫీ ఏవిధంగా వుంది? ఆయన చెప్పిన ఫిలాసఫీకి అనుగుణంగా పని చేస్తున్నారా వ్యతిరేకంగా పనిచేస్తున్నారా, ఈ ఆర్థిక విధానాలు ఆయన ఫిలాసఫీకి అనుగుణంగా వున్నాయా? లేదని నేను చెపుతాను·

"ఈ బడ్జెటును ఒక చారిత్రాత్మక సమయంలో ప్రవేశ పెట్టడం జరుగుతున్నది· చారిత్రాత్మకం అంటున్నానంటే, అది మాకు ప్రజలు అపూర్వమైన రీతిలో యిచ్చిన మద్దతును మనసులో పెట్టుకుని అంటున్న మాట కాదు· అలాగే, తమ బ్రహ్మాండమైన తీర్పు ద్వారా ప్రజలు మాకు అప్పగించిన బృహత్తరమైన, అత్యంత పవిత్రమైన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని అనడం లేదు·

7·30 రా అధ్యక్షా, చారిత్రాత్మకం అని ఎందుకు అంటున్నానంటే, ఆంధ్రప్రజానీకం యిచ్చిన తీర్పు దేశం మొత్తం ఆర్థిక దృక్పథాన్ని, గమనాన్నే సమూలంగా మార్చి వేసింది· ఇది ఆర్థిక సంస్కరణల సిద్ధాంతానికి కొత్త భాష్యం చెప్పింది· మా ప్రభుత్వం రూపకల్పన చేసి, అమలుచేసిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం మొత్తం జాతీయాదాయాంత రాళాన్ని ఒక్కసారిగా తట్టి లేపింది· మానవీయతతో కూడిన ఆర్థిక సంస్కరణలు అనే వినూత్న సిద్ధాంతానికి అది ప్రేరణ ఇచ్చింది· నాకు మరీ సంతోషం కలిగించే విషయం ఏమిటంటే, ఈ సిద్ధాంతం, సిద్ధాంతాలు, రాజకీయ పరిధులను అధిగమించి దేశమంతటా ప్రతిధ్వనించడం· ఆకలితో అలమటించే బడుగు జీవులకు కావలసింది ఏమిటి? పెరుగుతున్న విదేశీ మారకనిల్వలా? కాదు· తరిగిపోతున్న ఆర్థిక లోటా? కాదు· అవేవీ వారికి అవసరం లేదు· వారికి తెలిసిన భాష ఒక్కటే· కాలే కడుపుకు పట్టెడు తిండి, కట్టుకోవడానికి మూరెడు బట్ట, తలదాచుకోవడానికి ఇంతనీడ, అరకొర విధానాలవల్ల లాభంలేదు, బూజుపట్టిన పాత అభిప్రాయాలు, సిద్ధాంతాలు కూడు పెట్టవు· ఎంతో సదాశయంతో హంగు ఆర్భాటంతో ఎన్నో దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు ప్రవేశ పెట్టాము· అమలు జరిపాము· అవన్నీ పేదల ఉద్ధరణకే అని చెప్పాము· కానీ వివరకు జరిగిందేమిటి? అవి నిజంగా చేరవలసిన నిరుపేదలకు చేరాయా? ఆయన చెప్పినటువంటివి ఇంకా చాలా ఉన్నాయి· 7, 8 సూక్ష్మాలు ఆయన చెప్పారు· ఈ బడ్జెటులోనూ, మన ఓటు ఆన్ అకౌంటు బడ్జెటులోను మన ఆర్థికగజపతిగారు చెప్పింది కూడా ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను· Contradictory statement of 1995-96 Budget, contradictory statement of 1996-97 Vote on Account and contradictory statement of 1996-97 regular Budget... పోయిన సంవత్సరం ఓట్ ఆన్ అకౌంటులో చెప్పింది చెబుతున్నాను· కేంద్రంలో శ్రీ పి·వి· నరసింహారావు నాయకత్వం క్రింద కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది· అర్ధ శతాబ్దంగా కేంద్రం అమలు చేస్తున్న దారిద్ర్య నిర్మూలన పథకాలు విఫలం అయినాయి· అందులో నిజాయితీ లేదు దూరదృష్టిలేదని ఆర్థిక మంత్రిగారు చెప్పారు· సబ్సిడీ బియ్యం పథకం మద్యనిషేధం విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదని చెప్పారు దానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· Tenth Finance Commission, treating our State as revenue deficit State, have given Rs. 657 crores in the name of subsidy.. మా ప్రభుత్వం దారిద్ర్య నిర్మూలన అనే దానిని ప్రధానమైన అంశంగా తీసుకొన్నది అనే విషయాన్ని మీరు గమనించాలి· ప్రభుత్వం త్రిముఖమైనటువంటి కార్యక్రమాన్ని చేపట్టింది· సాంఘిక భద్రత ఎక్కడ? Where is the social justice? Poor or rich-you have tapped all the sources in the entire State. You have tapped 95% people of the State. You could not provide social justice or security for the downtrodden classes and Harijans. గుండాయిజం నడుస్తూ ఉన్నది, భూములు జరుగుతున్నాయి, హత్యలు జరుగుతున్నాయి కాంగ్రెస్ వారి మీద అక్రమ కేసులు బనాయిస్తూ ఉన్నారు· పేద ప్రజల కనీస అవసరాలు తీర్చడం అనేది సబ్సిడీ బియ్యం వంటి

పథకాల కార్యక్రమంలో వస్తాయి· దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాన్ని కేవలం పేద ప్రజలకు సబ్సిడీ బియ్యం ఇవ్వడంతోనే పరిమితం చేయకుండా ఆదాయ సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమం చేపట్టాలి· రెండు రూపాయలకు కేజీ బియ్యం పథకం సామాన్య మానవులయొక్క శక్తిని పెంచలేవు· కొనుగోలు శక్తిని పెంచాలి, ఆర్థిక పటిష్టతను పెంచాలి· సబ్సిడీ బియ్యం సంబంధించినంతవరకు పార్లమెంటు ఎన్నికల ముందు జిమ్మిక్కు చేశారు· ఆనాడు 95 లక్షల 12 వేల కార్డులు ఉన్నాయి· పార్లమెంటు ఎన్నికలు శ్రీ చంద్రబాబునాయుడుగారికి జననమరణ సమస్య కాబట్టి అనేక రకాల వాగ్దానాలు చేశారు· కార్డులు ఇవ్వాలనేటటువంటి కార్యక్రమం కూడా పెట్టినారని మనవిచేస్తున్నాను· ఈనాడు ఒక కోటి 14 లక్షల వైట్ కార్డులు ఉన్నాయి· అయితే మీరు కార్డులు ఇవ్వకుండా ఈ రాష్ట్రాన్ని, ప్రజలను మోసం చేశారని మనవిచేస్తున్నాను· మీకు ఉదాహరణ చెబుతున్నాను· ప్రకాశం జిల్లాలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ కమిటీలో నేను అడిగాను ఏమి అయ్యా 32 వేల కార్డులు అంటున్నారు మీరు ఎన్నో కార్డులు ఇచ్చారంటే 13, 14 వేలో తెల్లకార్డులు ఇచ్చామని" చెప్పారు· ప్రభుత్వం దగ్గర నుంచి ఆర్డర్సు వచ్చాయి అందుకని ఇవ్వలేదనే పద్ధతిలో మాట్లాడడం జరిగింది· ఈ రాష్ట్రంలో కేవలం 50 శాతం మత్రమే కార్డులు ఇచ్చారు It is not correct to state that you have distributed 1,12,00,000 cards. Even if you have distributed them, you are not giving rice for these card-holders. The total number of fair-price shops in the State are 39,180. మన ఆర్థిక విధానంలో మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా బలంగా పైకి తీసుకురావలనే అభిప్రాయం ఉన్నది· 1993 జనవరి 13వ తారీఖున ఒక జీ·ఒ· కూడా ఇష్యూ చేయడం జరిగింది· ఇకముందు వచ్చే ఖాలీలు అన్ని మహిళలకే ఇవ్వాలని 1993లోనే నిర్ణయం చేయడం జరిగింది· ఇది ఏదో చంద్రబాబునాయుడు కనిపెట్టినటువంటి సూత్రం లేక ఆర్థిక విధానం, లేకపోతే వరంగా భావించడానికి వీలులేదు· చేసిన దానికే చేయగలిగారు తప్ప వేరే విధంగా కాదని మనవి చేస్తున్నాను· శ్రీ ఎన్·టి·రామారావు నాయకత్వం క్రింద ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడ సందుదొరికితే అక్కడ పన్నులు వేసే విధానానికి పాల్పడ్డారు· పన్నులు వేయమని ప్రజలకు మేము వాగ్దానం చేయలేదని అంటున్నారు· పేపరు కటింగ్సు ఉన్నాయి· The main ingredient of the manifesto of Telugu Desam is, 'we don't resort to fresh taxes.' బడ్జెటులో 800, 900 కోట్ల రూపాయలు డిఫిసెట్ అని చూపించారు· తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 3, 4 వేల కోట్ల రూపాయలు పన్నులు వేశారు· ప్రజల మీద పన్నులు వేసినా ఇంకా రెవెన్యూ డిఫిసెటు ఉంది అని మనవిచేస్తున్నాను· గత సంవత్సరం 3,500 కోట్ల రూపాయలు వార్షిక ప్రణాళిక చూపించారు, 2,988 కోట్ల రూపాయలకు కుదించారు ఏమిటి మీ నిర్వాహకం? మీరు స్థాపించేటటువంటి ఆర్థిక క్రమశిక్షణ ఏమిటి? ఏవిధంగా లోటును భర్తీ చేయగలరు? ఈ విషయం మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది· ఆశేషప్రజానీకం మీద భారీ పన్నులు వేసి పేద ప్రజానీకానికి సంబంధించిన బడ్జెటు, పేద ప్రజలను ఉద్ధరించడానికి సంబంధించిన బడ్జెటు, అని చెప్పడం భావ్యం కాదు· ఇది ప్రజా వ్యతిరేకమైన బడ్జెటు అని మీరు ఒకసారి ఆలోచించాలని

మనవిచేస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావు చనిపోయిన తరువాత వారి ఆశయాలకు కట్టుబడి ఉన్నాము అనే మాట అందరూ గౌరవ సభ్యులు వదలి పెట్టకుండా చెబుతున్నారు. అయితే ఈ బడ్జెట్ శ్రీ ఎన్.టి. రామారావు ఆశలకు భిన్నంగా వ్యతిరేకంగా ఉన్నది. శ్రీ ఎన్.టి. రామారావును ఎందుకు తొలగించారు అంటే అది అంతర్గత వ్యవహారం, శాసనసభలో చర్చించడానికి వీల్లేదు అన్నారు. లక్ష్మీపార్వతి ప్రభావం ఎక్కువగా ఉంది అన్నారు. ఏమీ చేసుకొన్నారో మాకు అనవసరం. అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయంగా చేసినటువంటి బడ్జెట్ ఇది అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. శ్రీ చంద్రబాబు నాయుడుగారు పేద ప్రజలే నా దేవుళ్ళు అని పదే పదే చెప్పి, ఆలోచించకుండా దగాకోరు వాగ్దానాలు చేసి మాటలకు, బాసలకు, వ్యతిరేకంగా విచక్షణ లేకుండాపన్నులు వేసినటువంటి బడ్జెటు అని మీ ద్వారా మనవిచేస్తున్నాను. గతంలో రైతుల మీద కాంగ్రెస్ పార్టీ వాళ్ళు లాఠీ చార్జ్ చేయించి, కాల్పులు జరిపి ఇప్పుడు ఎరుగరని అని మరు అంటున్నారు...

(అంతరాయం)

ప్రకాశం జిల్లాలో 1983లో టంగుటూరు దగ్గర పొగాకు రైతుల మీద కాల్పులు జరిపారు. ఇది రైతులకు సంబంధించిన సమస్య. ఇవాళ అన్నీ రాజకీయ పక్షాల వాళ్ళు రైతుల మీద ప్రేమ లేకపోయినా ఈనాడు అసెంబ్లీలో, కాంగ్రెసు వాళ్ళకు ప్రేమలేదు అనేటటువంటి మాట మాట్లాడుతున్నారు. తరువాత ఇందాక మిత్రులు ఎవరో చెప్పారు...

7.40 రా.

(ఇంటరప్షన్స్)

మేము ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా రు. 60 పన్ను ఉంది, వాటర్ సెస్‌కి ఉంది. ఈ రు.60 ఎప్పుడో నిర్ణయం చేసింది. దీనిని ఉప్పుడూ మీలాగ పెంచలేదని మనవి చేస్తున్నాను. అందువల్ల...

(ఇంటరప్షన్స్)

సత్యనారాయణమూర్తిగారు – ఆయన అవస్థ పడుతున్నాడు. విషయాలు తెలుసుకో. తరువాత ఇందాక పెద్దలు ఇంకో విషయం కూడా మాట్లాడారు: ఆర్.బి.సి. ఛార్జీలు విషయంలో ఒక శాసన సభ్యుడు చెప్పారు. 1995-96లో తెలుగు దేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారు, రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత రు. 42 కోట్లు ప్రాఫిట్ సంపాదించామనే మాట చెప్పారు. అది ఎలా వచ్చింది అంటే 1995 ఆగష్టు 5న మీకు జ్ఞాపకం చేస్తున్నాను, రు. 130 కోట్లు పన్నులు వేశారు, ఆర్టిసి ఛార్జీలు పెంచారనే విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 1990లో

అరపైన పెంచింది· కిలోమీటర్‌కు ఆర్డినరీ బస్సులకు 1995లో ఆర్డినరీ బస్సులకు 4 పైసలు పెంచారనే విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను· మొత్తం తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్డినరీ బస్ రేట్లు 5 పైసలు పెంచారు, లగ్జరీ బస్సులకు 6 పైసలు పెంచారు, డీలక్స్ బస్సులకు 7 పైసలు పెంచారు· ఇంత పెంచి మాది బ్రహ్మాండమైన ప్రభుత్వం, నీతివంతమైన ప్రభుత్వం, మా ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత అధిక లాభాలు వస్తున్నాయని చెప్పటమువంటి దానికి ఇది నేను మనవి చేస్తున్నాను· ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ మాట్లాడండి· ఏదో కాంగ్రెస్ వాదుల మీద ఉరద వల్లాలి మా తెలుగు దేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడుగారు బ్రహ్మాండముగా చేస్తున్నారని చెప్పుకోవచ్చు, నేను అడ్డు వచ్చే వాడిని కాను· ఫాక్ట్స్‌ను ట్విస్ట్ చేసి ఇంకో రకంగా చెప్పడం, సత్యదూరమైన విషయాలు· ఈ శాసన సభలో చెప్పడం ధర్మం కాదు· న్యాయం కాదనే మాట అందరికి మనవి చేస్తున్నాను· నేను ఇంకోటి మనవి చేయాలి· హౌసింగ్ ఉంది· హౌసింగ్‌లో భారతదేశములో మన రాష్ట్రం చాలా ప్రథమ స్థానంలో ఉన్నదన్న విషయం వాస్తవం· 21 లక్షల ఇళ్లు కట్టించాము· అందుకనే మేము మొట్టమొదటి నుంచి మనవి చేస్తున్నాము· పోయిన బడ్జెట్ టైమ్‌లో కూడా స్పీకర్‌గారికి మనవి చేశాము· అయ్యా, తెలుగు దేశం ప్రభుత్వం ఇన్ని ఇళ్లు కట్టించింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని ఇళ్లు కట్టించింది అనే వాదన, ప్రతివాదనలతో లాభం లేదు, ఏ సంవత్సరములో ఎన్ని ఇళ్లు కట్టించారో శ్వేతపత్రం ప్రకటించమని ఆనాడు చెప్పాము, ఇప్పటికి అడుగుతున్నాము· శ్వేతపత్రం ప్రకటించండి· ఏ ఏ గవర్నమెంటులలో ఎన్ని ఇళ్లు కట్టించారో, శ్వేతపత్రం ప్రకటించండి· అయిదు సంవత్సరాలలో 9 లక్షల ఇళ్లు కట్టించాము, మరచిపోకూడదు మీరు· ఏడు సంవత్సరాలలో ఏడెనిమిదీ లక్షల ఇళ్లు కట్టించారనే విషయం మనవి చేస్తున్నాను· ఇంకా చెపుతున్నారు, చంద్రబాబునాయుడుగారు రు· 12 వేలకు పెంచారనే మాట మనవి చేస్తున్నారు· మా ప్రభుత్వం రు· 10 వేలు ఇస్తే సబ్సిడీగా రు· 4750 రుణం రు· 4750· కాని, చంద్రబాబునాయుడు తెలివి కలవాడు, మేధావి కాబట్టి ఏమి చేశాడు అంటే సబ్సిడీ పోర్షన్ పెంచలేదు· పేద వర్గాల మీద ప్రేమతోటి సబ్సిడీ పెంచలేదు· రు· 7 వేలు అప్పుగా ఇచ్చారు· అంటే ఏమి చేశారు, రు· 12 వేలకు పెంచి రు· 2 వేల అప్పు పెంచారనే మాట మీ అందరికి మనవి చేస్తున్నాను···

(ఇంటరప్షన్స్)

కానిస్టిట్యుయన్సీ డెవలప్‌మెంటు ఫండ్ తోటి ఆనాడు జనార్ధన్‌రెడ్డిగారు, విజయభాస్కర రెడ్డిగారు ఉన్నప్పుడు రు· 50 లక్షలు ఇస్తే రు· 25 లక్షలు గృహాలకు సంబంధించిన కేటాయింపులు జరిగాయని మనవి చేస్తున్నాను· ఒక్కొక్క శాసన సభ్యుడికి ఆనాడు సబ్సిడీని దృష్టిలో పెట్టుకొని 666 ఇళ్లు ఇచ్చాము· ఎవర్నైనా ఇక్కడ కాదని చెప్పమనండి· కాని ఈ సంవత్సరం చంద్రబాబునాయుడుగారు 20 లక్షలు ఎడిబీ ఫండ్ క్రింద ఎన్ని ఇళ్లు ఇచ్చారు? 175 ఇళ్లు ఇచ్చారు అంటే శాసన సభ్యుడికి 20 లక్షల మొత్తం టోటల్‌గా

కూడా ఈ 12 వేలు డిమ్యాండ్ చేస్తే 175 ఇళ్లు వచ్చాయి· మరి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం బ్రహ్మాండమ్మైన కార్యక్రమాలు చేస్తున్నదని మనవి చేస్తున్నారు, సంతోషం, నేను కాదనడం లేదు· తరువాత ఈ శాసన సభ్యులకు – కిష్టారెడ్డిగారు ఇందాక మాట్లాడారు· శాసనసభ్యులం మేము కూడా తోడ్పడతాము, చేస్తాము, చెందుతాము, అన్నారు· ఏదో తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వారే శాసన సభ్యులు కాదు, అందరి సహకారం కావాలి అంటున్నారు, అందరి కోపరేషన్ కావాలి అంటున్నారు· మీరు కోపరేషన్ కావాలి అన్నప్పుడు మేము కూడా శాసన సభ్యులం, ప్రజాప్రతినిధులం అనే ఆలోచన ఉండాలని మనవి చేస్తున్నాను· మీ పార్టీకి ఉంటే ఉండుగాక, మా పార్టీ చేసిన వ్యవహారం చెపుతున్నాను· మీరు ఇవ్వలేదనే మాట మనవి చేస్తున్నాను· మీరు పోయిన సంవత్సరం ఎలాట్మెంట్ ఆర్డర్పై పేరుతో ఇచ్చినారు· తరువాత అడిషనల్ ఆర్డర్పై పేరుతో లక్ష 70 వేల ఇళ్లు ఇచ్చారు· 50 శాతం ఇచ్చారు, కొన్ని చోట్ల 80 శాతం కూడా ఇచ్చినారు మీకు సంబంధించినంతవరకు· ఒక్క ఆర్డర్పై దానిలో 50 శాతం అప్పోజిషన్ పార్టీ వారికి అడిషనల్ ఆర్డర్పిలో 50 శాతం లేదు· అందువల్ల మనవి చేస్తున్నాను· మీ శాసన సభ్యులకు, మీ పార్టీ సభ్యులకు సియోజకవర్గానికి వెయ్యి రావచ్చు· 1200 రావచ్చు, 1500 రావచ్చు అనే మాట మనవి చేస్తున్నాను· కాని ప్రతిపక్ష సభ్యులకు సరయిన, సమానమ్మైనటువంటి గౌరవం ఇవ్వలేదనే మాట మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ఇంకోటి కూడా ఉన్నది· ఇది పార్లమెంటు ఎన్నికలకు ముందు అది మంచి తలంపో, దుష్ట తలంపో, ఓట్లు సంపాదించుకోవాలనేటటువంటి తలంపో నేను చెప్పను కాని 44 వేల ఇళ్లు, ఒక రు· 42 కోట్లతో సాంక్షన్ చేయడం జరిగిందని మీకు మనవి చేస్తున్నాను· ఎప్పుడయితే 44 వేల ఇళ్లు సాంక్షన్ చేశారో···

(ఇంటరప్షన్స్)

ఇస్తే ఈ 44 వేల ఇళ్లలో మా వారికి ఒక ఇల్లు ఇచ్చారా, ఇది ఏమ్మైనా న్యాయమా చెప్పండి· అది ఎప్పుడు అమలుపర్చారు· పార్లమెంటు ఎన్నికలు అయిన తరువాత, మీత్రపక్షాలకు 150, 200 ఇళ్లు ఇచ్చారు అంటే రాఘవరెడ్డిగారు కూడా ఇవ్వలేదంటున్నారు· మిత్రపక్షాలను కూడా మరచిపోయారు ఆ ధ్యాసలో· ఈ పద్ధతి బాగాలేదు, కొంచెము ఆలోచించండి· మీ ఇష్టం, ఇస్తే ఇవ్వండి లేకపోతే లేదు· మమ్మలను గౌరవించాలి అనుకుంటే ఇవ్వండి, మాకు కూడా సమానమ్మైన ప్రతిపత్తి కలిగిస్తాము అంటే ఇవ్వండి, మా మీద గౌరవం ఉంటే ఇవ్వండి· మీ సభ్యుల లాగానే మేము శాసనసభ్యులం, ప్రజాప్రతినిధులం అనే మాట ఉంటే ఇవ్వండని లేకపోతే లేదని మనవి చేస్తున్నాను· మరల ఈ సంవత్సరం ఇళ్లు ఇస్తాము అంటున్నారు· అందువల్ల ఈ గృహ నిర్మాణ కార్యక్రమాలకు ఒక శ్వేతపత్రం ప్రకటించండి· మా ప్రభుత్వం చేసింది, మీ ప్రభుత్వం ఏమి చేసింది అనే మాట మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను·

ఇరిగేషన్కు సంబంధించినంతవరకు ఈ కార్యక్రమాన్ని కాలయాపన చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను· రు· 809 కోట్లు ఇరిగేషన్కు ఎలాట్ చేసి బ్రహ్మాండమ్మైన

కార్యక్రమమనీ చెపుతున్నారు· ఎస్కలేషన్ ఆఫ్ ప్రాజెక్టుస్ ప్రతి సంవత్సరం కూడా 10 శాతం పెరుగుదల ఉంటుంది· పోయిన సంవత్సరం రు· 1240 కోట్లు పెట్టి రు· 754 కోట్లకు తీసుకువచ్చినారు· దానిలో మూడు నాలుగు వందల కోట్లు బీతాలకు ఇచ్చేసి ఈనాడు రు· 800 కోట్లు అన్నారు· ఒక్క ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ దాదాపు రు· 126 కోట్లు వీరికి జీతాలకే పోతుందన్న విషయం మనవి చేస్తున్నాను· సరే మా ప్రభుత్వం చేయలేదు, మేము చేయలేదనే మాట చెపుతున్నారు· 2000 సంవత్సరం లోపల ఈ ప్రాజక్టులన్నీ ఉపయోగించుకోలేకపోయారు అంటే, ఆల్టర్నేట్ తప్పు చేశాము అనుకుందాము· నేను ఒప్పుకుంటాను· మీరు చేసిన కార్యక్రమం ఏమిటని అడుగుతున్నాను· ఒక్క తెలుగు గంగ ప్రాజక్టుకు సంబంధించినంతవరకు 1983లో స్టార్ట్ చేశారు· ఇంతవరకు శ్రీశైలం డ్యామ్ నుంచి పోతిరెడ్డిపాడు రిజర్వాయర్ దగ్గర నుంచి జోక్ ఆఫ్ పెన్నాలో కలిసేటటువంటి కాలవ పనులు ఇంకా పూర్తి కాలేదు, 24 కిలోమీటర్ల కాలవ పని జరగలేదు· శ్రీశైలం క్రింద కాలవ పనులు పూర్తికాలేదు· అందువల్ల కడపలో ర్నెతాంగానికి ఇవ్వవలసిన భూమికి నీరు ఇచ్చే సమస్య లేదని మనవి చేస్తున్నాను· వెలుగొండ, రాయలసీమ పేరుతో నేను అంటున్నాను· వెలుగొండ రిజర్వాయర్‌కి సంబంధించి డైవర్షన్ ఛానల్స్ కాని వర్క్స్ కాని పూర్తి కాలేదని మనవి చేస్తున్నాను· ఇందాక వంద్యమోహనరెడ్డిగారు మాట్లాడారు·

7·50 రా· అధ్యక్షా, తెలుగు గంగకు సంబంధించిన పనులు చేయకుండా, రిజర్వాయరు పనులు చేయకుండా, కాలువలు త్రవ్వకుండా మద్దాసు రాష్ట్రానికి నీరు ఏవిధంగా పోతుందో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· నేను ఈ సందర్భంగా ఇంకో విషయం మనవిచేయదలచుకొన్నాను· 1976లో ఇందిరాగాంధీగారు రూపొందించిన కార్యక్రమం ఇది· మహారాష్ట్ర నుంచి 5 టి·ఎం·సి·లు, కర్నాటక నుంచి 5 టి·ఎం·సి·లు, మన రాష్ట్రంనుంచి 5 టి·ఎం·సి·ల నీరు – మొత్తం 15 టి·ఎం·సి·ల నీరు కేటాయించి మద్దాసు రాష్ట్రానికి నీటిని సరఫరాచేయాలనీ, అదేవిధంగా ఇరిగేషన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలని అనాడు నిర్ణయించడం జరిగింది· కాని కండిషన్ ప్రకారం పెన్నానదిలో ఆఫ్‌టేక్ పాయింట్ దగ్గరనుంచి సోమశిల రిజర్వాయరువరకు ఎప్పుడుకూడా నీటిని ఉపయోగించుకొనడానికి వీలులేదనే మాట మనవిచేస్తున్నాను· కాలువ పనులు, ఇతర పనులు పూర్తి కాకుండా మద్దాసుకు నీరు తీసుకువెళ్లండుకు వీలులేదు· కొందరు ఏమంటున్నారంటే అయ్యా, మీరు పోతిరెడ్డిపల్లినుంచి నిప్పువాగుద్వారా కుందూరుకు పోయి, కుందూరునుంచి పెన్నానది వరకు పోయి దొంగచాటుకు మద్దాసు రాష్ట్రానికి నీరు పంపిస్తున్నారనే మాట చెపుతున్నారు· ఇప్పుడు ఏమంటున్నారంటే పెన్నా నదిలో బ్రహ్మాండమైన నీళ్లు ఉన్నాయంటున్నారు· కాబట్టి పెన్నానది నుంచి మద్దాసు రాష్ట్రానికి నీరు పంపిస్తామంటున్నారు· నెల్లూరు జిల్లాకు పెన్నానది, సోమశిల రిజర్వాయరుద్వారా, కర్నూలు జిల్లాలోని 25 వేల ఎకరాలకు వెలుగోడు రిజర్వాయరుద్వారా కాలువలు లేకుండా నీళ్లు ఇస్తామని చెప్పే విధానం, అదేవిధంగా కడప జిల్లాలో లక్ష 60 వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పే విధానం ఏమిటని అడుగుతున్నాను· రాయలసీమ ప్రజానీకానికి నీళ్లు ఇవ్వకుండా, వారి పొలాలు సాగుకాకుండా వారికి వ్యతిరేకంగా మద్దాసుకు నీటిని పంపే విధానం దొంగ విధానం కాదంటారా? దొంగ దారి కాదంటారా? తెలుగు గంగ పనులు పూర్తి

కాకుండా కాలువలు పూర్తికాకుండా మధ్యాసుకు నీళ్లు ఏవిధంగా పోయాయని అందరూ ప్రశ్నిస్తున్నారు. తెలుగు గంగ పన్నులు పూర్తి ఆఫ్ టేక్ పాయింట్ దగ్గర ఎం.జి. రామచంద్రన్ ఫౌండేషన్ వేసిన దగ్గర ఇంకా గుహలాగానే ఉంది, ఇంకా పనులు పూర్తి కాలేదని మనవిచేస్తున్నాను. ఈ పనులు పూర్తి కాకుండానే మేము నీళ్లు పంపామంటే ఎవరూచేయగలిగింది ఏమీ లేదు. ఏమ్మెనా చేస్తే చేయండి, రాష్ట్ర క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏమ్మెనా సడలింపు కార్యక్రమాన్ని పెట్టుకొంటే పెట్టుకోండి, కాని ఈవిధమ్మెన మాటలు చెప్పవద్దని మనవిచేస్తున్నాను. పెన్నా నదిలో నీరు వుంది కాబట్టి ఈ సంవత్సరం ఇలా చేసి వుండవచ్చు కాని వచ్చే సంవత్సరం పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. దొంగదాటుగా నీళ్లు పంపించే విధానం ఏమిటో బాగా ఆలోచించండి. మీరు చేసే పనులవల్ల దొంగ చాటుగా నీరు పంపిస్తున్నారనే వాదనకు బలం ఏర్పటుతుందని మనవిచేస్తున్నాను.

ఇక ఆల్‌మట్టి డ్యామ్ విషయం ఉంది, ఆల్‌మట్టి, డ్యామ్ గురించి ఒక మాట చెప్పాలి. ఆల్‌మట్టి గురించి 17/3న ఒక తీర్మానం పాస్ చేశాం, మేమంతా అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత 22/3న మరొక తీర్మానం పాస్ చేశాం. ముఖ్యమంత్రిగారి మాట నిలబెట్టాలని అన్ని పక్షాలవారం వారిని సపోర్ట్ చేశాం. ఇది నిర్వివాదాంశం. ముఖ్యమంత్రిగారికి అందరం అండదండలు ఇచ్చాం. నేషనల్ ఫ్రంట్‌లో సి.పి.ఎం.కు చెందిన బసుగారు ఉన్నారు, లల్లూ ప్రసాద్‌గారు ఉన్నారు, మహంతాగారు ఉన్నారు, తమిళనాడు ముఖ్యమంత్రి ఉన్నారు. దేవెగౌడగారు తెలివిగా ఏమన్నారంటే బాబూ, ఇదంతా కాదు, ఈ సమస్యను మనం వారికి ఒప్పగిద్దామన్నారు. అందుకు మన ముఖ్యమంత్రిగారు సరే అన్నారు. వారికి ఈ సమస్యను వదల్చిపెడితే మంచిదే కాని ఏమి పేస్తారోనన్న అంశం కూడా ఉంది. ఈ సందర్భంలో నేను అశోక్‌గజపతిరాజుగారికి ఒక విషయం జ్ఞాపకం చేయదలచుకొన్నాను. They did not accept our contention at all. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని మాత్రం వారుయాక్సెప్ట్ చేయలేదు. మున ముఖ్యమంత్రిగారు ఏం చెప్పారంటే అయ్యా, 4-7-96 న ఈ క్రిష్ణ గేట్స్‌ను పెంచడానికి ఇచ్చిన పర్మిషన్‌ను రద్దుచేయమన్నారు; ముందు ఆల్‌మట్టి డ్యామ్ కమ్‌స్క్రిక్షన్‌ను అపమన్నారు. కాని మన రాష్ట్రంయొక్క పరిస్థితి దయనీయంగా ఉంది. వాళ్లు ఏమన్నారంటే ఆ విషయాలు పక్కకు పెట్టవయ్యా, ముందు టెక్నికల్ కమిటీని వేస్తాం, కృష్ణా నదిపై వున్న ప్రాజెక్టులను పరిశీలిస్తాం, అంధ్ర దేశంలోని ప్రాజెక్టులను పరిశీలిస్తాం. అదేవిధంగా కర్నాటకలోని ప్రాజెక్టులను పరిశీలించి నివేదిక సమర్పిస్తారని అంటే అందుకు మన ముఖ్యమంత్రిగారు యస్ అన్నారు. ముఖ్యమంత్రులతో ఒక కమిటీని వేసిన తరువాత ఆ నాయకులెవరూ ఆనాడు ఆ కమిటీకి లీగల్ సాంక్షిటీ అవసరం లేదన్నారు, కాని ఇప్పుడేమో లీగల్ సాంక్షిటీ కావాలని కర్నాటక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారని మనవిచేస్తున్నాను. కాబట్టి వీటన్నింటిని బట్టి చూస్తే వారి ఆలోచనా విధానం ఏ విధంగా ఉందంటే డ్యామ్ కస్ట్రక్షన్‌ను ఆపకుండా ఏదో విధంగా సమస్యను ప్రొలాంగ్ చేసి మన రాష్ట్ర ప్రజలనూ, ముఖ్యమంత్రిగారినే మభ్యపెడుతున్నారని మనవిచేస్తున్నాను. కాని మన ముఖ్యమంత్రిగారు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ సమస్యను పరిష్కరిస్తారని వారిపై కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. వారిపై వత్తిడితెస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందనే మీ ఆలోచనా విధానం సరైంది కాదని మనవిచేస్తున్నాను.

